
'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

సత్యమేవ జయతే

# సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12 సంచిక: 105

శనివారం 6-7-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

కేంద్ర బడ్జెట్.. 2019-20

మరిన్ని వివరాలు, కథనాలు 2,7,8,9,10,11,12,13,14 పేజీల్లో..

అర్థం ఒకటే!. కానీ ఆర్థికంగా భారత్ – ఇండియా వేర్వేరు!! 'పల్లెలు – పేదలు – రైతులు'... ఇది అత్యధికులుండే భారతమైతే... 'పట్టణాలు– మధ్యతరగతి – ఉద్యోగులు' అనే ధోరణి ఇండియాది!! వీటి మధ్య అంతరాన్ని తగ్గించాలనుకున్నారు నిర్మలా సీతారామన్. అందులో భాగమే శుక్రవారం నరేంద్ర మోదీ సమర్పణలో 'మదర్ ఇండియా'కు బదులు ఆవిష్కరించిన 'మదర్ భారత్' బడ్జెట్. మూడేళ్లలో కరెంటు లేని గ్రామమనేదే లేకుండా చేస్తామన్నారు. నాలుగేళ్లలో మంచినీరు అందని పల్లె ఉండదన్నారు. 80వేల కోట్లతో 1,25,000 కిలోమీటర్ల రోడ్లు వేస్తామని... ఐదేళ్లలో ప్రతి ఊరికీ రోడ్డు ఉంటుందని చెప్పారు. దేశ చరిత్రలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళ కనక మహిళలకు ఓవర్ డ్రాఫ్ట్ వంటి వరాలిచ్చారు. అయితే భారత్ కోసం ఇండియాపై చెర్నాకోల ఝుళిపించారు. మధ్య తరగతికి పన్ను ఊరట లేదు సరికదా... ధనికులకు చుర్రుమనిపించారు. రూ.5 కోట్ల వార్షికాదాయం దాటినవారిపై ప్రపంచంలో ఎక్కడా లేనంతగా 42.5% పన్ను బాదేశారు. లీటరు పెట్రోల్, డీజిల్‌పై రెండు రూపాయల మేర పెంచేశారు. బంగారంపై దిగుమతి సుంకాన్ని సైతం అదనంగా 2.5% వడ్డించారు. "అరె! మీరు మహిళలా ఆలోచించరెందుకు? బంగారం ధర అంతలా పెరిగితే ఎలా?" అన్న విపక్షాల ప్రశ్నలకు... 'నేను మహిళనే కానీ.. మంత్రిని' అనేది ఆమె సమాధానం కావచ్చు. దేశాన్ని 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి నిర్మల భారీ సంస్కరణలకు తెరలేపారు. విదేశాల నుంచి మరిన్ని రుణాలు తేవటం.. ప్రభుత్వ సంస్థల్లో వాటాలమ్మి రూ.1.05 లక్షల కోట్లు సమీకరించడం.. మీడియా, ఏవియేషన్, యానిమేషన్, బీమా మధ్యవర్తిత్వ వ్యాపారాల్లోకి ఎఫ్‌డీఐలను పెంచటం... రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా ట్రస్టుల్లోకి విదేశీ నిధులు ఆకర్షించడం... ఇలా ఎన్నో ఆశల్ని కళ్లెదుట పెట్టారు. కాకపోతే ఇవేవీ అంత తేలిగ్గా అయ్యేవి కావు. "ప్రభుత్వ సంస్థల్లో వాటాలమ్మినా కొనేవారుండాలిగా? అసలంత నాణ్యమైన ప్రభుత్వ సంస్థలెక్కడున్నాయి? ఎఫ్‌డీఐలు ఎందుకొస్తాయ్?" అనేది విపక్షాల విమర్శ. అయితే ఎంత నడకైనా ఆరంభమయ్యేది ఒక అడుగుతోనే!!. అదిగో... ఆ మొదటి అడుగు వేస్తూ భారత్‌ను పటిష్ఠ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే చర్యలకు టెంకాయ కొట్టారు నిర్మల. ఈ నడక తీరుతెన్నులను చెప్పేది తదుపరి బడ్జెట్లే!!.



## మోదీ ప్రొడక్షన్స్ సమర్పించు

# మదర్ భారత్

### లోక్‌సభలో 2019-20 బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

- పెట్రోల్, డీజిల్‌పై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్ సెస్ ప్రతి లీటరుకు ఒక రూపాయి పెంపు.
- ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి పాన్ కార్డు స్థానంలో ఆధార్ కార్డునైనా వాడుకునేందుకు వెసులుబాటు.



- సంవత్సరంలో కోటి రూపాయల కంటే ఎక్కువ డబ్బును నగదు రూపంలో బ్యాంకు ఖాతాల నుంచి తీసుకుంటే 2 శాతం టీడీఎస్ (డబ్బు చేతికందక ముందే దానిపై పన్ను) విధింపు.



#### ముఖ్యాంశాలివీ...

- బంగారం, ఇతర విలువైన లోహాలపై కస్టమ్స్ సుంకం 10 నుంచి 12.5 శాతానికి, స్టెయిన్ లెస్ స్టీల్‌పై 5 నుంచి 7.5 శాతానికి పెంపు.
- స్వయం సహాయక బృందాల్లోని ఒక మహిళకు ముద్ర పథకం కింద రూ. లక్ష వరకు రుణం. మిగతా మహిళలకు రూ. 5వేల వరకు ఓడీ.
- చిన్న దుకాణాల వద్ద డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే చెల్లింపులపై ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్)ను ఎత్తివేయనున్న ఆర్‌బీఐ, బ్యాంకులు.

- అందుబాటు ధరల ఇళ్ల రుణాలపై రూ. 1.5 లక్షల అదనపు పన్ను మినహాయింపు.
- పన్ను చెల్లింపు పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్యలో ఉంటే పన్ను రేటు 3%. అదే ఆదాయం రూ. 5 కోట్లు దాటితే, పన్ను రేటు 7%.
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు కోసం చేసిన అప్పుపై చెల్లించే వడ్డీపై రూ. 1.5 లక్షల వరకు పన్ను తగ్గింపు.
- రూ. 400 కోట్ల వరకు టర్నోవర్ ఉన్న కంపెనీలు కూడా 25% కార్పొరేట్ పన్ను పరిధిలోకి.

రూ.ల్లో

| | |
|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 19,62,761 కోట్లు |
| మూలధన వసూళ్లు | 8,23,588 కోట్లు |
| మొత్తం బడ్జెట్ | 27,86,349 కోట్లు |
| రెవెన్యూ లోటు | 4,85,019 కోట్లు |



## రాష్ట్రం ఆశలు... అడియాసలు

- తెలంగాణపై దయ చూపని తెలుగింటి కోడలి లెక్కల పద్దు
- 'కాళేశ్వరానికి' మళ్లీ మొండిచేయే.. కాకతీయ, భగీరథలకు పైసా రాలేదు
- నీతి ఆయోగ్ సిఫారసులను కూడా పక్కనపెట్టిన మోదీ సర్కారు
- అద్భుత పథకాలని ప్రశంసలే తప్ప కాసులు విదల్చని కేంద్రం

- వివరాలు 5లో



## ఇంజనీరింగ్ ఫీజులు ఖరారు..

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మొత్తంగా 191 కాలేజీల ఫీజులపై నిర్ణయం
- నేటి నుంచి వెబ్ ఆప్షన్లు

- వివరాలు 4లో


SHRIRAM City
MONEY WHEN YOU NEED IT MOST
SHRIRAM CITY UNION FINANCE
₹50,00,000 వరకు
మీ ప్రస్తుత వ్యాపార అభివృద్ధి కొరకు రుణాలు
సంప్రదించండి
ఫోన్: 040 -30915112
లేదా ఏదేని శ్రీరామ్ బ్రాంచి
www.shriramcity.in

Venky's

ఇప్పుడు 4 సంతూర్ 'సాండల్ మరియు ఆల్మండ్ మిల్క్' సబ్బులతో పొందండి రూ. 10/- విలువ గల 1 స్పూన్ ఉచితంగా*


SANTOOR

జోయాలుక్కాస్ పాత బంగారం ఎక్స్‌చేంజ్ ఆఫర్

ఎక్స్‌చేంజ్ చేసుకోండి మీ పాత 21/22K బంగారు నగలు
అడ్వాన్స్ బుకింగ్ సౌకర్యం
అతి తక్కువ మజూరీ బంగారు నగలకు
వివాహాల కస్టమర్లకు స్పెషల్ ప్యాకేజ్
www.joyalukkas.com
Joyalukkas World's favourite jeweller
HYDERABAD: PUNJAGUTTA • KUKATPALLY • KONDAPUR • A.S RAO NAGAR I VIJAYAWADA • GUNTUR CHITTOOR • NELLORE • ONGOLE • VISAKHAPATNAM • KAKINADA • NIZAMABAD • WARANGAL KHAMMAM • KADAPA • RAJAHMUNDRY • TIRUPATI • KARIMNAGAR • ANANTAPUR • KURNOOL
11 COUNTRIES. 160 SHOWROOMS. OVER TWO MILLION LOYAL CUSTOMERS.

గెలవండి
సంబరాలు చేసుకోండి – మీ సాక్షితో

# మేకిన్ ఇండియా దిశగా మోదీ 2.0 బడ్జెట్

## లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్


లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు

న్యూఢిల్లీ

ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే–2 ప్రభుత్వం తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 2019–20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పద్దును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం సభలో సుదీర్ఘంగా చదివి వినిపించారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు సృష్టించిన నిర్మల.. సందర్భోచితంగా చిన్న చిన్న సూక్తులు వినిపిస్తూ.. సభికులను ఆకట్టుకున్నారు. బడ్జెట్‌లో తమ ప్రభుత్వ కేటాయింపులను, ప్రాధాన్యాలను స్పష్టంగా ప్రకటించారు. ప్రసంగానికి ముందు ఆర్థిక మంత్రికి స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని మోదీ, ఇతర సహచర మంత్రులు అభినందనలు తెలిపారు. సుమారు 2 గంటల 15 నిమిషాలకు పైగా ఆమె బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇంగ్లిష్‌లో ఆమె ప్రసంగించినా.. మధ్య, మధ్యలో హిందీ, తమిళం, ఉర్దు, సంస్కృత పదాలను సమయానుకూలంగా వాడారు. ఆమె కీలకమైన ప్రకటనలు చేసినప్పుడల్లా సహచర సభ్యులు బల్లలు చరుస్తూ సంతోషం వెలిబుచ్చారు. మొత్తం రూ. 27,86,349 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఆమె ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మేకిన్ ఇండియా దిశగా పలు రాయితీలు ప్రకటించారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. స్టార్టప్‌లను మరిన్ని నెలకొల్పే దిశగా చర్యలు తీసుకున్నారు. అలాగే కార్పొరేట్లకు పన్నుల్లో ఊరట కలిగించారు. కానీ సుంకం పెంపుతో పెట్రోల్, డీజిల్ రేట్లు ఒక్కసారిగా పెరిగాయి. డజన్ల కొద్దీ వస్తువులపైన దిగుమతి సుంకాన్ని విధించారు. అయితే స్టార్టప్‌లకు, గృహనిర్మాణం, కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం ద్వారా దేశాభివృద్ధిని పరుగులు పెట్టించాలని భావిస్తున్నారు. విమానయానం, బీమా, మీడియాలో విదేశీ పెట్టుబడులు ఆహ్వానిస్తామని ప్రకటించారు.

### ధనవంతులకు సర్ చార్జ్..

ఈ ఏడాది బడ్జెట్‌లో ఆదాయ పన్ను స్లాబ్‌ల్లో ఏ విధమైన మార్పులు చేయలేదు. కానీ ధనవంతుల ఆదాయానికి మాత్రం సర్‌చార్జ్ పెంచారు. రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల వరకూ పన్ను పరిధిలోని ఆదాయానికి 39 శాతం, రూ. 5 కోట్లు పైబడిన ఆదాయం సంపాదించే వారికి 42.47 శాతం సర్‌చార్జ్ విధించారు. దీనిపై ఆర్థిక మంత్రి మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి అత్యంత ధనవంతులు మరింత తోడ్పాటు అందించాలని చెప్పారు. ఇక రూ. కోటి పైబడిన నగదు ఉపసంహరణపై 2 శాతం టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది.

### బంగారంపై కస్టమ్స్ సుంకం పెంపు..

పన్ను ఆదాయంలో పెరుగుదలకు, లోటును తగ్గించడానికి ప్రభుత్వరంగ సంస్థల్లోనివాటాలను విక్రయించడానికి ఆర్థిక మంత్రి ప్రణాళికలు ప్రకటించారు. అలాగే ఆర్బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, కంపెనీల నుంచి మరింత డివిడెండ్ వచ్చేలా చూడాలన్నారు. ఇక పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ రూ.1, సెస్ రూ.1 విధించారు. బంగారం నుంచి ఆటోమొబైల్ పరికరాలు, పొగాకు ఉత్పత్తుల వరకూ డజన్ల కొద్దీ వస్తువులపై దిగుమతి సుంకాలను విధించారు. పసిడిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 12.5 శాతానికి పెంచారు.

### కార్పొరేట్‌లకు ఊరట..

కార్పొరేట్ కంపెనీలకూ ఆర్థిక మంత్రి ఊరట నిచ్చారు. రూ. 400 కోట్ల వరకూ ఆదాయం ఉన్న కంపెనీలకు కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 శాతం నుంచి 25 శాతానికి తగ్గించారు. ప్రస్తుతం రూ. 250 కోట్లు ఆదాయం ఉన్న కంపెనీలకు ఈ ట్యాక్స్ విధిస్తుండగా.. దాని పరిమితిని రూ. 400 కోట్లకు పెంచారు. దాదాపు 99.3 శాతం కంపెనీలకు ఈ తగ్గింపు వర్తిస్తుందని ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

### విద్యుత్ వాహనాలకు ప్రోత్సాహకాలు

మేకిన్ ఇండియాకు ప్రోత్సాహం దిశగా కొన్ని పెట్టుబడులు, ముడిసరుకులపై రాయితీలు ఇచ్చారు. అదే విధంగా కొన్ని వస్తువులపై సుంకాలను పెంచారు. విద్యుత్‌పై నడిచే వాహనాలను ప్రోత్సహించేందుకు ఆ వాహనాల తయారీకి కావాల్సిన పరికరాలపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల్లో ఉపయోగించే కొన్ని విడిభాగాలపై కస్టమ్స్ సుంకాన్ని పూర్తిగా ఎత్తివేశారు. వీటిపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. విద్యుత్ వాహనాలు కొనుగోలు చేయడానికి తీసుకున్న అప్పునకు సంబంధించిన వడ్డీపై అదనంగా రూ. 1.5 లక్షల ఆదాయపు పన్నును తగ్గిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఈ ఏడాది భారత ఆర్థిక వ్యవస్థ 3 ట్రిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని, ఇది ఆరో అతిపెద్ద వ్యవస్థ అని సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే సంవత్సరాల్లో దీనిని 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్లుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

### తొలిసారి ఇల్లు కొంటే..

రైతులకు నగదు సహాయం పెంపుతో పాటు ఒక కొత్త పింఛన్ పథకం తీసుకొచ్చారు. చిన్న మొత్తంలో పన్నులు కట్టేవారికి ఉపశమనం కలిగించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ. 70 వేల కోట్ల మూలధన నిధిని ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. తొలిసారి రూ. 45 లక్షల లోపు ఇల్లు కొంటే వారికి రూ. 1.5 లక్షలను అదనంగా వడ్డీ చెల్లింపులో తగ్గించాలని ప్రతిపాదించారు. బడ్జెట్‌లో కొన్ని రక్షణ పరికరాలకు ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. ఇక నిధుల సేకరణ కోసం తొలి గ్లోబల్ బాండ్‌ను ప్రభుత్వం విక్రయించనుంది. వచ్చే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలపై రూ. 100 కోట్లు వెచ్చించనున్నామని ఆమె చెప్పారు.

### ఇదీ బడ్జెట్ సమగ్ర స్వరూపం (అంకెలు రూ.కోట్లలో)

| | 2017-2018 వాస్తవ కేటాయింపులు | 2018-2019 బడ్జెట్ అంచనాలు | 2018-2019 సవరించిన అంచనాలు | 2019-2020 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు(2+3) | 14,35,233 | 17,25,738 | 17,29,682 | 19,62,761 |
| 2. పన్ను ఆదాయం | 12,42,488 | 14,80,649 | 14,84,406 | 16,49,582 |
| 3. పన్నేతర ఆదాయం | 1,92,745 | 2,45,089 | 2,45,276 | 3,13,179 |
| 4. మూలధన వసూళ్లు(5+6+7) | 7,06,740 | 7,16,475 | 7,27,553 | 8,23,588 |
| 5. రుణాల రికవరీ | 15,633 | 12,199 | 13,155 | 14,828 |
| 6. ఇతర వసూళ్లు | 1,00,045 | 80,000 | 80,000 | 1,05,000 |
| 7. అప్పులు, ఇతరత్రా వసూళ్లు | 5,91,062 | 6,24,276 | 6,34,398 | 7,03,760 |
| 8. మొత్తం వసూళ్లు(1+4) | 21,41,973 | 24,42,213 | 24,57,235 | 27,86,349 |
| 9. పథకాలుకాక ఇతర వ్యయం(10+13) | 21,41,973 | 24,42,213 | 24,57,235 | 27,86,349 |
| 10. రెవెన్యూ ఖాతా | 18,78,833 | 21,41,772 | 21,40,612 | 24,47,780 |
| 11. వడ్డీ చెల్లింపులు | 5,28,952 | 5,75,795 | 5,87,570 | 6,60,471 |
| 12. మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 1,91,034 | 1,95,345 | 2,00,300 | 2,07,333 |
| 13. మూలధన ఖాతా | 2,63,140 | 3,00,441 | 3,16,623 | 3,38,569 |
| 14. రెవెన్యూ లోటు(10-1) | 4,43,600 | 4,16,034 | 4,10,930 | 4,85,019 |
| 15. నికర రెవెన్యూ లోటు(14-12) | 2,52,566 | 2,20,689 | 2,10,630 | 2,77,686 |
| 16. ద్రవ్య లోటు [9-(1+5+6)] | 5,91,062 | 6,24,276 | 6,34,398 | 7,03,760 |
| 17. ప్రాథమిక లోటు (16-11) | 62,110 | 48,481 | 46,823 | 43,289 |




### ఇది గ్రీన్ బడ్జెట్: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి ప్రజానుకూల బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ బడ్జెట్ భవిష్యత్‌పై ఆశలు కల్పించేదిగా ఉందన్నా రు. శుక్రవారం మీడియాతో ప్రధాని మాట్లాడుతూ..‘ఈ బడ్జెట్‌తో దేశంలోని పేదలకు సాధికారత చేకూరుతుంది. పర్యావరణ పరిరక్షణ కోసం పునరుత్పాదక ఇంధనాల ఉత్పత్తిని పెంపొందించేందుకు బడ్జెట్ దృష్టి సారించింది. ఇది గ్రీన్ బడ్జెట్. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు నిర్మాణాత్మక సంస్కరణపై రోడ్‌మ్యాప్ రూపొందించాం’ అన్నారు.

### ఎన్నడూ ఇలా జరగలేదు: చిదంబరం



**న్యూఢిల్లీ:** ఇది పసలేని బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మల ప్రసంగం అస్పష్టంగా సాగడం విడ్డూరం. ఇలా గతంలో ఎన్నడూ జరగలేదు. దేశంలోని ఏ వర్గం వారికి కూడా బడ్జెట్ ద్వారా ఊరట కల్పించలేకపోయారు. వివిధ మంత్రిత్వ శాఖలకు, ముఖ్యమైన పథకాలకు కేటాయింపులు లేవు. ఆదాయ వ్యయ వివరాలు, ద్రవ్యలోటు, రెవెన్యూ లోటు వంటి వాటిని వెల్లడించలేదు.

## పెట్రోల్, బంగారం మరింత ప్రియం

- పొగాకు ఉత్పత్తులు, విదేశీ కార్లు, ఏసీల ధరలు పైపైకి
- తగ్గనున్న ‘ఎలక్ట్రిక్’ విడి భాగాలు, కెమెరా పరికరాల ధరలు
- ఫోన్ చార్జర్లు, సెట్ టాప్ బాక్సులు తక్కువ ధరలకే..

న్యూఢిల్లీ

పెట్రోల్, డీజిల్, బంగారం, వెండి ధరలు మరింత పెరగనున్నాయి. ఇటు సిగరెట్లు, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే కార్లు, ఏసీల ధరలు సైతం అధికమవనున్నాయి. పన్నులు పెరుగుతుండటంతో వీటి ధరలు కూడా పెరుగుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలు, కెమెరా పరికరాలు, మొబైల్ ఫోన్ల చార్జర్లు, సెట్ టాప్ బాక్సుల ధరలు తగ్గనున్నాయి. ‘మేకిన్ ఇండియా లక్ష్యాన్ని సుసంపన్నం చేసుకోవడంలో భాగంగా పలు వస్తువులపై సుంకాన్ని పెంచుతున్నాం..’అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇక విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్ వస్తువులపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయింపుని ఎత్తివేస్తున్నట్లు చెప్పారు. ‘దేశీయ ముద్రణ రంగానికి ఊతమిచ్చేలా పామాయిల్‌కు సంబంధించిన స్టెరాయిన్, కొవ్వు నూనెలు, వివిధ రకాల కాగితపు ఉత్పత్తులపై మినహాయింపుని తొలగిస్తున్నాం. దిగుమతి చేసుకునే పుస్తకాలపై 5 శాతం కస్టమ్ డ్యూటీ విధిస్తున్నాం.’అని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ఒక లీటర్‌పై రోడ్లు, మౌలిక సదుపాయాల సెస్ కింద రూ.1, ఎక్సైజ్ సుంకం కింద రూ.1 విధించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇక బంగారం, వెండి లాంటి విలువైన వస్తువులపై కస్టమ్స్ డ్యూటీని 10 నుంచి 12.5 శాతానికి పెంచుతున్నట్లు చెప్పారు. ఇటు బీడీలు, సిగరెట్లపై పరిమాణం, రకాన్ని బట్టి 10 పైసల నుంచి రూ.10 వరకు ఎక్సైజ్ డ్యూటీ విధించారు. అలాగే హుక్కా, జర్దాలాంటి పొగాకు ఉత్పత్తులపై 0.5 శాతం నుంచి 1 శాతం వరకు ఎక్సైజ్ డ్యూటీ విధించారు. పూర్తిగా విదేశాల్లో తయారైన వాహనాలు, విదేశీ కార్ల దిగుమతులపై 25 శాతం నుంచి 30 శాతానికి కస్టమ్స్ డ్యూటీని పెంచినట్లు చెప్పారు. ఆటో మొబైల్ పరికరాలు, వాహనాల ఇంజన్ల ఫిల్టర్లు, అద్దాలు, తాళాలపై 2.5 శాతం నుంచి 5 శాతానికి.. మార్బుల్స్‌పై 20 శాతం నుంచి 40 శాతానికి, ఏసీలపై 10 శాతం నుంచి 20 శాతానికి కస్టమ్స్ డ్యూటీని పెంచినట్లు చెప్పారు. సెరామిక్ టైల్స్, గోడకు అతికించే టైల్స్ వంటి వాటిపై 10 శాతం నుంచి 15 శాతానికి.. దిగుమతి చేసుకునే స్టెయిన్‌లెస్ స్టీల్ దాని సంబంధిత పరికరాలపై 5 శాతం నుంచి 7.5 శాతానికి కస్టమ్స్ డ్యూటీ పెంచినట్లు వెల్లడించారు. ఇక సీసీటీవీ కెమెరా/ఐపీ కెమెరా చార్జర్, చార్జింగ్ కేబుల్, లౌడ్ స్పీకర్లు, ఆప్టికల్ ఫైబర్‌లపై 15 శాతం.. డిజిటల్ వీడియో రికార్డర్ (డీవీఆర్), సీసీటీవీ కెమెరా, ఐపీ కెమెరాలపై 5 శాతం నుంచి 20 శాతం కస్టమ్ డ్యూటీ పెంచినట్లు ఆమె తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాల పరికరాలపై కస్టమ్ డ్యూటీని మినహాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకి కావాల్సిన ముడి సరుకులు, కెమెరాకు సంబంధించిన పరికరాలు, మొబైల్ ఫోన్ చార్జర్లు, సెట్ టాప్ బాక్సుల ధరలు మరింత తగ్గుతాయని వెల్లడించారు.

## సామాన్యుడికి ‘పెట్రో’ వాత

### గతేడాది ఎన్నికల ముందు సుంకాలను తగ్గించిన కేంద్రం

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల వేళ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించిన కేంద్ర ప్రభుత్వం 2019–20 బడ్జెట్‌లో వినియోగదారులకు షాకిచ్చింది. లీటర్ పెట్రోల్, డీజిల్‌లపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని రూపాయి మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. పార్లమెంటులో శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ మేరకు ప్రకటన చేశారు. అలాగే ‘రోడ్లు–మౌలికవసతుల సెస్’ కింద లీటర్ పెట్రోల్, డీజిల్‌పై మరో రూపాయిని అదనంగా పెంచుతున్నామని తెలిపారు. గతంతో పోల్చుకుంటే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కాగా, కేంద్రం తీసుకున్న నిర్ణయంతో లీటర్ పెట్రోల్ ధర రూ.2.5 వరకూ, లీటర్ డీజిల్ ధర రూ.2.3 వరకూ పెరిగింది. ఈ పెంపు కారణంగా ఖజానాకు ఏటా రూ.28,000 కోట్ల ఆదాయం చేకూరనుంది.




**చమురు దిగుమతులపై రూపాయి పెంపు..**

కేంద్రం నిర్ణయంతో లీటర్ పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.70.51కు, ముంబైలో 76.15కు చేరుకోగా, లీటర్ డీజిల్ ధర ఢిల్లీలో రూ.64.33కు, ముంబైలో రూ.67.40కు చేరుకుంది. అలాగే భారత్ దిగుమతి చేసుకుంటున్న ముడిచమురుపై టన్నుకు రూపాయి మేర సుంకాన్ని పెంచుతూ కేంద్రం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. దీనికారణంగా ఖజానాకు రూ.22 కోట్ల మేర ఆదాయం సమకూరనుంది. ఇప్పటివరకూ ముడిచమురు దిగుమతులపై టన్నుకు రూ.50 మేర జాతీయ విపత్తు అగంతుక నిధి(ఎన్‌సీసీడీ) కోసం వసూలుచేస్తున్నారు. భారత్ విదేశాల నుంచి ఏటా 220 మిలియన్ టన్నుల ముడిచమురును దిగుమతి చేసుకుంటోంది. తాజా పెంపుతో లీటర్ పెట్రోల్‌పై రూ.19.98 ఎక్సైజ్ సుంకాన్ని, లీటర్ డీజిల్‌పై రూ.15.83 సుంకాన్ని కేంద్రం వసూలుచేసినట్లు అయింది. 2018, అక్టోబర్‌లో ఎన్నికల సందర్భంగా అప్పటి ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పెట్రో ఉత్పత్తులపై లీటర్‌కు రూ.1.50 మేర సుంకాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.



# ఎర్రమంజిల్‌ను కూల్చవద్దని మరో పిల్

సాక్షి, హైదరాబాద్: ఎర్రమంజిల్‌లోని చారిత్రక భవనాన్ని కూల్చి శాసనసభ, శాసనమండలి భవనాల్ని నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ దాఖలైన మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లోనూ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇదే తరహాలో గతంలో ఉన్న పిల్స్‌తో కలిపి దీనిని కూడా 8వ తేదీన విచారిస్తామని ధర్మాసనం ప్రకటించింది. తెలంగాణ జన సమితి ఉపాధ్యక్షుడు, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు దాఖలు చేసిన మరో పిల్‌ను శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ల ధర్మాసనం విచారించింది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, జీహెచ్ఎంసీ కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. ఎర్రమంజిల్ భవనాన్ని 1870లో నిర్మించారని, చట్టసభ అనుమతి లేకుండా కూల్చివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకోవాలని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రభాకర్ కోరారు. అయితే ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయంలో జోక్యం చేసుకునే అవకాశాలు న్యాయస్థానాలకు లేవని, మంత్రి మండలి తీసుకున్న నిర్ణయంపై వివరణ కోరలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యం లో స్టే ఉత్తర్వులు జారీ చేయలేమని తేల్చి చెప్పింది. ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు ప్రభుత్వం కూడా మంచి చెడుల్ని బేరీజు వేసే ఉంటుందని వ్యాఖ్యానించింది. ప్రతివాదులు దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను 8కి వాయిదా వేసింది.






తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్**
ఇంజినీర్-ఇన్-చీఫ్ (R&B) SR, CRN & మేనేజింగ్ డైరెక్టర్, TSRDC, "e" CTN.No.1/CRN/ENC/ DCE(R)/2019-20, తేది: 03-07-2019 ప్రకారం సూర్యాపేట జిల్లాలో సంక్షేమ మరియు అభివృద్ధి కార్యకలాపాల కొరకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద 2 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుండి టెండర్ షెడ్యూళ్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు తదుపరి వివరాలను పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 16-07-2019న మ.3:30 గం. వరకు.
సం/- ఇంజినీర్-ఇన్-చీఫ్ (R&B), SR, CRN & MD, TSRDC
DIPR Ro.No.540-DP/CL/Advt/1/2019-20, Dt:05-07-2019

తెలంగాణ ప్రభుత్వం
**కమిషనర్ కార్యాలయం, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీస్**
**1) NIT No.EE/24/Tender Notice/2019** **తేది: 22-06-2019**
వరంగల్ రూరల్ జిల్లాలో1 & జనగాం జిల్లాలో 1 రూ.115 లక్షలతో 2 దేవాలయములు అభివృద్ధి, బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేది (దాఖలు) :**08-07-2019 నుండి 23-07-2019, 2) NIT No.EE/25/ETender Notice/ 2019, తేది: 22-06-2019.** ఆదిలాబాద్‌లో 1, నిర్మల్ జిల్లాలో 1 రూ. 62 లక్షలతో 2 దేవాలయాలు అభివృద్ధి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేది (దాఖలు) : **10-07-2019 నుండి 24-07-2019, 3) NIT No.EE/27/Tender Notice/2019, తేది: 03-07-2019.** రూ. 300.00 లక్షలతో కామారెడ్డి, బిర్కూర్ (మం.) తిమ్మాపూర్ (గ్రా), శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం (TTD) ఆవరణలో10 అభివృద్ధి పనులు, బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ మరియు ముగింపు తేది (దాఖలు) : **10-07-2019 నుండి 24-07-2019,** కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి మరింత సమాచారం కోసం **https://tender.telangana.gov.in** దర్శించండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్
DIPR RO. No.543-DP/CL/ADVT/1/2019-20, Dt: 05/07/2019

## 'సార్సాల ఘటనకు సర్కార్‌దే బాధ్యత'

సాక్షి, హైదరాబాద్: ఇటీవల కుమురం భీం జిల్లా సార్సాలలో జరిగిన ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాలని వివిధ వామపక్షపార్టీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం ఎంబీభవన్‌లో ఆ పార్టీల నేతలు విలేకరులతో మాట్లాడుతూ.. సార్సాలలో దాదాపు 40 ఏళ్లుగా పోడురైతులు సాగుచేసుకుంటున్న భూములకు ప్రత్యామ్నాయం చూపకుండా, తగిన పరిహారం చెల్లించకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా వారిని వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి, అటవీ సిబ్బందిని పోడు రైతుల భూముల్లోకి పంపించిందని ఆరోపించారు. సార్సాల ఘటనపై నిజనిర్ధారణకు వివిధ వామపక్షపార్టీలతో కూడిన మూడు బృందాలు వెళ్లగా, రెండింటిని పోలీసులు అడ్డుకున్నారని, ఒక బృందం సభ్యులు మాత్రం అక్కడి పరిస్థితులను తెలుసుకున్నట్టు చెప్పారు. ఈ ఘటనలో పోడురైతులు, గ్రామస్థుల తప్పేమీ లేదని తేలిందన్నారు. అటవీహక్కుల చట్టం అమలయ్యేలా, గిరిజనులకు బాసటగా వామపక్షాలు పోరాటాన్ని కొనసాగిస్తాయని తెలిపారు. వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీ నర్సింహారావు (సీపీఎం), పశ్యపద్మ (సీపీఐ), ఉపేందర్‌రెడ్డి (ఎంసీపీఐ-యూ), ప్రసాద్ (సీపీఐ-ఎంఎల్) తదితరులు పాల్గొన్నారు.

## విత్తన నాణ్యత విశ్లేషణపై శాస్త్రవేత్తలు దృష్టి సారించాలి

### వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి సూచన




సాక్షి, హైదరాబాద్: తక్కువ ఖర్చుతో విత్తన నాణ్యతను త్వరితగతిన విశ్లేషించే పద్ధతులపై విత్తన శాస్త్రవేత్తలు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారథి సూచించారు. విత్తన నాణ్యతను ప్రభావితం చేసే విత్తన నమూనాల సేకరణ, పరీక్ష పద్ధతులపై తెలంగాణ ప్రభుత్వం ఐఎస్‌టీఏ(ఇస్టా) సంయుక్తంగా నిర్వహిస్తోన్న వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్థసారథి మాట్లాడుతూ.. ఇది వరకే ఓఈసీడీ, ఐఎస్‌టీఏ విత్తన నాణ్యతపై పలు అవగాహన వర్క్‌షాప్‌లు నిర్వహించామని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 7 దేశాల నుంచి 25 మంది ప్రతినిధులు శిక్షణ పొందనున్నారని, అలాగే వర్క్‌షాప్‌లో శిక్షణతోపాటు ప్రాక్టికల్స్ కూడా ఉంటాయని తెలిపారు. విత్తన నాణ్యతను ముఖ్యంగా మొలక శాతం, తేమ శాతం ప్రభావితం చేస్తాయని అన్నారు. ఇస్టా ఉపాధ్యక్షుడు కేశవులు మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి విత్తనోత్పత్తిదారులకు వర్క్‌షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.










Cheil-1276/19

## ముగ్గురు అధికారులకు జైలు

### మల్లన్నసాగర్ భూసేకరణలో కోర్టు ఆదేశాలను ధిక్కరించడంతో హైకోర్టు తీర్పు

**సాక్షి, హైదరాబాద్:** మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి గతంలో కోర్టు జారీ చేసిన ఆదేశాలను ధిక్కరించిన ముగ్గురు అధికారులకు 3 నెలల జైలు శిక్ష, రూ.2 వేలు చొప్పున జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. సిద్దిపేట జిల్లా తోగుట మండలం వేములఘాట్‌లో వ్యవసాయ కూలీలకు తెలుగులో సమాచారం ఇచ్చి వారి అభ్యంతరాల్ని వ్యక్తిగతంగా పరిష్కరించాకే భూసేకరణ చేపట్టాలంటూ ఆర్డీవోకు హైకోర్టు గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయకుండానే భూసేకరణ ప్రక్రియ చేపట్టి కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ కె.రాజవ్వ, మరో 13 మంది హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు శుక్రవారం విచారించారు. అనంతరం సిద్దిపేట ఆర్డీవో జయచంద్రారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు గజ్వేల్ డివిజన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.వేణు, తోగుట ఎమ్మార్వో ఎల్.వీర్‌సింగ్‌లకు 3 నెలలు సివిల్ జైలు శిక్ష, రూ. రెండు వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఆర్డీవో, ఎమ్మార్వోలు కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని, కోర్టు ఉత్తర్వులు ఉన్నా సూపరింటెండెంట్ ఇంజనీర్ పనులు ప్రారంభించి కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని తీర్పులో పేర్కొన్నారు. జైలు శిక్షపై అప్పీల్ చేసుకునే నిమిత్తం ఈ తీర్పు అమలును 6 వారాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. జైలు శిక్ష సమయంలో ముగ్గురికి అయ్యే రోజు వారీ ఖర్చు రూ.150 చొప్పున పిటిషనర్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## నేడు, రేపు రాష్ట్రంలో మోస్తరు వర్షాలు

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలో శని, ఆది వారాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కొమురం భీం జిల్లాలో అధిక వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం:** కొమురం భీం జిల్లా బెజ్జూరులో 5 సెం.మీ., కాగజ్‌నగర్ 3 సెం.మీ., దహెగాన్ 3 సెం.మీ., సిర్పూరు 1 సెం.మీ., జైనూర్ 1 సెం.మీ., జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగులో 2 సెం.మీ., నర్సాపూర్ (మెదక్) 1 సెం.మీ., హయత్‌నగర్ (రంగారెడ్డి) 1 సెం.మీ, మద్దూర్(మహబూబ్‌నగర్) 1 సెం.మీ., భీమిని (మంచిర్యాల) 1 సెం.మీ.ల చొప్పున వర్షపాతం నమోదైంది.

## బాదేపల్లి, నకిరేకల్‌కు ఎన్నికల్లేవు

### ఓటర్ల జాబితా సవరణ నుంచి తొలగిస్తూ ఎస్‌ఈసీ నిర్ణయం

**సాక్షి,హైదరాబాద్:** వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి బాదేపల్లి, నకిరేకల్ మున్సిపాలిటీలుగా మనుగడలోకి రానున్న దృష్ట్యా ఇప్పట్లో వాటికి ఎన్నికలు ఉండవని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. తాజా ఓటర్ల జాబితా సవరణ నుంచి బాదేపల్లి, నకిరేకల్‌లను తొలగిస్తూ ఎస్‌ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు శుక్రవారం ఎస్‌ఈసీ కార్యదర్శి అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ రెండు గ్రామ పంచాయతీలుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 3 నగర పాలక సంస్థలు, 131 మున్సిపాలిటీల్లో ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి శుక్రవారం విడుదల చేసిన షెడ్యూల్‌లో పొరపాటున నకిరేకల్, బాదేపల్లి పేర్లను కూడా ప్రచురించారు.

## కుటుంబ సర్వేపై కేటీఆర్ హర్షం

### దేశానికే సీఎం కేసీఆర్ దిక్సూచి: కవిత



**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ తరహాలో ఇతర రాష్ట్రాలు సమగ్ర కుటుంబ సర్వే జరపాలని తాజాగా కేంద్ర ఆర్థిక సర్వే పేర్కొనడంపై టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్‌లో హర్షం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఐదేళ్ల కాలంలోనే 14.9 జీఎస్‌డీపీ వృద్ధి రేటు సాధించిందని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సర్వే వెల్లడించడంపై మాజీ ఎంపీ కవిత ఆనందం వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్ దేశానికే దిక్సూచి అని ఆమె కొనియాడారు. సమగ్ర కుటుంబ సర్వేను కూడా ఆర్థిక సర్వే ప్రశంసించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

## సమస్యలపై పోరాటాలు చేస్తాం: కోదండరాం

**సాక్షి, హైదరాబాద్:** ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. ఈ నెల 13 నుంచి టీజేఎస్ మొదటి ప్లీనరీ సమావేశాలు నాగోల్ శుభం కన్వెన్షన్‌లో జరుగుతాయని తెలిపారు. బీజేపీ పాలనలో ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఆటోమొబైల్ రంగం పడిపోయిందని, జీడీపీ కూడా చాలా తగ్గిందని పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. నూతన సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణం అంటూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.

## బాధ్యతలు స్వీకరించిన సీజీఎస్టీ కమిషనర్

**సాక్షి, హైదరాబాద్:** కస్టమ్స్ అండ్ సెంట్రల్ జీఎస్టీ తెలంగాణ కమిషనర్‌గా వస శేషగిరిరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌గా పని చేసిన బి. బెహరి అగర్వాల్ జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందారు. శేషగిరిరావు ఇప్పటి వరకు పుణేలో సెంట్రల్ జీఎస్టీ చీఫ్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు.

## ఆ కుటుంబాలకు పరిహారం విడుదల

**సాక్షి, హైదరాబాద్:** ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం విడుదల చేసింది. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేస్తూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి రజత్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 5 కుటుంబాలకు రూ.50 లక్షలు విడుదల చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన వారిలో మధిర నీటిపారుదల శాఖ జూనియర్ అసిస్టెంట్ వై.నాగరాజు, కామారెడ్డి జిల్లా చిట్యాలకు చెందిన వీఆర్‌ఏ ఎం.రాజు, తాండూరు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్, సూర్యాపేట జిల్లా మోత్కూర్ మున్సిపల్ పంప్ డ్రైవర్ వి.లింగయ్య, నల్లగొండ ఏఎమ్మార్పీ ఎస్డీసీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సోమ్లా నాయక్ ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యుల అధ్యక్షుడిగా లాలూప్రసాద్

**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (ప్రజారోగ్య విభాగం) రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ లాలూప్రసాద్ రాథోడ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్నారు. గత అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ వికారాబాద్ జిల్లా డీఎంహెచ్‌వోగా పదోన్నతిపై వెళ్లడంతో లాలూప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఆయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, సెక్రటరీ జనరల్‌గా డాక్టర్ దీన్‌దయాళ్, కోశాధికారిగా ప్రశాంత్ తదితరులను ఎన్నుకున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## 'మనూ'లో దూరవిద్యకు ఆగస్టు 1 ఆఖరు

**హైదరాబాద్:** మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ వర్సిటీలో దూరవిద్య ద్వారా పలు కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 1 చివరి తేదీగా నిర్ణయించారు. ఎంఏ (ఉర్దూ, ఇంగ్లిష్, హిస్టరీ, అరబిక్, ఇస్లామిక్ స్టడీస్), బీఏ, బీకాం, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్), డిప్లొమా కోర్సులు (టీచ్ ఇంగ్లిష్ అండ్ జర్నలిజమ్ అండ్ మాస్ కమ్యూనికేషన్), సర్టిఫికెట్ కోర్సుల్లో (ప్రొఫెషియన్సీ ఇన్ ఉర్దూ త్రూ ఇంగ్లిష్ అండ్ ఫంక్షనల్ ఇంగ్లిష్ ఫర్ ఉర్దూ స్పీకర్) చేరేందుకు అవకాశం కల్పిస్తారు. వర్సిటీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ లోనే ఈ దరఖాస్తులు పూర్తి చేయాలి. రిజిస్ట్రేషన్ రుసుముగా రూ.200 చెల్లించాలి. వివరాలకు ఫోన్ నంబర్ 040–23008463, 23120600 (ఎక్స్‌టెన్షన్–2207) సంప్రదించాలి.

## అంబేడ్కర్ వర్సిటీ ప్రవేశ పరీక్ష ఫలితాల వెల్లడి

**హైదరాబాద్:** డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీఈడీ, బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్–2019) ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను జూన్ 16న ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించారు. ఫలితాలు, ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని వారు సూచించారు.

# ఇంజనీరింగ్ ఫీజులు ఖరారు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మొత్తంగా 191 కాలేజీల ఫీజులపై నిర్ణయం
- నేటి నుంచి వెబ్ ఆప్షన్లు
- సీఎం కేసీఆర్‌కు ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి ధన్యవాదాలు

**సాక్షి, హైదరాబాద్:** ఎట్టకేలకు ఇంజనీరింగ్ కాలేజీల వార్షిక ఫీజులు ఖరారయ్యాయి. కాలేజీల ప్రవేశాలకు, విద్యార్థుల వెబ్ ఆప్షన్లకు మార్గం సుగమమైంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి జీవో 16 జారీ చేశారు. ఈ నెల 6(నేటి) నుంచి ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్లు ప్రారంభం కానున్నాయి. మొత్తం 191 కాలేజీలకు ఫీజులను ఖరారు చేసి కౌన్సెలింగ్‌కు అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు ఆయా కాలేజీల ఫీజులను చూసుకొని వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేలా చర్యలు చేపట్టినట్లు ప్రవేశాల కమిటీ కన్వీనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఇంజనీరింగ్‌లో చేరేందుకు ఇప్పటికే 53,795 మంది విద్యార్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకున్నారని, వారంతా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు. ఫీజుల ఖరారు కోసం వేగంగా చర్యలు చేపట్టి ఆమోదముద్ర వేసిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

### మూడు రకాలుగా ఫీజుల ఖరారు..

ఈ విద్యా సంవత్సరం నుంచి వచ్చే మూడేళ్లపాటు ఇంజనీరింగ్ కాలేజీల్లో అమలు చేయాల్సిన ఫీజులను ప్రభుత్వం మూడు రకాలుగా నిర్ణయించింది. కోర్టును ఆశ్రయించిన 80 కాలేజీలకు హియరింగ్ నిర్వహించి ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ(ఏఎఫ్‌ఆర్‌సీ) పూర్తిస్థాయి ఫీజులను ఖరారు చేసింది. కోర్టుకు వెళ్లని మరో 23 కాలేజీలకు కూడా పూర్తిస్థాయి ఫీజులను నిర్ణయించింది. మరో 88 కాలేజీల్లో రూ. 50 వేలలోపు ఫీజు 20 శాతం పెంపు, రూ. 50 వేల కంటే ఎక్కువ ఫీజును 15 శాతం ఫీజు పెంచుతూ తాత్కాలిక ఫీజును ఖరారు చేసింది. ఇందుకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఏఎఫ్‌ఆర్‌సీ మిగతా కాలేజీలకు ఫీజులను ఖరారు చేస్తోంది. ఇందుకోసం హియరింగ్ నిర్వహిస్తోంది. ప్రభుత్వ ఆమోదం లభించాక వాటికి పూర్తిస్థాయి ఫీజులు అమల్లోకి తేవాలని ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ఇదివరకే నిర్ణయించింది. అయితే ఈ అంశం జీవోలో లేదు. మరోవైపు ఏఎఫ్‌ఆర్‌సీ బీఫార్మసీ ఫీజుల ఖరారుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది.

### ఎన్‌ఆర్‌ఐ కోటాకు 5 వేల డాలర్లు..

బీటెక్‌లో ఎన్‌ఆర్‌ఐ కోటాలో చేరే విద్యార్థుల ఫీజును 5 వేల అమెరికన్ డాలర్లుగా ఇంజనీరింగ్ ప్రవేశాల కమిటీ నిర్ణయించింది. ఎన్‌బీఏ అక్రెడిటేషన్ ఉన్న కోర్సుల్లో చేరే విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజుకు అదనంగా రూ.3 వేలు ఏటా వసూలు చేసుకోవచ్చని నిర్ణయించింది. వన్‌టైమ్ స్పెషల్ ఫీజు (అడ్మిషన్, రిజిస్ట్రేషన్, రికగ్నైజేషన్) రూ.2 వేలుగా పేర్కొంది. స్పెషల్ సర్వీసెస్ కింద ఏటా రూ.1,000, కామన్ సర్వీసెస్ కింద రూ.1,500 వసూలు చేసుకోవచ్చని పేర్కొంది. లైబ్రరీ, కాషన్ డిపాజిట్ కింద రూ.1,000 వన్‌టైమ్ ఫీజుగా వసూలు చేసుకునేలా నిర్ణయించింది.

### క్యాపిటేషన్ ఫీజు వసూలు చేయొద్దు

ఏ కాలేజీ యాజమాన్యం కూడా డొనేషన్, క్యాపిటేషన్ ఫీజు వంటివి వసూలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఫీజుల ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫీజులను ఖరారు చేసిన కోర్సులను మాత్రమే యాజమాన్యాలు నిర్వహించాలని పేర్కొంది. ప్రస్తుతం యాజమాన్యాలు ఆన్‌లైన్‌లో అందజేసిన వివరాల ఆధారంగా ఏఎఫ్‌ఆర్‌సీ ఫీజులను ఖరారు చేసిందని, ఫిజికల్ వెరిఫికేషన్ సమయంలో ఏమైనా తేడాలు ఉన్నట్లు తేలితే వాటి ఆధారంగా ఫీజును సవరిస్తుందని స్పష్టం చేసింది.

**15 శాతంతో పెంచిన కొన్ని ప్రధాన కాలేజీల్లో ఫీజులు..**

| కాలేజీ | పాత ఫీజు | ప్రతిపాదన | కొత్త ఫీజు |
|---|---|---|---|
| వీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి | 98,500 | 2,69,772 | 1,13,275 |
| ఎస్‌ఆర్ ఇంజనీరింగ్‌కాలేజీ | 95,000 | 1,31,678 | 1,09,250 |
| ఎంవీఎస్‌ఆర్ | 95,000 | 1,57,000 | 1,09,250 |
| కిట్స్ వరంగల్ | 1,05,000 | 1,79,700 | 1,20,750 |
| విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ, సైన్స్ | 80,000 | 99,000 | 92,000 |
| నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ | 73,500 | 88,200 | 84,525 |
| కమల ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 70,000 | 1,22,000 | 80,500 |
| స్వామివివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 69,000 | 98,000 | 79,350 |
| మాతృశ్రీ ఇంజనీరింగ్‌కాలేజీ | 67,000 | 1,07,000 | 77,050 |

**పూర్తిస్థాయిలో ఖరారైన మరికొన్ని కాలేజీల ఫీజులు (కోర్టుకు వెళ్లనివి)**

| కాలేజీ | ఫీజు |
|---|---|
| సీబీఐటీ | 1,34,000 |
| ఎంజీఐటీ | 1,08,000 |
| మల్లారెడ్డి (వుమెన్) | 87,000 |
| ఏవీఎన్ | 78,000 |
| అరోరా రీసెర్చ్ అకాడమీ | 75,000 |

**కోర్టును ఆశ్రయించిన కొన్ని ప్రధాన కాలేజీలకు ఖరారైన పూర్తి ఫీజులు**

| కాలేజీ | ఫీజు (రూపాయల్లో) |
|---|---|
| వాసవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,30,000 |
| శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ | 1,30,000 |
| అనురాగ్ గ్రూపు ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ | 1,25,000 |
| వర్ధమాన్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,25,000 |
| జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 1,22,000 |
| గోకరాజు రంగరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,22,000 |
| బీవీరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నర్సాపూర్) | 1,20,000 |
| విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 1,15,000 |
| సీవీఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,15,000 |
| ముఫకంజా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,10,000 |
| గురునానక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ క్యాంపస్ | 1,07,000 |
| కేశవ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 1,03,000 |
| మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ | 1,03,000 |
| గీతాంజలి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,02,000 |
| సీఎంఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,00,000 |
| మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 1,00,000 |
| ఎంఎల్‌ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 96,000 |
| జేబీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ | 96,000 |
| గురునానక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 94,000 |
| శ్రీ ఇందు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 93,000 |
| సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 90,000 |
| బీవీఆర్‌ఐటీ (బాచుపల్లి) | 90,000 |
| ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ | 90,000 |
| భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ | 89,000 |
| వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ | 86,000 |
| విజ్ఞానభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 85,000 |
| శ్రీదేవి వుమెన్ ఇంజనీరింగ్ కాలేజీ | 85,000 |
| నల్ల నర్సింహారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ | 83,000 |
| ఏస్ ఇంజనీరింగ్ కాలేజీ | 82,000 |
| శ్రేయాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ | 81,000 |
| హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 80,000 |
| స్టాన్లీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (వుమెన్) | 78,000 |
| సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ | 78,000 |
| లార్డ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ | 78,000 |
| మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ | 78,000 |
| సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజీ | 75,000 |

# ఉపాధికి ఏంకావాలో చెప్పండి

- చింతమడక వాసులకు హరీశ్‌రావు సూచన
- సీఎం పర్యటన కోసం ఏర్పాట్లు



**సిద్దిపేట రూరల్:** ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తన స్వగ్రామమైన చింతమడకకు రానున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, పోలీసు కమిషనర్ జోయల్ డేవిస్‌లు శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తున్న కేసీఆర్ ఒక రోజు మొత్తం గ్రామంలోనే గడపనున్నారు. అలాగే గ్రామస్తులతో కలసి సీఎం కేసీఆర్ కుటుంబ సహపంక్తి భోజనం చేయనుండడంతో హరీశ్‌రావు, కలెక్టర్ భోజనశాల ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని కూడా పరిశీలించారు. అదేవిధంగా సభాస్థలం, హెలిప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గ్రామస్తులు, అధికారులు చేస్తున్న సర్వేకు సహకరించాలని, తమ ఉపాధికి అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ. 5 లక్షలు అందజేస్తామని, ఇంటి స్థలం కూడా లేనివారికి డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. ఆటో, హార్వెస్టర్, అసైన్డ్ భూములు, పట్టా భూములు ఉన్నవారికి పాడిపశువులు, ట్రాక్టర్‌లు పొందేలా, పౌల్ట్రీ ఫాం వంటివి కావాల్సిన వారు సర్వేలో రాయించుకోవాలని చెప్పారు. సర్వేలో ప్రజలు కోరుకున్న వాటిని అందించి తద్వారా వారు మంచి ఆదాయాన్ని సంపాదించుకుని ఆర్థికంగా ఎదగాలనేదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. నామమాత్రంగా కాకుండా ఎక్కువకాలం ఆదాయం పొందే దిశగా ప్రజలు ఆలోచించాలన్నారు. రోడ్ల నిర్మాణం, మురికి కాలువల నిర్మాణానికి ఇళ్ల యజమానులు సహకరించాలని, ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉంటే డబుల్‌బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పారు.

### ప్రత్యేక గుర్తింపు కార్డులివ్వాలి..

సీఎం కేసీఆర్ రాక సందర్భంగా గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉండడంతో చింతమడక వాసులకు ప్రత్యేక గుర్తింపు కార్డులివ్వాలని హరీశ్‌రావు అధికారులకు సూచించారు.

## ఆగస్టు రెండో వారంలోగా పుర ఎన్నికలు

**నేడు పోలీస్, మున్సిపల్ అధికారులతో ఎస్‌ఈసీ కీలక భేటీ**

**సాక్షి, హైదరాబాద్:** నగర/పురపాలక సంఘాల ఎన్నికలపై శనివారం స్పష్టత రానుంది. ఎన్నికల సన్నద్ధతపై డీజీపీ, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో పాటు ప్రింటింగ్, స్టేషనరీ విభాగ అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) సమావేశం నిర్వహిస్తోంది. అనంతరం పురపోరు ముహూర్తంపై స్పష్టత రానుంది. జూలై 2న పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం మున్సిపాలిటీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన సాగుతోంది. సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోన్న సర్కారు.. ఇందుకోసం ముందస్తు కసరత్తు ప్రక్రియ మొదలుపెట్టింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు, వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు, ఫొటో ఓటర్ల తుది జాబితా ప్రచురణ, వార్డు, చైర్‌పర్సన్, మేయర్ స్థానాలకు రిజర్వేషన్లను ఈనెల 18లోపు పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ పూర్తి చేశాక.. ఎన్నికల నిర్వహణ బాధ్యతను ఎస్‌ఈసీ తీసుకోనుంది. ఈ నెల 19 కల్లా మున్సిపల్ శాఖ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేసి జాబితాను ఎస్‌ఈసీకి అందజేస్తుందని సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికలను ఆగస్టు రెండో వారంలోపు పూర్తి చేసే దిశగా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## నేడు అమిత్ షా రాక

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 6న దేశవ్యాప్తంగా చేపట్టే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారు. శంషాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించనున్నారు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, 4:15 గంటలకు రంగారెడ్డి జిల్లాలోని పహాడీషరీఫ్ సమీపంలో ఉన్న మామిడిపల్లి గ్రామం రంగనాయకుల తండాలో గిరిజన మహిళ సోనీకి పార్టీ సభ్యత్వాన్ని అందజేస్తారు. 4:30 గంటలకు శంషాబాద్‌లోని కేఎల్‌సీసీ కన్వెన్షన్ సెంటర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆ తరువాత 7:15కు నోవాటెల్ హోటల్‌కు వెళతారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా పార్టీలోకి చేరికలు ఉండకపోవచ్చని అంటున్నారు. అయితే పార్టీలో చేరాలనుకునే నాదెండ్ల భాస్కర్‌రావు వంటి ముఖ్య నేతలు కొందరు అమిత్ షాతో భేటీ కానున్నట్లు తెలిసింది. అనంతరం రాత్రి 9కి ఢిల్లీకి బయలుదేరి వెళతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## కొలువు తీరిన జెడ్పీలు

**సాక్షి, హైదరాబాద్:** కొత్త జిల్లాల్లో జెడ్పీపీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు శుక్రవారం కొలువుతీరారు. వివిధ జిల్లాల్లో మొదట జెడ్పీటీసీ సభ్యుల ప్రమాణం అనంతరం చైర్‌పర్సన్లు, వైస్‌చైర్‌పర్సన్లు, కోఆప్టెడ్ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్లు జెడ్పీ చైర్‌పర్సన్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ప్రమాణ స్వీకారంలో పాల్గొని నూతన పాలక మండళ్లకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని (ఉమ్మడి ఖమ్మడి జిల్లా పరిధిలోని 4 జెడ్పీలు మినహా) మిగతా జిల్లాల్లో జెడ్పీపీల్లో పాలక మండళ్ల బాధ్యతలు చేపట్టాయి.

## కొత్త జోనల్ విధానంలో పోస్టుల వర్గీకరణ

**8వ తేదీ కల్లా ప్రభుత్వానికి వివరాలివ్వాలి: ఎస్‌కే జోషి**

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం అమల్లోకి వచ్చిన కొత్త జోనల్ విధానం ఆధారంగా ప్రభుత్వ శాఖల్లో కేడర్ స్ట్రెంగ్త్ పోస్టుల విభజన చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి వివిధ శాఖాధిపతులను ఆదేశించారు. వారి వివరాలను ఈ నెల 8లోగా ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కొత్త ప్రెసిడెన్షియల్ ఆర్డర్, హరితహారంపై ఆయన సమీక్ష జరిపారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు చెందిన హెచ్‌ఓడీల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కార్యదర్శులు జీఏడీకి జూలై 12 నాటికి పంపాలని ఆయన స్పష్టం చేశారు. పోస్టులను జిల్లా, జోనల్, మల్టీ జోనల్, రాష్ట్రస్థాయి పోస్టులుగా వర్గీకరించిన అనంతరం కొత్త సర్వీసు రూల్స్ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యక్ష నియామకాల ద్వారా ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌ఓడీ, యూనిట్ ఆఫీస్, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాల వివరాల జాబితాను జీఏడీకి సమర్పించాలన్నారు.

**అటవీ భూముల నోటిఫై..**

రెవెన్యూ రికార్డులతో, అటవీ రికార్డులను పరిశీలించి అటవీ భూములను నోటిఫై చేసే ప్రక్రియ ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని జోషి కోరారు. నాగర్‌కర్నూలు, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీమ్ అసిఫాబాద్, మహబూబాబాద్, అదిలాబాద్ జిల్లాల్లో ఇంకా 16 లక్షల ఎకరాల రికార్డులను పరిశీలించే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అటవీ హక్కు పట్టాలు, పోడు వ్యవసాయం సమస్యలను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని, తద్వారా అడవుల లోపలా, బయట హరితహారం ద్వారా పచ్చదనం పెంచటం వీలవుతుందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారన్నారు.

## సీబీఐ ఏడీ నాగేశ్వరరావుకు డిమోషన్

**న్యూఢిల్లీ:** కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) అదనపు డైరెక్టర్ బాధ్యతల నుంచి ఎం.నాగేశ్వరరావును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. 1986 ఒడిశా కేడర్‌కు చెందిన ఆయనను అగ్నిమాపక దళ, పౌర రక్షణ, హోంగార్డుల డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులిచ్చింది. శుక్రవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ నియామకాల కమిటీ సమావేశం జరిగిన కొద్ది గంటల్లోనే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. సీబీఐతో పోలిస్తే ఫైర్ సర్వీసెస్‌ను తక్కువ కేటగిరీ డిపార్ట్‌మెంట్‌గా భావిస్తారు. సీబీఐ అదనపు డైరెక్టర్‌గా ఉన్న ఆయనను అదనపు డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గించినట్లవుతుంది. అంటే ఫైర్ సర్వీసెస్ డీజీ పోస్టు.. సీబీఐలో అదనపు డైరెక్టర్ జనరల్ స్థాయికి సమానమైంది. ఒక రకంగా ఆయనకు ఇది డిమోషన్ లాంటిది.

## నళినికి పెరోల్

**చెన్నై:** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నళినీ శ్రీహరన్‌కు మద్రాస్ హైకోర్టు నెల రోజుల పాటు పెరోల్ మంజూరు చేసింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎం.నిర్మల్ కుమార్‌ల ధర్మాసనం ఉత్తర్వులు వెలువరించింది. పెరోల్‌పై నళినీని విడుదల చేయడానికి సంబంధించిన ప్రక్రియను పదిరోజుల్లోపు పూర్తి చేయాలని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పెరోల్ మీద ఉన్నప్పుడు నళినీ ఎలాంటి ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని, రాజకీయ నాయకులనెవరినీ కలవడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

## వైగోకు ఏడాది జైలు శిక్ష

### దేశద్రోహం కేసులో కోర్టు తీర్పు

**సాక్షి ప్రతినిధి, చెన్నై:** రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేయబోతున్న ఎండీఎంకే చీఫ్ వైగోకు కోర్టు షాకిచ్చింది. 2009లో నమోదైన దేశద్రోహం కేసులో శుక్రవారం కోర్టు వైగోని దోషిగా తేల్చింది. అతనికి ఏడాది పాటు సాధారణ జైలు శిక్ష విధించింది. ఐపీసీ సెక్షన్ 124ఎ (దేశద్రోహం) ప్రకారం ప్రభుత్వానికి వైగో వ్యతిరేకంగా ప్రసంగించారన్న కేసులో ఎంపీలు, ఎమ్మెల్యేల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు జడ్జి శాంతి ఈ ఉత్తర్వులు వెలువరించారు. రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న వైగోకి చట్టపరమైన అడ్డంకులు ఏమీ లేవని సీనియర్ న్యాయవాది పి.విల్సన్ తెలిపారు. ఆయన తరపు లాయర్ అభ్యర్థన మేరకు ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేయడానికి అనుమతిస్తూ శిక్ష అమలుకు ఒక నెలపాటు వెసులుబాటునిచ్చారు.

# హరేన్‌ను కాల్చి చంపింది అస్ఘరే

- పోటా కోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- జీవితఖైదు ఖరారు చేసిన అత్యున్నత న్యాయస్థానం
- గుజరాత్ మాజీ హోంమంత్రి హత్య కేసులో కీలకమలుపు
- ప్రస్తుతం నల్లగొండ జైలులో ఉన్న అస్ఘర్ అలీ



**సాక్షి, హైదరాబాద్:** గుజరాత్ మాజీ హోం మంత్రి హరేన్ పాండ్య హత్య కేసు విచారణలో కీలకమలుపు చోటుచేసుకుంది. మహ్మద్ అస్ఘర్ అలీ హంతకుడని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ కేసుకు సంబంధించి 2011లో గుజరాత్ హైకోర్టు కొట్టివేసిన శిక్షల్ని అమలు చేయాలంటూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చింది. 2003 మార్చి 26న జరిగిన ఈ హత్యకేసులో అస్ఘర్ అలీతోపాటు మరో 11 మందికి అహ్మదాబాద్ పోటా కోర్టు విధించిన జీవితఖైదు శిక్షను సమర్థించింది. దీంతో పీడీ యాక్ట్ కింద నల్లగొండ జైల్లో ఉన్న అస్ఘర్‌అలీ గుజరాత్ జైలుకు వెళ్లడం తప్పనిసరైంది. హరేన్‌పాండ్యపై తుపాకీ ఎక్కుపెట్టి, కాల్చి చంపింది అస్ఘర్ అలీనే అని అప్పట్లో సీబీఐ నిగ్గు తేల్చిన విషయం తెలిసిందే. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్యకేసులోనూ అస్ఘర్ నిందితుడిగా ఉన్నాడు. నల్లగొండకు చెందిన మహ్మద్ అస్ఘర్ అలీకి జునైద్, అద్నాన్, ఛోటు అనే పేర్లు కూడా ఉన్నాయి. 1992 డిసెంబర్‌లో జరిగిన బాబ్రీమసీదు విధ్వంసం తర్వాత ఉగ్రవాద చర్యలపట్ల ఆకర్షితుడయ్యాడు. కశ్మీర్‌కు చెందిన ముస్లిం ముజాహిదీన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నాడు. పాకిస్తాన్‌కు వెళ్లి అక్కడి ఉగ్రవాద శిక్షణాశిబిరాల్లో తుపాకులు కాల్చడం, ఆర్డీఎక్స్ బాంబులను పేల్చడంపై శిక్షణ తీసుకున్నాడు. తిరిగి వచ్చి నల్లగొండకు చెందిన మహ్మద్ అబ్దుల్ బారిసహా మరికొందరితో కలసి ముఠా ఏర్పాటు చేశాడు.

### హత్య కేసుల్లోని నిందితుడిని తప్పించి...

బాబ్రీని కూల్చివేసిన 'కర సేవకులు'అనే ఆరోపణలపై నగరంలో 2 హత్యలు జరిగాయి. 1993 జనవరి 22న వీహెచ్‌పీ నేత పాపయ్య గౌడ్, అదే ఏడాది ఫిబ్రవరి 2న మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నందరాజ్ గౌడ్ హత్య కేసుల్లో మీర్జా ఫయాజ్ బేగ్‌ను కోర్టు దోషిగా తేల్చి జీవితఖైదు విధించింది. చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్న అస్ఘర్‌ను మిగిలిన కేసుల విచారణ నిమిత్తం పోలీసులు తరచూ నాంపల్లి కోర్టుకు తీసుకువచ్చేవారు. ఈ క్రమంలో అస్ఘర్, బారి తదితరులు 1996 డిసెంబర్ 19న నాంపల్లి కోర్టు నుంచి మీర్జా ఫయాజ్‌ను తప్పించారు. కశ్మీర్‌కు పంపించి ముస్లిమ్ ముజాహిదీన్ ఉగ్రవాదులతో కలిసి పనిచేసేలా సంబంధాలు కల్పించాడు. జైలు నుంచి తప్పించుకున్న మీర్జా కొన్నిరోజులకే అక్కడ జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో భద్రతాదళాల చేతిలో హతమయ్యాడు.

**నాంపల్లి వద్ద పట్టుబడి...**

**1997** ఫిబ్రవరిలో అస్ఘర్, బారిసహా పదిమంది నిందితుల్ని సిటీ పోలీసులు నాంపల్లి వద్ద పట్టుకున్నారు. ఆ సమయంలో వీరి వద్ద నుంచి 3 కిలోల ఆర్డీఎక్స్, 3 హ్యాండ్ గ్రనేడ్లు, రెండు పిస్టళ్లు, 40 రౌండ్ల తూటాలు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో భారీ విధ్వంసం సృష్టించడానికి కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. కేసును విచారిస్తుండగా మీర్జా ఎస్కేప్‌లో అస్ఘర్ పాత్ర కీలకమనే విషయం వెలుగులోకి వచ్చింది. హరేన్‌పాండ్యను హత్య చేయడానికి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు 2003లో కుట్ర పన్నాయి. ఈ బాధ్యతల్ని గుజరాత్‌కు చెందిన లిక్కర్ డాన్, ఉగ్రవాది రసూల్‌ఖాన్ పార్తి ద్వారా అస్ఘర్‌కు అప్పగించాయి. 2003 మార్చి 26న హరేన్ తన ఇంటి సమీపంలో వాకింగ్ చేస్తుండగా కారులో వెళ్లిన అస్ఘర్ ఐదురౌండ్లు కాల్చడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. సీబీఐ దర్యాప్తు చేపట్టి అదే ఏడాది ఏప్రిల్ 17న మేడ్చల్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో అస్ఘర్ తదితరులను పట్టుకుంది. సుదీర్ఘకాలం గుజరాత్‌లోని సబర్మతి జైల్లో ఉన్న వీరిపై విచారణ జరిపిన అహ్మదాబాద్‌లోని పోటా కోర్టు అస్ఘర్ తదితరులను దోషులుగా తేల్చింది. అస్ఘర్‌కు జీవితఖైదు విధించింది. 2011లో ఈ కేసు గుజరాత్ హైకోర్టులో వీగిపోవడంతో వాళ్లు బయటపడ్డారు. హైకోర్టు తీర్పును ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీన్ని విచారించిన సుప్రీంకోర్టు పోటా న్యాయస్థానం విధించిన శిక్షల్ని సమర్థిస్తూ తాజాగా తీర్పు వెలువరించింది.



పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులపై లీటరుకు రూ. 2 సెస్ విధిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. ముఖ్యంగా టీఎస్ఆర్టీసీకి డీజిల్ భారం మోయక తప్పని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలు రకాల నష్టాలతో కూరుకుపోయిన ఆర్టీసీకి ఈ భారం మోయక తప్పని పరిస్థితి తలెత్తింది. నెలకు దాదాపు రూ.5 కోట్ల వరకు అదనపు భారం పడనుంది.

## కానరాని 'దారి'

- తెలంగాణ రోడ్డు ప్రాజెక్టులపై నీళ్లు చల్లిన కేంద్ర బడ్జెట్
- నేటికీ నెరవేరని విభజన హామీలు

**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పంపిన రోడ్డు ప్రాజెక్టుల ప్రతిపాదనలకు చోటు దక్కలేదు. 3,000 కిలోమీటర్ల జాతీయ రహదారులకు డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్)లు సమర్పించినా బడ్జెట్‌లో వాటి ఊసు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్ర నిరాశపరిచింది. వీటికి రూ. 4,000 కోట్లు ఇవ్వాలని జాతీయ రహదారుల విభాగం, భారత రహదారుల ప్రాధికార సంస్థలు కేంద్రానికి నివేదించాయి. ఇందులో రూ. 2500 కోట్లను జాతీయ రహదారుల విభాగం కోరగా రూ. 1,500 కోట్లను ఎన్‌హెచ్‌ఏఐ కోరింది. అయినా కేంద్రం ఈ ప్రతిపాదనలపై స్పందించలేదు.

**సగం ఖర్చు భరిస్తామన్నా..**

వాస్తవానికి రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి అత్యవసరం. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న 3,155 కి.మీ.ల రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించేందుకు కేంద్రం అంగీకరించింది. ఇందులో ఇప్పటికే 1,388 కి.మీ.ల మేర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించింది. మిగిలిన 1,767 కి.మీ.ల మేర రోడ్ల గుర్తింపును ఖరారు చేయకుండా తాత్సారం చేస్తోంది. జాతీయ రహదారుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ, ఇతర ఖర్చుల్లో సగం వరకు భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా కేంద్రం మీనమేషాలు లెక్కించడంపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

**రీజినల్ రింగ్ రోడ్ ప్రస్తావన ఎక్కడ?**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ అంశాన్ని నిర్మలా సీతారామన్ మాటమాత్రమైనా ప్రస్తావించలేదు. ఈ రోడ్డుకు ఎన్నికల ముందు సూత్రప్రాయ అంగీకారం తెలిపింది. ఎన్నికల తర్వాత దీనికి అనుమతులు రాగానే పనులు చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం అనుకుంది. 332 కి.మీ. పొడవైన ఈ ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

## తెలంగాణకు మొండిచేయి: వినోద్



**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్ 2019లో తెలంగాణకు మొండిచేయి చూపించారని మాజీ ఎంపీ వినోద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను ప్రసంగంలోనూ పరిగణనలోకి తీసుకోకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. 'హర్ ఘర్ జల్' కింద రాష్ట్రానికి ఎలాంటి నిధులు రాలేదని తెలిపారు. మిషన్ భగీరథకు రూ.19 వేల కోట్లు కేటాయించాలని సిఫార్సు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.6,400 కోట్లే కేటాయించడమేంటని ప్రశ్నించారు. 3 వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల ప్రతిపాదనలను కూడా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. జాతీయ హోదా కోరుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై తాము అధ్యయనం చేయలేదని చెప్పడం విడ్డూరమన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష: రేవంత్



**సాక్షి, న్యూఢిల్లీ:** బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి అధిక పన్నులు తీసుకుంటూ, బడ్జెట్‌లో మాత్రం అత్యల్ప నిధులు కేటాయిస్తోందని విమర్శించారు. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ లాంటి రాష్ట్రాలు ఒక రూపాయి పన్ను కడుతూ.. రెండు రూపాయల నిధులు పొందుతున్నాయని, అదే దక్షిణాది రాష్ట్రాలు ఒక రూపాయి పన్ను కడితే.. కేంద్రం 65 పైసలు మాత్రమే ఇస్తూ వివక్ష చూపుతోందని మండిపడ్డారు. టీఆర్ఎస్ చేతకానితనం వల్ల కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించలేదన్నా రు. తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతున్నా వ్యక్తిగత కేసులకు భయపడి కేసీఆర్ నోరుమెదపట్లేదని విమర్శించారు.

## నిరాశాజనకంగా బడ్జెట్: ఉత్తమ్



**సాక్షి, న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్ పూర్తిగా నిరాశపరిచిందని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, రైతులను ఆదుకొనేందుకు కొత్త పథకాలు ప్రవేశపెడతారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. దేశంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే వారిని ఆదుకొనేందుకు కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు.

## 'నిధులు కేటాయించకపోవడం బాధాకరం'



**సాక్షి, న్యూఢిల్లీ:** తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు జరపకపోవడం బాధాకరమని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. విభజన చట్టంలో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎయిమ్స్‌కు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించలేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం అన్యాయమని, దీనిపై ఆందోళన చేపడతామని చెప్పారు.

## ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్: మల్లు రవి




**సాక్షి, హైదరాబాద్:** కేంద్రం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి విమర్శించారు. ఈ బడ్జెట్ పాలకులకు, వ్యాపారులకు అనుకూలంగా ఉందన్నారు. తెలంగాణకు సంబంధించి ఇందులో ఒక్క అంశాన్ని కూడా ప్రస్తావించకపోవడం దారుణమని మండిపడ్డారు. విభజన చట్టంలోని అంశాలపై కేంద్రానికి చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు.

## తెలంగాణకు ఒరిగిందేమీ లేదు: పొన్నం



**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌లో స్పష్టత లోపించిందని, తెలంగాణకు ఈ బడ్జెట్ వల్ల ఒరిగిందేమీ లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేంద్రం.. నిరుద్యోగుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో మండిపడ్డారు.

## 'రైతుల ఆదాయం పెంపుపై చిత్తశుద్ధి ఏది?'




**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్ నిరుత్సాహ పరిచిందని, రైతుల ఆదాయం పెంచేందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆరోపించింది. రైతులకే కాకుండా సామాన్యుల ఆదాయం పెంచేలా బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు లేవని కిసాన్ సెల్ ఆలిండియా వైస్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ.. పంటలకు కనీస మద్దతు ధరను ఆశించిన మేర పెంచలేదన్నారు.

## ఇది సమ్మిళిత బడ్జెట్: కిషన్‌రెడ్డి



**సాక్షి, హైదరాబాద్:** 'ఇది సరికొత్త భారత, సమ్మిళిత బడ్జెట్. అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి సంబంధించిన ప్రణాళికలు ఈ బడ్జెట్‌లో ఉన్నాయి. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా, స్థిరాస్తి, విద్య, వైద్యం, పర్యాటకం, పర్యావరణం ఇలా అన్ని రంగాలకు ఊతానిచ్చే చర్యలు చేపట్టారు' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## సంక్షేమం లక్ష్యంగా బడ్జెట్: కె.లక్ష్మణ్



**సాక్షి, హైదరాబాద్:** దేశంలోని 130 కోట్ల మంది ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. గ్రామీణ పేదల అభ్యున్నతికి ఈ బడ్జెట్ తోడ్పడుతుందని అన్నారు. పట్టణ, మధ్యతరగతి ప్రజలు, రైతులను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ చారిత్రాత్మకమన్నారు.

## విభజన హామీలేమయ్యాయి: చాడ

**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్ తెలంగాణకు నిరాశ మిగిల్చింది. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలు, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన వర్సిటీ, బయ్యారం స్టీల్ ప్లాంట్ అంశాల ఊసే లేదు. రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని, పసుపు బోర్డు హామీని విస్మరించింది.

## కార్పొరేట్లకు కానుకగా బడ్జెట్: తమ్మినేని

**సాక్షి, హైదరాబాద్:** ఎన్నికల తర్వాత కార్పొరేట్ శక్తులకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన కానుకగా కేంద్ర బడ్జెట్ ఉంది. ఈ బడ్జెట్ భారీగా విదేశీ, కార్పొరేట్ శక్తులకు లాభించేది ఉంది. బడ్జెట్‌లో దేశానికి కీలకమైన వ్యవసాయ రంగం మాటే లేదు. రైతుల రుణమాఫీ ప్రస్తావనే లేదు. రైల్వే, రోడ్లు వంటి రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులతోపాటు విదేశీ పెట్టుబడులు ప్రోత్సహించడం సరికాదు.

# రాష్ట్రం ఆశలు... అడియాసలు

### తెలంగాణపై దయ చూపని తెలుగింటి కోడలి లెక్కల పద్దు

- కాళేశ్వరానికి మళ్లీ మొండిచేయే
- కాకతీయ, భగీరథలకు పైసా లేదు
- నీతి ఆయోగ్ సిఫారసులనూ పక్కనపెట్టిన మోదీ సర్కారు
- అద్భుత పథకాలని ప్రశంసలే తప్ప కాసులు విదల్చని కేంద్రం
- పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలకూ దక్కని ప్రాధాన్యత
- కొత్త సంక్షేమ పథకాల అమలుకు నిధుల కటకట

**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వ పూర్తిస్థాయి బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చే నిధులను బట్టి పూర్తిస్థాయి బడ్జెట్ పెడదామనుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిరాశే మిగిలింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టు అంశాన్నీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు, విజ్ఞప్తులు బుట్టదాఖలయ్యాయి. కనీసం నీతి ఆయోగ్ సిఫారసులను కూడా పరిగణనలోకి తీసుకోకుండానే రాష్ట్రానికి చెందిన ఉపయుక్త ప్రాజెక్టులకు కూడా కేంద్రం నిధులు కేటాయించలేదు. మొత్తం బడ్జెట్‌లో పన్నుల వాటా కింద రాష్ట్రానికి రూ. 19 వేల కోట్లకుపైగా చూపిన కేంద్రం... ఈసారి కూడా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. మొత్తంమీద కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి ప్రయోజనం ఏమీ లేదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు పెదవి విరుస్తున్నాయి. ఈ బడ్జెట్‌పై సీఎం కేసీఆర్ కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం.

**కాళేశ్వరంపై కరుణ లేదు...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని లేదంటే రూ. 20 వేల కోట్ల ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలు మార్లు కేంద్రాన్ని కోరింది. స్వయంగా సీఎం కేసీఆర్ కూడా ప్రధానిని కలసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లిన ఆర్థికశాఖ అధికారులు కూడా మరోసారి ఈ ప్రతిపాదనను అధికారికంగా కేంద్రం ముందుంచారు. కానీ 2019–20 బడ్జెట్‌లో కేంద్రం ఒక్క రూపాయిని కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు కేటాయించలేదు.

**కాపీ కొట్టారు కానీ కాసులివ్వలేదు...**

మిషన్ భగీరథ పథకాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశవ్యాప్తంగా జలశక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్రం.. మన పథకానికి మాత్రం డబ్బులివ్వలేదు. రాష్ట్రంలో ఇంటింటికీ నల్లా నీరు అందించే ఈ ప్రాజెక్టుకు రూ. 19,500 కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో అడుగుతోంది. నీతి ఆయోగ్ కూడా ఈ పథకం అద్భుతమని ప్రశంసించి నిధులివ్వాలని కేంద్రానికి సిఫారసు కూడా చేసింది. అయినా నీతి ఆయోగ్ సిఫారసులను, ప్రశంసలను కేంద్రం పట్టించుకోలేదు. మిషన్ కాకతీయ పథకానికి కూడా రూ. 5 వేల కోట్లు కేటాయించాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసినా ఈ పథకం గురించి కూడా కేంద్రం పట్టించుకోలేదు. అయినా దేశవ్యాప్తంగా జలశక్తి పథకానికి రూ. 10 వేల కోట్లు ఎలా సరిపోతాయనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఒక్క తెలంగాణలోనే మిషన్ భగీరథకు రూ.40 వేల కోట్లు అవసరం కానుండగా దేశవ్యాప్తంగా రూ.10 వేల కోట్లు ఎలా సరిపోతాయని ఉన్నతస్థాయి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ, రైల్వే లైన్లు లాంటి అంశాలను కూడా కేంద్రం పక్కన పడేయడం గమనార్హం.



### కొత్త పథకాలకు కటకటే...!

రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్న ఏ ఒక్క పథకానికి కూడా కేంద్రం నిధులు కేటాయించకపోవడం రాష్ట్ర ఖజానాపై ప్రభావం చూపనుంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఇప్పటికే అమల్లో ఉన్న సంక్షేమ పథకాలు, నెలవారీ సాధారణ ఖర్చులకు రాష్ట్ర ఖజానా నుంచి తీసినా కేంద్ర సాయంతో కొత్త సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ ఈ లెక్కలు తప్పడంతో ఇప్పుడు కొత్త సంక్షేమ పథకాల అమలుకు కటకట ఎదురుకానుంది. ఉద్యోగులకు పీఆర్సీ అమలు, నిరుద్యోగ భృతి లాంటి వాటి అమలుకు ఆర్థిక వెసులుబాటు కష్టమేనని, కొత్త పథకాల అమలులో జాప్యం జరుగుతుందని అధికార వర్గాలంటున్నాయి.

## ఊసేలేని కాళేశ్వరం జాతీయ హోదా

### కేంద్ర బడ్జెట్‌లో మొండిచెయ్యి.. రాష్ట్రం ఆశలపై నీళ్లు

**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌కు కేంద్రం మొండిచెయ్యి చూపింది. రాష్ట్రంలో 70 శాతం భూభాగానికి సాగునీటిని అందించే ప్రాజెక్టుకు నిధులిచ్చి ఆదుకోవాలని కోరినా కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎక్కడా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తావన రాలేదు. బడ్జెట్ కసరత్తులో భాగంగా రాష్ట్రాల ప్రతిపాదనలు, సూచనలు తీసుకొనేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి ఆధ్వర్యంలో జూన్ 21 జరిగిన సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం తరఫున ఈ భేటీకి హాజరైన ఆర్థిక వ్యవహారాల ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జాతీయ హోదా అంశాన్ని ప్రస్తావించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.88 వేల కోట్లు ఖర్చవుతున్నాయని, వాటిలో అధిక భాగం కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా సమీకరించిన అప్పులేనని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. జూన్ 24న రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ప్రసంగించిన టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు కూడా జాతీయ హోదాకై డిమాండ్ చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన చేయలేదు. జాతీయ హోదా అంశాన్ని పూర్తిగా విస్మరించింది. ఇక మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులకు నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు నిధులివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినా ఈ అంశాలను సైతం పక్కనపెట్టింది. ప్రధానమంత్రి కృషి సించయ్ యోజన కింద రాష్ట్రం నుంచి 11 ప్రాజెక్టులకు నిధులు అందాల్సి ఉంది.

## పెట్రోల్‌పై రూ.2.69, డీజిల్‌పై రూ.2.65

- రాష్ట్రంలో భారీగా పెరిగిన పెట్రో ధరలు
- కేంద్ర బడ్జెట్‌లో సుంకాలు పెంచడంతో ధరల పెరుగుదల
- రాష్ట్ర సుంకాలు కలుపుకొని మరింత వడ్డన
- పెట్రోల్ రూ.77.57, డీజిల్ ధర రూ.72.71

**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పెట్రోల్, డీజిల్‌పై అదనపు సుంకాలు విధించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ రూ.74.88 ఉండగా, అది రూ.77.57కు చేరింది. అంటే పెట్రోల్‌పై రూ.2.69 పెరిగింది. డీజిల్ ధర బుధవారం లీటర్ రూ.70.06 ఉండగా, అది రూ.72.71కి చేరింది. అంటే డీజిల్‌పై రూ.2.65 పెరిగింది. పెట్రోల్, డీజిల్ ఒక్కో లీటర్‌పై 1 శాతం చొప్పున విధించిన స్పెషల్ ఎక్సైజ్ డ్యూటీ, సెస్‌తో పాటు రాష్ట్రం పరిధిలోని ఇతరత్రా సుంకాలతో కలిపి ఈ మేర పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఈ ప్రభావం తెలంగాణలోని 90 లక్షల వాహనదారులపై పడనుంది. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే 60 లక్షల వాహనాలున్నాయి. ముఖ్యంగా సరుకు రవాణాపై ఈ భారం ఎక్కువ ఉంటుంది. పెరిగిన ధరలకు అనుగుణంగా నిత్యావసరాలు, కూరగాయాలు, పండ్ల ధరలు పెరిగే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్ ధరల్లో దాదాపు సగానికిపైగా పన్నుల భారమే ఎక్కువగా ఉంటోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గుతున్నా పెట్రో ధరలు మాత్రం దిగిరావట్లేదు.

**పన్నులతో బాదుడు..**

పెట్రో ఉత్పత్తులపై రెండు రకాల పన్నుల విధిస్తుండటంతో వినియోగదారుల జేబులు గుల్లవుతున్నాయి. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీ, రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ విధిస్తున్నాయి. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీ కింద పెట్రోల్‌పై రూ.17.98లు, డీజిల్‌పై రూ.13.83 వసూలు చేస్తోంది. ఆ తర్వాత మొత్తం ధరపై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ పన్ను మోత మోగిస్తోంది. తెలంగాణలో పెట్రోల్‌పై 35.2 శాతం, డీజిల్ 27 శాతం వ్యాట్ వసూలు చేస్తున్నారు. తమిళనాడులో పెట్రోల్‌పై 34 శాతం, డీజిల్‌పై 24 శాతం వ్యాట్ ఉండగా, ఢిల్లీలో పెట్రోల్‌పై వ్యాట్ పన్ను 27 శాతం ఉండగా, గోవాల్లో అతి తక్కువగా 17 శాతం వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వ్యాట్‌పైనే చమురు ఉత్పత్తుల ధరలు ఆధారపడినట్లు కనిపిస్తోంది.

## రాష్ట్రంలో 20 లక్షల మందికి లబ్ధి

- ప్రధాన మంత్రి కిసాన్ పెన్షన్ యోజన
- 60 ఏళ్లు దాటిన సన్న, చిన్నకారు రైతులకు పెన్షన్
- నెలకు రూ.3 వేలు అందజేత...
- మార్గదర్శకాలు వచ్చాక స్పష్టత

**సాక్షి, హైదరాబాద్:** ప్రధానమంత్రి కిసాన్ పెన్షన్ యోజన కింద రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది రైతులు లబ్ధి పొందనున్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 60 ఏళ్లు దాటిన సన్న, చిన్నకారు రైతులకు ప్రతి నెలా రూ.3 వేల చొప్పున ఇస్తామని కేంద్రం శుక్రవారం విడుదల చేసిన బడ్జెట్‌లో పేర్కొంది. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న సన్న, చిన్నకారు రైతులు నిర్ణీత రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ సొమ్ము వివరాలపై త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు. పీఎం–కిసాన్ పథకం కింద సన్న, చిన్నకారు రైతులకు ఏడాదికి రూ.6 వేల చొప్పున అందజేసింది. తర్వాత ఆ పథకాన్ని రైతులందరికీ విస్తరించింది. ఈ బడ్జెట్‌లో వృద్ధాప్యంలోని రైతులకు నెలకు రూ.3 వేల చొప్పున ఇస్తే ఎక్కువ లబ్ధి పొందుతారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అయితే వారిని వాటా చెల్లించాలనడం సరికాదని పేర్కొంటున్నారు. 18–40 ఏళ్ల మధ్య వయసున్న వారు చెల్లించాలని పేర్కొన్నప్పుడు, మరి ఇప్పటికే 60 ఏళ్లు దాటిన వారికి ఈ పథకం వర్తిస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. దేశవ్యాప్తంగా 5 కోట్ల మందికి రానున్న మూడేళ్ల పాటు అందజేస్తామని పేర్కొంది. పెట్టుబడి లేని వ్యవసాయ విధానాలను అమలు చేస్తామని కేంద్రం ప్రకటించింది. జీరో బడ్జెట్ వ్యవసాయాన్ని ప్రతిపాదించింది. అయితేదానికి ఎలాంటి నిధులు కేటాయించలేదని జాతీయ వ్యవసాయ నిపుణుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానాలను అమలు చేస్తోందని, దాని ఆధారంగానే జీరో బడ్జెట్ అమలవుతుందని చెప్పారు. మరోవైపు సేంద్రీయ వ్యవసాయ విధానమే జీరో బడ్జెట్ వ్యవసాయంగా పేర్కొంటున్నారు.

## మన పద్దులు లేవు!

- తెలంగాణ ఊసే లేని బడ్జెట్
- మధ్యంతర బడ్జెట్‌లో పద్దులే యథాతథం

**సాక్షి, న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ తాజా పూర్తిస్థాయి బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. ఏపీ, తెలంగాణకు కలిపి గిరిజన విశ్వవిద్యాలయాలకు రూ. 8 కోట్లు కేటాయించారు. ఫిబ్రవరిలో ప్రకటించిన మధ్యంతర బడ్జెట్‌లో ఉన్న పద్దే ఇది. తాజా బడ్జెట్‌లో కూడా ఈ ఒక్క పద్దు మినహా కొత్తగా ఏదీ కనిపించకపోవడం గమనార్హం. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ఇవ్వాల్సిన పారిశ్రామిక రాయితీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణకు కలిపి వడ్డీ రాయితీ కింద 2018–19 బడ్జెట్ అంచనాలను రూ. 100 కోట్లుగా చూపారు. కానీ సవరించిన అంచనాల్లో సున్నాగా చూపారు. అంటే గత ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించలేదు. 2019–20కి కూడా నిధులు కేటాయించలేదు. ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులు, పలు జాతీయ సంస్థలకు ఏటా ఇచ్చే సాధారణ ప్రణాళికేతర వ్యయాన్ని కొన్ని పద్దుల్లో చూపారు. తెలంగాణలో ఎయిమ్స్‌కు నిధుల ప్రస్తావన ఈ బడ్జెట్‌లో కనిపించలేదు. ఎయిమ్స్ సంస్థలన్నింటికీ కలిపి రూ. 3,599.65 కోట్లు కేటాయించారు. తెలంగాణలోని బీబీ నగర్ ఎయిమ్స్, ఏపీలోని మంగళగిరి ఎయిమ్స్‌కు వీటి నుంచి నిధులు కేటాయించే అవకాశం ఉంది. పునర్వ్యవస్థీకరణ చట్టంలో ప్రతిపాదించిన మౌలిక వసతుల ఏర్పాటు ప్రస్తావన కూడా ఈ బడ్జెట్‌లో కనిపించలేదు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్‌కు రూ. 28 కోట్లు, పౌడర్ మెటలర్జీ, న్యూ మెటీరియల్స్ రీసెర్చ్ సెంటర్‌కు రూ. 53.93 కోట్లు కేటాయించారు.

## ప్రవాసీలకు త్వరలోనే పట్టాలు!

- ఎన్నారైలకు శీఘ్రగతిన ఆధార్ కార్డులిచ్చేందుకు కేంద్రం ఓకే
- ఆధార్‌తో ఈజీగా పాస్‌బుక్‌లు.. లక్షకు పైగా మందికి ఊరట



**సాక్షి, హైదరాబాద్:** ఎట్టకేలకు రాష్ట్రానికి చెందిన ఎన్నారైలకు ఊరట లభించింది. ఆధార్ కార్డులు లేకపోవడంతో భూమి పట్టాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం దొరికింది. విదేశాల్లో నివసిస్తున్న ఎన్నారైలకు ఆధార్ మంజూరీలో ఉన్న ఆంక్షలను కేంద్రం ఎత్తివేసింది. శుక్రవారం పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. భారత్‌కు వచ్చే ఎన్నారైలకు పాస్‌పోర్టుల సాయంతో తక్షణమే ఆధార్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆధార్ కోసం 180 రోజులు వేచి చూడకుండా.. సాధ్యమైనంత త్వరగా వీటిని మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలో ఎన్నారైలకు పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి మార్గం సుగమమైంది. ప్రవాసీలకు ఆధార్ కార్డు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పాస్ పుస్తకాలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టింది. భూ రికార్డుల ప్రక్షాళన అనంతరం కొత్త పాస్ పుస్తకాలను జారీ చేసిన రాష్ట్ర సర్కార్.. వీటికి ఆధార్ నంబర్‌ను తప్పనిసరి చేసింది. అంతేగాకుండా నేరుగా భూయజమానే రావాలని షరతు విధించింది. దీంతో స్వదేశానికి వచ్చినా.. ఆధార్ లేకపోవడంతో వారికి నిరాశే మిగిలింది. దీనిపై కలెక్టరేట్ల చుట్టూ ఎన్నారైలు ఎన్ని చక్కర్లు కొట్టినా.. ప్రభుత్వం పరిష్కార మార్గం చూపకపోవడంతో నిరాశతోనే వెనుదిరిగారు.

**లక్షకు పైగా మందికి ఉపశమనం**

ప్రవాసీలకు ఆధార్ కార్డు ఇవ్వాలనే నిర్ణయంతో లక్షకు పైగా మందికి ఉపశమనం కలగనుంది. ఎన్నారైలుగా ఉండి ఆధార్ కార్డు కలిగి ఉండటం నేరం కనుక.. అధిక శాతం మందికి ఈ కార్డుల్లేవు. ఈ నేపథ్యంలో కేంద్రం తాజా నిర్ణయంతో విదేశాల్లో గణనీయంగా ఉన్న మన రాష్ట్ర వాసులకు ప్రయోజనం కలుగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 1.38 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇంకా పెండింగ్‌లో ఉండగా.. ఇందులో 1.05 లక్షల వరకు ఎన్నారైలకు సంబంధించినవే ఉన్నాయని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఆధార్ కార్డుల పొందిన వెంటనే వీరూ త్వరలోనే పట్టాలు పొందనున్నారు.

## 'రియల్' రయ్.. రయ్..

### కేంద్ర రాయితీతో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు



- కలసి రానున్న పీఎంఏవై వడ్డీ రాయితీ
- మొత్తం గరిష్టంగా దక్కే రాయితీ రూ. 6 లక్షలు
- మధ్యతరగతి సొంతింటి కలకు ఊతం
- పెట్రో రేట్ల పెంపుతో ఇసుక, సిమెంటు, స్టీలు ధరలపై భారం పడొచ్చని ఆందోళన

**సాక్షి, హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి కేంద్రం ఇచ్చిన రాయితీలు రాష్ట్రంలో ఆ రంగానికి ఊతమివ్వనున్నాయి. ముఖ్యంగా రాజధాని భాగ్యనగరంలో రియల్ ఎస్టేట్ రంగం మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్చి 2020 వరకు రూ. 45 లక్షలలోపు గృహాల కొనుగోలుకు రుణాలు తీసుకునే వారికి వడ్డీ చెల్లింపులో అదనంగా రూ. లక్షన్నర మేరకు ఆదాయపు పన్ను రాయితీ లభించనుంది. ఫలితంగా గృహ రుణాలపై లభించే ఆదాయపు పన్ను రాయితీ రూ. 3.5 లక్షలకు చేరుకుంది. దేశంలో ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను నెరవేరుస్తామని చెబుతున్న కేంద్రం... ప్రస్తుతం ఇచ్చిన రాయితీతో సొంతింటి కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. మరోవైపు తొలిసారిగా ఇళ్లు కొనుగోలు చేస్తున్న వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద గరిష్టంగా రూ. 2.67 లక్షల వడ్డీ రాయితీ రావడం గమనార్హం. దీంతో మొత్తం పన్ను రాయితీ రూ. 6 లక్షలకు చేరుకుంది. కేంద్రం ఇచ్చిన ఈ రాయితీలతో నిర్మాణరంగం మరింత ఊపందుకోనుంది. మరోవైపు భారీ గృహ సముదాయాలు నిర్మించేందుకు ముందుకు వచ్చే రియల్ సంస్థలకు భూములు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రియల్ కంపెనీలు స్వాగతిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయం సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే మధ్యతరగతి వాళ్ల కలలను సాకారం చేయనుందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.

**పెట్రో ధరలతో ముడిసరుకుల భారం..**

పెట్రోల్, డీజిల్‌లపై సెస్ విధించడంతో లీటరుకు రూ. 2 చొప్పున పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఇది నిర్మాణరంగంపైనా ప్రభావం చూపే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. నిర్మాణ రంగానికి కీలకమైన ఇసుక, స్టీలు, సిమెంటు, కాంక్రీటు తదితర సరుకులపై రవాణా భారం పడే అవకాశాలు ఉండటంతో బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**హైదరాబాద్‌లో మరింత జోరుగా..**

దేశంలోని ప్రధాన నగరాల్లోకెల్లా హైదరాబాదులోనే ధరలు తక్కువగా ఉండటం తెలిసిందే. దీంతో భాగ్యనగరంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా ఊపందుకుంటోంది. ప్రభుత్వం తాజాగా కల్పించిన ప్రోత్సాహకాలు, రాయితీలను భవిష్యత్తులో మరిన్ని కల్పిస్తే రియల్ రంగం వేగంగా ముందుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల హైదరాబాద్ రెసిడెన్షియల్ విభాగంలో 30 శాతం వృద్ధి నమోదైందని ఇటీవల క్రెడాయ్ (ద కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా) ప్రతినిధులు వెల్లడించారు.

### పెరిగిన ఇళ్ల రేట్లు

గృహ విక్రయాల్లో దేశంలోనే హైదరాబాద్ మొదటి స్థానం దక్కించుకుందని రియల్ ఎస్టేట్ సేవల సంస్థ జేఎల్ఎల్ వెల్లడించింది. 2019 ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా ఉన్న 7 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితిపై అధ్యయనం చేసింది. ప్లాట్ల అమ్మకాల్లో హైదరాబాద్ వేరే నగరాలను వెనక్కినెట్టింది. జనవరి నుంచి జూన్ మధ్య దాదాపు 65 శాతం వృద్ధి నమోదు కాగా, జాతీయ సగటు 22 శాతంగా ఉంది. ముంబై, బెంగళూరు, ఢిల్లీ ఎన్సీఆర్ నిలిచాయి. పశ్చిమ హైదరాబాద్‌లో నివాస సముదాయాలకు గిరాకీ ఎక్కువ ఉందని తెలిపింది.

### స్వాగతిస్తున్నాం...



గృహ రుణాలపై లభించే ఆదాయపు పన్ను రాయితీ రూ. 3.5 లక్షలకు పెంచడాన్ని స్వాగతిస్తున్నాం. దీనికి పీఎంఏవై కింద లభిస్తున్న రూ. 2.67 లక్షల పన్ను రాయితీ కలిపితే గరిష్టంగా రూ. 6 లక్షల ప్రయోజనం చేకూరనుంది. సొంతింటి కలను నెరవేర్చాలనుకునే మధ్యతరగతి వర్గాలకు మంచి ప్రోత్సాహాన్నిస్తుంది. భారీ గృహ సముదాయాలు నిర్మించాలనుకునే రియల్ ఎస్టేట్ సంస్థలకు భూ కేటాయింపులు చేయాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా ఆహ్వానిస్తున్నాం. అయితే పెట్రో ఉత్పత్తుల ధరల పెంపు వల్ల రవాణా చార్జీలు పెరిగి ఇసుక, స్టీలు, సిమెంటు, కాంక్రీటు వంటి వాటి ధరలు పెరుగుతాయన్న ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌ను ఆర్‌బీఐ పరిధిలోకి తీసుకురావడం వల్ల బిల్డర్లకు ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయాన్ని కల్పిస్తుందని విశ్వసిస్తున్నాం. ఈసారి బడ్జెట్‌లో ఇవన్నీ నిర్మాణరంగానికి సానుకూల అంశాలే.

– సి.శేఖర్‌రెడ్డి, మాజీ ప్రెసిడెంట్, క్రెడాయ్

సాక్షి
శనివారం, జూలై, 6

## గ్రామీణంవైపు అడుగులు

వరుసగా రెండోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్... సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బాటలోనే సాగింది. దేశ ఆర్థిక వ్యవస్థను అయిదేళ్లలో ఇప్పుడున్న 2.7 లక్షల కోట్ల డాలర్ల నుంచి 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే ప్రకటించారు. కనుకనే తక్షణం క్షేమంకంటే దీర్ఘకాల ప్రయోజనాలపైనే నిర్మలా సీతారామన్ ఎక్కువగా దృష్టి సారించినట్టు కనబడుతోంది. బడ్జెట్ ప్రసంగం ప్రతిని బ్రీఫ్ కేసులో తెచ్చే పాత సంప్రదాయాన్ని విడనాడి ఉత్తరాది సంప్రదాయం ఉట్టిపడేవిధంగా ఉన్న ఎర్ర రంగు వస్త్రంతో రూపొందించిన 'బ్యాగ్'తో ఆమె పార్లమెంటుకు వచ్చారు. ప్రతి రంగానికీ ఓటాన్ అకౌంట్‌లో చేసిన కేటాయింపుల్నే దాదాపుగా ఆమె కొనసాగించారు. కేంద్రం ముందున్న సవాళ్లు సామాన్యమైనవి కావు. దేశంలో నిరుద్యోగిత ఎన్నడూ లేని విధంగా 45 ఏళ్ల గరిష్టానికి చేరుకుంది. శరవేగంతో అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా ఇన్నాళ్లుగా మనకున్న గుర్తింపు ఈ ఆఖరి త్రైమాసిక ఫలితాల తర్వాత మాయమైంది. దేశంలో వినిమయం బాగా మందగించిందని ఆ ఫలితాలు వెల్లడించాయి.

అందుకే కావొచ్చు... ఈ బడ్జెట్‌లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా బీమా, విమానయానం, సింగిల్ బ్రాండ్ రిటైల్ రంగాల్లో ఈ పెట్టుబడులను ముమ్మురం చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించబోతోంది. అలాగే మధ్య, చిన్న, లఘు పరిశ్రమల(ఎంఎస్ఎంఈలు) లబ్ధికి చర్యలు ప్రకటించారు. ముఖ్యంగా 25 శాతం కార్పొరేట్ పన్ను చెల్లించడానికి ఇప్పుడున్న వార్షిక టర్నోవర్ పరిమితి రూ. 250 కోట్లను రూ. 400 కోట్లకు పెంచారు. ఫలితంగా చాలా సంస్థలు ఈ పన్ను నుంచి విముక్తమవుతాయి. జీఎస్‌టీలో రిజిస్టరైన సంస్థలు తీసుకునే రుణాలపై 2 శాతం వడ్డీ రాయితీనిచ్చేందుకు రూ. 350 కోట్లు కేటాయించారు. కోటిన్నరకన్నా తక్కువ వార్షిక టర్నోవర్ ఉండే రిటైల్ వ్యాపారులు, చిన్న దుకాణ దారులకు కొత్తగా పింఛన్ పథకాన్ని ప్రకటించారు. 'సేవా పన్ను, జీఎస్‌టీకి ముందున్న ఎక్సైజ్ సుంకాలకు సంబంధించిన వ్యాజ్యాల్లో చిక్కుకున్న రూ. 3.75 లక్షల కోట్లకుపైగా మొత్తాన్ని విడుదల చేసేందుకు ఉపయోగపడే వివాద పరిష్కార పథకాన్ని అమలు చేయబోతున్నారు. గ్రామీణ సడక్ యోజనతో సహా పలు పథకాలకు కేటాయింపులు పెంచడం మౌలికరంగ సదుపాయాల పటిష్టతకు దోహదపడతాయి. రాగలకాలంలో రూ. 80,000 కోట్లతో 1,25,000 కి.మీ. మేరకు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. సంప్రదాయ పరిశ్రమల బలోపేతానికి ఇందులో ప్రతిపాదనలున్నాయి. వెదురు, తేనె, ఖాదీ వంటి రంగాలకు ప్రయోజనం చేకూరేలా వంద క్లస్టర్‌లు ఏర్పాటు చేస్తారు. ఇవన్నీ ఎంఎస్ ఎంఈలకు ఆర్థికంగా తోడ్పడి ఉద్యోగ కల్పనకు దారితీస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత, జీఎస్‌టీ అమల్లోకొచ్చాక ఈ పరిశ్రమల కార్యకలాపాలు మందగించాయి. వీటిల్లో పనిచేసే చాలామంది ఉపాధికి దూరమయ్యారు. తాజాగా చేసిన ప్రతిపాదనలు అవి మెరుగు కావడానికి దోహదపడతాయని భావించాలి. ఈ తరహా పరిశ్రమలు ఎక్కువగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంటాయి.

బంగారం, స్థిరాస్తులు వగైరాలపై పెట్టుబడులు పెట్టే అలవాటున్నవారు ఈక్విటీ రంగానికి మళ్లడం లక్ష్యంగా స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన కంపెనీల్లో ప్రజల వాటాను ఇప్పుడున్న 25 శాతం నుంచి 35శాతానికి పెంచారు. అయితే ఇది ఏమేరకు ప్రయోజనం చేకూరుస్తుందన్నది చూడాల్సి ఉంది. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు కాగితాల రూపంలో ఉండేవి. బంగారం, స్థిరాస్తుల తరహాలో ఇవి కళ్లెదుట కనబడేవి కావు. అందువల్ల మన దేశంలో ప్రజానీకం ఈక్విటీ పెట్టుబడులకు అంతగా అలవాటు పడలేదు. పైగా అంతర్గత చంచలస్వభావంతో ఉండే ఈక్విటీల జోలికెళ్లాలంటే చాలా మంది భయపడతారు. జాతీయంగానో, అంతర్జాతీయంగానో ఏర్పడే పరిణామాల ప్రభావంతో ఈక్విటీల విలువ హఠాత్తుగా పడిపోతే తమ పరిస్థితేమిటని ఆలోచిస్తారు. మరో సంగతేమంటే మన ప్రభుత్వ రంగ సంస్థలు ఇప్పుడున్న 25 శాతం నిబంధన పాటించడానికే ముందుకు రావడం లేదు. కొత్త నిబంధన అమల్లోకొస్తే పెద్ద సంస్థలన్నీ కలిసి దాదాపు 4 లక్షల కోట్ల ఈక్విటీలను మార్కెట్‌కు విడిచిపెట్టాలి. ఒక్కసారిగా ఆ స్థాయిలో విడుదలైతే వాటి ధర పడిపోతుందన్న భయాందోళనలు చాలా సంస్థలకున్నాయి. అయితే ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రభుత్వం ఎలాంటి నియమనిబంధనలు రూపొందిస్తుందో చూడాలి.

సంపన్నులపై పన్ను విధింపు ఈ బడ్జెట్‌లో చెప్పుకోదగిన మరో అంశం. ఏడాదికి రూ.2.5 కోట్లు సంపాదన దాటినవారు చెల్లించే ఆదాయపు పన్నును అదనంగా 3 శాతం... రూ. 5 కోట్ల సంపాదన దాటినవారు చెల్లించే పన్నుపై మరో 7 శాతం పెంచుతూ ప్రతిపాదించారు. కానీ ఆ స్థాయి సంపాదనపరుల సంఖ్య మన దేశంలో మరీ ఎక్కువేమీ కాదు. అందువల్ల ఖజానాకు వచ్చే ఆదాయం రూ. 12,000 కోట్లుమించదు. రూ. 5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు ఇవ్వడం మినహా మధ్య తరగతికి ఈ బడ్జెట్‌లో పెద్దగా చేసింది లేదు. పైగా పెట్రోల్‌పైనా, డీజిల్‌పైనా లీటర్‌కు రూపాయి సెస్ విధించడం ద్వారా ఆ వర్గానికి షాకిచ్చారు. నిజానికి రవాణారంగంపై తీవ్ర ప్రభావం చూపే ఈ నిర్ణయం వల్ల మొత్తంగా అన్నిటి ధరలూ పెరుగుతాయి. అసలు బడ్జెట్ అంటేనే పరస్పర విరుద్ధ ప్రయోజనాల మధ్య సామరస్యత చేకూర్చే కసరత్తు. అందుకే ఏదైనా ఇవ్వాలంటే ఎక్కడో అక్కడ తీసుకోకతప్పదు. కనుకనే అమెరికా రాజకీయ నేత ఒకరు చాన్నాళ్లక్రితం బడ్జెట్ కసరత్తును చమత్కరిస్తూ 'పన్నుల తగ్గింపు, బడ్జెట్ సమతుల్యత అనేవి అద్దంలో ప్రతిబింబంవంటివి. అవి కనబడతాయిగానీ... ఎవరికీ అందవు' అన్నాడు.

### గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢమాసం, తిథి శు.చవితి సా.4.40 వరకు తదుపరి పంచమి, నక్షత్రం మఖ రా.2.20 వరకు తదుపరి పుబ్బ, వర్జ్యం ప.3.06 నుంచి 4.35 వరకు దుర్ముహూర్తం ఉ.5.33 నుంచి 7.16 వరకు అమృతఘడియలు... రా.12.04 నుంచి 1.32 వరకు.

సూర్యోదయం : 5.34
సూర్యాస్తమయం: 6.32
రాహుకాలం : ఉ. 9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

# మధ్యతరగతిపై 'మైనారిటీ' ప్రేమ!


శేఖర్ గుప్తా

**భారతీయ పాలకవర్గాలు సంపన్నులనుంచి అధిక పన్నులు రాబట్టి పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటారన్నది సాధారణ అభిప్రాయం. ప్రధాని మోదీ కూడా ఆ కోవకు చెందినవారే అని చాలామంది భావిస్తూండవచ్చు కానీ 2014 నుంచి 2019 దాకా మధ్యతరగతి ముక్కుపిండి వసూలు చేసిన పన్ను రాబడుల నుంచే పేదవర్గాలకు దాదాపు రూ. 11 లక్షల కోట్ల నగదును మోదీ ప్రభుత్వం పంపిణీ చేసిందని గణాంకాల అంచనా. ఇలా తాయిలాలు అందించడం ద్వారా మోదీ పేదల ఓట్లను కొల్లగొట్టారు. మధ్యతరగతినుంచి పన్నుల రూపంలో గుంజుతున్నప్పటికీ, వారిని హిందూత్వ భ్రమల్లో ముంచెత్తి తమవైపుకు తిప్పుకున్నారు. ముస్లింలకు ఏ మేలూ చేయకున్నా లౌకికవాద పార్టీలు వారితో మొన్నటివరకూ ఆటాడుకున్నట్లుగానే, మధ్యతరగతితో మోదీ ప్రభుత్వం ప్రస్తుతం ఆటాడుకుంటోంది.**

నరేంద్రమోదీ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో పొందుపర్చిన ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, సంవత్సరానికి 2 కోట్ల రూపాయలకు మించి సంపాదన కలిగిన సంపన్నులపై పన్నురేట్లను మరింత పెంచడమే. సంవత్సరానికి 5 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆదాయమున్న అతి ధనవంతులపై పన్ను మరింతగా పెంచారు. అంటే అత్యధిక పన్నురేటు ఇప్పుడు 42.3 శాతానికి పెరిగింది. ఈ పెరిగిన పన్ను రేట్లను చూస్తుంటే 'సంపన్నులను పీల్చి పిండేయండి' అనే ఇందిరా గాంధీ పాలనా శైలికి సరైన ఉదాహరణగా కనబడుతుంది. నాలాంటి విశ్లేషకులలో చాలామందికి ఇదే అభిప్రాయం కలగవచ్చు కానీ కాషాయ రాజకీయాలలో పూర్తిగా మునిగితేలుతున్న వారి దృష్టి మరొక రకంగా ఉండవచ్చు. 1977లో అత్యవసర పరిస్థితి ముగిసిన అనంతరం రాజ్యాంగంలో పొందుపరిచిన సోషలిజం సూత్రాలకు నరేంద్రమోదీ ప్రభుత్వం కూడా పూర్తిగా కట్టుబడిందనటానికి తాజా బడ్జెట్ చక్కటి రుజువుగా నిలుస్తోందని వీరు ప్రశంసల వర్షం కురిపించవచ్చు. అయితే భారతదేశ చరిత్రలోనే అత్యంత మితవాద ప్రభుత్వ పాలనకు నరేంద్రమోదీ రెండో దఫా నాయకత్వం వహిస్తున్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు.

అయితే ఈ రెండు అభిప్రాయాలూ తప్పే. ఎందుకంటే మోదీ ప్రభుత్వం పీల్చిపిప్పి చేస్తున్నది నిజానికి సంపన్నవర్గాలను కాదు. మొదటినుంచి తన పట్ల అత్యంత విశ్వాసం ప్రదర్శిస్తున్న, తనకు బలమైన ఓటుబ్యాంకుగా నిలబడుతూ వస్తున్న భారతీయ మధ్యతరగతి ప్రజల మూలుగులను మోదీ ప్రభుత్వం పీల్చివేస్తోంది. ఇప్పుడు మనం వేయవలసిన ప్రశ్న ఏమిటంటే, అపరిమిత విశ్వాసాన్ని ఈ తరగతి ప్రజలు తనపై చూపుతున్న కారణంగానే వారిపట్ల ప్రభుత్వం ఇలాంటి చిన్నచూపును ప్రదర్శిస్తోందా? మరోవైపున గడచిన అయిదు సంవత్సరాలలో, జాతీయ సంపదను పేదలకు పంచిపెట్టడంలో, బదిలీ చేయడంలో మోదీ ప్రభుత్వం బహుశా అసాధారణమైన, అద్భుతమైన పాత్రను పోషిస్తూ వచ్చింది. గృహ నిర్మాణం, టాయిలెట్లు, వంటగ్యాస్, ముద్రా రుణాలు వగైరా జనరంజక పథకాలకోసం కేంద్ర ప్రభుత్వం ఈ అయిదేళ్లలో 9 నుంచి 11 లక్షల కోట్ల రూపాయలను నిరుపేదలకు పంపిణీ చేసిందనడంలో సందేహమే లేదు. పేదలకు జాతీయ సంపదను పంపిణీ చేయడంలో కేంద్రం ఎంత విజయం సాధించిందంటే రెండో దఫా ఎన్నికల్లో మోదీ అసాధారణ మెజారిటీతో, విజయగర్వంతో అధికారంలోకి వచ్చారు. అయితే పేదలకు పంచిపెట్టిన ఇంత భారీ డబ్బు ఎక్కడినుంచి వచ్చినట్లు?

సాధారణంగానే ఇదంతా సంపన్నవర్గాల నుంచి పన్నుల రూపంలో కేంద్రప్రభుత్వం వసూలు చేసిందే అని మనందరికీ సహజంగానే అనిపించవచ్చు. కానీ ఇది ఏమాత్రం నిజం కాదు. ఒకవైపు అంతర్జాతీయ ముడి చమురు ధరలు పడిపోతున్నా, కేంద్రప్రభుత్వం వినియోగదారులకు దాని ప్రయోజనాన్ని అందించడానికి బదులుగా చమురుపై పన్నులను పదేపదే పెంచుతూ పోయి లాభాన్ని మొత్తంగా తన జేబులో వేసుకుంది. చమురు అమ్మకాల ద్వారా సాధించిన భారీ లాభంలో ఎక్కువ శాతం వాహనదారులైన మధ్యతరగతి ప్రజలనుంచే వచ్చిందన్నది వాస్తవం. కాబట్టి ఇప్పుడు మీరు దీన్ని ఇలా ముగించవచ్చు. జాతీయ సంపదను అసాధారణంగా పంపిణీ చేయడంలో పేదలు లబ్ధి పొంది ఉండవచ్చు కానీ ఇదంతా దేశంలో మధ్యతరగతికి చెందిన అన్ని సెక్షన్లనూ పిండగా వచ్చిందే అని చెప్పాలి. పేదలకు పంచిపెట్టిన ఈ 11 లక్షల కోట్ల రూపాయల డబ్బులో కొంచెం కూడా సంపన్నులనుంచి రాలేదు. మధ్యతరగతిని పిండి వసూలు చేసిన ఈ డబ్బు పంపకం తోనే 2019 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం పేదల ఓట్లను భారీస్థాయిలో కొనగలిగింది.

### జాతిహితం



పెద్దపెద్ద నగరాల నుంచి నగరీకరణ చెందిన రాష్ట్రాల వరకు.. మధ్యతరగతి ప్రజలు కూడా భారీ స్థాయిలో ఈసారి బీజేపీకే ఓటు వేశారని అర్థమవుతుంది. దేశంలో అతివేగంగా పట్టణీకరణకు గురైన రాష్ట్రం హరియాణా. భారత్‌లోని అత్యంత సంపన్నులు ఈ రాష్ట్రంలోని నగరాల్లో ఉండగా అత్యంత నిరుపేదలు అతికొద్ది మంది మాత్రమే ఉన్నారు. 2014 ఎన్నికల వరకు బీజేపీ ఈ రాష్ట్రంలో కనీస మాత్రం ఓట్లను మాత్రమే పొందగలిగింది. కానీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో దాని ఓటు ఇక్కడ 58 శాతానికి అమాంతంగా పెరిగింది. మోదీ పాలనా తీరుకు ఇదొక ముఖ్యమైన రాజకీయ ఉదాహరణ. ఆయన ప్రధానంగా మధ్యతరగతి ప్రజలనుంచి పన్నులను రాబట్టి వాటిని దిగువ తరగతికి పంచిపెట్టారు. అయినప్పటికీ ఈ రెండు వర్గాల ప్రజలూ సమాన స్థాయిలో మోదీకి ఓట్లు గుద్దేశారు. 2014 కంటే 2019 నాటికి మధ్యతరగతి మోదీకి అత్యంత విశ్వసనీయమైన ఓటు బ్యాంకుగా ఆవిర్భవించింది. దాని ఫలితాన్ని వారు చాలా సంతోషంగా చెల్లిస్తున్నారు కూడా.

ఇప్పుడు తాజా బడ్జెట్‌కేసి చూద్దాం. ఇప్పుడు సైతం సంపన్నుల నుంచి తాము పన్నులను రాబడుతున్నట్లు సూచనా మాత్రంగానే కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ సంపన్నవర్గాలు దీనిపట్ల ఏమాత్రం ఆందోళన చెందుతున్నట్లు లేదు. గత ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా 5 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆదాయం సాధించిన 6,351 మంది వ్యక్తులు పన్నులు చెల్లించారు. వీరి సగటు ఆదాయం రూ.13 కోట్లు. కానీ ప్రభుత్వానికి వీరివల్ల వచ్చిన అదనపు రాబడి ఎంతో తెలుసా? కేవలం రూ. 5,000 కోట్లు మాత్రమే. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒక సంవత్సరం టి20 క్రికెట్ పోటీల నిర్వహణలో ఆర్జిస్తున్న రాబడి కంటే ఇదేమంత ఎక్కువ కాదు. సంపన్నుల నుంచి ప్రభుత్వం అధిక పన్నులను రాబడుతున్నట్లు పేదలు భావిస్తూ సంతోషం పొందుతున్నట్లు కనిపించవచ్చు కానీ మరోవైపున సంపన్న వర్గాలు తమపై పన్ను విధింపులను ఏమాత్రం లెక్క చేయకుండానే ఎలెక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయడంలో పోటీపడుతున్నారు.

తమ ఆనందం కోసం, చౌకబారు వినోదాల కోసం పేదలు సులువుగా మోసపోతారు. కానీ, వాస్తవానికి అపహాస్యం పాలయ్యేది మధ్యతరగతివారే. ఎందుకంటే, 2014–19 మధ్య కాలంలో పేదలకు అందే సంక్షేమాలకు సహకారం అందించింది వారు మాత్రమే. అటువంటివారికి పెట్రోలు, డీజిల్‌పై అదనపు పన్నులు విధించడం ద్వారా ఆర్థిక మంత్రి మంచి బహుమానమే ఇచ్చారు. ఇక వీరు ముడి చమురు ధరలు తగ్గడం కోసం ఊపిరి బిగపట్టి ఎదురు చూడాల్సిందే. వీటితోపాటు ధనవంతులను కాకుండా మధ్యతరగతివారిని బాదే మరిన్ని విధానాలు కూడా ఉన్నాయి. మోదీ హయాంలో ఈక్విటీలపై దీర్ఘకాలిక మూలధన లాభం పన్నును ప్రవేశపెట్టారు. డివిడెండ్ల పంపిణీ పన్ను పెరిగింది. ఏడాదికి పది లక్షల రూపాయలకంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి డివిడెండ్లపై అదనపు పన్ను విధించారు. రూ.50లక్షల నుంచి కోటి రూపాయల మధ్య ఆదాయం ఉన్నవారి ఆదాయాలపై సర్ చార్జ్ విధించారు. మధ్యతరగతికి ఉన్న సబ్సిడీలను తగ్గించడంతోపాటు వంట గ్యాస్ వంటి వాటిపై ఉన్న సబ్సిడీలను తొలగించారు. ఇటువంటి నాన్ మెరిట్ సబ్సిడీలను తొలగించడాన్ని మనం స్వాగతించాల్సిందే. కానీ, పన్నులు కడుతున్నదెవరనేది గుర్తించాలి.

మధ్యతరగతిని ఈవిధంగా పెంచుకుంటూ పోవడం ద్వారా మోదీ, బీజేపీ వారి వివేచనతో సరిగ్గా ఆడుకుంటున్నారు. ఆర్థిక వ్యవహారాల ద్వారా కాకుండా వారి మనోభావాలను సంతృప్తిపరచడం ద్వారా అది తన విధేయతను ప్రదర్శిస్తోంది. అందుకే మరింత బలంగా భారతీయతను హిందుత్వగా నిర్వచిస్తోంది. దీనికి ముస్లిం వ్యతిరేకత తోడవుతోంది. వారిలో చాలామంది ఇప్పటికీ మూకదాడుల పట్ల అభ్యంతరాలు చూపుతున్నా, ముస్లింలు మంత్రివర్గంలో, ప్రభుత్వ ఉన్నత పదవుల్లో, పార్లమెంటులో గణనీయంగా తగ్గిపోవడంపట్ల సంతోషంగానే ఉన్నారు. తమ బడ్జెట్ ఉపన్యాసాల్లో బీజేపీ ఆర్థిక మంత్రులు ఎన్నిసార్లు మధ్యతరగతిని ప్రస్తావించారో చెబుతూ నా సహోద్యోగి, రాజకీయ వ్యవహారాల సంపాదకుడు డీకే సింగ్ ఆశ్చర్యకరమైన అంశాలను బయటపెట్టారు. సాధారణంగా, అవి సగటున ఐదుసార్లు. అయితే, పీయూష్ గోయెల్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు ఆ సంఖ్య ఒక్కసారిగా 13సార్లుకు పెరిగింది. సరే, అది ఎన్నికల సందర్భం అనుకోండి. ప్రస్తుతం నిర్మాలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ఆ సంఖ్య మూడుకు పడిపోయింది. ఫిబ్రవరిలో చేసిన తన ఉపన్యాసంలో పీయూష్ గోయెల్ మధ్యతరగతివారికి ఇచ్చిన హామీలన్నింటినీ ఆమె మర్చిపోయారు. ప్రామాణిక మినహాయింపు పెంచడం, మూలం వద్ద పన్ను మినహాయింపు, పన్ను శ్లాబ్‌ల్లో రాయితీలు అన్నిటినీ నిర్మల విస్మరించారు. పేదలు కృతజ్ఞతతో ఓటు వేసినప్పుడు మధ్యతరగతివారు తమపై అపారమైన ప్రేమాభిమానాలతో ఓటువేస్తున్నప్పటికీ వారి గురించి ఇక ఆలోచించాల్సిన అవసరమేముంది?

దశాబ్దాలుగా భారత దేశంలో ముస్లిం మైనారిటీ వర్గంతో మన లౌకికవాద పార్టీలు ఈవిధంగానే ఆటాడుకున్నాయి. బీజేపీ, ఆరెస్సెస్ పట్ల భయంతో ముస్లింలు తమకు ఓటు వేస్తారని వారికి తెలుసు. అందుకే ముస్లింలకు ఏదైనా చేయాల్సిన అవసరం వారికి కనిపించలేదు. ప్రతిఫలంగా వారి ఓట్లన్నీ పడిపోతాయి. అటువంటి బలవత్తర కారణంతోనే ఇప్పుడు మెజార్టీ మధ్యతరగతి అంతా తమకు ఓటు వేస్తోందని బీజేపీకి అర్థమైపోయింది. మనం ఇప్పుడు వారిని 'మోదీ ముస్లింలు' అని పిలవడానికి కారణం అదే.

వ్యాసకర్త ద ప్రింట్ చైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!




### సోషల్ మీడియా


#### అప్రస్తుతం



"బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి అనేక అంశాలు ఉండగా కేంద్ర మాజీ మంత్రి చిదంబరం బాహి ఖటా, ఐపాడ్ అంటూ అప్రస్తుత ప్రసంగం చేస్తారేమిటి? ఆర్థిక మంత్రి బాహి ఖటా తీసుకురావడం నాకేమీ అభ్యంతరకరంగా అనిపించలేదు. అనేకమంది తమ పాత రోజులను గుర్తు చేసుకున్నారు కూడా. కేవలం హిందువులే కాదు, సిక్కులు కూడా దాన్ని వినియోగిస్తారు. మా నాన్న ఇప్పటికీ వాడుతుంటారు"

– సధావి ఖోస్లా, రచయిత

#### హిందీ ఎందుకు?



"బాహి ఖటా అనే మాటను దక్షిణాదివారుగానీ, ఈశాన్య రాష్ట్రాలవారుగానీ వినియోగిస్తారా? తమిళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మాట ఎందుకు వాడలేదు? కేవలం హిందీ పదమే ఎందుకు? ఎక్కువ పన్నులు వసూలు అయ్యేది మహారాష్ట్ర లేదా దక్షిణాది నుంచే కదా"

– తెహ్సీన్ పూనావాలా, కాంగ్రెస్ నేత


#### వీళ్లేవాళ్లు



"బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రస్తావన రాగానే పేదలకు వ్యతిరేకమంటూ ప్రతిపక్ష ఎంపీలు అభ్యంతరం తెలపడం హాస్యాస్పదం. వీళ్లంతా ఎయిర్‌పోర్ట్ ప్రీమియం ప్లాజా లాంజ్‌లో కూర్చుని చాకొలెట్ చిప్ కుకీస్‌తో లెమన్ టీని ఆస్వాదించేవారే"

– తేజస్వి సూర్య, బీజేపీ ఎంపీ


#### ఆశాజనకం



"కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ చాలా ఆశాజనకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కానీ, రైతులు, నీటి సంక్షోభ నివారణ, వ్యక్తిగత పన్నుల్లో మినహాయింపులకు సంబంధించి చేయాల్సింది ఎంతో ఉంది. అయినా, బడ్జెట్ బాగానే ఉంది"

– సుమలతా అంబరీష్, నటి

#### కృతజ్ఞతలు



"పెట్రోలు, డీజిల్, పుస్తకాలు, బంగారంపై పన్నులు పెంచినందుకు ప్రధానికి ధన్యవాదాలు. పన్ను చెల్లించే మధ్యతరగతివారికి మినహాయింపు ఇవ్వనందుకు; ఉద్యోగాల కల్పనకు, ద్రవ్యోల్బణం పెరుగుదలకు ఎటువంటి చర్యలు తీసుకోనందుకు మోదీకి కృతజ్ఞతలు. భారతీయులు ఎక్కువగా కొనుగోలు చేయని రక్షణ పరికరాలు, కృత్రిమ కిడ్నీలకు అవసరమైన ముడి వస్తువులు, ఎలక్ట్రానిక్ కార్ల ధరలు తగ్గుతున్నాయి. ప్రజలు కొనుగోలు చేసే పెట్రోలు, డీజిల్, బంగారం, పేపర్ ధరలు పెరుగుతున్నాయి. ఇదే మోదీ మాస్టర్ స్ట్రోక్"

– శ్రీవత్స, కాంగ్రెస్ నేత

# కారుణ్యమూర్తికి అక్షరాంజలి


శ్రీరమణ

### అక్షర తూణీరం

జూలై 8న మనసున్న మారాజు, తెలుగుతల్లి ముద్దుబిడ్డ వైఎస్ రాజశేఖరరెడ్డి పుట్టినరోజు. ఆయన ఔదార్య కారుణ్యాలను ప్రతిబింబించే కథలాంటి ఓ నిజం–

అది గుంటూరు. ఆ యువతి పేరు శేషశ్రీ. కడు పేదరాలు. భర్తకి ఉద్యోగం లేదు. ఒక చిన్న ఆపరేషన్ సమయంలో డాక్టర్ల తప్పిదంవల్ల ఆమెకు పెద్ద సమస్య వచ్చిపడింది. ఉన్నట్టుండి శేషశ్రీ మూత్రపిండాలు ముడుచుకుపోయాయి. గుంటూరు ఆసుపత్రిలో వైద్యం నడుస్తోంది భరించరాని ఆర్థిక ఇబ్బందుల మధ్య.

అప్పుడే పదిహేనేళ్ల పేషెంటు ఆమెకు తారసపడ్డాడు. 'అక్కా! ముందు నా కథ విను..' అంటూ మొదలుపెట్టాడు. 'నాకు నా అనే వాళ్లెవరూ లేరు. వైఎస్ దేవుడు తాడికొండ వచ్చినప్పుడు ఊరివాళ్లు నా గురించి చెప్పారు. నా కిడ్నీ వ్యాధి గురించి, నా దిక్కులేనితనం గురించి విన్నవించారు. వెంటనే, అయితే వెళ్లి హైదరాబాద్ నిమ్స్‌లో చేరిపో. నేను ఏర్పాటు చేస్తానన్నారు. మేమెవరం ఆ దేవుడి మాటల్ని సీరియస్‌గా తీసుకోలేదు. ఎప్పటిలాగే వీధులవెంట తిరుగుతున్నాను. ముఖ్యమంత్రి నేరుగా నిమ్స్‌కి ఫోన్ చేసి, ఫలానా కుర్రవాడు ఎందుకు చేరలేదో వాకబు చెయ్యండని ఆదేశించారు. నా కోసం గాలించారు. నన్ను పట్టు కొని తెచ్చి నిమ్స్‌లో చేర్పించారు. నాకు ఉచితంగా రాజవైద్యం జరిగింది. అక్కా! నువ్ బతికి బట్టకట్టాలంటే ఆయనొక్కడే దిక్కు' అంటూ ఆ అనాథ పేషెంటు హితవు పలికాడు. అప్పట్లో ముఖ్యమంత్రి వైఎస్సార్ హైదరాబాద్ లేక్‌వ్యూ అతిథి గృహంలో ప్రజల సొంత సమస్యల్ని ఆలకించడానికి పొద్దున పూట ప్రత్యేక సమయం కేటాయించేవారు.

శేషశ్రీ గంపెడాశతో వైఎస్సార్ దర్బార్‌కి హాజరైంది. వైఎస్ వస్తూనే కారు దిగుతూనే నిర్జీవంగా ఉన్న శేషశ్రీని గమనించారు. దగ్గరగా వచ్చి వెన్నుతట్టి ఆమెను లోపలికి తీసుకెళ్లారు. ఆమె వణికిపోతోంది. కనీసం కుర్చీలో కూడా కూర్చునే స్థితిలో లేదు. నేలమీద చతికిలపడింది. ముఖ్యమంత్రి కూడా నేలమీదే ఆమెకు దగ్గరగా కూర్చున్నారు. ఆపేక్షగా పరామర్శించారు. వృత్తిరీత్యా డాక్టర్ కాబట్టి సమస్యని అవలీలగా అర్థం చేసుకో గలిగారు. ఆమెకు ధైర్యం చెప్పారు. అక్కడే ఉన్న అధికారిని ఈ వ్యాధికి ఎక్కడైతే మంచి చికిత్స ఉంటుందని అడిగారు. అధికారి స్విమ్స్, తిరుపతి సార్ అని చెప్పడంతో, సీఎం తన లెటర్‌ప్యాడ్ తీసి స్వదస్తూరితో స్విమ్స్ డైరెక్టర్‌కి లేఖ రాశారు. 'వెళ్లి తిరుపతిలో వైద్యం చేయించుకో. ఏ సమస్య ఉన్నా సరే ఎప్పటికప్పుడు నాకు చెబుతూ ఉండు. ఇదిగో ఇది నా పర్సనల్ టెలిఫోన్ నంబర్. నీ దగ్గర పెట్టుకో. ఈ నెంబరు ఇంకెవ్వరికీ ఇవ్వకూడదు. తెలిసిందా' అని గట్టిగా హెచ్చరించి మరీ పంపారు.


శేషశ్రీకి ఇది కలో నిజమో అర్థం కావడం లేదు. ఆమె భర్తకి అర్హతకి తగిన ఉద్యోగం ఏర్పాటు చేశారు. స్విమ్స్‌లో అడ్మిట్ చేసుకున్నారు. ఎందుకంటే అది ముఖ్యమంత్రి ఆదేశం. కానీ ఆ సమస్యకి తగిన సాధన సామగ్రి స్విమ్స్‌లో లేదు. అత్యవసరంగా తెప్పించాలన్నా చాలా సమయం పడుతుంది. ఆ సంగతి పేషెంట్‌కి వివరంగా చెప్పారు. ఆమె ఫోన్ చేసి సంగతి వివరించింది. వైఎస్ అక్కడే ఉన్న అప్పటి అధికారిని కేకలు వేయడం శేషశ్రీకి వినిపించింది. తర్వాత హైదరాబాద్ నిమ్స్‌లో చేరడానికి మారాజు సకల ఏర్పాట్లు చేయించారు. నిమ్స్‌లో రూపాయి తీసుకోలేదు. ఆమెకు, కూడా ఉన్న వారికి కావల్సిన సదుపాయాలన్నీ నిమ్స్‌వారే చూసుకున్నారు. 'ఏనాటి అనుబంధమో! కన్నవారైనా ఇంతటి దయాపేక్షలతో కాచుకుంటారా' అని వారంతా మనసులో కోటిదణ్ణాలు పెట్టుకున్నారు.

ఒక్క శేషశ్రీతో తప్ప ఇంకెవరితోనూ వైఎస్ మాట్లాడింది లేదు. వారి పొగడ్తలు స్వీకరించింది లేదు. నిమ్స్‌లో ట్రీట్‌మెంట్ ప్రారంభించి, మీ రేషన్‌కార్డ్ చూపించండని అడిగారు. వారికి ఏ రంగు కార్డూ లేదు. అర్జంటుగా కావాలి. వైఎస్ పర్సనల్ ఫోన్ మోగింది. గుంటూరు ఎమ్మార్వోకి మరుక్షణం ఫోన్ వెళ్లింది. గుంటూరు ఎమ్మార్వో ఆఫీసుకి వెళ్లగానే, క్షణాలమీద తెల్ల రేషన్‌కార్డ్ అధికారికంగా చేతుల్లో పెట్టారు. దేవుడు వరాలు ఇవ్వాలనుకుంటే దృశ్యాలు ఇట్లాగే ఉంటాయ్. వాళ్లు కొద్ది నెలల తర్వాత ఆరోగ్యం కొంచెం కుదుటపడ్డాక తిరిగి గుంటూరు వచ్చారు.

మర్నాడు రచ్చబండ కార్యక్రమం.. వైఎస్ శేషశ్రీకి ఫోన్ చేశారు. 'నీ మందులకి వాటికి నెలనెలా బ్యాంక్‌లో జమ అవుతున్న డబ్బు నాలుగు నెలలుగా డ్రా చెయ్యడం లేదు. ఇట్లా అయితే రూల్స్ ప్రకారం ఆ డబ్బు వెనక్కి వెళ్లిపోతుంది' అని గుర్తు చేశారు. ఎంతటి ఆదరణ! ఎంతటి మానవత్వం!

రచ్చబండ మర్నాడు ఏం జరిగిందో అందరికీ తెలుసు. అందరూ షాక్‌కి గురయ్యారు. శేషశ్రీ ఇంతటి దిక్కుని కోల్పోయాననే బెంగతో, వైద్య కారణాలతో ఎక్కువకాలం జీవించలేదు. శేషశ్రీ తల్లి ఆదిపూడి జానకి గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి గుడిలో చిన్న గుమాస్తాగిరి చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. వైఎస్‌ని వారంతా దేవుడిగా పరిగణిస్తారు. ఎవరడిగినా ఈ యథార్థ గాథని పూస గుచ్చినట్టు ఆమె చెబుతారు. ఆ కారుణ్యమూర్తికి అక్షరాంజలిగా సమర్పణ.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)


జూలై 8న వైఎస్సార్ 70వ జయంతి

# విశిష్ట ముఖ్యమంత్రి వైఎస్సార్


శృంగేరి శారద

రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి (1956– 2010) వరకు ఎవరు బెస్ట్ సీఎం అని ప్రశ్నిస్తే 64 శాతం మంది దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు చెప్పడాన్ని గమనించాలి. నాడు ఎన్‌టీవీ నీల్సన్ ఓఆర్‌జి సంస్థలు నిర్వహించిన సర్వే వివిధ అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన మొత్తం 85 నియోజక వర్గాల్లోనూ 14,080 మంది నుంచి శాంపిల్స్ తీసుకున్న నేపథ్యంలో అది నేటికి అక్షర సత్యంగా నిరూపితమైందనక తప్పదు. వైఎస్సార్ పేరిట ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది.

తండ్రి నుంచి సంక్రమించిన వారసత్వపు పోకడలు అండగా రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలని, వారి స్థితిగతులను పరిశీలించాలని, పల్లెలు పచ్చగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం వెల్లివిరుస్తుందని గాంధీ వాక్కుల స్ఫూర్తితో వైఎస్ జగన్ 'ప్రజా సంకల్పయాత్ర' పేరుతో 2017 నవంబర్ 16వ తేదీ ఇడుపులపాయ నుండి 2019 జనవరి, 9వ తేదీ ఇచ్ఛాపురం వరకు 14 నెలలపాటు రాష్ట్రంలో 13 జిల్లాల్లోని 125 నియోజక వర్గాల్లో 3,648 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలకు జనహితుడయ్యాడు. ఈ మార్పునకు మూల విరాట్టు వైఎస్సార్ అని చెప్పక తప్పదు.

గతంలో 'సూర్యస్నానం' చేస్తూ స్వేదమే వేదంగా, జన చైతన్యమే రణనినాదంగా కదిలాడు వైఎస్సార్. అలవికాని ఆ యాత్రను 1,460 కిలోమీటర్లు అజేయంగా పూర్తి చేశాడు. రాష్ట్రంలో అదొక చారిత్రక ఘట్టం! రాజశేఖరరెడ్డి, అన్నీ తానై, అంతటా ఒక్కటై మహాశక్తిగా ఎదిగాడు. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న అభిమాన నాయకుడయ్యాడు. ఆయన పాదయాత్ర జైత్రయాత్రగా ముగిసిన రోజే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం విశేషం.

ఈ పరిణామాలన్నీ పరిగణనలోనికి తీసుకున్న వైఎస్ జగన్ ఆలోచనలకు వైఎస్సార్ పాదయాత్ర ఒక దిక్సూచి అయింది. వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాక ఎన్నో కొత్త ఆలోచనలతో ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పలు పథకాలను ప్రవేశపెట్టారు. వీటిలో రెండు రూపాయలకు కిలో బియ్యం కొనసాగింపుతో పాటు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహాలు, ఆరోగ్యశ్రీ, గ్రామాల్లో ఉన్న ప్రజానీకానికి నగరాల్లో ఉన్న వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు వీలుగా ప్రవేశపెట్టిన 104, 108ల వంటి మొబైల్ సర్వీసులు ప్రజలకు సేవలందించడం ద్వారా అత్యంత ప్రజాదరణ పొందాయి. అదే పంథాలో వైఎస్సార్ తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి మ్యానిఫెస్టోలో ప్రజా సంక్షేమ పథకాలైన నవరత్నాలకు భారీ స్పందన కలిగి వైఎస్సార్ పార్టీని, జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకొని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవడం విశేషం.

2004 మేలో జరిగిన ఎన్నికల్లో ఎదురులేని విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా మొట్టమొదట వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేశారు. అదే పంథాలో ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సైతం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాడే ఎన్నికల మ్యానిఫెస్టో నవరత్నాల్లో ఒకటైన అవ్వతాతల పింఛన్ పెంపు హామీపై తొలి సంతకం చేశారు. 'నవరత్నాలు' మేనిఫెస్టో ప్రతి మంత్రి వద్ద, కలెక్టర్ల వద్ద, ప్రతి అధికారి వద్ద ఉండాలని సూచించారు.

భగవంతుడు మానవునిగా పుట్టించింది తోటి వారికి సేవ చేయడానికేనన్న సిద్ధాంతాన్ని అక్షరాలా నమ్మిన వ్యక్తి వైఎస్సార్. అదే విధంగా తనయుడు వైఎస్ జగన్ సైతం తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్నారనడానికి గడచిన 30 రోజుల పాలన నిదర్శనం. తండ్రి వైఎస్సార్ ప్రతి కదలికను నిశిత పరిశీలనతో ఆకళింపు చేసుకుని జగన్ ముందుకు వెళ్తున్నారని చెప్పవచ్చు.


వ్యాసకర్త వైఎస్సార్ పథకాలు– రీసెర్చ్ స్కాలర్

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083



‘యకీన్ హో తో రాస్తా నికల్తా హై, హవా కీ ఓత్ కర్ భీ చిరాగ్ జల్తా హై’ (మీపైన మీకు విశ్వాసం ఉంటే ఏదో ఒక మార్గం దొరుకుతుంది. హోరు గాలిలో సైతం చిరుదివ్వె ఉజ్వలంగా వెలుగుతుంది)

ప్రముఖ ఉర్దూ కవి మంజూర్ హష్మీ ప్రవచించిన ద్విపదతో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.




## దార్శనికత ఉన్న బడ్జెట్..

ఇప్పటికే ప్రకటించిన విధానపరమైన నిర్ణయాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదేళ్ల కాలంలో దేశానికి అవసరమైన దార్శనికతను ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. ఆర్థిక లోటు, రెవెన్యూ లోటును నియంత్రించాలన్న ప్రభుత్వ కృతనిశ్చయానికి ఈ బడ్జెట్ అద్దంపట్టేలా ఉంది. ప్రభుత్వరంగ బ్యాంకులకు పెట్టుబడులు అందించడం, బలంగా ఉన్న నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) పాక్షిక రుణసాయం అందించడం, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ(హెచ్‌ఎఫ్‌సీ)లను ఆర్బీఐ పరిధిలోకి తీసుకురావడం వంటి కీలక నిర్ణయాలను



**జరిన్ దారువాలా, స్టాండర్డ్ చార్టెడ్ బ్యాంక్ (ఇండియా) సీఈవో.**

ఈసారి తీసుకున్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు(ఎంఎస్‌ఎంఈ), అందుబాటు ధరల్లో ఇళ్లు, రిటైర్ వ్యాపారస్తులకు పెన్షన్లపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీటిని స్వాగతించాల్సిందే. అలాగే విదేశీ పెట్టుబడుల విషయంలో నిబంధనల సరళీకరణ, సావరీన్ డాలర్ బాండ్ల జారీ, దీర్ఘకాలిక బాండ్ మార్కెట్లను పటిష్టం చేయడం, కార్మిక చట్టాల హేతుబద్ధీకరణ, మౌలికవసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణకు చర్యలు.. ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం సరైన దిశలో తీసుకుంది. ఈ బడ్జెట్ వల్ల ఒకటి నుంచి మూడేళ్ల కాలంలో భారత ఆర్థికాభివృద్ధి సామర్థ్యం గణనీయంగా మెరుగవుతుంది’

## అంచనాలకు తగ్గట్లే..

మోదీ ప్రభుత్వం భారీ అంచనాలతో మరోసారి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మౌలికవసతుల కల్పన, పీఎస్‌యూల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ఎలక్ట్రానిక్ వాహనాలపై పన్ను తగ్గింపు, స్టార్టప్‌లు సహా పలు అంశాలపై ఈ బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంది. సీపీఎస్ఈ ఈటీఎఫ్ ఇన్వెస్టర్లకు పన్ను రాయితీలు వర్తింపజేయడం వల్ల ఈక్విటీ ఈటీఎఫ్, డెట్



**రాధికా గుప్తా, ఎడల్‌వీస్ అసెట్ మేనేజ్‌మెంట్ సీఈవో**

ఈటీఎఫ్ పెట్టుబడిదారులకు లబ్ధి చేకూరుతుంది. భారత ఆర్థిక వ్యవస్థకు ఎన్‌బీఎఫ్‌సీలు ఇరుసులాంటివి. కాబట్టి ప్రభుత్వరంగ బ్యాంకుల్లో పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టి దాన్నుంచి వచ్చిన నగదుతో ఎన్‌బీఎఫ్‌సీల్లోని ఆస్తులను కొంటే ప్రస్తుతమున్న ఇబ్బందికర పరిస్థితిని తొలగించ వచ్చు. కార్పొరేట్ బాండ్ మార్కెట్‌ను మరింత పటిష్టం చేయాలనీ, డెట్ మార్కెట్‌లోకి రిటైల్ ఇన్వెస్టర్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

## ‘మౌలికం’పై దృష్టి పెట్టారు

2025 నాటికి భారత్‌ను ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దేలా పురోగామి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇందులో రోడ్లు, నౌకాశ్రయాలు, విమానయానరంగం, రైల్వే సహా పలు మౌలికవసతుల అభివృద్ధిపై దృష్టి సారించారు. ఇక రూ.5 లక్షల్లోపు వార్షికాదాయమున్న వ్యక్తులకు పన్ను



**శాంతి ఏకాంబరం, ప్రెసిడెంట్ కొటక్ మహీంద్రా బ్యాంక్ (కన్జ్యూమర్ బ్యాంకింగ్)**

మినహాయింపు ఇవ్వడం మరో కీలకమైన నిర్ణయం. దీనివల్ల ప్రజల వినియోగశక్తి, పొదుపు చేసే సామర్థ్యం పెరుగుతుంది. పీఎస్‌యూలకు రూ.70,000 కోట్ల పెట్టుబడి సమకూర్చడం, ఎన్‌బీఎఫ్‌సీ రంగానికి ఆర్థికసాయం సహా ఆర్థిక సేవల రంగానికి లబ్ధి చేకూర్చేలా బడ్జెట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

## ‘ఫార్మా’కు మందేదీ?

స్టార్టప్స్‌తో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం భారీగా రాయితీలను కల్పించింది. అంతేకాకుండా వార్షికాదాయం రూ.400 కోట్లలోపున్న కంపెనీలు కేవలం 25 శాతం పన్ను కడితే సరిపోతుందని ప్రకటించడం అభినందించదగ్గ విషయం. ప్రభుత్వ నిర్ణయం కారణంగా దేశంలో స్టార్టప్‌ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితి ఏర్పడుతుంది. స్టార్టప్‌లు



**పుష్ప విజయ రాఘవన్, సద్గురు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ డైరెక్టర్**

డిక్లరేషన్ సమర్పిస్తే మూలధన లాభాల విషయంలో ఎలాంటి తనిఖీలు ఉండవని కేంద్రం ప్రకటించింది. దీనివల్ల ఏంజెల్ ట్యాక్స్ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్టార్టప్‌లకు గొప్ప ఊరట లభించనుంది. ఈ బడ్జెట్‌లో విదేశీ బహుళజాతి మందుల కంపెనీలకు ఎలాంటి రాయితీలు ఇవ్వనప్పటికీ, భారత కంపెనీలకు ఊతమిచ్చేలా కూడా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు.

పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళా మంత్రిగా రికార్డులకెక్కిన నిర్మలా సీతారామన్.. ఓ మహిళగా, ఓ సాధారణ కుటుంబం వచ్చిన మహిళగా.. కేంద్ర మంత్రిగా ఆలోచించారు. సొంతింటి కలనుంచి.. దేశ రక్షణ వరకు తనకున్న అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, గావ్–గరీబ్–కిసాన్ నినాదంతో బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు.



# అష్టలక్ష్మీ గ్రామోస్తుతే..

### 1 మహిళా సంక్షేమానికి పెద్దపీట

ఒక మహిళగా.. అదీ ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా నిర్మలా సీతారామన్‌కు పేద, మధ్యతరగతి కుటుంబాల్లో మహిళలు పడే ఇబ్బందులు బాగా తెలుసు. అందుకే మహిళా సంక్షేమానికి తాజా బడ్జెట్‌లో సరిపోయేటన్ని నిధులు కేటాయించారు. ఖాతాలో డబ్బుల్లేకుండా మహిళలు ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో స్వయం సహాయక బృందాల్లో జన్‌ధన్ ఖాతాలున్న వారందరికీ.. రూ.5వేల ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) ఇస్తామని ప్రకటించారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపుల్లో ఒకరికి ముద్ర లోన్ కింద లక్ష రూపాయల రుణం ఇస్తామన్నారు.

### 2 ఎల్‌ఈడీతో వెలుగు జిలుగులు

విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుండడంతో దీనిపై వెచ్చిస్తున్న మొత్తాన్ని తగ్గించేందుకు కేంద్రం ఎల్‌ఈడీలను పంపిణీ చేసింది. ఇది సత్ఫలితాలను ఇవ్వడంతో ఇంటి వెలుగులు పెరగడంతోపాటు కరెంటు బిల్లు తగ్గించేందుకు 143కోట్ల ఎల్‌ఈడీ బల్బులను పంపిణీచేయనున్నట్లు ఆమె తెలిపారు. దీంతోపాటు సౌరవిద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు సోలార్ స్టవ్‌లు, సోలార్ బ్యాటరీలను తక్కువ మొత్తానికి విక్రయించనున్నట్లు వెల్లడించారు.

### 3 ఆయుష్మాన్ భవ

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వైద్య సమస్యలే పతాక శీర్షికల్లో కనబడుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు మందు రాసేందుకు నిర్మల నడుం బిగించారు. పేద, మధ్య తరగతికి ప్రాణవాయువైన ఆయుష్మాన్ భారత్‌పై ప్రత్యేక దృష్టిపెడుతూనే.. మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల ఆధునీకరణతోపాటు.. వైద్య విద్యను పటిష్టం చేసే దిశగా అడుగులేశారు. గత రెండు బడ్జెట్‌లతో పోలిస్తే.. వైద్య రంగానికి నిధులను గణనీయంగా పెంచారు. దీంతోపాటుగా సాంప్రదాయ వైద్యానికీ సరైన ప్రాధాన్యతనిచ్చారు.

### 4 ప్రపంచస్థాయికి మన విద్య

వివిధ రంగాల్లో నైపుణ్యత లేమి కారణంగా వస్తున్న సమస్యలకు విద్యారంగంలో ఉన్న అడ్డంకులే కారణమని గుర్తించిన నిర్మలా సీతారామన్.. పాఠశాల విద్యనుంచే మార్పులు తప్పవని నిర్ణయించారు. అందుకే పాఠశాల విద్య, ఉన్నత విద్యలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు. పరిశోధనలు, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేలా.. నైపుణ్యతతో కూడిన విద్యకు ప్రోత్సాహాన్నిందిచేలా కేటాయింపులు చేశారు. క్రీడలకూ సమాన ప్రాధాన్యమిచ్చేలా ఖేలో ఇండియాకు కేటాయింపులు పెంచారు.

### 5 మా‘ఇంటి’ మాలక్ష్మి

మధ్యతరగతి ప్రజలకు సొంతిల్లు కలే. అలాంటి కలను దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ నెరవేర్చుకునేందుకు మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి నిర్మల మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ పథకం కింద 81 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికి 26 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. మిగిలినవి కూడా వీలైనంత త్వరగా పూర్తిచేయనున్నారు.

### 6 దేశ ‘రక్షణ’కు సింహభాగం


మాజీ రక్షణశాఖ మంత్రిగా ఆ శాఖకు జరగాల్సిన కేటాయింపులపైనా నిర్మల వెనక్కు తగ్గలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో చేసిన రూ.3.18లక్షల కోట్ల కేటాయింపులనే కొనసాగించారు. పాకిస్తాన్, చైనా సరిహద్దుల్లో భద్రతను దృష్టిలో పెట్టుకుని అధునాతన యుద్ధ విమానాలు, ఆయుధాలు కొనుగోలుకు భారీ మొత్తాన్నే వినియోగించనున్నారు.

### 7 రైతే రాజుగా నిలిచేలా

యూపీఏ హయాంలో పప్పు ధాన్యాలను దిగుమతి చేసుకునేందుకు పడిన కష్టం నిర్మలకు తెలుసు. గత ఐదేళ్లుగా దేశం ఈ పరిస్థితిని అధిగమించి.. ధాన్యాన్ని ఎగుమతి చేసుకునే పరిస్థితికి వెళ్లడం వెనక రైతు సేవ గొప్పదని పార్లమెంటు సాక్షిగా ప్రశంసించారు. అందుకే రైతన్న ఆదాయాన్ని రెట్టింపు చేయడంతోపాటు.. అన్ని రకాలుగా వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు భారీగా వరాలు కురిపించారు.

### 8 మహిళనే.. కానీ!

ఆడవారికి బంగారమంటే ఎంత ఇష్టమో తెలియంది కాదు. నిర్మలకు మహిళగా వారి ఆసక్తులు తెలుసు. కానీ బంగారంపై దిగుమతి సుంకం పెంచడం వెనక కూడా బలమైన కారణమే ఉంది. దిగుమతిపై వెచ్చించే వ్యయం తగ్గి తద్వారా లోటు తగ్గుతుంది. ఈ విషయంలో ఓ మహిళగా కంటే.. మంత్రిగా చేయాల్సింది అదే. సుంకం పెంచడం ద్వారా బంగారం వినియోగం కాస్త తగ్గుతుందని.






## బడ్జెట్ కాదు.. ‘బహీ ఖాతా’

**న్యూఢిల్లీ:** 2019–20 బడ్జెట్ సమర్పణ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్రిటిష్ హయాం నుంచి వస్తున్న మరో సంప్రదాయానికి చెల్లుచీటీ పలికారు. సాధారణంగా బడ్జెట్ పత్రాలను లెదర్ బ్రీఫ్‌కేసులో తీసుకొచ్చి మీడియాకు ఫోజులివ్వడం పరిపాటి. అయితే ఈసారి నిర్మలా సీతారామన్ మాత్రం బడ్జెట్ పత్రాలను బ్రీఫ్‌కేసుకు బదులుగా ఎర్రటి సిల్క్ వస్త్రాన్ని నాలుగువైపులా కుట్టి తయారుచేసిన భారత సంప్రదాయ బహీఖాతా(లెడ్జర్)లో పెట్టుకుని పార్లమెంటుకు తీసుకొచ్చారు. ఈ ‘బహీఖాతా’పై భారత ప్రభుత్వ ముద్ర కూడా ఉండటం గమనార్హం. ప్రాచీన కాలంలో వ్యాపారస్తులు తమ పద్దు పుస్తకాలను ఇదేవిధమైన ఓ వస్త్రంలో చుట్టిపెట్టేవారు. దాన్ని బహీఖాతాగా పిలిచేవారు. ఇది కాస్తా కాలక్రమేణా సంప్రదాయంగా మారింది. పద్దుల పుస్తకాలను భద్రపరచడానికి రోమన్లు, గ్రీకులు సైతం ఇదే తరహా పద్ధతిని అనుసరించేవారని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

“బహీఖాతా’ అనేది భారతీయ సంప్రదాయం. దాన్నే మేం అనుసరిస్తున్నాం. ఇది పాశ్చాత్య బానిసత్వం నుంచి భారతీయతకు మారుతున్నామని చెప్పడానికి సంకేతం. అందుకే ఇది బడ్జెట్ కాదు.. ‘బహీఖాతా(పద్దుల పుస్తకం)

**క్రిష్ణమూర్తి సుబ్రహ్మణ్యం, చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్**


నేను బడ్జెట్ డాక్యుమెంట్లను తీసుకొచ్చేందుకు లెదర్‌బ్యాగ్‌ని ఎందుకు ఉపయోగించలేదంటే, బ్రిటీష్ వలసవాదాన్ని వదిలించుకోవడానికే. మన ప్రత్యేకతను చాటడానికి ఇదే సరైన సమయమని భావించా. అలాగే ఇది మోయడం సులువుగా కూడా ఉంటుంది.”

**నిర్మలా సీతారామన్, ఆర్థిక మంత్రి**



‘కార్య పురుష కారే న లక్ష్యం సంపాదాయతే’
(చిత్తశుద్ధితో, నిబద్ధతతో చేస్తే ఏ కార్యమైనా సిద్ధిస్తుంది)

నిర్మల ప్రస్తావించిన చాణక్యుడి నీతి వాక్యం







## బడ్జెట్ అ.. ఆ..లు

స్థూలంగా ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఆదాయ, వ్యయపట్టిక. సర్కారు ఆర్థిక, విధాన పత్రం. ప్రజల నుంచి పన్నుల రూపేణా వసూలు చేసిన ధనాన్ని వారికోసం ఎలా వినియోగించబోతున్నారో వివరించే కార్యాచరణ ప్రణాళిక.

### మూలధన బడ్జెట్ CAPITAL OUTLAY

మూలధన ఆదాయ, వ్యయ పట్టికగా చెప్పుకోవచ్చు. వార్షిక బడ్జెట్‌లో మూలధన బడ్జెట్‌తోపాటు రెవెన్యూ బడ్జెట్ కూడా ఉంటుంది. ప్రభుత్వానికి మూలధన ఖాతాలో వసూలయ్యే ఆదాయం, ఖర్చులు మూలధన బడ్జెట్‌లో ఉంటాయి. ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ వసూళ్లు, ఖర్చులకు సంబంధించిన వివరాలు రెవెన్యూ బడ్జెట్‌లో ఉంటాయి.

### క్యాపిటల్ పద్దు (ప్రణాళికా వ్యయం) (CAPITAL EXPENDITURE)

ప్రభుత్వం ఆదాయ వనరులను, ఆస్తులను సృష్టించుకునేందుకు చేసే వ్యయం ఇది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళికలకు చేసే కేటాయింపులు ఇందులో ఉంటాయి.

### రెవెన్యూ పద్దు (ప్రణాళికేతర వ్యయం) (REVENUE EXPENDITURE)

ఉద్యోగుల జీతభత్యాలు, రక్షణ, పోలీసు వ్యవస్థల నిర్వహణ, ఎన్నికలు, కళలు, క్రీడలు, కుటుంబ సంక్షేమం, సమాచార ప్రసార, పర్యాటకం, కార్మిక సంక్షేమం, వ్యవసాయ రంగాలకు వెచ్చించే నిధులు, వడ్డీలు, రుణ చెల్లింపులు ఈ పద్దులోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే ప్రణాళికేతర గ్రాంటులు కూడా ఈ ఖాతాలోనే ఉంటాయి.

### సంచిత నిధి CONTINGENCY FUND

అన్ని రకాల వసూళ్లు, ఆదాయాలు, రుణాల ద్వారా వచ్చిన సొమ్ము ఈ నిధి కింద జమ అవుతుంది. ఈ నిధి నుంచి ఖర్చు చేయడానికి పార్లమెంటు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఇందులో రెండు పద్దులుంటాయి. 1. రెవెన్యూ వసూళ్లు–రెవెన్యూ వ్యయం. 2. మూలధన వసూళ్లు–మూలధన వ్యయం.

### ప్రభుత్వ ఖాతా GOVERNMENT ACCOUNT

సంచిత నిధిలో జమయ్యే వసూళ్లు మినహా ప్రభుత్వం వద్దకు వచ్చే ఇతర అన్ని రకాల నిధులు ఈ ఖాతాలో జమ అవుతాయి. రిజర్వ్ బ్యాంకు నుంచి, పీఎఫ్ నుంచి తీసుకునే రుణాలను ఈ ఖాతా కింద ఖర్చు చేస్తారు. ఈ సొమ్మును మళ్లీ చెల్లించాల్సి ఉంటుంది.

### రెవెన్యూ వసూళ్లు REVENUE RECEIPTS

పన్నులు, సుంకాల ద్వారా వసూలయ్యే ఆదాయమే రెవెన్యూ వసూళ్లు. ఎగుమతి, దిగుమతి సుంకాలు (కస్టమ్స్), ఎక్సైజ్ డ్యూటీ, కార్పొరేట్ ట్యాక్స్, ఇతరత్రా పన్నుల రూపంలో వచ్చే సొమ్మంతా ఈ ఖాతాలోకే చేరుతుంది. ప్రభుత్వ పెట్టుబడులపై వడ్డీలు, డివిడెండ్ల రూపంలో వచ్చే ఆదాయం, ప్రభుత్వ సేవలపై వసూలు చేసే చార్జీలు వీటి కిందకే వస్తాయి.

### రెవెన్యూ వ్యయం REVENUE EXPENDITURE

ప్రభుత్వ నిర్వహణ, ఉద్యోగుల జీతభత్యాలు, వడ్డీ చెల్లింపులు, సబ్సిడీలు, బదిలీలపై చేసే ఖర్చును రెవెన్యూ వ్యయంగా పేర్కొంటారు. ఇది ప్రభుత్వానికి ఆస్తులను సృష్టించదు.

**రెవెన్యూ లోటు** (REVENUE DEFICIT)
రెవెన్యూ వసూళ్లు, వ్యయానికి మధ్య తేడా.

### ప్రత్యక్ష పన్నులు DIRECT TAXES

ప్రభుత్వానికి మనం నేరుగా చెల్లించే పన్నులు ఇవి. ఆదాయ పన్ను, సంపద పన్ను, ఫ్రింజ్ బెని ఫిట్ ట్యాక్స్ మొదలైనవన్నీ ఈ కోవలోకే వస్తాయి.

**పరోక్ష పన్నులు** (INDIRECT TAXES): మనం చేసే వ్యయాలపై పరోక్షంగా విధించే పన్ను. కస్టమ్స్,ఎక్సైజ్, సర్వీస్ టాక్స్‌లన్నీ దీని పరిధిలోకే వస్తాయి.

### లోక్‌పాల్‌కు రూ. వంద కోట్లు

**న్యూఢిల్లీ:** అవినీతి కార్యకలాపాలను అడ్డుకునేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన లోక్‌పాల్ వ్యవస్థకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు రూ.35.55 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది మార్చిలోనే రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ లోక్‌పాల్ ఛైర్ పర్సన్‌గా జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌ను నియమించిన విషయం తెలిసిందే.

# పరిశోధనల ‘పాఠశాల’

## బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ. 94,853.64 కోట్లు


**న్యూఢిల్లీ:** దేశ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చదిద్దేందుకు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ విధానంలో పాఠశాల విద్య, ఉన్నత విద్యలో భారీ మార్పులను ప్రతిపాదించారు. పరిశోధనలు, నవకల్పనలపై మరింత దృష్టిపెడతామన్నారు. పరిశోధనలను ప్రోత్సహించి సమన్వయపరిచేందుకు, వాటికి నిధులు అందించేందుకు జాతీయ పరిశోధన ఫౌండేషన్ (ఎన్‌ఆర్‌ఎఫ్)ను ఏర్పాటు చేస్తామన్నారు. ‘‘దేశ ప్రాధాన్యతలకు అనుగుణంగా పరిశోధనల రంగాన్ని బలోపేతం చేసేందుకు ఎన్‌ఆర్‌ఎఫ్ కృషి చేస్తుంది. వేర్వేరు శాఖల్లో పరిశోధనలకు కేటాయించే నిధులను ఎన్‌ఆర్‌ఎఫ్‌కు మళ్లించడంతోపాటు అదనపు కేటాయింపులు కూడా చేస్తాం’’అని నిర్మలా సీతారామన్ శుక్రవారం బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. దేశంలో విద్యా రంగానికి తాజా బడ్జెట్‌లో రూ. 94,853.64 కోట్లను కేటాయించారు. 2018–19 సవరించిన బడ్జెట్ అంచనాలతో పోలిస్తే తాజా కేటాయింపులు 13 శాతం మేర పెరిగాయి. గత బడ్జెట్‌లో విద్యా రంగానికి నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రూ. 85,010 కోట్లు కేటాయించగా ఆ కేటాయింపులను తర్వాత రూ. 83,625.86 కోట్లకు సవరించారు. ఈసారి కేటాయింపులను విభాగాలవారీగా చూస్తే పాఠశాల విద్యకు రూ. 56,536.63 కోట్లు, ఉన్నత విద్యకు రూ. 38,317.01 కోట్లు కేటాయించారు. అలాగే యూజీసీకి రూ. 4,600.66 కోట్లు (2018–19 సవరించిన అంచనాల్లో రూ. 4,687.23 కోట్లు), ఐఐటీలకు రూ. 6,409.95 కోట్ల మేర కేటాయింపులు చేశారు. ఇక ఐఐఎంలకు రూ. 445.53 కోట్లు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌కు రూ. 899.22 కోట్లు కేటాయించారు.



### విద్యా రంగానికి సంబంధించి ముఖ్యాంశాలు ఇవీ...

- విద్యారంగంలో ప్రపంచ స్థాయి సంస్థలను ఏర్పాటు చేసేందుకు 2019–20 ఆర్థిక సంవత్సరంలో రూ. 400 కోట్లు కేటాయింపు. ఇది గతేడాది చేసిన సవరించిన అంచనాలకు మూడు రెట్లు అదనం.
- నూతన విద్యా విధానం–2019 ముసాయిదాలో పేర్కొన్న ప్రకారం ఎన్‌ఆర్‌ఎఫ్‌లో సైన్సెస్, టెక్నాలజీ, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్–హ్యూమానిటీస్ విభాగాలు ఉండనున్నాయి. వ్యవసాయం, వైద్యం, ఫిజిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నానో సైన్స్, సోషియాలజీ, ఆర్కియాలజీ, ఆర్ట్ హిస్టరీ, లిటరేచర్ వంటి పాఠ్యాంశాలకు సంబంధించిన అన్ని రకాల పరిశోధనలకు ఎన్‌ఆర్‌ఎఫ్ పూర్తిస్థాయిలో నిధులు అందించనుంది.
- దేశంలో క్రీడా సంస్కృతిని క్షేత్రస్థాయిలో తిరిగి పెంపొందించేందుకు ఉద్దేశించిన ఖేలో ఇండియా పథకాన్ని విస్తరించి అవసరమైన ఆర్థిక సహకారం అందించడం.
- అన్ని స్థాయిల్లో క్రీడలకు ఆదరణ కల్పించేందుకు, క్రీడాకారులను తయారు చేసేందుకు వీలుగా ఖేలో ఇండియా పథకం కింద జాతీయ క్రీడా విద్యా బోర్డు ఏర్పాటు.
- జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధాంతాలపట్ల యువతకు అవగాహన కల్పించేలా ‘గాంధీ–పీడియా’ను అభివృద్ధి చేయనున్నారు.
- ప్రపంచంలోని 200 అత్యుత్తమ యూనివర్సిటీల్లో భారత్ నుంచి మూడు ఉన్నతవిద్యా సంస్థలు (రెండు ఐఐటీలు, ఒక ఐఐఎస్సీ–బెంగళూరు) నిలిచాయని సీతారామన్ వివరించారు.

**దేశ ఉన్నత విద్యాసంస్థల్లోకి విదేశీ విద్యార్థుల చేరికలను ఆకర్షించేలా ‘స్టడీ ఇన్ ఇండియా’కు శ్రీకారం. ‘ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదిగేందుకు భారత్‌కు ఎంతో సామర్థ్యం ఉంది’అని సీతారామన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.**




విద్యాసంస్థల్లో వేర్వేరు దేశాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉంటే దానివల్ల ఆ సంస్థ విలువ పెరుగుతుంది. ‘స్టడీ ఇన్ ఇండియా’ కార్యక్రమం వల్ల విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారు. ఈ విషయంలో కేంద్రం ప్రభుత్వం చొరవ తీసుకుని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం నిజంగా అభినందించదగ్గ విషయం.

**- ప్రొ.మహేశ్ పంచజ్ఞుల, డీన్ (అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాలు) ఐఐటీ మద్రాస్.**



## హోం శాఖకు 1.19 లక్షల కోట్లు

### మౌలిక వసతుల కల్పన, ఆధునీకరణకు పెద్దపీట



**న్యూఢిల్లీ:** హోం మంత్రిత్వ శాఖకు మొత్తంగా రూ. 1,19,025 కోట్లను ఈ బడ్జెట్‌లో కేంద్రం కేటాయించింది. గత ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌తో పోలిస్తే ఇది రూ. 5,858 కోట్లు ఎక్కు వ. మౌలిక వసతులను మెరుగుపర్చడం, పోలీసు వ్యవస్థను ఆధునీకరించడం, సరిహద్దు ప్రాంతాల్లో మెరుగైన రక్షణ కల్పించడంపై కేంద్రం ఎక్కువగా దృష్టిపెట్టింది. 2018–19 బడ్జెట్‌కు సంబంధించి సవరించిన అంచనా (రూ. 1,13,167 కోట్లు) కంటే 5.17 శాతం ఎక్కువగా ఈ సారి హోం శాఖకు నిధులు అందనున్నాయి. దేశ రాజధానిలో చట్టాన్ని అమలు చేసే ఢిల్లీ పోలీసు విభాగానికి రూ. 7,496.91 కోట్లను కేంద్రం కేటాయించింది. ఇండో–పాక్, ఇండో–చైనా సహా అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ. 2,129 కోట్లను ఖర్చు చేయనున్నట్లు బడ్జెట్‌లో తెలిపింది. నక్సల్, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనటంతోపాటు అవసరమైనప్పుడు ఇతర విధులను కూడా నిర్వర్తించే సీఆర్‌పీఎఫ్‌కు తాజా బడ్జెట్‌లో రూ. 23,963.66 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఇండో–పాక్, ఇండో–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కాపలాకాసే సరిహద్దు భద్రతా దళం (బీఎస్‌ఎఫ్)కు రూ. 19,650.74 కోట్ల నిధులను కేంద్రం అందించనుంది. మొత్తంగా అన్ని కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు (సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎస్‌బీ, ఎన్‌ఎస్‌జీ, అస్సాం రైఫిల్స్) కలిపి మొత్తంగా రూ. 71,713.9 కోట్లను కేంద్రం కేటాయించింది. 2018–19 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ. 67,779.75 కోట్లు మాత్రమే. దేశం లోపల నిఘా కోసం పనిచేసే నిఘా విభాగం (ఐబీ)కి ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 2,384.1 కోట్లు ఇచ్చారు. ప్రధాని, మాజీ ప్రధానులు, వారి కుటుంబీకులకు రక్షణ కల్పించే ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీజీ)కు రూ. 535.45 కోట్లను కేటాయించారు.

**మౌలిక వసతులకు 4 వేల కోట్లు**

బ్యారక్‌లు, నివాస గృహాల నిర్మాణం, ఆధునిక వాహనాలు, ఆయుధాల కొనుగోలు తదితరాల వంటి మౌలిక వసతుల కోసం రూ. 4,757 కోట్లను కేంద్రం ఈ బడ్జెట్‌లో కేటాయించింది. పోలీసు దళాల ఆధునీకరణకు రూ. 3,462 కోట్లు, సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి రూ. 825 కోట్లు, జమ్మూ కశ్మీర్‌లో వలసదారులు, ఇంకా వలస వెళ్లి మళ్లీ వెనక్కు వచ్చిన వారికి పునరావాసం కోసం రూ. 842 కోట్లు, స్వాతంత్ర్య సమర యోధుల పింఛన్ కోసం రూ. 953 కోట్లను బడ్జెట్‌లో కేంద్రం కేటాయించింది.

## ‘రక్షణ’కు 3.18 లక్షల కోట్లు

### మధ్యంతర బడ్జెట్ కేటాయింపులే కొనసాగింపు

**ఈ ఏడాది రక్షణ బడ్జెట్**
రూ. 3,18,931 కోట్లు

**గత ఏడాది రక్షణ బడ్జెట్**
రూ. 2.98 లక్షల కోట్లు

**పెన్షన్ కేటాయింపులు**
రూ. 1,12,079 కోట్లు

**పెన్షన్లను కలిపితే మొత్తం బడ్జెట్**
రూ. 4.31 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్‌లో 2019– 20 ఆర్థిక సంవత్సరానికి గాను రక్షణ శాఖకు రూ. 3.18 లక్షల కోట్లు కేటాయించారు. 1962 చైనా యుద్ధం తర్వాత అతి తక్కువగా దేశ జీడీపీలో దాదాపు 1.6 శాతం మేర రక్షణ శాఖకు కేటాయింపులు చేశారని నిపుణులు చెబుతున్నారు. మొత్తం కేటాయింపుల్లో పెట్టుబడి మూలధన వ్యయం కోసం రూ. 1,08,248 కోట్లు కేటాయించారు. వీటి ద్వారా కొత్త ఆయుధాలు, యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు, ఇతర మిలటరీ పరికరాలు, కొనుగోలు చేయను న్నారు. అలాగే రెవెన్యూ వ్యయాన్ని రూ. 2,10,682 కోట్లుగా ఖరారు చేశారు. ఈ నిధులను వేతనాలు, సైనిక వ్యవస్థల నిర్వహణ నిమిత్తం వినియోగిస్తారు. అలాగే ఈసారి రూ. 2.95 లక్షల కోట్లు బడ్జెట్ అంచనాలను చూపించగా.. 7.93 శాతం వృద్ధితో రూ. 3,18,931 కోట్లు కేటాయించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కార్యాలయం తెలిపింది. అలాగే మన దేశంలో తయారు కాని రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేందుకు కస్టమ్స్ డ్యూటీని మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. రూ. 1,12,079 కోట్ల పెన్షన్ నిధులను విడిగా కేటాయించారు. ఈ పెన్షన్ నిధులను, మొత్తం శాఖ బడ్జెట్‌ను కలిపి చూస్తే రక్షణ శాఖ బడ్జెట్ రూ. 4.31 లక్షల కోట్లు అవుతుంది. అయితే బడ్జెట్‌లో రక్షణ శాఖకు కేటాయించిన నిధులతో రక్షణ నిపుణులు నిరాశ వ్యక్తం చేశారు.

## ఇస్రో వాణిజ్య అవసరాలకు ఎన్‌ఎస్‌ఐఎల్



**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష విభాగానికి ఈసారి బడ్జెట్ కేటాయింపుల్లో కొద్దిపాటి పెరుగుదల మాత్రమే నమోదైంది. గత ఏడాది ఈ విభాగానికి కేటాయించిన రూ.11,200 కోట్లకు అదనంగా రూ.1,273 కోట్లు చేర్చి.. తాజా బడ్జెట్‌లో రూ.12,473 కోట్లు కేటాయించారు. అయితే అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం అన్న అంశానికి ఏకంగా 1,400 కోట్ల రూపాయలు కేటాయింపులు పెరిగాయి. ఈ అంశానికి గత ఏడాది మొత్తం రూ.6, 992 కోట్లు కేటాయించగా..తాజా బడ్జెట్‌లో ఇది రూ.8,407 కోట్లు అయ్యింది. అంతరిక్ష ప్రయోగాల కోసం సొంతంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీల ద్వారా వాణిజ్య లబ్ధి పొందేందుకు కొత్త కంపెనీ ఒకదాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ‘న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్’(ఎన్‌ఎస్‌ఐఎల్) పేరుతో ఏర్పాటైన ఈ కంపెనీ భారతీయ అంతరిక్ష ప్రయోగాల్లో ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. ‘‘వాణిజ్య స్థాయిలోనూ ఇస్రో బలాలను వాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది’’అని వ్యాఖ్యానించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ ఎన్‌ఎస్‌ఐఎల్ పేరుతో మార్చి 6వ తేదీనే ఒక కంపెనీని ఏర్పాటు చేసింది. ఇస్రో కేంద్రాలతోపాటు.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ విభాగాలన్నింటిలో అభివృద్ధి చేసిన టెక్నాలజీల ద్వారా డబ్బు సంపాదించేందుకు ఎన్‌ఎస్‌ఐఎల్ ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా చిన్న ఉపగ్రహాల తయారీ పరిజ్ఞానాన్ని ప్రైవేట్ సంస్థలకు అందిస్తారు. ఇందుకు తగ్గట్టుగా ఇస్రో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్‌ల నుంచి ఎన్‌ఎస్‌ఐఎల్ లైసెన్సు పొందుతుంది. దేశీయంగా అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్య అవకాశాలున్న టెక్నాలజీలను విక్రయిస్తారు.

## ఈ ఏడాదే 3 లక్షల కోట్ల డాలర్లకు ఆర్థిక వ్యవస్థ

### బడ్జెట్ ప్రసంగంలో తెలిపిన నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే భారత ఆర్థిక వ్యవస్థ 3 లక్షల కోట్ల డాలర్ల (దాదాపు రెండు కోట్ల కోట్ల రూపాయలు) స్థాయికి చేరుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం 10.55 గంటలకు లోక్‌సభలోని తన స్థానానికి చేరుకున్నారు. పలువురు మహిళా ఎంపీలు ఆమెకు అభినందనలు తెలియజేశారు. గ్యాలరీలో కూర్చున్న తన తల్లిదండ్రులు సావిత్రి నారాయణన్ సీతారామన్, కుమార్తె వాంగ్మయ్‌కు నిర్మల చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. రాబోయే కొన్నేళ్లలో 5 లక్షల కోట్ల డాలర్ల (దాదాపు 3.4 కోట్ల కోట్ల రూపాయలు) స్థాయిని అందుకోవాలంటే వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం 1.85 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న ఆర్థిక వ్యవస్థను తమ ప్రభుత్వం ప్రస్తుతం 2.7 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేర్చిందనీ, రాబోయే కొన్నేళ్లలో 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని కూడా చేరుకునే సామర్థ్యం మన ఆర్థిక వ్యవస్థకు ఉందని చెప్పారు. ‘ఈ ఆర్థిక సంవత్సరంలోనే 3 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. ప్రస్తుతం ప్రపంచంలో మనది ఆరవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. ఐదేళ్ల క్రితం మనం 11వ స్థానంలో ఉండేవాళ్లం. కొనుగోలు శక్తి ప్రకారం చూసుకుంటే ఇప్పటికే మనం చైనా, అమెరికాల తర్వాత మూడో స్థానంలో ఉన్నాం’అని నిర్మల తెలిపారు.

**ఎన్నో చేశాం.. ఇంకా ఎంతో చేయాలి**

గత ఐదేళ్లలో తమ ప్రభుత్వం పరోక్ష పన్నుల వసూళ్లు, దివాలా చట్టం, స్థిరాస్తి వ్యాపారం తదితరాలకు సంబంధించి ఎన్నో భారీ సంస్కరణలు చేపట్టిందని పేర్కొన్నారు. అయితే 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి ఆర్థిక వ్యవస్థ ఎదగాలంటే మాత్రం ఇవి సరిపోవనీ, ఇంకా ఎన్నో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ‘ఓ వైపు జీఎస్టీ, దివాలా చట్టం వంటి సంస్కరణలు పార్లమెంటులో జరుగుతుంటే, మరోవైపు కింది స్థాయిలో సామాన్యులకు సాయం అందించేందుకు ముద్ర రుణాలు, పలు ఇతర కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. సగటు వ్యక్తి జీవితాలను ఇంకా మెరుగుపరిచేందుకు మనం మౌలిక వసతులు, డిజిటల్ ఆర్థిక సేవలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమ ల్లో ఉద్యోగ కల్పన తదితరాలపై భారీగా పెట్టుబ డులు పెట్టాల్సిన అవసరం ఉంది. ఒక లక్ష కోట్ల డాలర్ల స్థాయికి చేరడానికి భారత ఆర్థిక వ్యవస్థకు 55 ఏళ్లు పట్టింది. అదే ప్రజల హృదయాలు ఆశలు, ఆకాంక్షలు, నమ్మకంతో నిండినప్పుడు కేవలం ఐదేళ్లలోనే మరో లక్ష కోట్ల డాలర్ల స్థాయికి ఎదిగి మొత్తంగా 2 లక్షల కోట్ల డాలర్లను స్థాయిని అందుకున్నాం. ఇక ఇప్పుడు, ఈ ఆర్థిక ఏడాదిలోనే 3 లక్షల కోట్ల డాలర్ల మార్కును కూడా చేరుకోబోతున్నాం. దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు పెద్ద పెద్ద అడుగులు వేస్తోంది’అని నిర్మల తన ప్రసంగంలో చెప్పారు.

### ప్రతి ఒక్కరికీ రక్షిత తాగునీరు మా ప్రాథమ్యం

ప్రతి పౌరుడికీ రక్షిత తాగు నీరు అందించడం తమ ప్రభుత్వ ప్రాథమ్యమని నిర్మల చెప్పారు. 2024 నాటికి దేశంలో ప్రతి ఇంటికీ మంచి నీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతీ గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణను కూడా స్వచ్ఛ భారత్ కిందకు తీసుకురావాలనే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందని తెలిపారు. అలాగే కొత్తగా పది వేల రైతు ఉత్పత్తిదారుల సంఘాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత, రవాణా సౌకర్యాలే ఆర్థిక వ్యవస్థ బతికేందుకు రక్తం వంటివని, రహదారులు సహా అన్ని రకాల రవాణా మార్గాలు, సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. విద్యుత్ వాహనాలను కొనుగోలు చేసేందుకు తీసుకున్న రుణాలపై చెల్లించే వడ్డీకి రూ. 1.5 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపును కూడా అదనంగా ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. గతంలో మా ప్రభుత్వం ప్రధాన మంత్రి గ్రామీణ రోడ్ల పథకం, భారతమాల, సాగరమాల, జల మార్గాల అభివృద్ధి, ఉడాన్, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేకంగా సరకు రవాణాకే కేటాయించిన కారిడార్లు తదితర పథకాల ద్వారా రవాణా సౌకర్యాలు, అనుసంధానతను ఎంతో పెంచిందని నిర్మల చెప్పారు. భారతమాల రెండో దశలో భాగంగా రహదారులను అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్రాలకు కూడా సాయం చేస్తామన్నారు.




‘మజ్‌బూత్ దేశ్ కే లియే, మజ్‌బూత్ నాగరిక్’
(దృఢమైన దేశం కోసం దృఢమైన పౌరులు)

నిర్మల ప్రసంగంలో ఓ హిందీ కవిత



ద్రవ్యలోటు




# ఆరోగ్యానికి ఆయుష్షు..




## ఆ కంపెనీ విలువ మన బడ్జెట్‌కు రెండున్నర రెట్లు పైనే!

ప్రపంచంలో టాప్ టెన్ కంపెనీలు (మార్కెట్ విలువ రూ. కోట్లలో)

| | |
|---|---|
| మైక్రోసాఫ్ట్ | 73,71,000 |
| అమెజాన్ | 67,27,000 |
| యాపిల్ | 65,87,000 |
| ఆల్ఫాబెట్(గూగుల్) | 55,23,000 |
| ఫేస్‌బుక్ | 39,41,000 |
| బెర్క్‌షైర్ హథావే | 36,89,000 |
| ఆలీబాబా గ్రూప్ | 31,71,000 |
| వీసా ఇన్‌కార్పొ | 27,86,000 |
| జాన్సన్ అండ్ జాన్సన్ | 26,39,000 |
| జేపీ మోర్గాన్ అండ్ ఛేజ్ | 25,62,000 |



రక్షణ రంగం బడ్జెట్ (రూ. కోట్లలో)

| | |
|---|---|
| అమెరికా | 44,78,100 |
| చైనా | 17,25,000 |
| సౌదీ అరేబియా | 4,66,440 |
| భారత్ | 4,58,850 |
| ఫ్రాన్స్ | 4,40,220 |
| రష్యా | 4,23,660 |
| యూకే | 3,45,000 |



అంతరిక్ష పరిశోధనల్లో టాప్ -5 దేశాలు(రూ.కోట్లలో)

| | |
|---|---|
| అమెరికా | 2,71,390 |
| చైనా | 74,340 |
| రష్యా | 59,967 |
| భారత్ | 29,442 |
| జపాన్ | 23,604 |




## సీఐసీ, ఆర్టీఐలకు 38 శాతం కోత


**న్యూఢిల్లీ:** కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ), సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం ప్రచారానికి కేటాయించే నిధులకు కేంద్ర ప్రభుత్వం కోత విధించింది. గత ఆర్థిక సంవత్సర బడ్జెట్ కంటే 38.8 శాతం తక్కువగా నిధులు కేటాయించింది. 2019–20 బడ్జెట్‌లో భాగంగా సీఐసీ, ఆర్టీఐలకు రూ. 5.5 కోట్లను కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఈ విభాగాలకు రూ.7 కోట్లను కేటాయించిన కేంద్రం.. తర్వాత దానిని రూ.9 కోట్లకు సవరించింది. ప్రస్తుత ఆర్థిక బడ్జెట్‌లో గత బడ్జెట్‌లో కంటే రూ. 3.5 కోట్లు తక్కువగా నిధులను కేటాయించింది. ఈ నిధులను సమాచార హక్కు చట్టం గురించి ప్రచారం చేసేందుకు వాడతారు. ఇవి కాకుండా ‘సీఐసీ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు (పీఈఎస్‌బీ)’ తరఫున కేంద్ర సమాచార కమిషన్‌కు రూ.32.01 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది 9.36 శాతం ఎక్కువ.

## బడ్జెట్‌లో ఆయుష్మాన్ భారత్‌కు రూ. 6,400 కోట్లు

న్యూఢిల్లీ

గత రెండు బడ్జెట్‌లతో పోల్చితే ఈసారి ఆరోగ్య రంగానికి కేంద్రం నిధులు గణనీయంగా పెంచింది. వైద్య విద్యను బలోపేతం చేసే దిశగా మెడికల్ కాలేజీలను నవీకరించేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిధులు కేటాయించారు. ఆరోగ్య రంగానికి బడ్జెట్‌లో రూ. 62,659.12 కోట్లు ప్రతిపాదించారు. 2018–19 బడ్జెట్ (రూ. 52,800 కోట్లు)తో పోల్చితే 19 శాతం పెంచారు. కేంద్రం కీలకంగా భావిస్తున్న బీమా పథకమైన ఆయుష్మాన్ భారత్–ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ–పీఎంజేఏవై)కు రూ. 6,400 కోట్లు ఈసారి కేవలం రూ. 156 కోట్లు మాత్రమే కేటాయించారు. జాతీయ ఎయిడ్స్, ఎస్‌టీడీ నియంత్రణ కార్యక్రమానికి గతేడాది కంటే రూ. 400 కోట్లు పెంచి రూ. 2,500 కోట్లు కేటాయించారు. ఇక ఎయిమ్స్‌కు గత బడ్జెట్‌లో రూ. 3,018 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ. 3,599.65 కోట్లకు పెంచారు. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమానికి రూ. 40 కోట్లు, కేన్సర్, డయాబెటిస్, గుండె జబ్బుల నియంత్రణ కార్యక్రమానికి రూ. 175 కోట్లు కేటాయించారు. కార్పొరేట్ ఆస్పత్రులు, పెద్ద ఆస్పత్రుల్లో వైద్యానికి సంబంధించిన టెర్షియరీ కేర్ పోగ్రామ్‌లో రూ. 200 కోట్లు కోత పెట్టి రూ. 550 కోట్లు ప్రతిపాదించారు. నర్సింగ్


### సంప్రదాయ వైద్యానికి రూ. 1,939.76 కోట్లు



సంప్రదాయ వైద్యాన్ని ప్రోత్సహించే దిశగా మోదీ ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖకు సుమారు 15 శాతం అధికంగా నిధులిచ్చింది. ఆయుర్వేద, యోగా, నేచురోపతి, యునానీ, సిద్ధ, హోమియోపతి (ఆయుష్) వైద్యానికి సంబంధించి రూ. 1,939.76 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఆయుష్ నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రూ. 92.31 కోట్లు ప్రతిపాదించారు. ఇక అటానమస్ సంస్థలైన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యునానీ వైద్యానికి సంబంధించి వరుసగా.. రూ. 292.31 కోట్లు, రూ. 118.53 కోట్లు, రూ. 152.65 కోట్లు కేటాయించారు.

కేటాయించారు. పట్టణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్స్ నెలకొల్పడానికి రూ. 249.96 కోట్లను కేటాయించారు. ఇక జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద ఆ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి రూ. 1,349.97 కోట్లు ప్రతిపాదించారు. జాతీయ ఆరోగ్య మిషన్‌కు రూ. 32,995 కోట్లు కేటాయించారు. అయితే ఎన్‌హెచ్‌ఎం కార్యక్రమమైన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్‌బీవై) పథకానికి భారీగా కోత పెట్టారు. సర్వీసులకు రూ. 64 కోట్లు, ఫార్మసీ స్కూళ్లు, కాలేజీకు రూ. 5 కోట్లు, జిల్లా ఆస్పత్రులు, రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కాలేజీలు (పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్స్) అప్‌గ్రేడ్ చేయడానికి రూ. 800 కోట్లు, జిల్లా ఆస్పత్రులను కొత్త మెడికల్ కాలేజీలుగా మార్చడానికి రూ. 2,000 కోట్లు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను (అండర్ గ్రాడ్యుయేట్), కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సంస్థలను బలోపేతం చేయడానికి రూ. 1,361 కోట్లు ప్రతిపాదించారు.






“ఈ బడ్జెట్‌లో ఆరోగ్య రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేయాలంటే రాబోయే ఐదేళ్లలో ఈ రంగంలో రూ.100 లక్షల కోట్లను కేంద్రం వెచ్చించాల్సి ఉంటుంది. విదేశీ బీమా మధ్యవర్తిత్వ సంస్థల్లో 100 శాతం ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డీఐ) వల్ల భారత ఆరోగ్య రంగానికి పరోక్షంగా లబ్ధిచేకూరుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈసారి ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.




**గౌతమ్ ఖన్నా సీఈవో హిందుజా ఆసుపత్రి-ఎంఆర్‌సీ**

# విద్యుత్ రంగానికి మరింత ఊతం

**త్వరలో ప్యాకేజీ ప్రకటన.. ఇక నిర్మాణాత్మక సంస్కరణలకు శ్రీకారం**

న్యూఢిల్లీ

‘ఒక దేశం.. ఒక గ్రిడ్’ విధానంలో భాగంగా దేశంలో విద్యుత్ రంగం పురోగతి కోసం త్వరలో ప్యాకేజీ ప్రకటించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదే రంగంలో నిర్మాణాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ ప్యాకేజీ వివరాలను మాత్రం బయట పెట్టలేదు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 2022 నాటికి 75 సంవత్సరాలు నిండుతాయని, ఆలోగా గ్రామీణ ప్రాంతాల ప్రజలం దరికీ వంట గ్యాస్, విద్యుత్ కనెక్షన్ సదుపాయం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. విద్యుత్ సంస్థలను(డిస్కమ్‌లు) నష్టాల ఊబి నుంచి బయటపడేసి, ఆర్థిక



పరిపుష్టి కల్పించేందుకు కేంద్రం 2015 నవంబర్‌లో ‘ఉదయ్’ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈ పథకం అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించి, మరింత మెరుగు పరుస్తామని తెలిపారు.

**35 కోట్ల ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ...**

విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమలపై విధిస్తున్న అవాంఛిత పన్నులు, సబ్సిడీ సర్‌చార్జీలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామని నిర్మలా సీతారామన్ ఉద్ఘాటించారు. విద్యుత్ రంగంలో చేపట్టనున్న సంస్కరణలపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. దేశంలో గ్యాస్ గ్రిడ్స్, వాటర్ గ్రిడ్స్, ప్రాంతీయ విమానాశ్రయాల అభివృద్ధికి ఈ ఏడాది బ్లూప్రింట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. నాణ్యమైన జీవనానికి పునరుత్పాదక ఇంధన వనరులను విరివిగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ దిశగా సోలార్ స్టవ్‌లు, బ్యాటరీ చార్జర్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తామన్నారు. ఉజ్వల యోజన కింద కేంద్రం 35 కోట్ల ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేసిందని చెప్పారు. దీనివల్ల ఏటా రూ.18,341 కోట్లు ఆదా అవుతున్నాయని తెలిపారు.

ప్రజలకు వంట గ్యాస్ కనెక్షన్ల పంపిణీకి కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన, విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు సౌభాగ్య యోజనను ప్రారంభించింది. ఉజ్వల యోజన కింద దేశవ్యాప్తంగా ఇప్పటిదాకా 7 కోట్లకుపైగా వంట గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేసింది. సౌభాగ్య యోజనలో భాగంగా 2.63 కోట్ల కుటుంబాలు కరెంటు సదుపాయం పొందాయి. ఛత్తీస్‌గఢ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో 100 శాతం ఇళ్లకు విద్యుత్ సదుపాయం ఉన్నట్లు కేంద్ర సర్కారు చెబుతోంది.

## సామాజిక న్యాయానికి అరకొరే

**న్యూఢిల్లీ:** కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖకు ఈసారి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గాయి. గతేడాది రూ.9963.25 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.8885 కోట్లే కేటాయించారు. కాగా, దివ్యాంగుల సాధికారత శాఖకు ఈసారి కేటాయింపులు పెంచారు. గతేడాదితో పోలిస్తే దాదాపు 13 శాతం కేటాయింపులు పెరిగాయి. 2018–19 ఆర్థిక సంవత్సరంలో రూ.1,070 కోట్లు కేటాయించగా, 2019–20 ఆర్థిక సంవత్సరంలో రూ.1,204 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సఫాయి కర్మచారి జాతీయ కమిషన్లకు ఈసారి బడ్జెట్‌లో రూ.39.87 కోట్లు కేటాయించారు. గతేడాది వీటికోసం రూ.33.72 కోట్లే కేటాయించారు. కేంద్ర స్కాలర్‌షిప్ పథకానికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.500 కేటాయించినా, ఆ తర్వాత రూ.335 కోట్లకు సవరించారు. అయితే ఇదే పథకానికి ఈ ఏడాది రూ.535.5 కోట్లు కేటాయించారు. జాతీయ ఎస్సీ ఫైనాన్స్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్, బీసీ ఫైనాన్స్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లకు రూ.345 కోట్లు కేటాయించారు. నేషనల్ పాలసీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ ఆల్కహాలిజం, సబ్‌స్టాన్స్ (డ్రగ్స్)కు రూ.135 కోట్లు, నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ సీనియర్ సిటిజెన్స్‌కు రూ.40 కోట్లు, ఓబీసీలకు సంబంధించిన సంస్థలకు రూ.30 కోట్లు కేటాయించారు. ఎస్సీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కింద రూ.355 కోట్లు కేటాయించారు. అసురక్షిత వాతావరణంలో పనిచేసే వారి పిల్లల చదువుల కోసం రూ.5 కోట్లు కేటాయించారు.

## గిరిజన మంత్రిత్వ శాఖకు 15% ఎక్కువ నిధులు

**న్యూఢిల్లీ:** షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఈ సారి బడ్జెట్‌లో 15 శాతం ఎక్కువ నిధులను కేటాయించింది. గతేడాది బడ్జెట్‌లో రూ.6,000 కోట్లు ఇవ్వగా.. ఈ సారి రూ.6,814 కోట్లను కేటాయించింది. ఇందులో గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులు, విదేశీ విద్య కోసం రూ.102 కోట్లను స్కాలర్‌షిప్‌ల కోసం కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య కోసం రూ.1,953.50 కోట్లను కేటాయించింది.

# ప్రతిభాశాలి సీతారామన్

దేశానికి పూర్తికాలం రక్షణ మంత్రిగా పని చేసిన **ఏకైక మహిళ..**
కీలకమైన ఆర్థిక శాఖను చేపట్టిన **రెండో మహిళ..**
భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సభ్యురాలిగా ఉన్న **రెండో మహిళ..**
కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన **బీజేపీ నాయకురాలు..**
ఈ విశేషణాలన్నీ ఒక్కరికే చెందుతాయి.

***ఆమే నిర్మలా సీతారామన్..!***



కేంద్ర ఆర్థిక మంత్రి హోదాలో శుక్రవారం లోక్‌సభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మల బహుముఖ ప్రజ్ఞాశాలి. పుస్తక పఠనంపై ఎంతగా ఆసక్తి చూపుతారో సామాజిక మాధ్యమం ట్విట్టర్‌లోనూ ఆమె అంతే చురుగ్గా ఉంటారు. తమిళనాడులోని మదురైలో 1959, ఆగస్టు 18న ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టారు నిర్మల. తండ్రి నారాయణ్ సీతారామన్ రైల్వే ఉద్యోగి. తల్లి సావిత్రి గృహిణి. తండ్రి నుంచి క్రమశిక్షణను, తల్లి నుంచి పఠనాసక్తిని పుణికి పుచ్చుకున్నారు నిర్మల. తిరుచిరాపల్లిలోని సీతాలక్ష్మి రామస్వామి కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. 1980లో ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎం.కాం. పట్టా పుచ్చుకున్నారు. భారత్– యూరప్ జౌళి వాణిజ్యంపై పీహెచ్‌డీ చేశారు. యూనివర్సిటీలో పరిచయమైన తెలుగు వ్యక్తి పరకాల ప్రభాకర్‌ను 1986లో పెళ్లాడారు. తర్వాత ఇద్దరూ లండన్ వెళ్లారు. అక్కడ నిర్మల ప్రైస్‌వాటర్ కూపర్స్ సంస్థలో పని చేశారు. కొన్నాళ్లు బీబీసీకి కూడా సేవలందించారు. 1991లో స్వదేశానికి తిరిగి వచ్చారు. ప్రభాకర్ స్వస్థలమైన నరసాపురం(ఆంధ్రప్రదేశ్)లో కొన్నాళ్లుండి, అటు తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరికి ఒక కుమార్తె ఉంది. నిర్మల హైదరాబాద్‌లో ప్రణవ పేరుతో ఒక విద్యా సంస్థను స్థాపించారు.

భర్త ప్రభాకర్‌ది కాంగ్రెస్ కుటుంబం కాగా, నిర్మల 2006లో బీజేపీలో చేరారు. ప్రభాకర్ 2007లో చిరంజీవి నెలకొల్పిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్న నిర్మల 2010లో బీజేపీ అధికార ప్రతినిధుల్లో ఒకరిగా నియమితులయ్యారు. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక నిర్మలా సీతారామన్ వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా, ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. 2014లో ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2017, సెప్టెంబర్ 3న రక్షణ శాఖ బాధ్యతలను చేపట్టారు. ఇందిరా గాంధీ తర్వాత రక్షణ మంత్రిగా పని చేసిన మహిళ నిర్మలే. అయితే, ఇందిరాగాంధీ ఏడాది పాటే ఆ శాఖను నిర్వహించారు. నిర్మల పూర్తికాలం రక్షణ మంత్రిగా ఉన్నారు. 2019లో మళ్లీ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. నిర్మలా సీతారామన్‌కు కీలకమైన ఆర్థిక శాఖను అప్పగించారు.




# రైల్వే ప్రాజెక్టుల్లో పీపీపీ

**బడ్జెట్‌లో 65 వేల కోట్ల కేటాయింపులు**
**మూలధన వ్యయం కింద మరో 1.6 లక్షల కోట్లు**
**2030 నాటికి రూ. 50 లక్షల కోట్లు అవసరం: నిర్మల**

న్యూఢిల్లీ

రైల్వేల సత్వర అభివృద్ధి కోసం ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపట్టాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపాదించారు. రైల్వేలో మౌలిక వసతుల కల్పన కోసం 2018 నుంచి 2030 సంవత్సరాల మధ్య రూ. 50 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరమని ఆమె తెలిపారు. ఈ బడ్జెట్‌లో రైల్వే కోసం రూ. 65,837 కోట్ల నిధులను కేటాయించారు. అలాగే మూలధన వ్యయం కింద గతంలో ఎన్నడూ లేనంతగా, అత్యధికంగా రూ. 1.6 లక్షల కోట్లను ఇచ్చారు. కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి రూ. 7,255 కోట్లు, గేజ్ మార్పిడికి రూ. 2,200 కోట్లు, డబ్లింగ్‌కి రూ. 700 కోట్లు, సిగ్నలింగ్, టెలికాం విభాగానికి రూ. 1,750 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. రోలింగ్ స్టాక్ అవసరాల కోసం మరో రూ. 6,114.82 కోట్లు ఇచ్చారు. విభాగాల వారీగా చూస్తే చాలా వరకు విభాగాలకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నరేంద్ర మోదీ తొలి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో చేసిన కేటాయింపులనే ఇప్పుడూ కొనసాగించారు. వాటిలో ఏ మాత్రం మార్పులు చేయలేదు. బడ్జెట్ ప్రసంగంలో నిర్మల మాట్లాడుతూ ‘ప్రత్యేక ప్రయోజక వాహకాల (ఎస్పీవీ) ద్వారా సబర్బన్ రైల్వేల్లో పెట్టుబడులు పెట్టేందుకు, పీపీపీ పద్ధతిలో మెట్రో రైల్ నెట్‌వర్క్‌లో భాగం అయ్యేందుకు రైల్వే శాఖను ప్రోత్సహిస్తాం’ అని చెప్పారు. సరకు రవాణా కోసం నదీ మార్గాలను కూడా ఉపయోగించుకోవడం ద్వారా రోడ్డు, రైల్వేలపై భారం తగ్గించాలని కూడా ప్రభుత్వం యోచిస్తోందని ఆమె తెలిపారు.

**ప్రయాణికుల సదుపాయాలకు 3 వేల కోట్లు**

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చెప్పుకోదగ్గ మొత్తంలోనే నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. సౌకర్యాల మెరుగుదలకు రూ. 3,422.57 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రం బడ్జెట్‌లో తెలిపింది. గతేడాది బడ్జెట్‌తో పోలిస్తే ఈ ఏడాది ప్రయాణికుల సౌకర్యాలకు 200శాతం నిధులు కేటాయించారు. అయితే రైల్వేకు రెవెన్యూ వ్యయాలు తలనొప్పిగా మారాయి. ఉద్యోగుల జీతాల కోసం దాదాపుగా రూ. 86,554.31 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. గతేడాది కంటే ఇది రూ. 14 వేల కోట్లు ఎక్కువ. నిర్భయ నిధి కోసం రూ. 267.64 కోట్లు, వీడియో నిఘాకు ఉపయోగించే వ్యవస్థకు రూ. 250 కోట్లు, కొంకణ్ రైల్వే కార్పొరేషన్‌కు రూ. 17.64 కోట్లు కేటాయించారు. మొత్తంగా రైల్వేకు 2019–20లో రూ. 2,16,675 కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్ అంచనా వేసింది. కాగా, 2018 ఏడాదిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వేకు మూలధన వ్యయం కింద రూ. 1.48 లక్షల కోట్లు ఇవ్వడంతోపాటు బడ్జెట్‌లో రూ. 55,088 కోట్ల నిధులు కేటాయించారు.

## ఆస్తులను అమ్మం, ఉద్యోగ భద్రత ఉంటుంది

**రైల్వే మంత్రి పియూష్ గోయల్**

**రైల్వే ఉత్పత్తి యూనిట్లను, ఇతర ఫ్యాక్టరీలను ప్రైవేట్ పరం చేయనున్నారనే భయాలపై ఆ శాఖ రైల్వే మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను అమ్మే ఆలోచన రైల్వేకి లేదనీ, ప్రైవేటీకరణ ద్వారా ఉద్యోగాలు పోతాయనడం అవాస్తవమని తెలిపారు. ట్రైన్-18ని తయారు చేసిన, ట్రైన్-20ని తయారు చేస్తున్న మన ఫ్యాక్టరీల్లోనే మెట్రో రైల్ బోగీలను కూడా తయారు చేసేందుకు తాము పెట్టుబడులు పెడతామని ఆయన తెలిపారు.**







‘ఒకే ఒక్క రెక్కతో పక్షి ఎగరడం అసాధ్యం. అలాగే మహిళలు సాధికారత సాధించకుండా, వారి పరిస్థితులు మెరుగుపడకుండా ప్రపంచం అభివృద్ధి సాధించే అవకాశమే లేదు’

స్వామి వివేకానంద బోధనను ప్రస్తావిస్తూ..

**నిరుద్యోగిత రేటు**




## గ్యాస్, వాటర్ గ్రిడ్‌లకు త్వరలో బ్లూప్రింట్




**న్యూఢిల్లీ:** నేషనల్ గ్యాస్ గ్రిడ్, వాటర్ గ్రిడ్, ఇన్ఫర్మేషన్ వేస్ (ఈ–వేస్), విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్రం ప్రణాళికలు రచిస్తోంది. దీనిలో భాగంగా వీటికి సంబంధించిన బ్లూప్రింట్‌ను త్వరలో విడుదల చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. విద్యుత్ రంగం, నిర్మాణాత్మక సంస్కరణలకు సంబంధించిన ప్యాకేజీ వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు తెలిపారు. భారత్‌మాలా, సాగర్‌మాలా, ఉడాన్ వంటి ప్రాజెక్టుల ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగయ్యాయని పేర్కొన్నారు. భారత్‌మాలా ప్రాజెక్టు రెండో దశలో భాగంగా ఆయా రాష్ట్రాలు రాష్ట్రీయ రహదారుల నిర్మాణంలో సహాయం అందిస్తాయని తెలిపారు. అలాగే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో (ఎమ్ఎస్ఎమ్ఈ) బిల్లుల చెల్లింపునకు ఓ వేదికను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

## ఎన్ఆర్ఐలకు సత్వరమే ఆధార్ కార్డులు



**న్యూఢిల్లీ:** ప్రవాస భారతీయులకు ఆధార్ కార్డు మంజూరు చేసే విషయంలో కేంద్రం ఊరట కల్పించింది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం దేశానికి వచ్చిన ఎన్ఆర్ఐలు ఆధార్ కార్డు పొందాలంటే 180 రోజులు ఎదురుచూడాల్సి వచ్చేది. అలా కాకుండా భారత పాస్‌పోర్టు ఉన్న ఎన్ఆర్ఐలు దేశానికి వచ్చిన వెంటనే ఆధార్ కార్డులు పొందేలా ప్రతిపాదిస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. కాగా, 2019 మే 31 వరకు మొత్తం 123.82 కోట్ల మందికి ఆధార్ కార్డులు మంజూరు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి.

## అణుశక్తి కేటాయింపుల్లో కోత



**న్యూఢిల్లీ:** కేంద్ర అణుశక్తి విభాగానికి ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో రూ.40 కోట్లు కోత పడింది. పూర్తి స్వదేశీ టెక్నాలజీతో నిర్మించనున్న ఎనిమిది అణు రియాక్టర్లకు అవసరమైన విడిభాగాలపై కస్టమ్స్ సుంకాన్ని మాఫీ చేస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రకటించారు. గత ఏడాది అణుశక్తి సంస్థకు రూ.16,965.25 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఆ మొత్తం రూ.16, 925 కోట్లకు చేరింది. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ కేటాయింపులు కూడా గణనీయంగా తగ్గి రూ.3, 000 కోట్లకు చేరాయి. అణు విద్యుత్ కేంద్రాలకు అవసరమైన ఇంధనాలను స్థానికంగా ఉత్పత్తి చేసుకునే లక్ష్యంతో కస్టమ్స్ సుంకాన్ని తగ్గించేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అణు ఇంధనం యురేనియం, ముడి ఖనిజంపై ప్రస్తుతమున్న 2.5 శాతం కస్టమ్స్ సుంకాన్ని పూర్తిగా మాఫీ చేయనున్నారు. అలాగే శుద్ధీకరించిన యురేనియం –235, ప్లుటోనియం, మిశ్రమాలన్నింటిపై ఉన్న 7.5 శాతం కస్టమ్స్ సుంకాన్ని పూర్తిగా తొలగించనున్నారు.

## యువతలో నైపుణ్యాల పెంపునకు శిక్షణ



**న్యూఢిల్లీ:** అత్యధిక వేతనం ఇచ్చే రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేలా యువతకు శిక్షణ ఇవ్వాలని కేంద్రం యోచిస్తోంది. దీనిలో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, త్రీడీ ప్రింటింగ్, బిగ్ డేటా, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వర్చువల్ రియాలిటీ వంటి రంగాల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద కోటి మంది యువతకు పరిశ్రమలకు అవసరమైన రీతిలో శిక్షణ ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది బడ్జెట్‌లో మహిళ, శిశు అభివృద్ధితోపాటు సంక్షేమ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. 2019–20కి మొత్తం రూ. 29,000 కోట్లు మహిళా, శిశు సంక్షేమానికి, అభివృద్ధికి వెచ్చించనున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 17 శాతం ఎక్కువ కావడం గమనార్హం. ఇందులో రూ.19,834.37 కోట్లు అంగన్‌వాడీ సేవలకు వెచ్చిస్తారు. పౌష్టికాహారం, సామాజిక భద్రత, సంక్షేమ రంగాలకు రూ.4,178 కోట్లు లభించాయి. ప్రధానమంత్రి మాతృ వందన యోజనకు రూ.2,500 కోట్ల మేర కేటాయింపులు చేశారు.

# సాగు బాగు..



## వ్యవసాయ రంగానికి రూ.1.39 లక్షల కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ

**2022** కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందులో భాగంగానే.. వ్యవసాయ రంగంలో భారీ పెట్టుబడులకు పచ్చజెండా ఊపింది. దీంతోపాటుగా వ్యవసాయాధారిత రంగాల్లో మౌలిక సవతుల కల్పనను ప్రోత్సహించే చర్యలకు నరేంద్ర మోదీ సర్కారు ఆమోదం తెలిపింది. శుక్రవారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగానూ వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ. 1.39 లక్షల కోట్లను కేటాయించింది. 2019–20 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తమ ప్రభుత్వం ‘గావ్, గరీబ్ ఔర్ కిసాన్’ నినాదంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రైవేటు పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించనున్నట్లు సీతారామన్ స్పష్టం చేశారు.

### కిసాన్ సమ్మాన్‌కు సింహభాగం

ఈసారి కేటాయింపుల్లో రూ.75వేల కోట్లను ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికే (పీఎం–కిసాన్) వెచ్చించనుంది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు బడ్జెట్‌లో మోదీ సర్కారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. 2018–19 ఆర్థిక సంవత్సరానికి పీఎం–కిసాన్‌కు రూ.77,752కోట్లను కేటాయించింది. తెలంగాణలో రైతుబంధు పథకంలాగా దేశవ్యాప్తంగా ఉన్న 12.6 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ఏడాదికి ఆరు వేల రూపాయలను (మూడు దఫాల్లో) ఖాతాల్లో వేయడమే పీఎం–కిసాన్ ఉద్దేశం. ఈ పథకంతోపాటుగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు రూ.14వేల కోట్లను కేటాయించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమానికి రూ.12,975 కోట్లు కేటాయించారు. 5.61కోట్ల మంది రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) ద్వారా ప్రయోజనం చేకూరుతోంది.




“ఇది నిజంగా వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా తీసుకొచ్చిన బడ్జెట్. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు. రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు ఇన్‌పుట్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు పంటకు తగిన గిట్టుబాటుధరను కల్పించాల్సి ఉంటుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు 10,000 మందిని ఫాలోఆన్ పబ్లిక్ ఆఫీసర్లు(ఎఫ్‌పీవో)గా నియమిస్తామని కేంద్రం బడ్జెట్‌లో ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం.



- నాబార్డ్ చైర్మన్ డా.హర్ష్‌కుమార్ భన్వాలా

### ఎమ్మెస్పీ ఇంటర్వెన్షన్‌కు భారీ కేటాయింపులు



**స్వ**ల్పకాలిక పంట రుణాల కోసం రూ.18వేల కోట్లు కేటాయించగా.. గతేడాది ఈ మొత్తం రూ.14,987కోట్లుగా ఉంది. పంట ఉత్పత్తుల ధరలు తగ్గిన సమయంలోనూ రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు రూ.1000 కోట్ల నుంచి రూ.3వేల కోట్లను కేటాయించింది. ప్రధాన మంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ్ యోజన (పీఎం–ఆశా) బడ్జెట్‌ను.. గతంలో ఉన్న వందకోట్ల నుంచి రూ.1,500 కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం రూ.600 కోట్లను వెచ్చించనుంది. పీఎం కిసాన్ సించాయి యోజన కోసం గతంలో కేటాయించిన రూ.2,954 కోట్లను పెంచి.. ఈసారి రూ.3,500 కోట్లు ఇచ్చింది. ‘హరిత విప్లవ’పథకంలో భాగంగా 18 కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం రూ.12,560 కోట్లు కేటాయించింది.

### మత్స్యరంగంపై ప్రత్యేక దృష్టి...

‘**వ్య**వసాయ మౌలికవసతుల రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టనున్నాం. రైతుల వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడం, ఇతర వ్యవసాయాధారిత అంశాల్లో ప్రైవేటు పెట్టుబడులకు సంపూర్ణ సహకారం అందిస్తాం. అన్నదాత వెలుగు ప్రదాత అని చెబుతూ.. డైరీ రంగాన్ని ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. మత్స్యకార రంగంలో నెలకొన్న అపారమైన సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ‘చేపలు పట్టడం కూడా వ్యవసాయమే. మత్స్యకార కుటుంబాలన్నీ గ్రామీణ భారతంలో భాగమే. అందుకే ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) ద్వారా మత్స్యకార రంగం ఆధునీకరణ, ఉత్పత్తి పెంచడం, నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచడం, సముద్రంలో తప్పిపోయిన మత్స్యకారుల జాడను గుర్తించడం తదితర అంశాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తాం’ అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

### దిగుమతి వ్యయం తగ్గించిన రైతన్న

**ధా**న్యం ఉత్పత్తిలో భారత్ స్వయంసమృద్ధిని సాధించడంలో అన్నదాత పాత్రను ప్రశంసిస్తూ.. ‘నూనె గింజల ఉత్పత్తిలోనూ మన రైతులు ఇవే ఫలితాలను పునరావృతం చేస్తారని భావిస్తున్నాం. అన్నదాతల సేవల కారణంగానే భారత దిగుమతి వ్యయాన్ని తగ్గించుకోగలిగాం’అని అన్నారు. 10వేల కొత్త ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు) ఏర్పాటు చేయడం ద్వారా.. వచ్చే ఐదేళ్లలో రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరుస్తామని ఆమె పేర్కొన్నారు. రైతులకు అసలైన మద్దతు ధర అందించేందుకు.. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈనామ్)ల ద్వారా రైతులు లబ్ధిపొందేలా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామని మంత్రి తెలిపారు.

# బడ్జెట్‌పై మోదం.. ఖేదం

2019–20 ఆర్థిక సంవత్సరానికి కేంద్రబడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దాదాపు అన్ని రంగాలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌తో ఏ రంగాలు ఉత్తేజ పడతాయో, ఏవి డీలా పడతాయో చూద్దాం..

### సానుకూల ప్రభావం



**గ్రామీణ భారతం:** గ్రామాలను అనుసంధానించే రోడ్ల నిర్మాణ వ్యయాలను పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని గృహాల నిర్మాణం, పశుదాణా ఉత్పత్తి చేసే చిన్న వ్యాపారులకు మద్దతు లాంటి చర్యలు గ్రామీణ భారతంతో సంబంధమున్న కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రకటించిన చర్యలతో ఎఫ్ఎంసీజీ రంగం ఉత్తేజం పొందనుంది.



**ప్రభుత్వ రంగ బ్యాంకులు:** పీఎస్‌యూ బ్యాంకులకు బడ్జెట్లో రూ.70వేల కోట్ల రీక్యాప్ సాయం ప్రకటించారు. దీంతో పాటు షాడో బ్యాంకుల రుణ డిఫాల్టులపై పాక్షిక వన్‌టైమ్ గ్యారెంటీ కల్పన కూడా పీఎస్‌బీలకు మేలు చేయనుంది. డిఫాల్టయ్యే అవకాశమున్న ఎన్‌బీఎఫ్‌సీలను ఆర్‌బీఐ నియంత్రణా పరిధిలోకి తీసుకురావడం ద్వారా బ్యాంకులను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనివల్ల ఎస్‌బీఐ, బీఓబీ, కెనరాబ్యాంక్, యూబీఐ, బీఓఐ, పీఎన్‌బీ తదితరాలకు ప్రయోజనం దక్కనుంది.

**జలవనరులు:** 2024 నాటికి దేశంలో అన్ని గృహాలకు తాగునీటి సరఫరా లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో పెరుగుతున్న నీటికొరత నివారణపై దృష్టి సారించాలని నిర్ణయించింది. దీంతో వాటర్‌పైప్, ఇరిగేషన్ తదితర జల సంబంధిత రంగాలకు ప్రయోజనం కలగనుంది.



**విమానయానం:** ఏవియేషన్ రంగంలో మరిన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించే అంశాన్ని పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది. దీంతోపాటు నష్టాల ఊబిలో ఉన్న ఎయిరిండియాను విక్రయించేందుకు, ఎయిర్‌క్రాఫ్టుల లీజు, ఫైనాన్సింగ్ విభాగాల్లోకి ప్రవేశించేందుకు కొత్త ప్రణాళికలను ప్రకటించింది.

**అద్దెదారులు:** పట్టణాల్లో నానాటికీ పెరిగిపోతున్న జనాభాలో అధికభాగం అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారు. ఇలాంటివారికి ప్రయోజనం కలిగేలా ఒక నమూనా అద్దె చట్టం తీసుకువస్తామని ప్రభుత్వం బడ్జెట్లో హామీ ఇచ్చింది.



**రియల్టీ, నిర్మాణం:** వచ్చే మూడేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 1.95 కోట్ల ఇళ్లను నిర్మిస్తామని ప్రభుత్వం తెలిపింది. దీంతోపాటు కనెక్టివిటీ పెంచేందుకు రహదారులు, ఇతర రకాల రోడ్ల నిర్మాణంపై ఎక్కువ శ్రద్ధ పెడతామని తెలిపింది. ఈ ప్రకటన మౌలిక వసతులు, నిర్మాణం, సిమెంట్ రంగాలకు ఉత్తేజాన్నిస్తుంది.

### ప్రతికూల ప్రభావం



**ఆభరణాలు, బంగారం దిగుమతిదారులు:** పసిడిపై దిగుమతి సుంకాన్ని 10 నుంచి 12.5 శాతానికి పెంచడంతో బంగారం, ఆభరణ రంగాలకు చెందిన కంపెనీలు డీలాపడ్డాయి. సుంకం పెంపుతో నగలు, బంగారం మరింత ప్రియం అవుతాయి. పసిడిపై పన్నులు తగ్గిస్తారని ప్రపంచ పసిడి సమాఖ్య అంచనా వేసినా, చివరకు ప్రభుత్వం సుంకాల పెంపునకే మొగ్గు చూపింది.



**రక్షణ:** రక్షణ రంగానికి ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్లో ప్రకటించిన 3.05 లక్షల కోట్ల రూపాయలనే కొత్త బడ్జెట్లో ఖరారు చేశారు. అదనపు కేటాయింపులు లేవు. ఈ మొత్తం గతేడాది కన్నా ఎక్కువే ఐనా పెరిగిన ధరలతో పోలిస్తే ఏమంత పెద్ద మొత్తం కాదని నిపుణులు భావిస్తున్నారు. దిగుమతి చేసుకునే మిలటరీ సామగ్రిపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించడం ఒక్కటే ఈ రంగానికి ఊరటనిచ్చే అంశం.

**మధ్యతరగతి:** పెట్రో ఉత్పత్తులపై అదనపు సెస్సుతో మధ్యతరగతి వర్గంపై భారం పెరగనుంది.

**ఆటో విడిభాగాలు:** విద్యుత్ వాహనాల దిశగా సమాజాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రకటించింది. అయితే ఈ క్రమంలో ఆటో విడిభాగాలపై కస్టమ్స్ డ్యూటీ పెంచడం ఆటో రంగానికి రుచించని అంశం.


**పర్యావరణం:** జలరవాణాను ప్రోత్సహిస్తూ ఇందుకోసం నదులను ఎక్కువగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ చర్యలు పర్యావరణ సమస్యలు తీసుకువస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**అధికాదాయ వర్గాలు:** ఏడాదికి రూ. 2 కోట్ల కన్నా ఎక్కువ ఆర్జించే వ్యక్తులపై బడ్జెట్లో పన్ను పెంచారు, సంవత్సరానికి కోటి రూపాయలకు మించి బ్యాంకు నుంచి విత్‌డ్రా చేస్తే 2 శాతం లెవీ విధించనున్నారు.

# స్వయం సహాయక సంఘాలకు రుణసాయం

- ప్రతి సంఘంలోని ఓ మహిళకు ముద్ర యోజన కింద రూ.లక్ష రుణ సదుపాయం
- జన్‌ధన్ ఖాతా ఉన్న సంఘంలోని మహిళలకు రూ.5 వేల చొప్పున ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం జన్‌ధన్



**న్యూఢిల్లీ:** మహిళా శిశు సంక్షేమ శాఖకు కేంద్రం పెద్ద పీట వేసింది. 2019–20 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.29 వేల కోట్లు కేటాయించింది. గతేడాదితో పోలిస్తే దాదాపు 17 శాతం ఎక్కువ కేటాయింపులు జరిపింది. అంగన్‌వాడీ కేంద్రాలకు ఏకంగా రూ.19,834 కోట్లు కేటాయించడం గమనార్హం. పోషకాహారం, సామాజిక భద్రత, సంక్షేమం తదితర సామాజిక సేవా రంగాలకు 2019–20 ఆర్థిక సంవత్సరంలో రూ.4,178 కోట్లు కేటాయించింది. గతేడాది ఈ రంగాలకు కేవలం రూ.2,551 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి మాతృ వందన యోజనకు నిధులను దాదాపు రెట్టింపు చేసింది. గతేడాది రూ.1,200 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.2,500 కోట్లు కేటాయించింది. సమీకృత శిశు అభివృద్ధి సేవా కార్యక్రమానికి రూ.1,500 కోట్లు కేటాయించింది. స్వయం సహాయక సంఘాలకు ప్రస్తుతం కొన్ని జిల్లాల్లోనే ఉన్న పావలా వడ్డీ రుణాలను దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించనున్నట్లు సీతారామన్ తెలిపారు. జన్‌ధన్ బ్యాంకు ఖాతా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరికి రూ.5 వేల వరకు ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ప్రతి సంఘంలో ఓ మహిళకు ముద్ర యోజన కింద రూ.1 లక్ష రుణం మంజూరు చేస్తామని పేర్కొన్నారు. బేటీ బచావో, బేటీ పడావో పథకానికి రూ.280 కోట్లు కేటాయించారు. నేషనల్ న్యూట్రిషన్ మిషన్‌కు రూ.3,400 కోట్లు, మహిళా శక్తి కేంద్రాలకు రూ.150 కోట్లు కేటాయించారు. కేంద్ర శిశు సంరక్షణ కేంద్రాలకు రూ.50 కోట్లు ఇచ్చారు. వర్కింగ్ వుమెన్స్ హాస్టల్ స్కీంకు రూ.165 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం మూడు రెట్లు కావడంగమనార్హం. మహిళల అక్రమ రవాణాను అడ్డుకోవడం, బాధితులకు పునరావాసం కల్పించేందుకు రూ.30 కోట్లు కేటాయించారు. వితంతు గృహాల కోసం రూ.15 కోట్లు ఇచ్చారు.

# జీరో బడ్జెట్... ఖర్చు లేని సాగు

## ఈ దిశగా ‘సాగా’లన్న ఆర్థిక మంత్రి • సుభాష్ పాలేకర్ పద్ధతిపై ప్రత్యేక ప్రస్తావన

జీరో బడ్జెట్ వ్యవసాయం దిశగా దేశం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు పూర్వ పద్ధతుల వైపు మళ్లాల్సి ఉందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలో దేశ వ్యవసాయ స్థితిగతులను ప్రస్తావిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ఆమె కొన్ని ఆసక్తికర విషయాలు చెప్పారు. ఐక్య రాజ్య సమితికి చెందిన ఆహార – వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) పెట్టుబడులు, రసాయన ఎరువులు అవసరం లేని సహజ వ్యవసాయం చేపట్టాల్సిందిగా పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ తరహా సాగు పద్ధతి అమలు చేస్తున్నారని చెప్పారామె. వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్, రైతు సంఘాలు కలసి కర్ణాటకలో దీన్నో ఉద్యమంలా చేపట్టాయని, తర్వాత కొన్ని రాష్ట్రాలు ఈ పద్ధతిని అనుసరించాయని ఆమె తెలిపారు. ఇదివరకే ఈ పద్ధతిని అనుసరించాల్సిందిగా నీతి ఆయోగ్ రాష్ట్రాలకు సూచించటం గమనార్హం.

### జీరో బడ్జెట్.. అంటే!!

సంక్షిప్తంగా చెప్పాలంటే ఖర్చు లేని వ్యవసాయమన్న మాట. విత్తనాలకు, ఎరువులకు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉండదు. మార్కెట్‌లో కొనుగోలు చేసి వాడాల్సినవి ఏమీ వుండవు. మట్టిలోని సూక్ష్మ జీవులు, వానపాములే మొక్కల పెరుగుదలలో కీలకపాత్ర పోషిస్తాయి. విత్తనాలను కూడా రైతులే తమ పంట నుంచి తయారు చేసుకుంటారు. ఎరువులు చల్లే పని లేదు. ప్రకృతిలో దొరికే వాటితోనే భూమికి బలాన్నివ్వవచ్చు. అందుకే ఈ సాగు పద్ధతిలో ఖర్చులుండవు. కాబట్టే జీరో బడ్జెట్ ఫార్మింగ్‌గా పిలుస్తున్నారు.

### పాలేకర్ చెబుతున్నదేమిటి?

దేశీ ఆవు పేడ, మూత్రంతో భూసారం పెంచే ద్రావణాలు (బీజామృతం, జీవామృతం) తయారు చేసుకుని భూమికి తిరిగి జవసత్వాలను అందించడం, రసాయనిక అవశేషాలు లేని ఆహారాన్ని పండించుకోవడం పాలేకర్ పద్ధతిలోని ప్రత్యేకత. పొడి సున్నం, పొడి మట్టి, బెల్లం, బావి / బోరు / నది నీరును కూడా ఈ ద్రావణాల్లో కలుపుతుంటారు. ‘భూమి అన్ని పోషకాలున్న అన్నపూర్ణ. పోషకాలను మొక్కల వేళ్లు గ్రహించగలిగే రూపంలోకి మార్చేది సూక్ష్మ జీవరాశి. వాటిని పెంపొందించే జీవామృతం, ఘన జీవామృతం ఇచ్చి.. వీలైన పద్ధతిలో మల్చింగ్ చేస్తే చాలు’అంటారు పాలేకర్. పొలంలో పలు రకాల అంతర పంటలు వేయడం ద్వారా పంటల జీవ వైవిధ్యాన్ని పెంపొందుకునే వీలుండటం ఈ పద్ధతిలోని మరో ప్రత్యేకత. పండ్ల తోటల సాళ్ల మధ్య అడుగు లోతు కందకాలు తీయడం ద్వారా వాననీటి సంరక్షణ చేపట్టడం, ఆ విధంగా పంటను కరువు పరిస్థితులను తట్టుకునేలా చేయడం ఇంకో ప్రత్యేకత.

### రైతాంగ ఆత్మహత్యల నివారిణి


ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 50 లక్షల మంది రైతులు అప్పుల కారణంగా ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల నుంచి విముక్తమయ్యారని పద్మశ్రీ సుభాష్ పాలేకర్ గతంలో ‘సాక్షి సాగుబడి’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. నాణ్యమైన, పోషక – ఔషధ విలువలతో కూడిన సహజాహారం పండించే రైతులు తమ ఉత్పత్తులకు తామే ధర నిర్ణయించుకొని, నేరుగా వినియోగదారులకు అమ్మితే వ్యవసాయ సంక్షోభం పరిష్కారమవుతుందని సూచించారు. కేంద్రం ఇప్పుడు దానికే మొగ్గుచూపుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రసంగం చెబుతోంది.





‘కొంచెం భూమిలో నాటిన కొన్ని ధాన్యపు గింజలు ఒక ఏనుగుకి ఆహారంగా సరిపోతాయి. కానీ, అదే ఏనుగు పంట పొలంలోకి దిగి తినడం మొదలుపెడితే తిన్నవాటికంటే దాని కాళ్ల కింద పడి ధ్వంసమైన ధాన్యమే ఎక్కువగా ఉంటుంది. బహుశా దీని అర్థం మీకు బోధపడే ఉంటుంది’

తమిళ కవి పురునానూరు కవితా పంక్తులు






## జలశక్తి శాఖకు రూ. 28,261 కోట్లు

**న్యూఢిల్లీ:** దేశంలో ఇంటింటికీ స్వచ్ఛమైన, పైపుల ద్వారా సురక్షిత మంచినీటిని అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం అమలును పర్యవేక్షిస్తున్న జలశక్తిశాఖకు 2019–20 బడ్జెట్‌లో రూ. 28,261.59 కోట్ల కేటాయింపులు లభించాయి. జలశక్తిశాఖలో విలీనమైన తాగునీరు, పారిశుద్ధ్య విభాగానికి రూ. 20,016.34 కోట్లు (2018–19లో రూ. 19,992.97 కోట్లు) కేటాయించగా జలవనరులు, గంగా పునరుజ్జీవ విభాగానికి రూ. 8,245.25 కోట్ల (2018–19లో రూ. 7,269.25 కోట్లు) మేర కేటాయింపులు చేశారు. అలాగే జాతీయ తాగునీటి గ్రామీణ మిషన్‌కు రూ. 7,750 కోట్లు (2018–19లో రూ. 5,391.32 కోట్లు) కేటాయించారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 2024కల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు అన్ని రాష్ట్రాలతో కలసి జలశక్తిశాఖ పనిచేయనుంది. దేశవ్యాప్తంగా 256 జిల్లాల్లోని 1,592 బ్లాకుల్లో జలవనరులను పరిమితికి మించి వాడినట్లు కేంద్రం గుర్తించింది.



## హౌసింగ్, పట్టణాభివృద్ధికి రూ. 48 వేల కోట్లు

**న్యూఢిల్లీ:** హౌసింగ్, పట్టణాభివృద్ధి శాఖకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 48,000 కోట్లు కేటాయించారు. 2018–19 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 12 శాతం అధికంగా కేటాయింపులు చేశారు. ఇందులో దేశం మొత్తం మీద మెట్రో ప్రాజెక్టులకు ఈ ఏడాది దాదాపు 25 శాతం అధికంగా రూ. 17,713.93 కోట్ల మేర నిధులిచ్చింది. ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ)కు 2018– 19లో కేంద్రం కేవలం రూ. 50 కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో రూ. 414.70 కోట్లు ఇచ్చింది. అలాగే మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌కు ఈ ఏడాది రూ. 19,152 కోట్లు కేటాయించింది. అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) (అర్బన్)కు కేంద్రం రూ. 6,853.26 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద రూ. 4.83 కోట్లతో 81 లక్షల ఇళ్లు కట్టించాలని కేంద్రం లక్ష్యం నిర్దేశించుకోగా ఇప్పటికే 47 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.

## టెలికాం నుంచి భారీ ఆశలు..!



**న్యూఢిల్లీ:** ఇప్పటికే ఆర్థిక నష్టాలతో అతలాకుతలం అవుతున్న టెలికాం రంగం నుంచి కేంద్రం భారీ ఆదాయాన్నే ఆశిస్తోంది. కనీసం స్పెక్ట్రం వేలం ప్రస్తావన లేకుండానే 2019–10 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.50,519 కోట్ల ఆదాయాన్ని కేంద్ర ఆశించింది. అది కూడా పన్నేతర ఆదాయం కింద అంత మొత్తం ఆదాయం వస్తుందని శుక్రవారం బడ్జెట్‌లో కేంద్రం పేర్కొంది. 2019–20 ఆర్థిక సంవత్సరంలో టెలికాం రంగం నుంచి రూ.41,519 కోట్ల ఆదాయం వస్తుందని ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో పేర్కొంది. ‘టెలికాం రంగం ఇంకా స్పెక్ట్రం వేలంపై ప్రణాళికలు రచిస్తోంది. అందుకే దాన్ని పరిగణనలోకి తీసుకోలేదు’అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి ఎస్సీ గార్గ్ పేర్కొన్నారు. గతేడాది టెలికాం రంగం రూ.39,245 కోట్ల ఆదాయం ఆర్జించింది. టెలికాం రంగం ఇప్పటికే దాదాపు రూ.7.8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది.

## విదేశాంగ శాఖకు రూ.17 వేల కోట్లు!


**న్యూఢిల్లీ:** పొరుగుదేశాలతో సంబంధాలను పటిష్టం చేసుకునే దిశగా దృష్టిసారించిన కేంద్రం ఈసారి బడ్జెట్‌లో విదేశాంగ శాఖకు కేటాయింపులను స్వల్పంగా పెంచింది. 2019–20 ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్‌లో విదేశాంగ శాఖకు రూ.17,884.78 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం గత బడ్జెట్ కంటే రూ.2,873.78 కోట్లు అధికం కావడం గమనార్హం. ఈ కేటాయింపుల్లో అత్యధిక భాగం మాల్దీవులు, మారిషస్, ఆఫ్రికా దేశాలకు సాయం చేసేందుకు కేటాయించారు. అలాగే భారత్ మిత్రదేశమైన భూటాన్‌కు రూ.2,801.79 కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. ఇది గతంలో పోల్చుకుంటే రూ.151.79 కోట్లు ఎక్కువ. నేపాల్‌కు గత బడ్జెట్‌లో రూ.650 కోట్ల కేటాయించగా, ఈసారి రూ.1,050 కోట్లను కేటాయించారు. ఇక ఇరాన్‌లో భారత్ వ్యూహాత్మకంగా అభివృద్ధి చేస్తున్న చాబహర్ నౌకాశ్రయానికి నిధుల కేటాయింపులో కోత పడింది. 2018–19 బడ్జెట్‌లో ఈ పోర్టుకు రూ.150 కోట్లు ఇవ్వగా, ఈసారి అది రూ.45 కోట్లకు పరిమితమైంది.

# గ్రామీణం 2.0



## పల్లె అభివృద్ధికి మరింత జోష్

బంపర్ విజయంతో రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన మోదీ సర్కారు.. రెట్టించిన ఉత్సాహంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టిపెట్టింది. పల్లెవాసులకు ఇళ్లు, రోడ్లు ఇతరత్రా మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో మొదలైన ప్రతిష్టాత్మక పథకాల్లో కొన్నింటి లక్ష్యాలు సాకారమయ్యాయి. దీంతో వీటి ప్రాధాన్యాలను పెంచి తాజా బడ్జెట్లో కొత్త లక్ష్యాలను నిర్దేశించారు. గ్రామీణాభివృద్ధికి గేరు మార్చినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన గత లక్ష్యం అనుకున్నదానికంటే మూడేళ్లు ముందే నెరవేరడంతో మూడో దశ కింద 1,25,000 కిలోమీటర్ల పల్లె రహదారులను మెరుగుపరచనున్నారు. ఇందుకు రూ.80వేల కోట్లకుపైగానే వెచ్చించనున్నారు. ఇక గ్రామీణ ఇళ్ల నిర్మాణంలో కూడా కొత్తగా వచ్చే మూడేళ్లలో 1.95 లక్షల గృహాలను నిర్మించేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. మొత్తంమీద మోదీ సర్కారు.. గ్రామీణాభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు ఫ్లాగ్‌షిప్ 2.0 వెర్షన్‌ను పట్టాలెక్కించిందని పరిశీలకులు భావిస్తున్నారు. – న్యూఢిల్లీ




‘గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంది. స్వయం సహాయ బృందాల(ఎస్‌హెచ్‌జీ) మహిళలకు రాయితీలు, ఎంట్రప్రెన్యూర్లకు రూ.లక్ష వరకూ ముద్ర రుణాలు అందులో భాగమే. వీటివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం అవుతుంది. ఇక ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనతో తీరప్రాంత గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెంది స్థానిక ప్రజలకు ఉపాధి మరింత మెరుగవుతుంది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద నిర్మించే రోడ్లతో గ్రామాలు-పట్టణాలకు అనుసంధానత మెరుగై గ్రామీణ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది’ - నిపుణులు

### అంచనాలకు మించి ఉపాధి హామీ



**2019-20 కేటాయింపు:** రూ. 60,000 కోట్లు
**2018-19 కేటాయింపులు (సవరించిన అంచనా):** రూ.61,084 కోట్లు

- 2005లో ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గతేడాది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఈ దఫా 11% పెరిగింది. అయితే, సవరించిన అంచనాలతో పోలిస్తే కాస్త తగ్గింది.
- దీనికి ప్రధాన కారణం చాలా రాష్ట్రాల్లో లక్ష్యాలను మించి ఉపాధి పనులను కల్పించడంతోపాటు నిధులను కూడా అవసరాన్ని మించి ఖర్చుచేశారు.
- అవసరమైతే డిమాండ్ మేరకు తాజా కేటాయింపులు మరింత పెంచుతారు.

### స్వచ్ఛ భారత్ సాకారం



**2019-20 కేటాయింపు:** రూ. 12644 కోట్లు.
**2018-19 కేటాయింపులు (సవరించిన అంచనా):** రూ.16,978కోట్లు

- 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున మొదలైన ఈ పథకం కింద ఇప్పటివరకు దాదాపు 9.6 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశారు.
- బహిరంగ మలవిసర్జన (ఓడీఎఫ్) అలవాటు దాదాపు కనుమరుగైంది.
- ఓడీఎఫ్ రహిత గ్రామాల సంఖ్య 5.6 లక్షలకు చేరింది.
- గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 98% పారిశుద్ధ్య లక్ష్యాల్లో విజయం.
- ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి భారత్‌ను ఓడీఎఫ్ రహిత దేశంగా ప్రకటించనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
- ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజ్‌ఘాట్ వద్దనున్న గాంధీ దర్శన్ ప్రాంగణంలో ‘రాష్ట్రీయ స్వచ్ఛత కేంద్రం’ను నెలకొల్పనున్నామని వెల్లడించారు.

### తాగునీటికి ‘జల్ జీవన్’



**2019-20 కేటాయింపులు:** రూ.10,001 కోట్లు
**2018-19 కేటాయింపులు (సవరించిన అంచనా):** రూ.5,500 కోట్లు

- వర్షాభావ పరిస్థితుల కారణంగా తాగునీటి కష్టాల నేపథ్యంలో జాతీయ గ్రామీణ తాగునీటి పథకానికి (ఎన్‌ఆర్‌డీడబ్ల్యూపీ) మరింతగా నిధుల పెంపు.
- తాజాగా జల్ జీవన్ మిషన్‌ను బడ్జెట్‌లో ప్రకటించారు. దీనికింద 2024 నాటికి గ్రామీణ కుటుంబాలన్నింటికీ (హర్ ఘర్ జల్) తాగునీటిని అందించడమే లక్ష్యం.
- వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు తగిన మౌలిక వసతుల కల్పన, భూగర్భజలాల పెంపు, మురుగునీటి నిర్వహణ కూడా జల్‌జీవన్ మిషన్‌లో భాగమే.

### దేశమంతా విద్యుత్ వెలుగులు

**2019-20 కేటాయింపు:** రూ.4,066 కోట్లు.
**2018-19 కేటాయింపు (సవరించిన అంచనా):** రూ.3,800 కోట్లు.

- దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్‌జ్యోతి యోజనలో భాగంగా 2017లో ఆరంభించిన సౌభాగ్య పథకం కింద 2.5 కోట్ల కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఈ లక్ష్యం ఇటీవలే సాకారమైనట్లు కేంద్ర ప్రకటించింది.
- దీనికోసం ఇప్పటివరకూ రూ. 16,320 కోట్ల వినియోగం.
- ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీమ్‌కు కేటాయింపులు రూ.3,970 కోట్ల నుంచి రూ.5,280 కోట్లకు పెంచారు.
- ఉజాల స్కీమ్ కింద పేద, మధ్యతరహా కుటుంబాలకు ఉచితంగా 143 కోట్ల ఎల్‌ఈడీ బల్బులను అందజేయాలని లక్ష్యం.
- ఎల్‌ఈడీ బల్బులతో ఏటా రూ.18,341 కోట్ల మేర విద్యుత్ బిల్లులు ఆదా
- సోలార్ స్టవ్‌లు, బ్యాటరీ చార్జర్లను ప్రోత్సహించేందుకు కూడా ఈ ఎల్‌ఈడీ బల్బుల అమలు విధానాన్ని ఉపయోగించుకోనున్నట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

### గ్రామీణ రోడ్లకు ఇక మహర్దశ

**2019-20 కేటాయింపు:** రూ.19,000 కోట్లు
**2018-19 కేటాయింపులు (సవరించిన అంచనా):** రూ.15,500 కోట్లు

- ముందుగా అనుకున్నట్లు 2022 నాటి లక్ష్యం కంటే ముందే.. 2019 మార్చినాటికే దాదాపు 97% ఆవాసాలను రోడ్లతో అనుసంధానించారు.
- మొత్తం 17.84 లక్షల ఆవాసాల్లో 15.8 లక్షల ఆవాసాలకు పక్కా రోడ్లు వచ్చాయి.
- గడిచిన 1,000 రోజుల్లో సగటున రోజుకు 130–135 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగినట్లు అంచనా.
- ఇందులో 30,000 కిలోమీటర్ల రోడ్లను పర్యావరణ అనుకూల (గ్రీన్) సాంకేతికతతో నిర్మించడం విశేషం.
- పీఎంజీఎస్‌వై ఫేజ్–3ను ఇప్పుడు అమలు చేయనున్నారు.
- ఇందులో భాగంగా వచ్చే ఐదేళ్లలో 1,25,000 కిలోమీటర్ల రోడ్లను అప్‌గ్రేడ్ చేయనున్నారు. దీనికి రూ.80,250 కోట్లు ఖర్చవుతుందని తాజా బడ్జెట్‌లో అంచనా వేశారు.

### గ్రామీణ టెలిఫోన్



**2019-20 కేటాయింపు:** రూ.8,350 కోట్లు.
**2018-19 కేటాయింపులు (సవరించిన అంచనా):** రూ.5,000 కోట్లు.

- భారత్ నెట్ ఫేజ్–1 కింద 1,21,652 గ్రామ పంచాయతీలకు హైస్పీడ్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ కనెక్టివిటీ పూర్తి. 1.16లక్షల పంచాయతీల్లో అందుబాటులో సర్వీసులు.
- దీంతో 2.5 లక్షల గ్రామాల్లోని దాదాపు 20 కోట్ల మంది గ్రామీణవాసులకు బ్రాడ్‌బ్యాండ్ యాక్సెస్ లభించింది. మరింత వేగం పెంచేందుకు పీపీపీ పద్ధతిలో పనులు.
- 39,359 పంచాయతీల్లో వైఫై హాట్‌స్పాట్స్ ఇన్‌స్టలేషన్ పూర్తి.



### గ్రామీణ ఇళ్ల నిర్మాణానికి కొత్త జోష్

**2019-20 కేటాయింపులు:** రూ.25,853 కోట్లు
**2018-19 కేటాయింపులు (సవరించిన అంచనా):** రూ.26,405 కోట్లు

- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై)లో భాగంగా 2022 కల్లా దేశవ్యాప్తంగా ఇళ్లు లేని బలహీనవర్గాలకు పక్కా ఇళ్లను కట్టిఇవ్వడమే కేంద్రం లక్ష్యం.
- పీఎంఏవై తొలి దశను 2016–17 నుంచి 2018–19 వరకూ మూడేళ్లపాటు అమలుచేశారు. దీనికింద గ్రామాల్లో కొత్తగా కోటి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఇందుకు రూ.81,975 కోట్లు ఖర్చయింది. గడిచిన ఐదేళ్లలో 1.54 కోట్ల ఇళ్లను నిర్మించారు.
- ఇప్పుడు రెండో దశ కింద 2019–20 నుంచి 2021–22 మధ్య 1.95 కోట్ల ఇళ్లను నిర్మించనున్నారు.
- అంతేకాదు ఈ ఇళ్లకు మరుగుదొడ్లు, విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు కూడా ఉచితంగా కల్పించనున్నారు.
- ఇక పట్టణ ప్రాంతాలకొస్తే 81 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, 47 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. ఇందులో 26 లక్షలు పూర్తయ్యాయి. 24 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు.
- ఒక్కో ఇంటి నిర్మాణానికి 2015–16లో 314 రోజులు పట్టగా.. 2017–18 నాటికి ఇది 114 రోజులకు తగ్గిందని కేంద్రం వెల్లడించింది.

# మౌలిక పెట్టుబడులపై భారీ నజర్

## వసతుల కల్పనకు భారీ బడ్జెట్

**న్యూఢిల్లీ:** ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తుల సరసన నిలిచే బలమైన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందుకోసం దేశంలో మౌలిక వసతులను ప్రపంచస్థాయికి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించింది. మౌలిక వసతులు, డిజిటల్ ఎకానమీ, ఉద్యోగ కల్పన ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించేదిశగా దూసుకెళ్తున్నామని మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గ్రామాలు–పట్టణాల మధ్య నెలకొన్న దూరాన్ని చెరిపేస్తూ.. వీటిని కలిపే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆమె తెలిపారు. ‘సరైన అనుసంధానతే ఆర్థిక వ్యవస్థకు జీవనాడి. అందుకే మౌలికవసతుల కల్పనకు ఏడాదికి రూ.20లక్షలకోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేస్తున్నాం. ఈ దిశగా ఆర్థిక సహకారం కోసం క్రెడిట్ గ్యారెంటీ ఎన్‌హాన్స్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తాం. ఇందుకు సంబంధించి ఆర్బీఐ నియమ నిబంధనలు రూపొందిస్తోంది’అని మంత్రి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రూ.80,250కోట్ల వ్యయంతో 1.25 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.



### విమానయానానికీ ఊతం



పౌరవిమానయాన రంగాన్ని ప్రోత్సహించడంతో పాటుగా.. రోడ్లు, జలమార్గాలు, మెట్రో, రైలు రవాణా వ్యవస్థను మరింతగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం గ్రామ సడక్ యోజన, పారిశ్రామిక కారిడార్లు, సరుకుల రవాణాకు ప్రత్యేక కారిడార్లు, భారత్‌మాల, సాగరమాల, జల్‌మార్గ్ వికాస్, ఉడాన్ వంటి పథకాను తీసుకొచ్చామని నిర్మల గుర్తుచేశారు. ‘సామాన్యులకు సేవలందించేందుకు భారీ మౌలికవసతుల సంస్కరణలను తీసుకొచ్చాం. ఈ సంస్కరణలు కొనసాగేందుకు నిర్మాణ, మౌలికవసతుల రంగంతోపాటు, డిజిటల్ ఎకానమీ, చిన్న–మధ్యతరహా సంస్థల్లో ఉద్యోగ కల్పన కోసం మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉంది’అని మంత్రి వెల్లడించారు.

### పీఎంజీఎస్‌వైతో అనుసంధానత

గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక–ఆర్థికపరమైన సానుకూలమార్పులు తీసుకురావడం తోపాటు అన్నిరకాల వాతావరణాల్లోనూ పట్టణ ప్రాంతాలతో అనుసంధానత విషయంలో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా ఎన్నో మార్పులు తీసుకొచ్చామన్నారు. జాతీయ రహదారుల గ్రిడ్‌ను ఏర్పాటుచేసే యోచనలోనూ ఉన్నట్లు చెప్పారు. 2018–19లో మొత్తం 300 కిలోమీటర్ల మేర మెట్రోలైన్‌లకోసం అనుమతులు ఇచ్చామన్న మంత్రి.. దేశవ్యాప్తంగా 657 కిలోమీటర్ల మెట్రోరైల్ నెట్‌వర్క్ వినియోగంలోకి వచ్చిందన్నారు. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు (ఎన్సీఎమ్సీ) ప్రమాణాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన చెల్లింపుల వ్యవస్థ ద్వారా 2019 నుంచి మెట్రో సేవలు, టోల్ టాక్స్‌ల వద్ద వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

### రైల్వేలకు రూ.50 లక్షల కోట్లు!



2018–30 మధ్య రైల్వేల్లో మౌలిక వసతులకల్పనకు రూ.50లక్షల కోట్ల పెట్టుబడుల అవసరముందని సీతారామన్ పేర్కొన్నారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకున్న స్థలాల్లో.. ప్రజలకు అవసరమైన వసతుల నిర్మాణాలను చేపట్టే యోచన ఉందని ఆమె తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఆర్థికసాయం విషయంలో వినూత్నంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్న మంత్రి.. పూర్తయిన ప్రాజెక్టులను విక్రయించుకోవడం (బ్రౌన్‌ఫీల్డ్ అసెట్ మానిటైజేషన్) ద్వారా ఆర్థిక సమస్యలనుంచి బయటపడే విషయంలో భారత్ సానుకూల ఫలితాలను సాధించిందని వెల్లడించారు.

### భారత్‌మాల, సాగరమాలతో..

భారత్‌మాల కార్యక్రమం ద్వారా జాతీయ రహదారుల కారిడార్లు, హైవేలను కలుపుతుండగా.. సాగరమాల ప్రాజెక్టు ద్వారా పోర్టుల మధ్య అనుసంధానత పెరుగడంతోపాటు.. పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణ ఆధునీకరించబడుతోంది. జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్టు ద్వారా జాతీయ జలమార్గాలను నిర్మించడంతోపాటు జల రవాణాను మరింతగా ప్రోత్సహించే కార్యక్రమాలను కేంద్రం చేపట్టింది. రైలు, రోడ్డుమార్గాల కంటే అంతర్గత జలరవాణా ద్వారానే రవాణా వ్యయం తగ్గుతుంది. తద్వారా దేశీయంగా తయారైన వస్తువుల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుందని కేంద్రం భావిస్తోంది. 2018 నవంబర్‌లో వారణాసిలో గంగానదిపై జలరవాణా టెర్మినల్ ప్రారంభం వినియోగంలోకి వచ్చింది. 2019–20ల్లోగా షాహిబ్‌గంజ్, హల్దియాల్లో టెర్మినల్స్ పూర్తవుతాయని మంత్రి వెల్లడించారు. వచ్చే నాలుగేళ్లలో గంగానదిపై కార్గోల ద్వారా రవాణా నాలుగురెట్లు పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఉడాన్ పథకం ద్వారా గ్రామీణ–పట్టణ తేడాలను కలిపేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఉన్న భారత్.. విమాన కొనుగోలుకు ఆర్థికసాయం అందించడంతోపాటు భారత గడ్డపైనుంచి విమానసేవలను ప్రారంభించేందుకు అవసరమైన ‘లీజింగ్’కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించనున్నట్లు నిర్మల తెలిపారు.






కాయకవే కైలాస..
అంటే శ్రమే స్వర్గం, పాలకుడిగా కాకుండా సేవకుడిగా ఉండాలన్న బసవేశ్వరుడిని మేం సర్వదా అనుసరిస్తాం

కన్నడ సంఘ సంస్కర్త బసవేశ్వరుడి ప్రస్తావన

## బడ్జెట్‌లో వివిధ రంగాలు కేటాయింపులు

అంకెలు రూ. కోట్లలో






## మైనారిటీ శాఖకు రూ.4,700 కోట్లు

**న్యూఢిల్లీ:** మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు రూ.4,700 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. గత ఆర్థిక బడ్జెట్‌లో కూడా మైనారిటీ శాఖకు ఇంతే మొత్తాన్ని కేటాయించడం విశేషం. ఇక 2017–18 ఆర్థిక బడ్జెట్‌లో మైనారిటీ శాఖకు రూ.4,195 కోట్లను, 2016–17లో రూ.3,800 కోట్లను కేటాయించింది.



## త్వరలో చలామణిలోకి రూ. 20 నాణెం

**న్యూఢిల్లీ:** దృష్టి లోపం ఉన్న వారు కూడా సులభంగా గుర్తించేలా రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలను అందుబాటులోకి తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి కొత్త సిరీస్‌లో ఉన్న రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలను త్వరలోనే చలామణిలోకి తీసుకురానున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.



## లోక్‌సభ ఎన్నికలకు రూ.1,000 కోట్లు

**న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు వినియోగించిన ఈవీఎం యంత్రాల కోసం కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.4 వేల కోట్లను ఖర్చు చేసింది. తాజా బడ్జెట్‌లో లోక్‌సభ ఎన్నికలకు చేసిన ఖర్చుల నిమిత్తం రూ.1,000 కోట్లను కేటాయించింది. ఇవికాకుండా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరిగే ఎన్నికలకు కేంద్రం తరపున రూ.339.54 కోట్లను కేటాయించింది. ఈ నిధులను ఓటరు జాబితా తయారీ, ప్రింటింగ్ వంటి వాటికి వినియోగించనున్నారు. అలాగే వినియోగంలో లేని, పనికిరాని ఈవీఎంలను ధ్వంసం చేయడానికి కూడా ఈ నిధులను వాడతారు.

## కొత్తగా ఎలక్ట్రికల్ వాహనాలపై పన్ను రాయితీలు



దేశంలో ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు తొలి సారిగా ఎలక్ట్రిక్ వాహనాల రుణాలపై పన్ను మినహాయింపులను ప్రకటించింది. ఎలక్ట్రిక్ వాహనాలకు తీసుకున్న రుణాలకు చెల్లించే వడ్డీపై రూ.1.5 లక్షలకు వరకు పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు సీతారామన్ ప్రకటించారు. దీని వల్ల ఎలక్ట్రిక్ కారు కొనుగోలుదారులకు రుణ కాలపరిమితి సమయంలో రూ.2.5 లక్షల వరకు ప్రయోజనం లభించనుంది. అలాగే ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీ రేటును 12 నుంచి 5 శాతం తగ్గించే దిశగా జీఎస్టీ కౌన్సిల్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించడానికి మరిన్ని పన్ను రాయితీలను ప్రకటించారు. ఒక స్టార్టప్ కంపెనీ ప్రారంభించడానికి ఇంటిని విక్రయిస్తే క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే స్టార్టప్ నష్టాలను తరువాతి సంవత్సరాలను క్యారీఫార్వర్డ్ చేసుకోవడానికి అనుమతించింది. ఈ రెండు నిర్ణయాలు 2020–21 వరకు వర్తిస్తాయి.

## కంపెనీలకు పెద్ద ఊరట



వార్షిక టర్నోవర్ రూ.400 కోట్ల వరకు ఉండే కంపెనీలకు 25 శాతం కార్పొరేట్ ట్యాక్స్‌ను వర్తింపజేస్తూ నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. వాస్తవంగా కార్పొరేట్ ట్యాక్స్ రేటు 30 శాతం ఉంటే.... రూ.250 కోట్ల లోపు టర్నోవర్ ఉన్న సంస్థలకు 25 శాతానికి తగ్గిస్తూ 2018–19 బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు ఈ పరిమితిని రూ.400 కోట్లకు పెంచడం ద్వారా 99.3 శాతం సంస్థలు 25 శాతం పన్ను పరిధిలోకే వస్తారని ఆర్థికమంత్రి ప్రకటించారు. 2017–18లో రూ.50 కోట్ల టర్నోవరు ఉన్న వారికి మాత్రమే 25 శాతం కార్పొరేట్ ట్యాక్స్ లభించింది.

# ప్చ్..సూపర్ రిచ్!

## కోటీశ్వరులపై సర్‌చార్జీలు పెంచుతూ నిర్ణయం

దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ధనవంతులు మరింత పన్ను చెల్లించడానికి సిద్ధం కావాలంటూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కోటీశ్వరులు చెల్లించే ఆదాయ పన్నుపై సర్‌చార్జీలను భారీగా పెంచేశారు. సర్‌చార్జీల పెంపువల్ల రూ.2–5 కోట్ల ఆదాయం ఉన్న వారిపై నికరంగా 3%, రూ.5 కోట్లు ఆదాయం దాటినవారిపై 7% వరకు అదనపు భారం పడుతుంది. ఈ సర్‌చార్జీల పెంపుతో రూ.5 కోట్లు ఆదాయం దాటిన వారు నికరంగా 42.74% పన్ను చెల్లించాల్సి రానుంది. ఇది అగ్ర రాజ్యం అమెరికాలోని వ్యక్తిగత ఆదాయ పన్ను రేటు కంటే అధికం. అమెరికాలో గరిష్టంగా ఆదాయ పన్ను రేటు 40 శాతంగా ఉంది. ఇప్పుడు ఆ రికార్డును సీతారమన్ బద్దలు కొట్టారు. సంపన్నులపై సర్‌చార్జీలను పెంచడం ద్వారా రూ.12,000 కోట్ల అదనపు ఆదాయం రానుంది. ఇదే సమయంలో రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్న వారు ఎటువంటి పన్ను చెల్లించనవసరం లేదని ఆమె పేర్కొన్నారు. నిజానికి ఈ వెసులుబాటు గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోనే కల్పించారు. ఆదాయ పన్ను శ్లాబుల్లో ఎటువంటి మార్పులు చేయకుండా సెక్షన్ 87 కింద లభించే రిబేటును రూ.3.50 లక్షల నుంచి రూ.5 లక్షలకు వరకు అప్పట్లోనే పెంచారు. దీనివల్ల రూ.5 లక్షల లోపు ఆదాయం వున్న వారు చెల్లించాల్సిన పన్నుపై రిబేటు లభిస్తుంది.

### సంపన్నులపై భారం ఇలా పెరిగింది..

ప్రస్తుతం పన్ను పరిధిలోకి వచ్చే వార్షికాదాయం రూ.10 లక్షల దాటితే 30% గరిష్ట పన్ను విధిస్తున్నారు. ఇది కాకుండా రూ.50 లక్షలు ఆదాయం దాటిన వారిపై రెండు రకాల సర్‌చార్జీలను విధిస్తున్నారు. రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల లోపు ఆదాయం ఉన్న వారిపై 10 శాతం, రూ. కోటి దాటితే 15% సర్ చార్జి విధిస్తున్నారు. దీనిపై 4% సుంకం అదనం. ఇప్పుడు రూ.2 కోట్ల నుంచి 5 కోట్ల లోపు ఉన్నవారిపై సర్ చార్జీని 15 శాతం నుంచి 25 శాతానికి, అదే రూ.5 కోట్లు దాటితే 15 శాతం నుంచి 37 శాతానికి పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదన చేశారు. దీంతో రూ.2–5 కోట్ల లోపు ఆదాయం ఉన్న వారు చెల్లించే నికర పన్ను రేటు (శ్లాబ్ రేటు+ సర్‌చార్జీ+ సుంకం) 35.88 శాతం నుంచి 39 శాతానికి పెరిగింది. అదే విధంగా రూ.5 కోట్ల ఆదాయం దాటిన వారి పన్ను భారం 42.74 శాతానికి చేరింది.

### గృహరుణంపై మరింత మినహాయింపు

అందరికీ ఇళ్లు అన్న లక్ష్యాన్ని తొందరగా చేరుకోవడానికి అందుబాటు ధరల్లోని గృహాలపై పన్ను మినహాయింపు పరిమితిని పెంచుతూ బడ్జెట్‌లో నిర్ణయించారు. ప్రస్తుతం గృహరుణాలపై చెల్లించే వడ్డీపై రూ.2 లక్షల వరకు పన్ను మినహాయింపు లభించేది. ఇప్పుడు ఈ మొత్తాన్ని రూ.3.5 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. కానీ ఇంటి విలువ రూ.45 లక్షలలోపు ఉంటేనే ఈ పెంపు వర్తిస్తుంది. అలాగే మార్చి 31, 2020లోగా కొనుగోలు చేసిన ఇళ్లకు మాత్రమే ఈ మినహాయింపు లభిస్తుంది. 15 ఏళ్ల కాలానికి రుణం తీసుకుంటే వడ్డీ మినహాయింపు పరిమితిని అదనంగా రూ.1.5 లక్షలకు పెంచడం వల్ల సుమారుగా రూ.7 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుందని సీతారామన్ పేర్కొన్నారు.

### పన్ను పరిధిలోకి మరింత మంది

పన్ను పరిధిలోకి తీసుకువచ్చేందుకు బడ్జెట్‌లో పలు నిర్ణయాలను ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఏడాదికి రూ.50 లక్షలు దాటి చెల్లింపులు చేసే వారితో పాటు కాంట్రాక్టర్లు, వృత్తినిపుణులపై 5% టీడీఎస్‌ను విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే కరెంట్ అకౌంట్ ఖాతాలో రూ. కోటికి మించి డిపాజిట్ చేస్తే, రూ. లక్ష మించి విద్యుత్ బిల్లు చెల్లిస్తే, అదే విధంగా ఏడాదిలో విదేశీ పర్యటనల రూపంలో రూ.2 లక్షలు ఖర్చు చేస్తే రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.

### 60 ఏళ్ల లోపు

| ట్యాక్సబుల్ ఆదాయం | పన్ను రేటు |
|---|---|
| రూ.2,50,000 | పన్ను లేదు |
| రూ.2,50,001 – 5,00,000 | 5% |
| రూ.5,00,001 – 10,00,000 | 20% |
| రూ.10,00,000 పైన | 30% |

### 60 నుంచి 80 ఏళ్ల లోపు

| ట్యాక్సబుల్ ఆదాయం | పన్ను రేటు |
|---|---|
| రూ.3,00,000 | పన్ను లేదు |
| రూ.3,00,001 – 5,00,000 | 5% |
| రూ.5,00,001 – 10,00,000 | 20% |
| రూ.10,00,000 పైన | 30% |

### 80 ఏళ్ల పైన

| ట్యాక్సబుల్ ఆదాయం | పన్ను రేటు |
|---|---|
| రూ.5,00,000 | పన్ను లేదు |
| రూ.5,00,001–10,00,000 | 20% |
| రూ.10,00,000 పైన | 30% |




### ట్యాక్స్ శ్లాబులు

ప్రస్తుతం అమల్లో ఉన్న ఆదాయ పన్ను శ్లాబుల్లో ఈసారి బడ్జెట్ సందర్భంగా ఎలాంటి మార్పులూ చేయలేదు. అయితే శ్లాబులేవీ లెక్కించకుండా రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వారికి ఎటువంటి పన్ను భారం లేకుండా గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోనే నిర్ణయం తీసుకున్నారు. సెక్షన్ 87 రిబేటు పరిమితిని నాటి బడ్జెట్ సందర్భంగా రూ.3,50,000 నుంచి రూ.5,00,000కు పెంచారు. దీంతో రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు చెల్లించాల్సిన పన్నుపై రిబేటు లభించడం ద్వారా ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఈసారి బడ్జెట్‌లో మాత్రం వార్షికాదాయం రూ.2 కోట్లు దాటిన వారిపై మాత్రం అదనపు సర్‌ఛార్జీ విధిస్తున్నట్లు ప్రకటించారు.



### బ్యాంకుల్లో నగదు విత్‌డ్రాకు పరిమితులు

- అది దాటితే 2 శాతం సర్‌ఛార్జీ తప్పదు
- రూ.50 కోట్ల టర్నోవర్ దాటని కంపెనీలకు వరాలు
- డిజిటల్ లావాదేవీలపై చార్జీలు తొలగింపు
- 'డిజిటల్'భారతం కోసం ముందడుగు!

## కోటి దాటితే కోతే!!

**సాక్షి, అమరావతి:** వ్యవస్థలో నగదు చలామణీని తగ్గించి డిజిటల్ లావాదేవీలను పెంచే దిశగా కేంద్రం పలు చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా బ్యాంకుల నుంచి ఒక ఏడాదిలో నగదు రూపంలో కోటి రూపాయలు మించి విత్‌డ్రా చేస్తే అదనంగా కొంత చేతి చమురు వదలనుంది. నగదు రూపంలో కోటి రూపాయలు దాటి తీస్తే రెండు శాతం సుంకం విధిస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టంచేశారు. కోటి రూపాయలు దాటి ఎంత మొత్తం తీస్తే ఆ మొత్తంపై రెండు శాతం సర్ చార్జీ చెల్లించాల్సి వస్తుంది. అంటే ఉదాహరణకు బ్యాంకు నుంచి వివిధ సందర్భాల్లో ఒక ఏడాదిలో కోటిన్నర రూపాయలు నగదు రూపంలో తీస్తే ఆటోమేటిక్‌గా మీ అకౌంట్ నుంచి లక్ష రూపాయలు కోత పడిపోతాయి. నగదు చెలామణిని తగ్గించి డిజిటల్ లావాదేవీలు పెంచడం కోసం ఈ సర్ చార్జిని విధిస్తున్నట్లు సీతారామన్ తెలిపారు.

- అదే విధంగా వార్షిక టర్నోవర్ రూ.50 కోట్ల లోపు ఉన్న వారికి డిజిటల్ లావాదేవీలపై విధించే మర్చంట్ డిస్కౌంట్ రేట్‌ను (ఎండీఆర్) పూర్తిగా ఎత్తివేసినట్లు మంత్రి తెలిపారు. అంటే రూ.50 కోట్ల లోపు టర్నోవర్ లోపు ఉన్న వ్యాపార సంస్థల్లో కార్డు లేదా ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేస్తే ఎటువంటి అదనపు రుసుములు చెల్లించనవసరం లేదు. ఈ ఎండీఆర్ భారాన్ని ఆర్‌బీఐ, బ్యాంకులు సంయుక్తంగా భరిస్తాయని మంత్రి చెప్పారు. ఇప్పటికే డెబిట్ కార్డు ద్వారా రూ.2,000 లోపు జరిపే లావాదేవీలు, భీమ్ యాప్ ద్వారా చేసే లావాదేవీలపై రుసుములు ఎత్తివేసిన సంగతి తెలిసిందే.
- ఈ మధ్యనే ఎన్‌ఈఎఫ్‌టీ, ఆర్‌టీజీఎస్ లావాదేవీలపై కూడా కేంద్రం రుసుములను తొలగించింది. పెద్ద నోట్ల రద్దు తర్వాత నుంచి డిజిటల్ లావాదేవీలు పెంచడంపై కేంద్రం చేస్తున్న కృషి సత్ఫలితాలనిస్తోంది. ఆర్‌బీఐ తాజా గణాంకాల ప్రకారం అక్టోబర్ 2016లో 79.67 కోట్లుగా ఉన్న డిజిటల్ లావాదేవీల సంఖ్య మార్చి 2019 నాటికి 332.34 కోట్లకు ఎగబాకింది. అదే విలువ పరంగా చూస్తే డిజిటల్ లావాదేవీలు రూ.108 లక్షల కోట్ల నుంచి రూ.258 లక్షల కోట్లకు చేరాయి. ఇప్పుడు తాజాగా తీసుకున్న నిర్ణయంతో డిజిటల్ లావాదేవీలు మరింత పెరిగే అవకాశముందనేది మార్కెట్ పరిశీలకుల అంచనా.




### పాన్‌కార్డు లేకున్నా పర్వాలేదు

- ఇక స్క్రూటినీ కూడా ఆన్‌లైన్‌లోనే
- మరింత సులభంగా రిటర్నులు దాఖలు

## ఆధార్‌తోనే ఐటీ రిటర్నులు

**సాక్షి, అమరావతి:** ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయాలంటే ఇప్పటి వరకు పాన్‌కార్డు తప్పనిసరి. ఇపుడు పాన్ కార్డు లేకపోయినా రిటర్నులు దాఖలు చేసే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. పాన్‌కార్డు లేకపోయినా కేవలం ఆధార్ కార్డు నెంబర్‌ను ఇవ్వడం ద్వారా ఇక నుంచి ఐటీ రిటర్నులు దాఖలు చేయవచ్చని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. దేశంలో ఇప్పటికే ఆధార్ కార్డులున్న వారి సంఖ్య 120 కోట్లు దాటడం, సుమారు అన్ని ఆర్థిక లావాదేవీలకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయడంతో ఇక పాన్ కార్డు లేకపోయినా ఆధార్ కార్డు నెంబరును పేర్కొనడం ద్వారా రిటర్నులు దాఖలు చేయవచ్చన్నారు. అదే విధంగా ఐటీ రిటర్నులు దాఖలు చేయడం కూడా మరింత సులభతరం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జీతం ఆదాయం కాకుండా బ్యాంకు వడ్డీ, డివిడెండ్లు, క్యాపిటల్ గెయిన్స్ వంటి ఇతర ఆదాయాలు ఉన్న వారు వివిధ ఐటీఆర్ ఫారాలను వినియోగించాల్సి వచ్చేది. ఇప్పుడిక ఆ వివరాలను తెలియచేయాల్సిన అవసరం లేదు. వీటి స్థానంలో ప్రీ ఫిల్డ్ ఐటీఆర్ ఫారంలు అందుబాటులోకి వస్తున్నాయి. ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయడానికి బ్యాంకులు, స్టాక్ ఎక్స్ఛేంజీలు, మ్యూచువల్ ఫండ్స్, ఈపీఎఫ్‌వో, రాష్ట్రాల రిజిస్ట్రేషన్ ఆఫీసుల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు.

అలాగే రిటర్నుల స్క్రూటినీలు కూడా పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే చేయనున్నామని, అలాగే స్టార్టప్‌లకు స్క్రూటినీల నుంచి మినహాయింపు ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం స్క్రూటినీ వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉండేది. ఇక ఆన్‌లైన్ ద్వారా కావాల్సిన సమాచారాన్ని అడిగి తీసుకుంటారు.

# టాయిలెట్ పేపర్‌గా కరెన్సీ!



- 10 లక్షల శాతం: ఈ ఏడాది ఆఖరుకు వెనెజులాలో ద్రవ్యోల్బణం చేరబోయే స్థాయి (ఐఎంఎఫ్ అంచనా).
- ప్రభుత్వం పాత కరెన్సీ బొలివర్ ఫుర్టె స్థానంలో బొలివర్ సోబ్రానో కరెన్సీని ప్రవేశపెట్టింది. ఒక సోబ్రానో.. లక్ష పుర్టెలకు సమానం.
- ప్రస్తుతం 1 వెనెజులా బొలివర్ సోబ్రానో .. భారత కరెన్సీలో సుమారు రూ. 6.88కి సమానం.
- కిలో టమాటా దాదాపు 4,411 బొలివర్లు.. అంటే రూ.30,387 అన్నమాట. లీటరు పాలప్యాకెట్ ధర సుమారు 7,029 బొలివర్లు (రూ.48,400).

## ద్రవ్యోల్బణం కోరల్లో వెనెజులా విలవిల.. ఒకప్పుడు చమురు కింగ్.. నేడు పాతాళానికి

**30,000** ప్రైమాటే..
కిలో టమాటా...

**50,000** దాదాపు..
లీటరు పాలు...

సాక్షి, బిజినెస్ డెస్క్

గతేడాది రూపాయికి కొనుక్కున్న వస్తువు ఈ ఏడాది ఏకంగా 10 లక్షల రూపాయలకు కొనుక్కోవాల్సి వస్తే? అదీ కాదు.. కాసేపటి క్రితం 5 రూపాయలకు కొన్న బిస్కెట్ ప్యాకెట్‌ని 10 నిమిషాల తర్వాత 10 రూపాయలకి.. ఆ తర్వాత మరో 10 నిమిషాలకు ఇరవై, ముప్పై, నలభై రూపాయలకు కొనుక్కోవాల్సి వస్తే.. ప్రస్తుతం ఆర్థిక, సామాజిక, రాజకీయ సంక్షోభాలతో అస్తవ్యస్తమైన వెనెజులా దేశంలో అచ్చం ఇలాంటి పరిస్థితే ఉంది. కరెన్సీ విలువ పడిపోవడం, ఆహారం మొదలైన నిత్యావసరాల కొరత నెలకొనడం, దానికి తగ్గట్లుగా రేట్లు పెరిగిపోవడం దీనికి కారణం. దీంతో ఒక దశలో టాయ్‌లెట్ పేపర్‌ను కొనుక్కోవడం బదులు కరెన్సీ నోట్లనే టాయ్‌లెట్ పేపర్‌గా వాడుకుంటున్నారంటే పరిస్థితులు ఎంతగా దిగజారాయో అర్థం చేసుకోవచ్చు.

### ఎందుకిలా అంటే..

క్రూడాయిల్ ధరలు పడిపోవడంతో ఆ దేశ కరెన్సీ బొలివర్‌కూ డిమాండ్ విపరీతంగా పడిపోయింది. విదేశాల నుంచి చేసుకునే దిగుమతుల భారం పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో ప్రభుత్వం మరింత ఎక్కువగా కరెన్సీని ముద్రించింది. దీంతో అందరి చేతుల్లో డబ్బు ఉన్నా, నిత్యావసరాల సరఫరా పరిమితంగా ఉండటంతో వాటి రేట్లు పెరిగిపోయాయి. చివరికి ఇదో ఇదో విషవలయంలా తయారైంది. ఇది గాక, దాచుకున్న డబ్బును వెనెజులన్లు అమెరికన్ డాలర్లలోకి మార్చుకోవడం మొదలెట్టారు. దీంతో డాలర్లకు డిమాండ్ పెరిగి.. వెనెజులా బొలివర్ మారకం రేటు మరింతగా పడిపోయింది. ప్రభుత్వం నియంత్రణ విధించడంతో బ్లాక్ మార్కెట్ జోరందుకుంది. అధికారిక మారకం రేటుకు.. బ్లాక్ మార్కెట్ రేటుకూ భారీ వ్యత్యాసాలు వచ్చేయడంతో వెనెజులా కరెన్సీ విలువ మరీ పాతాళానికి పడిపోయింది. ఆహారం దగ్గర్నుంచి ప్రతీ దానికి కొరత నెలకొనడంతో సుమారు 30 లక్షల మంది వెనెజులన్లు (జనాభాలో దాదాపు పది శాతం) దేశం విడిచి వెళ్లిపోయారు.

## త్వరలో గాంధీపీడియా


మహాత్మాగాంధీ బోధించిన విలువలను ప్రచారం చేయడానికి, ఆయన జీవితాన్ని నేటి తరానికి తెలియజెప్పేందుకు గాంధీపీడియా పేరుతో అన్‌లైన్ సమాచార వేదికను రూపొందించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న వికీ పీడియా తరహాలోనే గాంధీపీడియా కూడా ఉంటుందన్నారు. 2019ను గాంధీజీ 150వ జయంత్యుత్సవ సంవత్సరంగా పాటిస్తున్న సంగతి తెలిసిందే. మహాత్ముని జీవితం, ఆయన చేసిన పనులు, సాధించిన విజయాలు తదితర సమాచారం గాంధీపీడియాలో పొందుపరుస్తారని, ఇది అందరికీ అందుబాటులో ఉంటుందని నిర్మల తెలిపారు.



2020 అక్టోబర్ 2న గాంధీజీ 150వ జయంతి నాటికి దేశంలో ప్రతి నగరాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా మారుస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. రాజ్‌ఘాట్‌లో స్వచ్ఛతా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు కూడా తెలిపారు. గతేడాది బడ్జెట్‌లో గాంధీ 150 జయంతి ఉత్సవాల కోసం రూ.150 కోట్లు కేటాయించింది. గాంధీజీ బోధనలను ప్రచారం చేయడం కోసం పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తారని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా గురువారం ప్రకటించారు. కాగా, బీజేపీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం గాంధీపీడియా ఏర్పాటు ప్రకటన చేయడంపై నెటిజన్లు విమర్శలు గుప్పించారు.



> నమ్మకాన్ని పాదుకొల్పే బడ్జెట్ 2019-20ను ఓ మహిళా ఆర్థిక మంత్రి తీసుకురావడం చూడ్డానికి గర్వంగా ఉంది. ఇది సంపూర్ణ బడ్జెట్. మన దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఆమె ఇచ్చిన మార్గని ర్దేశానికి పదికి పది మార్కులు ఇవ్వాల్సిందే. కానీ, కార్పొరేట్ ట్యాక్స్ విషయంలో ఆమె సాహసోపేతంగా వ్యవహరించాల్సింది
>
> *- కిరణ్ మజుందార్‌షా, బయోకాన్ చైర్‌పర్సన్*




## డిజిన్వెస్ట్‌మెంట్ @ రూ.1.05 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ వాటాల విక్రయం ద్వారా రూ.1.05 లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇదే ఇప్పటిదాకా అత్యధికం. ఇది వాస్తవికమైన లక్ష్యమేనని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. ఎయిర్ ఇండియాతో సహా కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో మెజారిటీ వాటా విక్రయించడం, మరికొన్ని సంస్థల్లో తన వాటాను 51 శాతం కంటే తక్కువకు తగ్గించుకోవడం ద్వారా ఈ స్థాయిలో నిధులు సమీకరించుకోవాలని ఆర్థిక మంత్రి బడ్జెట్లో ప్రతిపాదించారు. మధ్యంతర బడ్జెట్‌లో రూ.90,000 కోట్లుగా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని రూ.1.05 లక్షల కోట్లకు ఆమె పెంచారు. 2017–18లో రూ.1,00,056 కోట్లుగా ఉన్న డిజిన్వెస్ట్‌మెంట్ నిధుల సమీకరణ గత ఆర్థిక సంవత్సరంలో రూ.84,972 కోట్లకు తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈటీఎఫ్(ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్) ద్వారా రూ.45,000 కోట్లు వచ్చాయని, రిటైల్ ఇన్వెస్టర్లకు ఈటీఎఫ్‌లు ముఖ్యమైన మదుపు అవకాశంగా నిరూపితమైందని నిర్మల సీతారామన్ చెప్పారు.

# 'సీత'మ్మ నష్టాలు!




## అంచనాలను అందుకోలేకపోయిన నిర్మలా సీతారామన్ తొలి బడ్జెట్






- బడ్జెట్‌కు ముందు 40,000 పాయింట్లకు సెన్సెక్స్
- కంపెనీల్లో పబ్లిక్ హోల్డింగ్ 35 శాతానికి పెంపు
- మార్కెట్లకు రుచించని 20 శాతం బైబ్యాక్ ట్యాక్స్
- సంపన్నులపై అధిక పన్ను ప్రభావం...
- లక్ష కోట్లకు మించిన డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం
- ఈ ప్రతిపాదనతో వెల్లువెత్తిన అమ్మకాలు
- 395 పాయింట్లు పతనమై 39,513కు సెన్సెక్స్
- 136 పాయింట్ల నష్టంతో 11,811కు నిఫ్టీ

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. అందరి మాటలు విన్నారు. కానీ ఎవ్వరి మాటను మన్నించినట్లు కనిపించలేదు. భారీ మెజారిటీతో రెండోసారి గద్దెనెక్కిన మోదీ ప్రభుత్వం నుంచి భారీ సంస్కరణలే ఉంటాయనుకున్న మార్కెట్ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. నిధుల కొరతతో ఎన్‌బీఎఫ్‌సీలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుండగా, వినియోగం రంగంలో మందగమనం చోటు చేసుకొని వాహన ఇతర కంపెనీలన్నీ కుదేలై ఉండగా, ఆదుకునే చర్యలుంటాయని అందరూ అంచనా వేశారు. ఈ అంచనాలకు భిన్నంగా సీతమ్మ బడ్జెట్ ఉండటంతో సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా నష్టపోయాయి. ఒక్క బ్యాంక్ షేర్లు మినహా, మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. ఇది చెత్త బడ్జెట్ కానప్పటికీ, సంపన్నులపై అధిక పన్ను విధింపు, 20 శాతం షేర్ల బైబ్యాక్ ట్యాక్స్, లిస్టెడ్ కంపెనీల్లో పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 25 శాతం నుంచి 35 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులంటున్నారు. మరిన్ని వివరాలు...

బడ్జెట్‌పై ఆశావహ అంచనాలతో సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది. ఆసియా మార్కెట్లు అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ, భారీ సంస్కరణలను ఆశిస్తూ కొనుగోళ్లు జోరుగా సాగాయి. ఆరంభంలోనే సెన్సెక్స్ 40 వేల పాయింట్లు, నిఫ్టీ 11,950 పాయింట్లను అధిగమించాయి. బడ్జెట్‌కు ముందే సెన్సెక్స్ 124 పాయింట్ల లాభంతో 40,032 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ట స్థాయిని తాకింది. నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ఆరంభమైనప్పటి నుంచి నష్టాలు ఆరంభమయ్యాయి. ప్రసంగం పూర్తయ్యేంత వరకూ పరిమిత శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్, నిఫ్టీలు ఆ తర్వాత భారీ నష్టాల దిశగా సాగాయి. మధ్యలో ఒకింత కోలుకున్నప్పటికీ, ట్రేడింగ్ చివర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాలు మరింత పెరిగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 467 పాయింట్లు, నిఫ్టీ 149 పాయింట్లు చొప్పున నష్టపోయాయి. చివరకు బీఎస్‌ఈ సెన్సెక్స్395 పాయింట్లు పతనమై 39,513 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 136 పాయింట్లు క్షీణించి 11,811 పాయింట్ల వద్ద ముగిశాయి. దీంతో నాలుగు రోజుల లాభాలకు బ్రేక్ పడింది.

### సానుకూలతలున్నా క్షీణతే..

బడ్జెట్‌ప్రతిపాదనలకు ముందు 40 వేల పాయింట్లను అధిగమించిన సెన్సెక్స్, బడ్జెట్ తర్వాత ఆ జోరును కొనసాగించలేక చతికిలపడింది. ఆప్షన్ల ట్రేడింగ్‌కు సంబంధించి సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్(ఎస్‌టీటీ) విషయంలో ఒకింత ఊరట లభించడం, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లకు రూ.70,000 కోట్ల మూలధన నిధులందడం, మౌలిక రంగానికి భారీగా నిధులు కేటాయించడం వంటి సానుకూల చర్యలున్నప్పటికీ, ఆ ప్రభావం పెద్దగా కనిపించలేదు. డాలర్‌తో రూపాయి మారకం నష్టాల నుంచి రికవరీ అయినా కూడా మన మార్కెట్ నష్టపోయింది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా, యూరప్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి.మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ ఏడాది ఫిబ్రవరి 1న సెన్సెక్స్ 3,044 పాయింట్లు, నిఫ్టీ 918 పాయింట్లు చొప్పున లాభపడటం విశేషం. ఇక వారం పరంగా చూస్తే, సెన్సెక్స్ 119 పాయింట్లు, నిఫ్టీ 22 పాయింట్లు చొప్పున పెరిగాయి.

### మరిన్ని విశేషాలు..

- మొత్తం 31 సెన్సెక్స్ షేర్లలో 25 షేర్లు నష్టాల్లో ముగియగా, ఆరు షేర్లు– ఇండస్‌ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రమే లాభపడ్డాయి.
- యస్ బ్యాంక్ షేర్ 8.3 శాతం నష్టంతో రూ.88 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా నష్టపోయిన షేర్ ఇదే.
- స్టాక్ మార్కెట్ భారీగా నష్టపోయినా, పలు షేర్లు ఇంట్రాడేలో జీవిత కాల గరిష్ట స్థాయిలను తాకాయి. ఎస్‌బీఐ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర షేర్లు ఈ జాబితాలో ఉన్నాయి.

> అధికాదాయం ఆర్జించే వర్గాలపై పన్ను విధించడం, భారీగా నిర్దేశించుకున్న డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం కారణంగా సెకండరీ మార్కెట్లో లిక్విడిటీ తగ్గనుండటం, ఇక కంపెనీల్లో ప్రజల కనీస వాటాను 25 శాతం నుంచి 35 శాతానికి పెంచడం, తదితర ప్రతిపాదనల వల్ల స్టాక్ మార్కెట్ భారీగా నష్టపోయింది...
>
> 
>
> **- అమర్ అంబానీ, యస్ సెక్యూరిటీస్ ఎనలిస్ట్**

## పతనానికి పంచ కారణాలు..

### పబ్లిక్ హోల్డింగ్ 35 శాతానికి పెంపు...




స్టాక్ మార్కెట్లో లిస్టైన కంపెనీల్లో ప్రజల కనీస వాటాను 25 శాతం నుంచి 35 శాతానికి పెంచాలన్న ప్రతిపాదన స్టాక్ మార్కెట్‌ను పడగొట్టింది. ఇప్పటికే ఓవర్‌బాట్ పొజిషన్‌లో ఉన్న మార్కెట్లో ఈ ప్రతిపాదన కారణంగా విక్రయ ఆఫర్లు వెల్లువెత్తుతాయనే భయాలతో సెన్సెక్స్,నిఫ్టీలు భారీగా నష్టపోయాయి. 25% పబ్లిక్ హోల్డింగ్ నిబంధననే ఇప్పటిదాకా పలు ప్రభుత్వ రంగ కంపెనీలు అమలు చేయలేకపోయాయి. మరోవైపు ఈ నిబంధన కారణంగా మల్టీ నేషనల్ కంపెనీలు స్టాక్ మార్కెట్ నుంచి డీలిస్ట్ కావడానికి మొగ్గచూపుతాయని నిపుణులంటున్నారు. మార్కెట్లో ఈ నిబంధన పెను కలకలమే సృష్టించింది.


### 20 శాతం బైబ్యాక్ ట్యాక్స్




డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్(డీడీటీ)ను పలు కంపెనీలు ఎగవేసి షేర్ల బైబ్యాక్‌కు ప్రాధాన్యత ఇస్తుండటంతో షేర్ల బైబ్యాక్‌ను నిరుత్సాహపరచడానికి 20 శాతం బైబ్యాక్ ట్యాక్స్‌ను విధించాలని నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. వాటాదారులు కొనుగోలు చేసిన ధరను కాకుండా కంపెనీ ప్రకటించే బైబ్యాక్ ధర నుంచి ఇష్యూ ధరను తీసివేసి వచ్చిన దానిపై 20 శాతం చొప్పున పన్ను విధిస్తారు. దీంతో కంపెనీలపై భారీగా పన్ను భారం పడుతుందని, ఫలితంగా కంపెనీలు షేర్ల బైబ్యాక్‌లు ప్రకటించవని నిపుణులంటున్నారు. .


> **రూ.2.2 లక్షల కోట్లు ఆవిరి**
>
> 
>
> **స్టాక్ మార్కెట్ భారీ నష్టాల కారణంగా ఇన్వెస్టర్ల సంపద రూ.2.22 లక్షల కోట్లు ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్‌ఈలో లిస్టైన మొత్తం కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.2,22,580 కోట్లు తగ్గి రూ.151,35,496 కోట్లకు పడిపోయింది.**

### సంపన్నులపై అధిక పన్ను



రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్లు, రూ.5 కోట్లకు మించిన పన్ను ఆదాయం గల సంపన్నులపై సర్‌చార్జీని పెంచాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. దీంతో ఈ రెండు కేటగిరీల సంపన్నుల పన్ను 3–7 శాతం రేంజ్‌లో పెరగనున్నది. సంపన్నులపై అధిక పన్ను విధించడం తప్పు కాకపోయినా, మొత్తం వారు చెల్లించాల్సిన పన్ను 42 శాతానికి పెరగడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని విశ్లేషకులు పేర్కొన్నారు.

### భారీ డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని రూ.90,000 కోట్ల నుంచి రూ. లక్ష కోట్లకు పెంచే ప్రతిపాదన కారణంగా మార్కెట్లో లిక్విడిటీ ఇబ్బందులు తలెత్తుతాయన్న భయందోళనలు నెలకొన్నాయి.

### పెట్రోల్, లోహాలపై ఎక్సైజ్ సుంకం



మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన భారీ నిధుల కోసం రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ పేరుతో ఒక్కో లీటర్ పెట్రోల్, డీజిల్‌లపై రూ. 1 అదనపు సుంకం విధించారు. పుత్తడి వంటి విలువైన లోహాలపై ప్రస్తుతమున్న కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 12.5 శాతానికి పెంచడం ప్రతికూల ప్రభావం చూపించాయి.

## కార్పొరేట్ పలుకు...

### ఫార్మాను నిరాశ పరిచింది..



ఆరోగ్య సేవలు, ఔషధ రంగం వృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం నిరాశ పరిచింది. పరిశోధన, అభివృద్ధికి ఊతమిచ్చేలా పన్ను రాయితీలు ఉంటాయని భావించిన పరిశ్రమకు మొండి చేయి ఇచ్చారు. పరిశ్రమ ఆశించినట్టు జరిగితే ఔషధ రంగంలో పరిశోధన, అభివృద్ధితోపాటు ఆవిష్కరణలు మరింత వృద్ధి చెంది ఉండేవి.

– సతీష్ రెడ్డి, చైర్మన్, డాక్టర్ రెడ్డీస్.

### పన్ను సరళీకరించారు..



స్టార్టప్స్‌కు సరళీకరించిన పన్ను విధానం ప్రోత్సాహకరంగా ఉంది. 25 శాతం కార్పొరేట్ ట్యాక్స్ పరిధిని రూ.400 కోట్ల వరకు టర్నోవర్ కలిగిన కంపెనీలకు పొడిగించడం ఆహ్వానించతగ్గది. నూతన విద్యా విధానం, హైయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఫలితంగా యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యం, అవగాహన లభించేందుకు మార్గం ఏర్పడుతుంది.

– బీవీఆర్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్, సైయంట్.


### పన్ను పెంపుపై ఆందోళన లేదు



దిగుమతి చేసుకున్న స్ప్లిట్ ఏసీలపై సుంకం 10% నుంచి 20%కి చేరింది. పన్ను పెరుగుదల గురించి దేశీయ ఏసీల తయారీ పరిశ్రమ ఆందోళన చెందడం లేదు. భారత ఎకానమీ తిరిగి పుంజుకోవాలన్నదే మా ఆశ. ఇది జరిగితే దేశంలో ఉద్యోగావకాశాలు అధికం అవుతాయి. తద్వారా ఏసీల విక్రయాలు మరింత వృద్ధి చెందుతాయి.

– బి.త్యాగరాజన్, ఎండీ, బ్లూ స్టార్

### మోదీ 2.0 విజన్‌కు నిదర్శనం..



దీర్ఘకాలిక లక్ష్యమైన 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాకారం చేసే విధంగా బడ్జెట్ ఉంది. దేశాన్ని రానున్న ఐదేళ్లలో నూతన శిఖరాలకు తీసుకెళ్లాలన్న మోదీ 2.0 విజన్‌కు నిదర్శనం.

– ప్రతాప్ సి. రెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూపు చైర్మన్

### వృద్ధిని పెంచే విధంగా లేదు



వృద్ధిని పెంచేలా బడ్జెట్ ఉందని భావించడం లేదు. అందుకే స్టాక్ మార్కెట్ పడిపోయింది.

– ఆది గోద్రేజ్, గోద్రేజ్ గ్రూపు చైర్మన్

## ఎన్‌బీఎఫ్‌సీలకు బాసట..

- అసెట్స్ కొనుగోలు చేసే పీఎస్‌బీలకు పాక్షిక రుణ హామీ
- ఆర్‌బీఐకి మరిన్ని నియంత్రణాధికారాల ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ:** నిధుల సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలకు (ఎన్‌బీఎఫ్‌సీ) కొంత ఊరటనిచ్చే దిశగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్లో ప్రతిపాదనలు చేశారు. ఆర్థికంగా పటిష్టంగా ఉన్న ఎన్‌బీఎఫ్‌సీల నుంచి అత్యుత్తమ రేటింగ్ ఉన్న అసెట్స్‌ను ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీ) కొనుగోలు చేస్తే కేంద్రం వన్ –టైమ్ పాక్షిక రుణ హామీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 1 లక్ష కోట్ల మేర విలువ చేసే ఎన్‌బీఎఫ్‌సీల అసెట్స్ కొనుగోలు చేసే ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్రం వన్ –టైమ్ ప్రాతిపదికన పాక్షికంగా హామీనిస్తుంది. ఒకవేళ నష్టం వాటిల్లితే 10 శాతం దాకా హామీ ఉంటుంది' అని మంత్రి తెలిపారు. వినియోగ డిమాండ్‌ను నిలకడగా కొనసాగించడంలోనూ, చిన్న..మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన మూలధనం సమకూర్చడంలోను ఎన్ బీఎఫ్‌సీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆమె చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ గ్రూప్ కంపెనీలు డిఫాల్టు అయినప్పట్నుంచీ ఎన్‌బీఎఫ్‌సీలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే.

ఇక ప్రస్తుతం ఎన్‌బీఎఫ్‌సీలు రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో ఉంటున్నాయి. అయినప్పటికీ వాటి నియంత్రణ విషయంలో ఆర్‌బీఐకి పరిమిత స్థాయిలోనే అధికారాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్‌బీఎఫ్‌సీలను ఆర్‌బీఐ మరింత పటిష్టంగా నియంత్రించే విధంగా ఫైనాన్స్ బిల్లులో మరిన్ని చర్యలుంటాయని సీతారామన్ తెలిపారు.

### డీఆర్‌ఆర్ తొలగింపు..

పబ్లిక్ ఇష్యూల ద్వారా ఎన్‌బీఎఫ్‌సీలు నిధుల సమీకరణకు సంబంధించి డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వ్ (డీఆర్‌ఆర్) నిబంధనను ఎత్తివేస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం డెట్ పబ్లిక్ ప్లేస్‌మెంట్ ద్వారా నిధులు సమీకరించే ఎన్‌బీఎఫ్‌సీలు డీఆర్‌ఆర్ కింద కొంత మొత్తాన్ని పక్కన పెట్టడంతో పాటు ఆర్‌బీఐ నిబంధనలకు అనుగుణంగా స్పెషల్ రిజర్వ్ కింద మరికాస్త పక్కన పెట్టాల్సి ఉంటోంది. మరోవైపు, గృహ రుణాల రంగంపై నియంత్రణాధికారాలను ఎన్‌హెచ్‌బీ నుంచి ఆర్‌బీఐకి బదలాయించాలని ప్రతిపాదిస్తున్నట్లు ఆమె వివరించారు. పెన్షను రంగ నియంత్రణ సంస్థ పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ట్రస్టును విడదీయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వరంగ బ్యాంకులలకు రూ.70,000 కోట్లు



**న్యూఢిల్లీ:** సమస్యల్లో ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు (పీఎస్‌బీలు) రుణ వితరణ పరంగా సమస్యల్లేకుండా చూసేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సాయం అందించనున్నట్టు బడ్జెట్ ప్రతిపాదనలు చూస్తే అర్థం అవుతోంది. పీఎస్‌బీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ఆర్థిక రంగ ప్రేరణకుగాను వాటికి మరో రూ.70,000 కోట్ల నిధుల సాయాన్ని ప్రకటిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. బ్యాంకులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, ఆన్‌లైన్‌లో వ్యక్తిగత రుణాలను, ఇంటి వద్దకే బ్యాంకింగ్ సేవలను అందించాలని మంత్రి సూచించారు. ఒక ప్రభుత్వరంగ బ్యాంకు కస్టమర్, ఇతర అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల సేవలను అందుకునే విధంగా ఉండాలన్నారు.

### ఖాతాదారుల అనుమతితోనే....

''ఖాతాదారులకు వారి ఖాతాల్లో ఇతరులు చేసే డిపాజిట్ల విషయంలో ప్రస్తుతం పూర్తి నియంత్రణ లేదు. ఖాతాదారుల అనుమతితోనే ఇతరులు డిపాజిట్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పీఎస్‌బీల్లో గవర్నెన్స్ బలోపేతం చేసేందుకు సంస్కరణలు కూడా తీసుకొస్తాం'' అని మంత్రి చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకుల మధ్య విలీనాల ద్వారా ఇప్పటికి 8 బ్యాంకులను తగ్గించినట్టు ప్రకటించారు.

### బ్యాంకులకు అదనంగా 1.34 లక్షల కోట్లు

వ్యవస్థలో నగదు లభ్యత (లిక్విడిటీ) సమస్య నేపథ్యంలో బ్యాంకులకు అదనంగా రూ.1.34 లక్షల కోట్ల నిధులు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆర్‌బీఐ ముందుకు వచ్చింది. ఇది ఎన్‌బీఎఫ్‌సీలకు రుణ కల్పనకు దోహదం చేస్తుంది.

## స్టార్టప్స్‌కు మరింత దన్ను!!



**న్యూఢిల్లీ:** స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించే దిశగా కేంద్రం బడ్జెట్‌లో పలు చర్యలు ప్రతిపాదించింది. పెండింగ్‌లో ఉన్న ఆదాయ పన్ను అసెస్‌మెంట్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అలాగే, ఏంజెల్ ట్యాక్స్ విషయంలోనూ కొంత ఊరటనిచ్చే చర్యలు ప్రకటించింది. 'స్టార్టప్ సంస్థలు ప్రస్తుతం వేళ్లూనుకునే దశలో ఉన్నాయి. వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకే ఏంజెల్ ట్యాక్స్ వివాద పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. తమ రిటర్నులు, డిక్లరేషన్‌లో నిర్దేశిత వివరాలను సమర్పించే ఇన్వెస్టర్లు, స్టార్టప్ సంస్థలు ఇకపై షేర్ల ప్రీమియంల వేల్యుయేషన్స్‌పై ఎటువంటి స్క్రూటినీ ఎదుర్కొనాల్సిన అవసరం ఉండదు' అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఇన్వెస్టర్లు, వారికి నిధులు వచ్చిన మార్గాలను ధృవీకరించుకునేందుకు ఈ–వెరిఫికేషన్ వంటి విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. స్టార్టప్స్ ప్రారంభ, వృద్ధి దశలో ఏంజెల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెడుతుంటారు. సాధారణంగా ఏటా 300–400 స్టార్టప్స్ ఒక్కోటీ ఈ రూపంలో దాదాపు రూ. 15 లక్షల నుంచి రూ. 4 కోట్ల దాకా నిధులు సమీకరించుకుంటున్నాయి. అయితే, రూ. 25 కోట్ల దాకా ఏంజెల్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు పన్ను పరమైన మినహాయింపులు ప్రకటించినా.. ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు వస్తున్నాయంటూ స్టార్టప్ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో తాజా వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది.

### రెండో కేటగిరీ ఏఐఎఫ్‌లకు కూడా మినహాయింపులు..

ప్రస్తుతం నిర్దిష్ట ఇన్వెస్టర్లతో పాటు మొదటి కేటగిరీలోకి వచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి ఫండ్స్ (ఏఐఎఫ్1)కు కేటాయించే షేర్ల ప్రీమియం గురించి స్టార్టప్స్ ప్రత్యేకంగా వివరణనివ్వక్కర్లేదు. ఈ వెసులుబాటును రెండో కేటగిరీ ఏఐఎఫ్‌లకు కూడా వర్తింపచేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్స్ చేసే పెట్టుబడులకు ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 56 కింద మినహాయింపు లభిస్తుంది. ఇక స్టార్టప్ సంస్థల పెండింగ్ అసెస్‌మెంట్లు, వాటి ఫిర్యాదుల పరిష్కారానికి కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)లో ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు కానున్నట్లు ఆమె వివరించారు. సూపర్‌వైజరీ అధికారి నుంచి అనుమతి లేకుండా అసెసింగ్ అధికారి ఎటువంటి విచారణ జరపడానికి వీల్లేదని తెలిపారు. స్టార్టప్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ కోసం నివాస గృహాన్ని విక్రయించిన పక్షంలో సదరు నిధులకు క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ నుంచి మినహాయింపునివ్వడాన్ని 2021 మార్చి 31 దాకా పొడిగిస్తున్నట్లు మంత్రి చెప్పారు. నష్టాలను క్యారీ ఫార్వార్డ్ చేసుకోవడం, సెటాఫ్ చేసుకోవడానికి సంబంధించిన నిబంధనలు సడలిస్తున్నట్లు తెలిపారు.

- పన్ను వివాదాల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం
- ఏంజెల్ ట్యాక్స్ విషయంలో ఊరట
- స్టార్టప్స్ కోసం ప్రత్యేక టీవీ చానల్

### వృద్ధి అవకాశాలకు వేదికగా చానల్..

స్టార్టప్ సంస్థల్లో వృద్ధి అవకాశాలు, వెంచర్ క్యాపిటలిస్టులు, ఇతరత్రా వివరాల కోసం ప్రత్యేకంగా టీవీ చానల్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీన్ని పూర్తిగా స్టార్టప్ సంస్థలే రూపొందించి, నిర్వహిస్తాయని వివరించారు.

## ఎఫ్‌డీఐ ఇక రయ్ రయ్!

**న్యూఢిల్లీ:** బీమా, మీడియా, ఏవియేషన్, సింగిల్ బ్రాండ్ రిటైల్ రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులు ఆకర్షించే దిశగా కేంద్రం బడ్జెట్‌లో చర్యలు ప్రతిపాదించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలను సడలించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 2018–19లో ఎఫ్‌డీఐలు 6 శాతం వృద్ధితో 64.37 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు ఆమె వివరించారు. 'భారత్‌ను ఎఫ్‌డీఐలకు ఆకర్షణీయ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. సంబంధిత వర్గాలతో చర్చించి ఏవియేషన్, మీడియా, ఏవీజీసీ (యానిమేషన్ , విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్), బీమా రంగాల్లో మరిన్ని ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు తీసుకోతగిన చర్యలు అధ్యయనం చేస్తాం' అని మంత్రి వివరించారు. బీమా మధ్యవర్తిత్వ సంస్థల్లో 100 శాతం ఎఫ్‌డీఐను అనుమతించనున్నట్లు, సింగిల్ బ్రాండ్ రిటైల్ రంగంలో ఎఫ్‌డీఐలకు సంబంధించి స్థానిక సోర్సింగ్ నిబంధనలను సడలించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం వార్తాపత్రికల్లో 26 శాతం దాకా ఎఫ్‌డీఐలకు అనుమతులు ఉన్నాయి. అటు బీమా రంగంలో (ఇన్సూరెన్స్ బ్రోకింగ్, ఇన్సూరెన్స్ కంపెనీలు, థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్స్, సర్వేయర్స్ మొదలైన విభాగాలు) 49% దాకా ఎఫ్‌డీఐలకు అనుమతులు ఉన్నాయి. అయితే, 100% ఎఫ్‌డీఐలకు అనుమతులు ఉన్న ఆర్థిక సేవల మధ్యవర్తిత్వ సంస్థలకు సమానంగా బీమా బ్రోకింగ్ సంస్థలను కూడా పరిగణించాలంటూ ఆయా సంస్థలు కోరుతున్నాయి. సింగిల్ బ్రాండ్ రిటైల్‌లో తప్పనిసరిగా నిర్దిష్ట స్థాయిలో స్థానిక కొనుగోళ్లు జరపాల్సిందేనన్న నిబంధనపై పలు విదేశీ సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా 30% కొనుగోళ్లు స్థానికంగా జరపడం అసాధ్యంగా ఉంటోందంటూ హై-ఎండ్ టెక్నాలజీ కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రిటైల్‌లో 51% ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ 2006లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత 2018 జనవరిలో దీన్ని 100 శాతానికి పెంచింది.

- మీడియా, ఏవియేషన్, బీమా, సింగిల్ బ్రాండ్ రిటైల్‌లో నిబంధనల సడలింపు
- విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు ప్రతిపాదనలు



## ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ కేసులకు క్షమాపణ పథకం

**రూ.3.75 లక్షల కోట్ల పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు**

**న్యూఢిల్లీ:** సేవల పన్ను, ఎక్సైజ్ సుంకాలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న రూ.3.75 లక్షల కోట్ల విలువకు సంబంధించి కేసుల పరిష్కారానికి ప్రభుత్వం 'సబ్‌కా విశ్వాస్ లెగసీ డిస్ప్యూట్ రిజల్యూషన్ స్కీమ్ 2019' అనే పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద పన్ను బకాయిల్లో 40 నుంచి 70 శాతం వరకు ఉపశమనం లభించనుంది. స్వచ్ఛందంగా వెల్లడించిన కేసులు కాకుండా ఇతర కేసులకు ఇది వర్తిస్తుంది. అలాగే, వడ్డీ, పెనాల్టీల నుంచి కూడా వెసులుబాటు ఈ పథకం కింద లభించనుంది. సేవల పన్ను, ఎక్సైజ్ డ్యూటీ, మరో 15 ఇతర పరోక్ష పన్నులన్నీ కూడా జీఎస్‌టీలో కలిసిపోయిన విషయం తెలిసిందే. జీఎస్‌టీకి ముందు నాటి వివాదాలు పెద్ద ఎత్తున అపరిష్కృతంగా ఉన్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇలా పెండింగ్‌లో ఉండిపోయిన కేసుల మొత్తం విలువ రూ.3.75 లక్షల కోట్లుగా ఉన్నట్టు చెప్పారు. ఈ భారాన్ని తప్పించి వ్యాపారాలు సజావుగా నడిచేలా చూడాల్సి ఉందన్నారు. అందుకే సత్వర పరిష్కారానికి పథకాన్ని ప్రతిపాదిస్తున్నట్టు చెప్పారు.





ఇది ప్రగతిశీల బడ్జెట్. కీలకమైన ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నీరు, ప్రజా సంక్షేమంతోపాటు భారీ టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా భారత్‌ను పరుగులు తీసేందుకు సిద్ధం చేసే విధంగా ఉంది. మౌలిక రంగంలో రానున్న ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల భారీ లక్ష్యాలు బడ్జెట్‌లో ఉన్నాయి. ఇది దేశ రూపాన్నే మార్చేస్తుంది. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారేందుకు సాయపడుతుంది.

-అనిల్ అగర్వాల్, వేదాంత రీసోర్సెస్ చైర్మన్

# ద్రవ్యలోటు లక్ష్యం 3.3 శాతానికి తగ్గింపు

**2019-20 స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) విలువలో ద్రవ్యలోటు (ప్రభుత్వానికి వచ్చే ఆదాయం-చేసే వ్యయాల మధ్య నికర వ్యత్యాసం) 3.3 శాతం వద్ద కట్టడి చేయాలని బడ్జెట్ నిర్దేశించింది. ఫిబ్రవరి 1న సమర్పించిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ లోటును 3.4 శాతంగా అంచనా వేయడం జరిగింది.**

## మార్కెట్ నుంచి రూ.4.48 లక్షల కోట్ల రుణం...

ద్రవ్యలోటు కట్టడి లక్ష్యంగా అంతర్జాతీయ మార్కెట్ ద్వారా కేంద్ర రుణ సమీకరణలకూ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2019–20 ఆర్థిక సంవత్సరంలో రూ.4.48 లక్షల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 2018–18లో ఈ మొత్తం 4.22 లక్షల కోట్లు. స్థూలంగా రుణ సమీకరణ గణాంకాలను చూస్తే, ఈ మొత్తాన్ని బడ్జెట్ రూ.5.71 లక్షల కోట్ల నుంచి రూ.7.1 లక్షల కోట్లకు పెంచింది. తన మొత్తం రుణాల్లో కొంత భాగాన్ని విదేశీ మార్కెట్ల ద్వారా విదేశీ కరెన్సీలో సమకూర్చుకోవాలని బడ్జెట్ నిర్దేశించింది. దీనిద్వారా నిధుల సమీకరణ వ్యయం తగ్గే అవకాశం ఉంది.



## జీడీపీలో సగం వాటాకు 'ఎంఎస్ఎంఈ'..!

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్య

**న్యూఢిల్లీ:** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక (ఎంఎస్ఎంఈ) రంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ రంగం గణనీయంగా అభివృద్ధి చెందనుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. దేశ జీడీపీలో ప్రస్తుతం 29 శాతం వాటాను కలిగిన ఎంఎస్ఎంఈ.. వచ్చే 5 ఏళ్లలో 50 శాతం వాటా స్థాయికి చేరుకునేలా తమ ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుంటోందని వివరించారు. ఈ సమయంలో 5 కోట్ల ఉద్యోగాల కల్పన జరగనుందని అంచనావేస్తున్నట్లు చెప్పారు.

## చిన్న సంస్థలు అన్నింటికీ వడ్డీ రాయితీ

### ఎఫ్‌టీసీసీఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** జీఎస్టీలో నమోదిత చిన్న సంస్థలు (ఎంఎస్ఎంఈ) తీసుకునే రుణాల్లో 2 శాతం వడ్డీ రాయితీని బడ్జెట్లో ప్రకటించారు. ఈ రాయితీని అన్ని ఎంఎస్ఎంఈలతోపాటు ఇప్పటికే తీసుకున్న రుణాలపైనా వర్తింపజేయాల్సి ఉండాల్సిందని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ప్రెసిడెంట్ అరుణ్ లుహారుకా శుక్రవారమిక్కడ మీడియాకు వెల్లడించారు. తద్వారా ఫైనాన్స్ భారం తగ్గేదని అభిప్రాయపడ్డారు. సోషల్ ఎంటర్‌ప్రైజెస్, వాలంటరీ ఆర్గనైజేషన్ల లిస్టింగ్ కోసం సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ రూపకల్పన వినూత్న ఆలోచనగా అభివర్ణించారు. అయితే దీని ప్రభావం ఏ మేరకు ఉంటుందో వేచి చూడాల్సిందేనని అన్నారు.

## ఆర్‌బీఐ నుంచి కేంద్రానికి రూ.90,000 కోట్ల డివిడెండ్

**న్యూఢిల్లీ:** ఆర్‌బీఐ నుంచి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.90,000 కోట్ల డివిడెండ్ లభించవచ్చని అంచనా వేస్తున్నామని ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ చెల్లించిన డివిడెండ్, రూ.68,000 కోట్లుతో పోల్చితే ఇది 32 శాతం అధికమని వివరించారు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ చెల్లించిన అత్యధిక డివిడెండ్ ఇప్పటిదాకా ఇదేనని తెలిపారు. ఆర్‌బీఐ సాధారణంగా జూలై–జూన్ కాలాన్ని ఆర్థిక సంవత్సరంగా పాటిస్తుంది. వార్షిక ఖాతాలు ఖరారైన తర్వాత సాధారణంగా ఆగస్టులో ఆర్‌బీఐ డివిడెండ్‌ను ప్రభుత్వానికి చెల్లిస్తుంది.

# అందరికీ అందుబాటు ఇల్లు

**అందరికీ ఇళ్లు దిశగా నరేంద్ర మోదీ 2.0 ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. అందుబాటు గృహాలను (అఫర్డబుల్ హౌజింగ్) దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపొందించారు. అఫర్డబుల్ హౌజింగ్‌లకు అదనపు వడ్డీ రాయితీలు, ప్రభుత్వ స్థలాల కేటాయింపులు, నిర్మాణ గడువు కుదింపు వంటి వన్నీ ఈ విభాగాన్ని బలోపేతం చేయనున్నాయి.**

**ఆర్థికాభివృద్ధిలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి అత్యంత కీలకం. మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ఎజెండా. దీన్నే ఫోకస్ చేస్తూ నిర్మలా సీతారామన్ తొలి బడ్జెట్‌ను రూపొందించారు. దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా నిర్మాణ రంగానికి ప్రయోజనాలు కలుగుతాయి. అందుబాటు గృహాలకు (అఫర్డబుల్ హౌజింగ్) వడ్డీ మినహాయింపును రూ.3.5 లక్షలకు పెంచారు. ఇది తొలిసారి గృహ కొనుగోలుదారులను ఆకర్షిస్తుంది. రూ.45 లక్షల లోపు గృహాలను కొనుగోలు చేసే వారికి ఈ వడ్డీ రాయితీ అందుతుంది.**

– హైదరాబాద్, బిజినెస్ బ్యూరో



### 1.95 కోట్ల పీఎంఏవై గృహాలు..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గ్రామీణంలో 2020–22 ఆర్థిక సంవత్సరంలో లబ్ధిదారులకు 1.95 కోట్ల గృహాలను అందించాలని నిర్ణయించారు. అలాగే గతంలో 2015–16లో పీఎంఏవై కింద ఒక గృహ నిర్మాణానికి 314 రోజుల సమయాన్ని ప్రతిపాదించింది. కానీ, 2017 నుంచి దీన్ని 114 రోజులకు తగ్గించేసింది. అంటే నిర్మాణంలో వేగం పెంచింది. అందుబాటు గృహాల నిర్మాణాల వైపు డెవలపర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించనున్నారు. జాయింట్ డెవలప్‌మెంట్ కింద వీటిని నిర్మిస్తారు. ఇప్పటికే నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అన్ని ప్రభుత్వ విభాగాలను ఆదేశించారు. దేశవ్యాప్తంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఉన్న స్థలాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో అందుబాటు గృహాల నిర్మాణానికి స్థానిక డెవలపర్లు ముందుకొచ్చే అవకాశముందని క్రెడాయ్ మాజీ జాతీయ అధ్యక్షుడు సి. శేఖర్ రెడ్డి తెలిపారు.

### లాజిస్టిక్, వేర్‌హౌజ్‌లకు ఊతం..

పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేకమైన సరుకు రవాణా కారిడార్లు, రైల్వే, ఎయిర్ లైన్స్ కారిడార్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ఫోకస్ చేసింది. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో రూ.100 కోట్లను కేటాయించింది. దీంతో రియల్టీ రంగంలో లాజిస్టిక్, వేర్ హౌజ్ విభాగాలకు డిమాండ్ పెరుగుతుందని అనరాక్ ప్రాపర్టీ కన్సల్టెన్సీ చైర్మన్ అనూజ్ పురీ తెలిపారు. పునర్వినియోగ ప్లాస్టిక్ గ్రీన్ టెక్నాలజీ వినియోగంతో రోడ్ల నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 30 వేల కి.మీ. నిర్మించనున్నారు. దీంతో రోడ్ల నిర్మాణ వ్యయం తగ్గుతుంది. పర్యావరణహితమైన రోడ్లను ప్రతిపాదించింది.

### రెంటల్ పాలసీతో జోష్..

తాజా బడ్జెట్‌లో పాత రెంటల్ పాలసీలో సంస్కరణలు చేయాలని నిర్ణయించారు. త్వరలోనే నేషనల్ అర్బన్ రెంటల్ హౌజింగ్ పాలసీని తీసుకురానున్నారు. దీంతో గృహాల సరఫరా తక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో అద్దె గృహాలను సరఫరా పెరుగుతుంది. అద్దె గృహాలను పెంచేందుకు స్పష్టమైన ప్రోత్సాహకాలు ఉంటాయి. ఈ పాలసీని అన్ని రాష్ట్రాల్లో అమలుకు చర్యలు తీసుకుంటారు. హౌజింగ్ ఫర్ ఆల్‌ను వేగవంతం చేసేందుకు అద్దె గృహాలను వినియోగించుకునే అవకాశం ఉంది.

### స్టూడెంట్ హౌజింగ్‌కు డిమాండ్..

నివాస విభాగంలో స్టూడెంట్ హౌజింగ్‌కు డిమాండ్‌ను సృష్టిస్తుంది. ఉన్నత విద్యారంగంలో విదేశీ విద్యార్థులను ఆకర్షించేందుకు స్టడీ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.400 కోట్లను కేటాయించింది. దీంతో స్టూడెంట్ హౌజింగ్‌కు డిమాండ్ పెరుగుతుంది. పెట్టుబడులకు అవకాశాలు కల్పించింది. హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీల నియంత్రణ అధికారాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచి నేషనల్ హౌజింగ్ బోర్డ్ (ఎన్‌హెచ్‌బీ)కి బదిలీ చేశారు. దీంతో పారదర్శకత నెలకొంటుంది. అతిక్రమణలను తగ్గించడంతో పాటూ నియంత్రణ సులువవుతుంది.

### రిటైల్, హాస్పిటాలిటీలో వృద్ధి..

చిన్న రిటైలర్ల రిజిస్ట్రేషన్ విధానాన్ని సులభతరం చేశారు. సింగిల్ బ్రాండ్ రిటైల్ కోసం స్థానిక సోర్సింగ్ నిబంధనలను సరళీకృతం చేశారు. దీంతో భవిష్యత్తులో రిటైల్ రంగానికి ప్రయోజనం చేకూరుతుంది. అసంఘటిత రిటైల్ రంగంలో ఉత్సాహం నెలకొంటుంది. ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించేందుకు 17 ఐకానిక్ పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయనుంది. దీంతో దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఇది ఆతిథ్య రంగానికి బూస్ట్‌నిస్తుంది.

### ముడి ఉత్పత్తుల ధరల పెరుగుదల..

ఈసారి బడ్జెట్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి మౌలిక రంగ హోదా ప్రతిపాదన ఊసేలేదు. పన్నులు, భూముల విధానాల్లో ఎలాంటి సంస్కరణలు చేయలేదు. పైగా పీవీసీ, వినైల్ ఫ్లోరింగ్ షీట్స్, టైల్స్ వంటి నిర్మాణ ముడి సరకుల దిగుమతి సుంకాన్ని పెంచారు. ముడి ఉత్పత్తుల మీద 1 శాతం ఇన్‌ఫ్రా సర్‌చార్జీని పెంచారు. దీంతో డెవలపర్లకు నిర్మాణ వ్యయం పెరుగుతుంది. అంతిమంగా కొనుగోలుదారులకు ధరలు పెరిగే ప్రమాదముంది.

### వడ్డీ మినహాయింపుపై పరిమితి తగదు

వడ్డీ మినహాయింపులు కేవలం రూ.45 లక్షల ధర గృహాలకు మాత్రమే పరిమితం చేయడం కొంత అసంతృప్తి. ఎందుకంటే ప్రస్తుతం మెట్రో నగరాల్లో ఈ ధర గృహాలకు ఆశించిన స్థాయిలో సప్లై లేదు. అందుకే అన్ని రకాల గృహాలకు వడ్డీ మినహాయింపును ఇవ్వాలి.

– జక్షయ్ షా, చైర్మన్, క్రెడాయ్

### అందరికీ ఇళ్లు లక్ష్యం చేరుకుంటాం

కేంద్ర ప్రభుత్వం హౌజింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని వేగవంతం చేసింది. అందుబాటు గృహాలకు ప్రభుత్వ స్థలాల కేటాయింపు, వడ్డీ రాయితీలు వంటివి ఈ విభాగానికి బూస్ట్‌నిస్తాయి.

– నిరంజన్ హిరనందానీ, ప్రెసిడెంట్, నరెడ్కో

### నగరాల్లో అద్దె గృహాలకు డిమాండ్

రూ.1.5 లక్షల అదనపు వడ్డీ రాయితీ, రెంటల్ పాలసీ, పీఎంఏవై కేటాయింపులు గృహ విభాగంలో డిమాండ్ తీసుకొస్తాయి. గృహాల సరఫరా పెరగడంతో పాటూ బ్యాంక్‌లకు లిక్విడిటీతో కొనుగోళ్లు కూడా పెరుగుతాయి. రెంటల్ హౌజింగ్ పాలసీతో ప్రధాన నగరాల్లో అద్దె గృహాల సరఫరా పెరిగే అవకాశముంది.

– అన్షుమన్ మేగజైన్, చైర్మన్,

### 45 లక్షల లోపు గృహాలకు డిమాండ్

రూ.1.5 లక్షల వడ్డీ మినహాయిపు కారణంగా తొలిసారి గృహ కొనుగోలుదారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. రూ.45 లక్షల లోపు ధర ఉన్న గృహాలకు డిమాండ్ పెరుగుతుంది.

– నాయర్, సీఈఓ, జేఎల్ఎల్ ఇండియా

## వృద్ధి, ఉద్యోగ కల్పనకు చర్యలేవి?

**బడ్జెట్‌పై ప్రముఖ పారిశ్రామికవేత్తల ప్రశ్నలు**



నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన తొలి బడ్జెట్‌పై దేశీయ పారిశ్రామిక రంగ ప్రముఖులు కొందరు ప్రశంసలు కురిపిస్తే, మరికొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని అభిప్రాయాలు చూస్తే..

●●●

"సంప్రదాయంగా బ్రీఫ్‌కేసుతో రాకుండా మంత్రి ఎర్రరంగు వస్త్రంతో కూడిన బ్యాగుతో వచ్చారు. భారత దేశ చరిత్రలో ఇది నూతన శకం. ఏవో పాడి అంకెలు కాకుండా, లక్షిత వృద్ధి కోసం తీసుకొచ్చిన బ్లూప్రింట్ ఇది" అని ఆర్‌పీజీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ హర్ష్ గోయంకా అన్నారు.

●●●

ప్రజాకర్షణగా కాకుండా ప్రజామోదనీయంగా బడ్జెట్ ఉందని సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్‌బెనర్జీ అన్నారు. సమాజంలో మహిళలు, యువత, రైతులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, పరిశ్రమ అన్ని వర్గాలకు సంబంధించి చర్యలను ప్రకటించారని పేర్కొన్నారు. ఉన్న ద్రవ్య పరిమితుల్లోనే గ్రామీణ, పట్టణాలకు ప్రయోజనాలు కల్పించే విధంగా ఉందన్నారు.

●●●

"బడ్జెట్‌లో ఎన్నో సానుకూలతలు ఉన్నాయి. సమాజంలో చాలా వర్గాలకు ప్రయోజనాలు కల్పించారు. వచ్చే కొన్నేళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను చూస్తున్నాం" అని ఫిక్కీ ప్రెసిడెంట్ సందీప్ సోమాని చెప్పారు.

●●●

"మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి కొనసాగడం తక్షణావసరమైనదే. వచ్చే ఐదేళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యాన్ని ప్రశంసించాల్సిందే. 8 శాతం స్థిరమైన జీడీపీ వృద్ధి రేటుకు తోడు, ద్రవ్య లోటు పరంగా కఠిన క్రమశిక్షణ అవసరం"అని విప్రో సీఎఫ్‌వో రాఘవ్ స్వామినాథన్ పేర్కొన్నారు.

●●●

"అందరికీ 2022 నాటికి నివాసం కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యం సిమెంట్, స్టీల్ వంటి రంగాల్లోనూ వృద్ధికి వీలు కల్పిస్తుంది. అలాగే, కీలక రంగాల్లో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుంది" అని పిరమల్ గ్రూపు అధినేత అజయ్ పిరమల్ అన్నారు.

●●●

భారీ పెట్టుబడులను రాబట్టే విధంగా సీతారామన్ బడ్జెట్ ఉందన్నారు అసోచామ్ ప్రెసిడెంట్ బీకే గోయంకా. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, డిమాండ్‌ను పెంచడంపై దృష్టి సారించే విధంగా ఉందన్నారు. "వీటికితోడు పన్నుల సులభతర చర్యలు వృద్ధికి ఊతమిచ్చే విధంగా, ద్రవ్య క్రమశిక్షణ కొనసాగించే విధంగా ఉన్నాయి. మార్పును తీసుకొచ్చే బడ్జెట్. భారత ఆర్థిక వ్యవస్థను 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లే లక్ష్యంతో ఉంది" అని వ్యాఖ్యానించారు.

●●●

"చాలా ప్రజాకర్షక చర్యలు ఉన్నాయి. ఉద్యోగాల కల్పన అనే అతిపెద్ద సవాల్‌ను దేశం ఎదుర్కొంటోంది. కానీ, బడ్జెట్లో దీనికి పరిష్కారం చూపలేదు. మన పిల్లలకు ఉద్యోగాలు సృష్టించలేకపోతే అది సామాజిక సమస్యలకు దారితీస్తుంది" అని మహీంద్రా హాలిడేస్ చైర్మన్ అరుణ్‌నందా అన్నారు.

●●●

"ఆలోచనల పరంగా, 360 డిగ్రీల కోణంలో ఈ బడ్జెట్ చాలా పెద్దగా ఉంది. మౌలిక సదుపాయాలు, కార్మిక సంస్కరణలు, లిక్విడిటీ, ఎన్ బీఎఫ్‌సీ, స్టార్టప్‌లు, డిజిట్, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రిక్ వాహనాల ఇలా అన్నింటిపై ఈ బడ్జెట్ దృష్టి సారించింది. వీటన్నింటినీ ఎలా నెరవేరుస్తారన్న వివరాలు దేవుడికే తెలియాలి" అన్నారు బజాజ్ ఫిన్‌సర్వ్ ఎండీ సంజీవ్ బజాజ్.

●●●

"ఆటోమోటివ్ విడిభాగాలపై కస్టమ్స్ సుంకం పెంచడం అన్నది, ఇప్పటికే ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న ఈ రంగంలో డిమాండ్ పెంచేందుకు ఏ మాత్రం సాయపడదు" అని మెర్సెడెస్ బెంజ్ ఇండియా ఎండీ మార్టిన్ షూవెంక్ అన్నారు. కస్టమ్స్ సుంకాలు పెంచడం, ఇంధన ధరలు కూడా పెరగడం వల్ల ముడి సరకుల వ్యయాలు పెరిగి, కార్ల ధరల పెరుగుదలకు దారితీస్తాయన్నారు.

●●●

భారత్‌లో ఎలక్ట్రిక్ వాహన యోగం దిశగా భారీగా కసరత్తు చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి చేర్చడం కీలక పరిణామం అన్నారు... ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఈడీ నెరుసు నాగసత్యం.

## బుల్లియన్ (రూ.లలో)

| | | |
|---|---|---|
| **ముంబై** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 35,120 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,450 | 0 |
| వెండి (కిలో) | 40,300 | ▼ 200 |
| **చెన్నై** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 34,850 | ▲ 670 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,190 | ▲ 640 |
| వెండి (కిలో) | 40,300 | ▼ 200 |
| **హైదరాబాద్** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 34,850 | ▲ 670 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,190 | ▲ 640 |
| వెండి (కిలో) | 40,300 | ▼ 200 |
| **ప్రొద్దుటూరు** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 34,600 | ▲ 700 |
| బంగారం (22 క్యారెట్లు) | 31,340 | 0 |
| వెండి (కిలో) | 38,500 | ▼ 200 |
| **విశాఖపట్నం** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 35,750 | ▲ 680 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,250 | ▲ 370 |
| వెండి (కిలో) | 39,500 | ▲ 500 |
| **ఏపీ బులియన్ అసోసియేషన్** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 35,880 | ▲ 690 |
| బంగారం (22 క్యారెట్లు) | 33,190 | ▲ 640 |
| వెండి (కిలో) | 41,300 | ▲ 800 |

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.


## ముడిచమురు... (బ్యారెల్)

| | | |
|---|---|---|
| నైమెక్స్ లైట్ స్వీట్ | 57.31 (రాత్రి 11.30కు) | $57.34 (గురువారం ముగింపు) |
| బ్రెంట్ | 64.35 (రాత్రి 11.30కు) | $63.30 (గురువారం ముగింపు) |

## కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 6-7-2019

| | |
|---|---|
| విశాఖ | 444-00 |
| చిత్తూరు | 468-00 |
| వరంగల్ | 432-00 |
| చెన్నై | 475-00 |
| ముంబై | 484-00 |
| విజయవాడ | 424-00 |
| నమక్కల్ | 465-00 |
| గోదావరి | 424-00 |
| **5-7-2019 ఫామ్ ధర...** | |
| హైదరాబాద్ | 427-00 |
| రిటైల్ (ఒక గుడ్డుకు) | 4.90 |
| బెంగళూరు | 455-00 |
| కోల్‌కత్త | 451-00 |
| ఢిల్లీ | 410-00 |

## బడ్జెట్ షేర్లు



ఆర్థిక మంత్రి బడ్జెట్‌లోని వివిధ ప్రతిపాదనలకు ప్రభావితమయ్యే షేర్ల వివరాలు....

### సానుకూలం

ప్రతిపాదన : సిగరెట్లపై సుంకం పెంపు
ప్రభావిత షేర్లు: ఐటీసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, గోల్డెన్ టుబాకో
*(అంచనాల కంటే తక్కువగానే సుంకం పెరిగినందున)*

---

ప్రతిపాదన : బ్యాంకులకు రూ.70,000 కోట్ల మేర మూలధన నిధులు
ప్రభావిత షేర్లు: ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కార్పొరేషన్ బ్యాంక్

---

ప్రతిపాదన : గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలు
ప్రభావిత షేర్లు: గోద్రేజ్ ఆగ్రోవెట్, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా

---

ప్రతిపాదన : విమానయాన రంగంలో ఎఫ్‌డీఐల అనుమతిపై పరిశీలన, విమానాల ఫైనాన్సింగ్, లీజింగ్‌కు ప్రణాళిక
ప్రభావిత షేర్లు : స్పైస్ జెట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్

---

ప్రతిపాదన : 2024 కల్లా గృహాలన్నింటికి నీటి సరఫరా
ప్రభావిత షేర్లు: శక్తి పంప్స్, జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్, కేఎస్‌బీ లిమిటెడ్, వాటెక్ వాబాగ్, జేకే ఆగ్రి జెనెటిక్స్, పీఐ ఇండస్ట్రీస్

---

ప్రతిపాదన : 2020 కల్లా 19.5 మిలియన్ల గ్రామీణ గృహాల నిర్మాణం
ప్రభావిత షేర్లు: ఎల్ అండ్ టీ, దిలిప్ బిల్డ్‌కాన్, ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా, జీఎమ్ ఆర్ ఇన్‌ఫ్రా, ఒబెరాయ్ రియల్టీ, డీఎల్ఎఫ్

### ప్రతికూలం

ప్రతిపాదన : విలువైన లోహాలపై కస్టమ్స్ సుంకం 10% పెంపు
ప్రభావిత షేర్లు: టైటాన్, గోల్డీయమ్ ఇంటర్నేషనల్, లిప్స జెమ్స్, పీసీ జ్యుయలర్, రినైసాన్స్ జ్యుయలరీ, తంగమలై జ్యుయలరీ

---

ప్రతిపాదన : పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.1 ఎక్సైజ్ సుంకం
ప్రభావిత షేర్లు: హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ వంటి ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ షేర్లు

---

ప్రతిపాదన : లిస్టెడ్ కంపెనీల్లో పబ్లిక్ హోల్డింగ్ 35 శాతానికి పెంపు
ప్రభావిత షేర్లు: టీసీఎస్, హెచ్‌యూఎల్, విప్రో, ఎయిర్‌టెల్, కోల్ ఇండియా, డీఎల్ఎఫ్, వొడాఫోన్ ఐడియా,

---

ప్రతిపాదన : 20 శాతం షేర్ల బైబ్యాక్ ట్యాక్స్
ప్రభావిత షేర్లు : టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్

---

ప్రతిపాదన : వాహన రంగానికి ఊరటనిచ్చే చర్యలు లేకపోవడం
ప్రభావిత షేర్లు: ఎస్కార్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హీరో మోటో కార్ప్, అశోక్ లేలాండ్, టాటా మోటార్స్, మారుతీ సుజుకీ వంటి వాహన షేర్లు

---

ప్రతిపాదన : ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు
ప్రభావిత షేర్లు : మదర్సన్ సుమి సిస్టమ్స్, భారత్ ఫోర్జ్, మిండా ఇండస్ట్రీస్, శ్రీరామ్ పిస్టన్స్ అండ్ రింగ్స్, గ్రీవ్స్ కాటన్ వంటి వాహన విడిభాగాల కంపెనీలు

# 1,174 కంపెనీలు వాటా విక్రయించాలి

**పబ్లిక్ హోల్డింగ్ 25 శాతం నుంచి 35 శాతానికి పెంచాలంటూ ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి**



**న్యూఢిల్లీ:** ఒక కంపెనీలో ప్రజలకుండే కనీస వాటాను 25 శాతం నుంచి 35 శాతానికి పెంచాలని ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రతిపాదించారు. కంపెనీలో ప్రజల వాటాను 35 శాతానికి పెంచడానికి ఇదే సరైన సమయమని తన తొలి బడ్జెట్‌లో ఆమె ప్రతిపాదించారు. క్యాపిటల్ మార్కెట్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అందుకే ఈ ప్రతిపాదన తెస్తున్నామని ఆమె వివరించారు. ఈ విషయమై ప్రభుత్వం ఇప్పటికే మార్కెట్ నియంత్రణ సంస్థ;సెబీకి ఇప్పటికే ఒక లేఖ రాసిందని పేర్కొన్నారు.

### రూ.3.87 లక్షల కోట్ల విలువైన విక్రయాలు...

ఈ ప్రతిపాదన కారణంగా దాదాపు 1,174 కంపెనీల ప్రమోటర్లు తమ వాటాను విక్రయించాల్సి ఉంటుంది. టీసీఎస్, విప్రో, డిమార్ట్, కోల్ ఇండియా, ఐడీబీఐ బ్యాంక్, హిందుస్తాన్ యూనిలివర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. స్టాక్ మార్కెట్లో లిస్టైన కంపెనీలు దాదాపు 4,700 వరకూ ఉంటాయని, వీటిల్లో 1,174 కంపెనీల్లో ప్రమోటర్ల వాటా 65 శాతానికి మించి ఉంటుందని సెంట్రమ్ బ్రోకింగ్ తెలిపింది. ఈ ప్రతిపాదన ప్రకారం ఈ 1,174 కంపెనీలన్నీ కలసి రూ.3.87 లక్షల కోట్ల విలువైన షేర్లను విక్రయించాల్సి ఉంటుందని ఈ బ్రోకరేజ్ సంస్థ అంచనా వేస్తోంది.

### నిఫ్టీలోకి కొత్త కంపెనీలు....

ఈ వాటా విక్రయానికి సెబీ తగినంత సమయం ఇవ్వాలని సెంట్రమ్ బ్రోకింగ్ ఎనలిస్ట్ జగన్నాథమ్ తునుగుంట్ల పేర్కొన్నారు. లేకుంటే ప్రమోటర్ల వాటా విక్రయాలు మార్కెట్లో వెల్లువెత్తుతాయని వివరించారు. ఈ తాజా ప్రతిపాదన కారణంగా రెండేళ్లలో పలు కంపెనీలు వాటా విక్రయ ఆఫర్లను ప్రకటిస్తాయని ఇండియానివేశ్ సెక్యూరిటీస్ ఎనలిస్ట్ వినయ్ పండిట్ చెప్పారు. ప్రస్తుతం ఫ్రీ-ఫ్లోట్ మెథడాలజీ ఆధారంగా నిఫ్టీలో షేర్లను చేరుస్తున్నారని, ఈ తాజా ప్రతిపాదన కారణంగా పలు షేర్లు నిఫ్టీ నుంచి వైదొలగాల్సి వస్తుందని, కొత్త కంపెనీలు నిఫ్టీలోకి వస్తాయని వివరించారు.

# ఎఫ్‌పీఐలకు సులభ కేవైసీ

**సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలకు నిధుల సమీకరణ అవకాశం...!**




క్యాపిటల్ మార్కెట్లను ప్రజలకు మరింత చేరువ చేసే చర్యలు నిర్మలాసీతారామన్ బడ్జెట్లో కనిపించాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు (ఎఫ్‌పీఐ) సంబంధించి కేవైసీ నిబంధనల సడలింపు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల లిస్టింగ్‌కు వీలుకల్పించే విధంగా సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు, లిస్టెడ్ కంపెనీల్లో ప్రజల కనీస వాటా 25 శాతం నుంచి 35 శాతానికి పెంపు ప్రతిపాదనలు బడ్జెట్లో చోటు చేసుకున్నాయి. క్యాపిటల్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల ప్రాతినిధ్యాన్ని పెంచే చర్యలు కనిపించాయి. కార్పొరేట్ బాండ్ మార్కెట్‌ను మరింత విస్తృతం చేసేందుకు ఆర్‌బీఐ, సెబీతో సంప్రదింపుల అనంతరం మరిన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. సామరస్య, సమస్యల్లేని పెట్టుబడుల వాతావరణాన్ని ఎఫ్‌పీఐలకు కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అందుకే వారికి సంబంధించి కేవైసీ (మీ క్లయింట్ ఎవరన్నది తెలుసుకునే వివరాలు) నిబంధనలను క్రమబద్ధీకరించడం, సులభతరం చేయడం ద్వారా... సమగ్ర, సీమాంతర పెట్టుబడుల విషయంలో రాజీ పడకుండా మరింత పెట్టుబడి అనుకూలంగా మార్చాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని చెప్పారు. స్టాక్ మార్కెట్లో అడ్డంకుల్లేని పెట్టుబడులకు గాను ఎన్ఆర్ఐ పోర్ట్‌ఫోలియో మార్గాన్ని కూడా ఎఫ్‌పీఐల మార్గంలో విలీనం చేయాలని మంత్రి ప్రతిపాదించారు. డెట్ సెక్యూరిటీల్లో ఎఫ్ఐఐలు, ఎఫ్‌పీఐల పెట్టుబడులను దేశీయ ఇన్వెస్టర్లకు బదలాయించడం, విక్రయించడం, అలాగే, ఎన్‌బీఎఫ్‌సీలు జారీ చేసే డెట్ సెక్యూరిటీల్లో ఎఫ్‌పీఐల ప్రవేశానికి మంత్రి ప్రతిపాదించారు.

## మినహాయింపులతో ప్రభుత్వ ఆదాయానికి గండి

**న్యూఢిల్లీ:** కార్పొరేట్లకు ప్రోత్సాహకాలు, పన్నులపరమైన మినహాయింపులు మొదలైనవి ఇవ్వడం వల్ల 2018–19లో కేంద్ర ప్రభుత్వ ఆదాయానికి రూ. 1,08,785 కోట్ల మేర గండి పడింది. 2017–18లో వదులుకోవాల్సి వచ్చిన రూ. 93,642.50 కోట్లతో పోలిస్తే ఇది 16 శాతం అధికం. ప్రత్యేక ఆర్థిక మండళ్ల (సెజ్)లోని యూనిట్లకు మినహాయింపుల రూపంలో రూ. 24,300 కోట్లు, విద్యుదుత్పత్తి.. పంపిణీ..సరఫరా సంస్థల లాభాల్లో మినహాయింపుల రూపంలో రూ. 15,285 కోట్ల మేర కేంద్ర ఆదాయానికి గండిపడింది.

## స్టాక్ మార్కెట్లు

**దేశీ సూచీలు**

| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 395 ▼ | 136 ▼ |
| 39,513 | 11,811 |

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

**విదేశీ సూచీలు** (తొలి రెండు రాత్రి 11.30 గం.లకు)

| | | |
|---|---|---|
| నాస్‌డాక్ | 8,157 | ▼ 13 |
| డోజోన్స్ | 26,925 | ▼ 41 |
| ఎఫ్‌టీఎస్ఈ 100 | 7,553 | ▼ 50 |
| డాక్స్ | 12,568 | ▼ 61 |
| షాంఘై | 3,011 | ▲ 5 |
| నికాయ్ | 21,746 | ▲ 44 |

అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

**ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు**

| కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు |
|---|---|---|
| ADANI PORT | 402.45 | 414.9 |
| ASIAN PAINT | 1358.7 | 1359.7 |
| AXIS BANK L | 806.1 | 808.85 |
| BAJAJ AUTO | 2842.55 | 2894.8 |
| BAJAJ FINSE | 8435.35 | 8537.55 |
| BAJAJ FINAN | 3719.15 | 3732.5 |
| BHARTI AIRT | 364.8 | 362.75 |
| BPCL | 370.05 | 380 |
| BRITANNIA I | 2824.85 | 2841.35 |
| CIPLA LTD | 550 | 551.55 |
| COAL INDIA | 241.9 | 251.1 |
| EICHER MOTO | 19645.1 | 19825.4 |
| GAIL (INDIA | 306.4 | 307.8 |
| GRASIM INDU | 927.05 | 941.6 |
| HCL TECHNOL | 1016.4 | 1040.75 |
| HDFC LTD | 2278.9 | 2280.25 |
| HDFC BANK L | 2472.4 | 2483.8 |
| HERO MOTOCO | 2512.3 | 2606.15 |
| HINDALCO | 198.9 | 206.9 |
| HUL | 1791.4 | 1793.6 |
| INDIABULLS | 727.35 | 703.85 |
| ICICI BANK | 436.35 | 436.2 |
| INDUSIND BA | 1532.55 | 1493.1 |
| BHARTI INFR | 261 | 263.1 |
| INFOSYS LIM | 718 | 733.8 |
| INDIAN OIL | 152.2 | 156.55 |
| ITC LTD | 279.45 | 277.65 |
| JSW STEEL L | 266.65 | 275.05 |
| KOTAK MAHIN | 1517.2 | 1497.8 |
| LARSEN & T | 1558.35 | 1571.7 |
| MAHINDRA &M | 642.05 | 672.15 |
| MARUTI SUZU | 6360 | 6544.45 |
| NTPC LTD | 136.5 | 143.45 |
| ONGC | 161.5 | 167.1 |
| POWER GRID | 205.85 | 210.2 |
| RIL | 1263.35 | 1284 |
| SBI | 370.65 | 367.4 |
| SUN PHARMA | 375.25 | 392.1 |
| TATA MOTORS | 160.2 | 165.2 |
| TATA STEEL | 478.35 | 495.3 |
| TCS | 2163.1 | 2242.65 |
| TECH MAHIND | 681.1 | 700.6 |
| TITAN COMPA | 1278.1 | 1290.35 |
| ULTRATECH C | 4522.05 | 4645.35 |
| UPL LIMITED | 665.8 | 698.35 |
| VEDANTA LIM | 163.65 | 171.05 |
| WIPRO LTD | 271.85 | 283.85 |
| YES BANK LI | 88.15 | 96.25 |
| ZEE ENTERTA | 345.9 | 356.45 |

**నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ**

| | | |
|---|---|---|
| ABB INDIA L | 1541.95 | 1652 |
| ACC LIMITED | 1546.85 | 1576.75 |
| AMBUJA CEME | 210.2 | 216.1 |
| ASHOK LEYLA | 87.05 | 89.95 |
| BAJAJ HOLDI | 3601.8 | 3711.6 |
| BANDHAN BAN | 547.55 | 559.3 |
| BANK OF BAR | 130.45 | 129.4 |
| BHEL | 70.15 | 73.1 |
| BIOCON LIMI | 240.1 | 248.95 |
| BOSCH LIMIT | 16498.3 | 16882.3 |
| CADILA HEAL | 228.7 | 236.75 |
| COLGATE PAL | 1178.2 | 1151.5 |
| CONTAINER C | 575.7 | 573 |
| DABUR INDIA | 407.3 | 402.95 |
| DLF LIMITED | 186.95 | 194.6 |
| AVENUE SUPE | 1356.15 | 1433 |
| GENERAL INS | 231.4 | 229.7 |
| GODREJ CONS | 671.85 | 674.7 |
| HAVELLS IND | 765.55 | 783.8 |
| HDFC AMC LI | 1974.15 | 2011.95 |
| HDFC LIFE I | 473.75 | 489.1 |
| HINDUSTAN P | 287.5 | 288.65 |
| HINDUSTAN Zinc | 234.65 | 239.85 |
| ICICI LOMBA | 1105.6 | 1123.8 |
| ICICI PRU L | 398.45 | 393.9 |
| VODAFONE ID | 12 | 12.35 |
| INTERGLOBE | 1562 | 1635.75 |
| L&T FINANCE | 124.05 | 120.05 |
| LUPIN LIMIT | 735.7 | 754.35 |
| MARICO LIMI | 378.8 | 374.2 |
| UNITED SPIR | 580.5 | 575 |
| MOTHERSON S | 122.9 | 126.85 |
| MRF LTD | 56003.15 | 56539.45 |
| NHPC LTD | 24.45 | 24.6 |
| THE NEW IND | 149.55 | 148 |
| NMDC LTD. | 110.6 | 116.5 |
| ORACLE FIN | 3293.55 | 3235.95 |
| PAGE INDUST | 20400.1 | 20876.9 |
| PIRAMAL ENT | 1991.85 | 1949 |
| PETRONET LN | 248.65 | 252.65 |
| P&G HYGIENE | 10887.7 | 10986.8 |
| PIDILITE IN | 1206.25 | 1226.85 |
| STEEL AUTHO | 48.35 | 51.9 |
| SBI LIFE IN | 753.55 | 757.4 |
| SHREE CEMEN | 21366 | 21605.25 |
| SIEMENS LTD | 1259.6 | 1357.65 |
| SHRIRAM TRA | 1077.5 | 1062.85 |
| UNITED BREW | 1380.8 | 1367.85 |

## రిటైర్మెంట్ ప్రకటించిన షోయబ్ మాలిక్

పాకిస్తాన్ క్రికెటర్, భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా భర్త షోయబ్ మాలిక్ అంతర్జాతీయ వన్డేల నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించాడు. ఈ ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్‌లే ఆడిన అతను 8, 0, 0 పరుగులు చేశాడు. 1999లో తొలి వన్డే ఆడిన మాలిక్ 20 ఏళ్ల కెరీర్‌లో 287 వన్డేల్లో పాక్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 34.55 సగటుతో 7,534 పరుగులు చేశాడు. 39.19 సగటుతో 158 వికెట్లు పడగొట్టాడు.

## ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు, నె.ర.రే-నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు

| జట్టు | ఆ | గె | ఓ | ర | నె.ర.రే. | పా |
|---|---|---|---|---|---|---|
| ఆస్ట్రేలియా | 8 | 7 | 1 | 0 | 1.000 | 14 |
| భారత్ | 8 | 6 | 1 | 1 | 0.811 | 13 |
| ఇంగ్లండ్ | 9 | 6 | 3 | 0 | 1.152 | 12 |
| న్యూజిలాండ్ | 9 | 5 | 3 | 1 | 0.175 | 11 |
| పాకిస్తాన్ | 9 | 5 | 3 | 1 | -0.430 | 11 |
| శ్రీలంక | 8 | 3 | 3 | 2 | -0.934 | 8 |
| బంగ్లాదేశ్ | 9 | 3 | 5 | 1 | -0.410 | 7 |
| దక్షిణాఫ్రికా | 8 | 2 | 5 | 1 | -0.080 | 5 |
| వెస్టిండీస్ | 9 | 2 | 6 | 1 | -0.225 | 5 |
| అఫ్గానిస్తాన్ | 9 | 0 | 9 | 0 | -1.322 | 0 |



కోహ్లి

# ‘టాప్’ నీదా... నాదా?

### అగ్రస్థానం కోసం పోటీ పడుతున్న భారత్, ఆస్ట్రేలియా

### శ్రీలంకతో టీమిండియా పోరు • దక్షిణాఫ్రికాతో ఆసీస్ ఢీ

ప్రపంచ కప్‌లో లీగ్ దశ ఆఖరి ఘట్టానికి చేరింది. పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచే జట్లేవో చివరి రోజే తేలనుంది. డిఫెండింగ్ చాంపియన్‌తో పాటు ఫేవరెట్ జట్టు బరిలోకి దిగుతుండగా... సెమీస్ చేరడంలో విఫలమైన మరో రెండు జట్లు ప్రత్యర్థులుగా అటువైపు నిలిచాయి. లీడ్స్‌లో జరిగే మ్యాచ్‌లో ‘ప్రియమైన శత్రువు’ శ్రీలంకను చిత్తు చేసి అగ్రస్థానం కోసం తమ వంతు ప్రయత్నం పూర్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతుండగా... మాంచెస్టర్‌లో బలహీన దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి నంబర్‌వన్‌గా నిలవాలని ఫించ్ సేన కోరుకుంటోంది. మూడు గంటల వ్యవధిలో టాప్ ఎవరిదో, సెమీస్‌లో ఎవరి ప్రత్యర్థి ఎవరో తేలిపోతుంది. ఈ నేపథ్యంలో వారాంతంలో రెండు ఆసక్తికర మ్యాచ్‌లకు రంగం సిద్ధమైంది.

**లీడ్స్:** శ్రీలంక జట్టుపై భారత్ గత రికార్డు, తాజా ప్రపంచ కప్ ఫామ్‌లాంటివి చూసుకుంటే నిస్సందేహంగా మన జట్టుకే విజయావకాశాలు ఉన్నాయి. అయితే అనూహ్యంగా ఇంగ్లండ్, వెస్టిండీస్‌లను ఓడించిన లంకను తక్కువగా అంచనా వేస్తే మొదటికే మోసం రావచ్చు. రెండేళ్ల క్రితం ఇంగ్లండ్‌లోనే జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో లంక 322 లక్ష్యాన్ని అందుకొని తమను ఓడించిన విషయం టీమిండియా సభ్యులకు గుర్తుండే ఉంటుంది. భారత జట్టు బ్యాటింగ్ విషయానికి వస్తే పదే పదే మిడిలార్డర్‌లోనే సమస్య ఎదురవుతోంది. కీలకమైన సెమీఫైనల్ మ్యాచ్‌కు ముందు దీనిని జట్టు పరిష్కరించుకోవాల్సి ఉంది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో పాండ్యా, దినేశ్ కార్తీక్ విఫలం కాగా, ధోని కూడా చచ్చీ చెడి పరుగులు సాధించాడు. మాజీ కెప్టెన్ ఈ ప్రపంచకప్‌లో స్పిన్నర్ల బౌలింగ్‌లో 81 బంతులు ఎదుర్కొని 47 పరుగులు మాత్రమే చేయడం అతని బలహీనతను చూపించింది. నాలుగో స్థానంలో రెండు చెప్పుకోదగ్గ స్కోర్లు సాధించిన పంత్ తన చోటును ఖాయం చేసుకున్నాడు. ఆడింది ఒకే మ్యాచ్ కాబట్టి కార్తీక్‌కు మరో అవకాశం దక్కవచ్చు. మయాంక్ జట్టుతో చేరినా... ఓపెనర్‌గా రాహుల్ స్థానానికి వచ్చిన ప్రమాదమేమీ లేదు. కాబట్టి మయాంక్ తన అవకాశం కోసం వేచి చూడాల్సిందే. ఏకంగా నాలుగు సెంచరీలు చేసి 544 పరుగులతో అందనంత ఎత్తులో ఉన్న రోహిత్ శర్మ జట్టు ప్రధాన బలం కాగా 5 అర్ధ సెంచరీలతో 408 పరుగులు చేసిన కోహ్లి కూడా భారత్ బ్యాటింగ్‌కు వెన్నెముక. పిచ్ కొంత వరకు స్పిన్‌కు అనుకూలించే అవకాశం కనిపిస్తోంది కాబట్టి ముగ్గురు పేసర్లలో ఒకరిని పక్కన పెట్టి కుల్దీప్‌కు మళ్లీ అవకాశం కల్పించవచ్చు. వికెట్ల వేటలో పోటీ పడుతున్న షమీ, బుమ్రాలే ఆడే అవకాశం ఉంది. అయితే జట్టులో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాని రవీంద్ర జడేజాను కూడా బరిలోకి దించాలని మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది.

సెమీస్ రేసు నుంచి నిష్క్రమించిన శ్రీలంక గత మ్యాచ్‌లో విండీస్‌ను ఓడించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది. ఆ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన యువ అవిష్క ఫెర్నాండో అదే జోరు సాగించాలని జట్టు ఆశిస్తోంది. లంక ఓపెనర్లలో కరుణరత్నే ఒక మ్యాచ్ మినహా బాగానే ఆడగా, కుశాల్ పెరీరా కూడా మూడు అర్ధ సెంచరీలతో మెరుగైన ప్రదర్శన చేశాడు. వీరిద్దరు శుభారంభం అందిస్తే ఆ తర్వాత ఫెర్నాండో, కుశాల్ మెండిస్ ఇన్నింగ్స్‌ను నడిపించగలరు. సీనియర్ మాథ్యూస్ తన స్థాయికి తగినట్లు మరో మంచి ఇన్నింగ్స్ ఆడితే లంకకు ప్రయోజనం. గత మ్యాచ్‌కు దూరమైన ఆల్‌రౌండర్ తిసారా పెరీరా తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. బౌలింగ్‌లో ఆ జట్టు మరోసారి మలింగనే నమ్ముకుంది. ఉదాన, రజిత భారత్‌పై ఏమాత్రం ప్రభావం చూపిస్తారనేది సందేహమే. స్పిన్నర్లు ధనంజయ డి సిల్వా, వాండర్సేలకు టీమిండియాను నిలువరించడం అంత సులువు కాదు.

**ముఖాముఖి**

భారత్, శ్రీలంక జట్ల మధ్య ఇప్పటివరకు 158 మ్యాచ్‌లు జరిగాయి. 90 మ్యాచ్‌ల్లో భారత్... 56 మ్యాచ్‌ల్లో శ్రీలంక గెలిచాయి. ఒక మ్యాచ్ ‘టై’ అయింది. 11 మ్యాచ్‌లు రద్దయ్యాయి. ప్రపంచకప్‌లో ఈ రెండు జట్ల మధ్య 8 మ్యాచ్‌లు జరిగాయి. 3 మ్యాచ్‌ల్లో భారత్... 4 మ్యాచ్‌ల్లో శ్రీలంక నెగ్గాయి. మరో మ్యాచ్ రద్దయింది.

**తుది జట్లు (అంచనా)**

**భారత్:** కోహ్లి (కెప్టెన్), రోహిత్, రాహుల్, పంత్, ధోని, పాండ్యా, కార్తీక్, షమీ/భువనేశ్వర్, కుల్దీప్, చహల్, బుమ్రా. **శ్రీలంక:** కరుణరత్నే, కుశాల్ పెరీరా, అవిష్క, కుశాల్ మెండిస్, మాథ్యూస్, తిసార పెరీరా, ధనంజయ, ఉదాన, మలింగ, రజిత, వాండర్సే.

**పిచ్, వాతావరణం:** సాధారణ బ్యాటింగ్ పిచ్. భారీ స్కోర్లకు అవకాశం ఉంది. కొంత వరకు స్పిన్‌కు అనుకూలించవచ్చు. మ్యాచ్‌కు వర్ష సూచన లేదు.

**మధ్యాహ్నం 3 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం**

**1** మరో వికెట్ తీస్తే వన్డేల్లో జస్‌ప్రీత్ బుమ్రా 100 వికెట్లు పూర్తి చేసుకుంటాడు

**5** రోహిత్ మరో సెంచరీ చేస్తే ఒకే వరల్డ్ కప్‌లో ఐదు శతకాలు బాదిన తొలి ఆటగాడవుతాడు. రోహిత్ రెండు డబుల్ సెంచరీలు లంకపైనే సాధించాడు.

**మాంచెస్టర్:** ప్రపంచకప్‌కు ముందు ఆసీస్, దక్షిణాఫ్రికా మ్యాచ్ గురించి ఆలోచిస్తే సమ ఉజ్జీల సమరమయ్యేది. రెండు అగ్రశ్రేణి జట్ల మధ్య మ్యాచ్ గురించి ఎన్నో అంచనాలుండేవి. గణాంకాల పరంగా చూసినా ఇరు జట్ల మధ్య జరిగిన 99 వన్డేల్లో ఆసీస్ 48 గెలిస్తే, దక్షిణాఫ్రికా 47 గెలిచింది. హోరాహోరీగా సాగిన 3 మ్యాచ్‌లు ‘టై’గా ముగిశాయి. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. ఆసీస్ ఏడు విజయాలతో దూసుకుపోతే సఫారీలు అతికష్టమ్మీద 2 మ్యాచ్‌లే గెలిచి సెమీస్ అవకాశాలు కోల్పోయారు. ఇంగ్లండ్‌లో జరిగింది కాబట్టి 1999 ప్రపంచ కప్‌లో జరిగిన ‘అత్యద్భుత టై మ్యాచ్’ గుర్తుకు రావచ్చు కానీ ఇప్పుడు దానితో పోలికే లేదు. ప్రస్తుతం ఆసీస్ లక్ష్యం ఈ మ్యాచ్‌లోనూ గెలిచి నంబర్‌వన్‌గా నిలవడం. అదే జరిగితే ఇంగ్లండ్‌కంటే బలహీన ప్రత్యర్థి అయిన న్యూజిలాండ్‌తో సెమీస్‌లో ఇదే మాంచెస్టర్ మైదానంలో తలపడవచ్చు. మరోవైపు దక్షిణాఫ్రికా ఒక బలమైన జట్టును ఓడించి కొంతైనా సంతృప్తితో ప్రపంచకప్‌ను ముగించాలని భావిస్తోంది. ఈ మ్యాచ్‌తో వన్డేల నుంచి రిటైర్ అవుతున్న ఇమ్రాన్ తాహిర్, డుమినిలకు విజయంతో వీడ్కోలు పలకాలని కూడా సహచరులు ఆశిస్తున్నారు.

భారత్‌తో మ్యాచ్ మినహా ఆస్ట్రేలియాకు టోర్నీలో ఎక్కడా సమస్య ఎదురు కాలేదు. ఇంగ్లండ్ రావడానికి ముందు ఎవరూ ఫేవరెట్‌గా పరిగణించని డిఫెండింగ్ చాంపియన్ ఒక్కసారిగా పుంజుకొని చెలరేగిపోయింది. ఓపెనర్లు వార్నర్ (516 పరుగులు), ఫించ్ (504) ఒకరితో మరొకరు పోటీ పడి జట్టుకు శుభారంభాలు అందిస్తున్నారు. ఒక్క మ్యాక్స్‌వెల్ మాత్రమే అంచనాలను అందుకోలేకపోయాడు.

1992 ప్రపంచకప్ నుంచి ఏదో కారణంగా అనూహ్యంగా కీలక సమయాల్లో నిష్క్రమించి అయ్యో అనిపించిన దక్షిణాఫ్రికా ఈసారి మాత్రం చెత్త ఆటతో సానుభూతికి కూడా అవకాశం లేని రీతిలో ‘ఆత్మహత్య’ చేసుకుంది. సెమీస్ చేరిన మూడు జట్ల చేతిలోనూ చిత్తయి అఫ్గానిస్తాన్, శ్రీలంకలపై మాత్రం సఫారీలు గెలవగలిగారు. టోర్నీ మొత్తంలో ఆ జట్టు నుంచి ఒక్కరూ సెంచరీ చేయకపోగా, మొత్తం 9 అర్ధ సెంచరీలు మాత్రమే నమోదవడం జట్టు బ్యాటింగ్ వైఫల్యాన్ని చూపిస్తోంది.

**సాయంత్రం 6 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-3లో ప్రత్యక్ష ప్రసారం**




ఆసీస్ కెప్టెన్ ఫించ్

**పిచ్, వాతావరణం:** చక్కటి బౌన్స్, స్పిన్‌కు అనుకూలం, బ్యాట్స్‌మెన్ షాట్లు ఆడగలిగే అవకాశం... ఇలా అన్ని అంశాలతో ఓల్డ్ ట్రఫోర్డ్‌లో అసలైన క్రికెట్ పిచ్ సిద్ధంగా ఉంది. ఏ ఒక్కరితో అనుకూలం కాదు. సత్తా ఉన్న ఆటగాడు పిచ్‌ను సమర్థంగా ఉపయోగించుకోవచ్చు. మ్యాచ్‌కు వర్షం గండం లేదు.

**3** మరో 3 వికెట్లు తీస్తే ఒకే ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ మెక్‌గ్రాత్ (26) పేరిట ఉన్న రికార్డును స్టార్క్ అధిగమిస్తాడు. స్టార్క్ ఖాతాలో 24 వికెట్లు ఉన్నాయి.

# పాక్‌కు ఊరట గెలుపు

- ఆఖరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 94 పరుగులతో విజయం
- ఇమామ్‌ుల్ శతకం • షాహీన్‌కు 6 వికెట్లు



షాహీన్



ఇమామ్‌ుల్

**లండన్:** ప్రపంచ కప్‌లో పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల ఆట ముగిసింది. రెండు జట్ల మధ్య శుక్రవారం ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జరిగిన నామమాత్రమైన చివరి మ్యాచ్‌లో పాక్ 94 పరుగులతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. కనీసం 316 పరుగుల భారీ తేడాతో గెలిస్తే తప్ప సెమీఫైనల్ చేరే అవకాశం లేని నేపథ్యంలో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 315 పరుగులు చేసింది. ఓపెనర్ ఇమామ్‌ుల్ హక్ (100 బంతుల్లో 100; 7 ఫోర్లు) సెంచరీ సాధించాడు. వన్‌డౌన్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజమ్ (98 బంతుల్లో 96; 11 ఫోర్లు) త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు. ఆల్‌రౌండర్ ఇమాద్ వసీం (26 బంతుల్లో 43; 6 ఫోర్లు, సిక్స్) చివర్లో చెలరేగాడు. పేసర్ ముస్తఫిజుర్ రెహ్మాన్ (5/75) టోర్నీలో రెండోసారి ఐదు వికెట్లు పడగొట్టాడు. అద్భుత ఫామ్ కొనసాగిస్తూ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ (77 బంతుల్లో 64; 6 ఫోర్లు) అర్ధ సెంచరీ సాధించినా ఇతరుల నుంచి సహకారం కరవవడంతో ఛేదనలో బంగ్లా 44.1 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. ఈ కప్‌లో ఉత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేస్తూ ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’, షాహీన్ అఫ్రిది (6/35) ప్రత్యర్థి వెన్నువిరిచాడు. ప్రపంచ కప్ మ్యాచ్‌లో ఓ పాక్ బౌలర్ అత్యుత్తమ గణాంకాలూ ఇవే కావడం విశేషం. మొత్తం 9 లీగ్ మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న పాకిస్తాన్ 11 పాయింట్లతో న్యూజిలాండ్‌తో కలిసి సంయుక్తంగా నాలుగో స్థానంలో నిలిచింది. అయితే మెరుగైన రన్‌రేట్ కారణంగా కివీస్‌కు సెమీఫైనల్ బెర్త్ ఖాయమైంది.

# అండర్సన్‌కు చుక్కెదురు



**లండన్:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పురుషుల సింగిల్స్‌లో నిరుటి రన్నరప్, నాలుగో సీడ్ అండర్సన్ (దక్షిణాఫ్రికా)కు మూడో రౌండ్లోనే చుక్కెదురైంది. పదోసీడ్ ఖచనోవ్ (రష్యా) కూడా పరాజయం చవిచూడగా, డిఫెండింగ్ చాంపియన్ జొకోవిచ్ (సెర్బియా), రావ్‌నిచ్ (కెనడా) ప్రిక్వార్టర్స్ చేరాడు. దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాడు నాలుగో సీడ్ అండర్సన్ 4–6, 3–6, 6–7 (4/7)తో 26వ సీడ్ పెల్లా చేతిలో కంగుతిన్నాడు. మిగతా మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో టాప్ సీడ్ జొకోవిచ్ 7–5, 6–7 (5/7), 6–1, 6–4తో హుర్కాజ్ (పోలాండ్)పై, 15వ సీడ్ రావ్‌నిచ్ (కెనడా) 7–6 (7/1), 6–2, 6–1తో రెలీ ఒపెల్కా (అమెరికా)పై గెలుపొందారు. పదోసీడ్ ఖచనోవ్ (రష్యా) 3–6, 6–7 (3/7), 1–6 స్పెయిన్‌కు చెందిన 23వ సీడ్ అగుట్ చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఏడో సీడ్ హలెప్ (రొమేనియా) 6–3, 6–1తో అజరెంకా (బెలారస్)పై, మూడో సీడ్ ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్) 6–3, 2–6, 6–4తో సు వే హై (చైనీస్ తైపీ)పై, 8వ సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) 6–3, 6–7 (1/7), 6–2తో సక్కారి (గ్రీస్)పై గెలిచారు.


**APSRTC**

**Request for Expression of Interest (EoI) for Procurement, Operation and Maintenance of fully Built AC / Non AC Electric Buses on Gross Cost Contract Basis**

Government of India has recently approved Phase II of FAME India scheme (Faster Adoption and Manufacturing of (Hybrid &) Electric vehicles in India), for a period of 3 years commencing from 1st April 2019. The main focus of the scheme is the electrification of public and shared transportation. The Government of AP desires to induct electric buses on a large scale in APSRTC in a phased manner, in order to save cost of operation and improve the environment through reduction of air pollution. Govt of AP intends to operate 1000 Electric Buses within this year and further augment about 2000 Electric Buses every year for the next five years. APSRTC on behalf of the Govt of AP invites EoI from interested parties who fulfil the criteria under Phase-II of FAME. They may submit their Expression of Interest on or before 16.07.2019 to the mail-id cmeck@apsrtc.ap.gov.in (or) cmecbapsrtc@gmail.com. Operators/Entrepreneurs meet will be held at RTC House, Vijayawada on 15.07.2019 with the prospective bidders. Contact numbers - CME(C&B): 9959225940, Dy.CME(C&B): 9959225111

No.TL6/843(1)/EV/2019-MED, Dt. 05-07-2019 — Executive Director (Engg.)

**తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి**
**SE-II సర్కిల్**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

ADV. No.13/TA/SE-II/TTD/Tpt/2019-20 — తేది: 05-07-2019

SE-II సర్కిల్‌లో ఎనిమిది (8) పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై ఇ-టెండర్లు కోరబడుచున్నవి. NIT నంబర్లు దిగువ విధంగా ఉన్నవి:

| | | |
|---|---|---|
| S.E-II | NIT నం.లు: 97 నుండి 98/SE-II/2019-20 | (2 పనులు) |
| E.E-V | NIT నం.లు: 72/EE-V/2019-20 | (1 పని) |
| E.E-VIII | NIT నం.: 7 నుండి 11/EE-VIII/2019-20 | (5 పనులు) |

వివరాల కోసం www.tirupati.org కి లేదా www.tirumala.org కి లాగాన్ చేయండి. పని వివరాల కోసం https://tender.eprocurement.gov.inకు లాగిన్ చేయండి.

Roc. No.PR4/13908/Adv.No.153/PRO/2019, Dt:05-07-2019 — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

**Dr. NTR UNIVERSITY OF HEALTH SCIENCES: A.P: VIJAYAWADA-8.**

**NOTIFICATION**

Separate Online Applications are invited from Indian Citizens and Others, who have secured cut off score and more in NEET-2019 for admission into **Management Quota (Category B & C)** seats in MBBS/BDS Courses in Private Un-aided Non-Minority, Minority Medical and Dental Colleges and **NRI Quota** Seats in Sri Padmavathi Medical College for Women in the State of Andhra Pradesh for the academic year 2019-20 from **11.00 AM on 07.07.2019 upto 5.00 PM on 15.07.2019 on http://appvtmedadm.apntruhs.in.**

For details read the prospectus available on the University website: http://ntruhs.ap.nic.in. On 06.07.2019 AN. Candidates are advised to watch the University website regularly for further Notifications and Instructions

VIJAYAWADA. Date: 05.07.2019. — Sd/- REGISTRAR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**ఆం.ప్ర. గ్రీనింగ్ & బ్యూటిఫికేషన్ కార్పొరేషన్**
www.urbangreening.ap.gov.in, email: apurbangreening@gmail.com, Phone No: 0866 - 2530833

**e-Tender notice No: 2nd CALL**
**APUG-15021/7/2019-TECH SEC-APUGBC/2019-20/4, Dt.04/07/2019**

మునిసిపాలిటీలో గల వీధులు మరియు బహిరంగ ప్రదేశాలలో అభివృద్ధి చేసే మరియు చేయబడిన పచ్చదనాన్ని కాపాడేందుకు ఒక లక్ష ట్రీ గార్డ్స్ సరఫరా చేయుట కొరకు ఈ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పూర్తి బిడ్ డాక్యుమెంట్లు సెట్ ape-procurement పోర్టల్ http://www.apeprocurement.gov.in మరియు ఆం.ప్ర. గ్రీనింగ్ & బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ వెబ్‌సైట్ http://urbangreening.ap.gov.in లలో తేది.06.07.2019 ఉ. 10గంll నుండి 15.07.2019 సా. 2.00 వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

Sd/ మేనేజింగ్ డైరెక్టర్-APG&BC

**నవోదయ విద్యాలయ సమితి**

మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ యందలి స్వయంప్రతిపత్తి గల సంస్థ
పాఠశాల విద్య మరియు సాక్షరతా విభాగము, భారత ప్రభుత్వము
బి-15, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్ -62, నోయిడా, ఉత్తరప్రదేశ్-201307

**సంపూర్ణ విద్యను ప్రోత్సహించడానికై**

**2020-21 విద్యా సంవత్సరానికై జవహర్ నవోదయ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశమునకై ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించడమైనది.**

పరీక్ష తేది

సమ్మర్ బౌండ్ జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష తేది : 11-01-2020


వింటర్‌బౌండ్ ఎక్స్‌ట్రీమ్ వింటర్ బౌండ్, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష తేది : 11-04-2020



సైన్స్ ప్రయోగశాలలో జనవి అలెప్పి విద్యార్థులు



ఎల్.వి.జెనిన్ లామ్‌కాంగ్, JNV Thobai (మణిపూర్) (జూడోలో బంగారు పతకము యూ-14 ఎస్.జి.ఎఫ్.ఐ 2018-19)



జనవి రాయపూర్ (ఛత్తీస్‌ఘర్)లో స్మార్ట్ తరగతిలో అభ్యసనము

**సాధారణ రూపురేఖలు :**

- ప్రతి జిల్లాలో సహవిద్య ఆవాసీయ పాఠశాలలు
- బాల బాలికలకు ప్రత్యేకమైన వసతి గృహములు
- విద్య, భోజనము మరియు వసతి ఉచితము
- మైగ్రేషన్ విధానము ద్వారా విస్తృతంగా సాంస్కృతిక వినిమయము.
- ఆటలు మరియు క్రీడల ప్రోత్సాహము
- ఎన్.సి.సి., స్కౌట్స్ మరియు గైడ్స్, ఎన్ ఎస్ ఎస్

**ప్రత్యేకతలు :**

నాణ్యతా విద్యపై ప్రత్యేక దృష్టి ఫలితంగా

- 2019 లో జెఇఇ (మెయిన్స్) పరీక్ష 11733 విద్యార్థులు రాయగా 4451 విద్యార్థులు అర్హత పొందారు.
- 2019 లో జెఇఇ (అడ్వాన్స్‌డ్) - JEE (Advanced) పరీక్ష 4451 విద్యార్థులు రాయగా 966 విద్యార్థులు అర్హత పొందారు.
- 2019 లో ఎన్‌ఈఈటి NEET - పరీక్షలో 16156 విద్యార్థులు రాయగా 12654 విద్యార్థులు అర్హత పొందారు.

**బోర్డ్ పరీక్షలలో పాఠశాల సరాసరి మార్కులు :**

- పదవతరగతి : 77.75%.
- పన్నెండవ తరగతి : 74.91%


**అర్హతలు :**

- నిర్ణీత ఎంపిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థి యే జిల్లాలోనైతే పని చేయుచున్న జవహర్ నవోదయ విద్యాలయము నుండి ప్రవేశము కోరుతున్నాడో, అదే జిల్లాలో ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2019-20 విద్యాసంవత్సరములో 5వ తరగతి చదువుతూ వుండాలి.
- ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో మూడు మరియు నాలుగవ తరగతులు పూర్తి విద్యా సంవత్సరము చదివి వుండాలి మరియు ఉత్తీర్ణులై ఉండాలి.
- యే జిల్లా నుండి ప్రవేశము కోరుతున్నారో ఆ జిల్లాలో అయిదవ తరగతి పూర్తి విద్య సంవత్సరము చదివి వుండాలి.
- 01.05.2007 నుండి 30.4.2011 తేదీల మధ్య (రెండు దినములు కలుపుకుని) జన్మించి ఉండాలి.

**రిజర్వేషన్లు :**

- గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కనీసము 75% సీట్లు కేటాయించబడును.
- 1/3 వ వంతు సీట్లు బాలికలకు కేటాయించబడును.
- భారత ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఎస్ సి / ఎస్‌టి / దివ్యాంగులైన విద్యార్థులకు సీట్లు కేటాయించబడును.

**దరఖాస్తులను ఆన్‌లైన్ (Online) ద్వారా అప్‌లోడ్ చేయుటకు చివరి తేది.15.09.2019**



జనవి మొహిందర్ ఘర్ (హర్యానా) విద్యార్థుల హర్యాన్వి నృత్యము

అభ్యర్థులు www.nvsadmissionclasssix.in లేదా www.navodaya.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చు




చండీఘర్ రీజియన్ జనవి విద్యార్థులు

మరిన్ని వివరాలకు సమితి వెబ్‌సైటు నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్ www.navodaya.gov.in లేదా జిల్లాలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాచార్యులను సంప్రదించండి.

నవోదయ విద్యాలయ సమితి వారిచే జారీచేయబడినది.

# ఉద్యోగ భాగ్యం!

## కొలువుల్లో హైదరాబాద్‌కు రెండో స్థానం

- ఉద్యోగ కల్పనలో 18 శాతం వృద్ధి
- తొలి స్థానంలో బెంగళూరు
- నౌకరీ డాట్ కామ్ అధ్యయనంలో వెల్లడి



**సాక్షి, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్‌లో కొలువుల జాతర మొదలైంది. ప్రైవేటు రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతమయ్యాయి. మహానగరం పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరునెలల కాలంలో వివిధ రంగాల్లో ఉద్యోగాల కల్పనలో 18 శాతం వృద్ధి నమోదైనట్లు నౌకరీ డాట్ కామ్ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. దేశంలోని మెట్రో నగరాలలో గ్రేటర్ సిటీ రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపింది. ఈ సంస్థ నగరంలో ప్రధానంగా ఐటీ, బీపీఓ, నిర్మాణ రంగం, ఆటోమొబైల్స్, బ్యాంకింగ్, టెలికం, ఇన్సూరెన్స్, ఫార్మా తదితర విభాగాల్లో ఈ ఏడాది తొలి ఆరు నెలల కాలంలో నూతనంగా సృష్టించిన ఉద్యోగాలను లెక్కించింది. ఆయా రంగాల్లో సుమారు 75 వేల మందికి నూతనంగా కొలువులు దక్కినట్లు పేర్కొంది.

### ఆటోమొబైల్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో అత్యధికం

దేశవ్యాప్తంగా ఉద్యోగాల కల్పనలో గ్రీన్‌సిటీ బెంగళూరు 20 శాతం వృద్ధి రేటుతో తొలిస్థానంలో నిలవగా.. 18 శాతం వృద్ధి రేటుతో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై వంటి నగరాల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు నెలల కాలంలో అన్ని రంగాల్లో ఉద్యోగాల వృద్ధి రేటు 10 నుంచి 14 శాతానికే పరిమితమైనట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. అత్యధికంగా సిటీలో ఆటోమొబైల్స్, ఇన్సూరెన్స్ నిర్మాణ రంగాల్లో కొలువుల కల్పన ఉందని.. ఆ తర్వాతి స్థానంలో ఐటీ, బీపీఓ, ఫార్మా పరిశ్రమల విభాగాలు నిలిచాయని పేర్కొంది. ఇక చదువు పూర్తిచేసుకొని ఉద్యోగ అన్వేషణలో ఉన్నవారితోపాటు మూడేళ్ల అనుభవం ఉన్నవారికి కూడా నగరంలో నూతన కొలువులు దక్కుతున్నట్లు తెలిపింది.

### ఆటోమొబైల్స్, ఇన్సూరెన్స్



హైదరాబాద్‌లో ఆటోమొబైల్ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. దేశ, విదేశీ వాహన కంపెనీలు, వాటి షోరూమ్‌లు, సర్వీసింగ్ కేంద్రాలు, వాటి విడిభాగాలు విక్రయించే దుకాణాలు వందలాదిగా వెలుస్తున్నాయి. వాటిల్లో ఉద్యోగాల కల్పన కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. మరోవైపు బహుళజాతి బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు సైతం బీమా రంగంలోకి ప్రవేశించడంతో ఈ రంగంలోనూ వేలాది మంది ఫ్రెషర్స్‌కు కొలువులు దక్కుతున్నాయి.

### నిర్మాణ రంగం



గ్రేటర్ సిటీలో నిర్మాణ రంగానికి కొంగు బంగారంగా మారింది. కోర్‌సిటీ కంటే శివారు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండిపెండెంట్ గృహాలు లక్షలాదిగా వెలుస్తున్నాయి. బడా నిర్మాణ రంగ కంపెనీలు నగరంపై దృష్టి సారించడంతో ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి.

### ఫార్మా



బల్క్ డ్రగ్, ఫార్మా క్యాపిటల్‌గా పేరొందిన గ్రేటర్ సిటీలో బీఫార్మసీ, ఎంఫార్మసీ, బీఎస్సీ తదితర కోర్సులు చదివిన వారికి ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల్లో భారీగా ఉద్యోగాలు లభిస్తున్నట్లు నౌకరీ డాట్ కామ్ అధ్యయనంలో వెల్లడైంది.

### ఐటీ, బీపీఓ



నూతన కంపెనీలు, ప్రాజెక్టుల రాకతో ఐటీ కంపెనీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ రంగంలోనూ నూతన ఉద్యోగాల కల్పన ఊపందుకున్నట్లు ఐటీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఈ రంగంలో ఐదు లక్షల మంది ఉద్యోగాలు చేస్తుండగా.. ఈ ఏడాది నూతనంగా మరో 25 వేల వరకు ఉద్యోగాల కల్పన జరగనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక బీపీఓ రంగం కూడా శరవేగంగా విస్తరిస్తోందని.. ఈ రంగంలోనూ నూతన ఉద్యోగాల సృష్టి జరుగుతోందని నిపుణులు తెలిపారు.


# తరలనున్న బుద్ధుడి ధాతువు

## హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు

- 30 ఏళ్లుగా భాగ్యనగరంలో బుద్ధుడి ఎముక, చితాభస్మం
- విశాఖలో లభించింది కావటంతో ఏపీకి అప్పగింత
- ఉమ్మడి ఆస్తుల విభజనలో భాగంగా పంపకానికి ఏర్పాట్లు
- ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో జాబితా సిద్ధం చేస్తున్న తెలంగాణ



**ఇది బుద్ధుడి ఎముక, ఆయన చితాభస్మం. బౌద్ధులు అత్యంత పవిత్రంగా భావించే ఆ మహనీయుడి ధాతువు. ప్రస్తుతం ఇది నాంపల్లిలోని డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి స్టేట్ మ్యూజియంలో ఉంది. ప్రత్యేక సందర్భాల్లో వివిధ ప్రాంతాల నుంచి బౌద్ధ భిక్షువులు వచ్చి దీని ముందు కూర్చుని ధ్యానం చేస్తారు. ఈ మ్యూజియం ప్రత్యేకతల్లో ఇది ముందు వరసలో ఉంటుంది. బుద్ధుడి శారీరక అవశేషం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోనుంది. అక్కడి మ్యూజియంలో కొలువుదీరనుంది.**



**సాక్షి, హైదరాబాద్:**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిక్కుముడిగా ఉన్న ఉమ్మడి ఆస్తుల పంపకాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఇద్దరు ముఖ్యమంత్రులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రశేఖరరావులు నిర్ణయించిన నేపథ్యంలో, చారిత్రక సంపద పంపకం కూడా జరగనుంది. దీనికి సంబంధించి తాజాగా తెలంగాణ ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్రంలో పురావస్తు చారిత్రక వస్తువులు ఏమేం ఉన్నాయి, అందులో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాల్సినవి జాబితా రూపొందిస్తున్నారు. చరిత్రకారులు డాక్టర్ రాజారెడ్డి చైర్మన్‌గా ఏర్పడ్డ కమిటీ దీన్ని పర్యవేక్షిస్తోంది. ఎక్కడ లభించిన వస్తువులు అక్కడే పద్ధతిలో చారిత్రక సంపదను బట్వాడా చేసే దిశగా ఈ కసరత్తు జరుగుతోంది. గతంలో రెండు రాష్ట్రాలు ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, ఇప్పటివరకు సమావేశాలు జరగలేదు. ఎవరి వాదనతో వారు ఉండిపోయి పరిష్కారం చేసుకోకుండానే ఈ విషయాన్ని వదిలేశారు. ఇప్పుడు వివాదాలు లేకుండా స్నేహపూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో త్వరలోనే రెండు కమిటీలు భేటీ అయ్యే అవకాశం ఉంది. భేటీ నాటికి జాబితాను సిద్ధం చేయాలని నిర్ణయించిన తెలంగాణ అధికారులు ఆ దిశగా కసరత్తు ప్రారంభించారు. చర్చల అనంతరం తీసుకునే నిర్ణయాల మేరకు వీటి పంపకాలుంటాయి. వేరే రాష్ట్రానివి అయినా ఉన్న వాటిల్లో కొన్నింటిని అలాగే ఉంచాలని నిర్ణయిస్తే ఇక్కడే ఉంచనున్నారు.

### 1956కు ముందునాటి సంపద ఇక్కడే: తెలంగాణ అధికారుల మాట....

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన 1956కు పూర్వం తెలంగాణ ప్రాంతంలో ఉన్న చారిత్రక, పురావస్తు సంపద తెలంగాణకే చెందుతుందని అధికారులు పేర్కొంటున్నారు. 1956 తర్వాత ఎక్కడ లభించిన సంపద ఆ రాష్ట్రానికి చెందుతుందని, ఇదే వాదనను ఆంధ్రప్రదేశ్ అధికారులకు స్పష్టం చేస్తామని వారు పేర్కొంటున్నారు. రెండు రాష్ట్రాల పరిధిలో జరిపిన తవ్వకాల్లో లభించిన వస్తువులను ఇప్పుడు పంచుకోవాల్సి ఉంది. మద్రాసు రాజధానిగా ఉన్న ఆంధ్ర రాష్ట్రం పరిధిలో లభించిన సంపదలో కొన్ని వస్తువులు ఇప్పుడు తెలంగాణ పరిధిలో ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో దొరికిన వస్తువులు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఉన్నాయి. ఇవి ఆయా ప్రాంతాల్లోని మ్యూజియంలలో ప్రదర్శనలో ఉన్నాయి. ఇప్పుడు వాటి జాబితాను రూపొందించి ఏపీలోని తెలంగాణ సంపద తెలంగాణకు, తెలంగాణలోని ఏపీ సంపద ఏపీకి తరలే అవకాశం ఉంది.

### ఆ నాణేల విషయంలో వివాదం....

బ్రిటిష్ మ్యూజియం తర్వాత ఎక్కువ నాణేలున్నది హైదరాబాద్ మ్యూజియంలోనే. గుప్తుల కాలం నుంచి నిజాం నవాబుల కాలం వరకు.. దాదాపు మూడు లక్షలకు పైచిలుకు నాణాలిక్కడున్నాయి. వీటిల్లో ఏపీ పరిధిలో లభించినవి తక్కువే. అయితే, ఇందులో 7,658 నాణేల విషయంలో వివాదం నెలకొంది. ఇవి 1953లో అమరావతిలో కృష్ణా తీరంలో కూలీలు మట్టి తవ్వుతుండగా బయటపడ్డాయి. ఇవి శాతవాహనులకంటే పూర్వం గుప్తులు, మౌర్యుల కాలానికి చెందినవి. వారి పాలనకు సంబంధించిన ప్రత్యేకతలను గుర్తించే అధ్యయనంలో కీలకంగా ఉండేవి. వీటిని నాటి గుంటూరు కలెక్టర్ రమేశన్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పూర్వమే 1955లో హైదరాబాద్ మ్యూజియంకు తరలించారు. వాటి అధ్యయనం కోసం ఇక్కడి నుంచి ముంబైలోని ప్రముఖ చరిత్రకారులు పీఎల్ గుప్తాకు పంపగా, ఆయన 1958లో తిరిగి హైదరాబాద్ మ్యూజియంకు పంపారు. ఇక్కడి రిజిస్టర్‌లో 1958లో వచ్చినట్టు రికార్డు చేశారు. అయితే వాటిని 1955లోనే హైదరాబాద్‌కు పంపినట్టు నాటి కలెక్టర్, తదనంతర పురావస్తు డైరెక్టర్ రమేశన్ 1961లో జరిగిన నుమిస్‌మాటిక్ సొసైటీ 60వ వార్షికోత్సవ సంచికలో పేర్కొన్నారు. వెరసి 1956కు పూర్వమే హైదరాబాద్‌కు వచ్చినందున వాటిని తెలంగాణకే కేటాయించాలని అధికారులు కోరుతుండగా దీన్ని ఏపీ వ్యతిరేకిస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. కాలచక్ర ఉత్సవాలప్పుడు ఫణిగిరి బుద్ధ విగ్రహాలను ఏపీకి తరలించారు. అవి ఇప్పుడు తెలంగాణకు రావాల్సి ఉంది. చీమకుర్తి, బాపట్ల, నెల్లూరు, గుంటూరు, అమరావతిలలో లభించిన పంచలోహ విగ్రహాలు, బుద్ధుడి ప్రతిమలు హైదరాబాద్ మ్యూజియంలో ఉన్నాయి. వీటిని ఏపీకి తరలించాలి.

### బుద్ధుడి ధాతువే కీలకం...

విశాఖపట్నం శివారులోని బావికొండగుట్టపై 1980లలో జరిపిన తవ్వకాల్లో బౌద్ధస్తూపం వెలుగు చూసింది. చివరకు దాన్ని మహాచైత్యం, బౌద్ధ విహారంగా గుర్తించారు. స్తూపానికి 4 వైపులా ప్రత్యేక పాత్రలు వెలుగుచూశాయి. అందులో దక్షిణ దిక్కులో చిన్నపాటి రాతి స్తూపం, దాని కింద లభించిన మట్టిపాత్రలో బుద్ధుడి ధాతువు వెలుగు చూసింది. ఒక పాత్రలో బంగారు, వెండి, ఇతర విలువైన చిన్నచిన్న వస్తువులు, మరో పాత్రలో బూడిద, బొగ్గు ముక్కలు, చిన్న ఎముక ఉన్నాయి. అది బుద్ధుడి చితాభస్మం, ఆయన శరీరంలోని ఎముకగా పరిశోధకులు పేర్కొన్నారు. దాన్ని విలువైన సంపదగా గుర్తించి హైదరాబాద్ మ్యూజియంలో భద్రపరిచారు. 2004లో దలైలామా సమక్షంలో వాటిని సందర్శనకు ఉంచారు. బుల్లెట్‌ప్రూఫ్ తరహా గాజుఫ్రేమ్ లోపల వాటిని ఉంచారు. ఇప్పుడు బౌద్ధులకు అది పూజనీయ ప్రాంతం. బుద్ధుడి మహానిర్యాణం తర్వాత ఆయన అస్తికలు, చితాభస్మాన్ని 8 భాగాలు చేసి వివిధ ప్రాంతాల్లో ఉంచి స్తూపాలు నిర్మించారు. అనంతరం అశోక చక్రవర్తి అస్థికలు, చితాభస్మాన్ని వెలికి తీయించి 84 వేల భాగాలు చేసి తన సామ్రాజ్యంలోని అన్ని చోట్లా ఏర్పాటు చేయించారని చరిత్ర చెబుతోంది. అలా వచ్చిన ఓ భాగమే ఈ ధాతువు కావడం విశేషం.



కన్నెపల్లి వద్ద గోదావరికి జలకళ



గ్రావిటీ కాల్వ ద్వారా అన్నారం బ్యారేజీకి చేరిన నీరు

# గోదావరికి ప్రాణహిత నీరు

- కన్నెపల్లి వద్ద 12 వేల క్యూసెక్కుల వరద
- మేడిగడ్డ బ్యారేజీ గేట్లు మూసివేస్తున్న అధికారులు
- అన్నారానికి చేరుతున్న వరద నీరు
- ఈ ఖరీఫ్‌లో రెండు టీఎంసీల తరలింపునకు కసరత్తు

**కాళేశ్వరం:** మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల కారణంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరికి ప్రాణహిత వరద నీరు చేరుతోంది. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు అంతగా లేనప్పటికీ నాలుగు రోజులుగా మహారాష్ట్రలో ఎగువన భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రాణహిత ద్వారా వస్తున్న వరద కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపుహౌస్ వద్ద అప్రోచ్ కెనాల్‌లోకి చేరుతోంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన తరువాత 12వేల క్యూసెక్కుల వరద కిందికి మేడిగడ్డ వైపు తరలిపోతోంది.

### మేడిగడ్డ వద్ద 16 గేట్ల మూసివేత

ఇంజనీరింగ్ అధికారులు ప్రాణహిత నీటిని ఒడిసి పట్టేందుకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద 85 గేట్లకు 16 గేట్లను మూసివేశారు. మిగితా గేట్లను సైతం రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో మూసి వేయనున్నారు. నీటిని నిల్వ చేసిన తరవాత బ్యాక్‌వాటర్‌ను కన్నెపల్లి పంపుహౌస్‌లోకి తీసుకోనున్నారు.

### మూడో మోటార్‌కు పరీక్షలు

కన్నెపల్లి పంపుహౌస్‌లో మూడో మోటార్‌కు వెట్‌రన్ నిర్వహించడానికి పరీక్షలు జరుగుతున్నాయి. శనివారం వెట్‌రన్ చేసే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే 6, 1వ నంబర్ మోటార్లకు వెట్‌రన్ పరీక్షలు ఒక్కోదానికి 12 సార్లు చేయగా విజయవంతం అయ్యాయి. అదే రీతిలో 3వ నంబర్ మోటార్‌కు పరీక్షలు చేసి వెట్‌రన్ నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మే, జూన్ నెలల్లో ఎండలు దంచి కొట్టడంతో గోదావరి, ప్రాణహిత నదులకు నీటి లభ్యత లేకుండా పోయింది. జూన్ చివరి నుంచి మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటంతో కన్నెపల్లి వద్ద నీటి లభ్యత పెరిగింది. దీంతో దశల వారీగా పంపుహౌస్‌లో మోటార్లకు వెట్‌రన్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 12 వేల క్యూసెక్కుల వరద తరలిపోతోంది. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో 11 మోటార్లకు త్వరగా వెట్‌రన్ పూర్తి చేసి సాధ్యమైనంత వరకు ఖరీఫ్‌కు నీరందించడానికి ఇంజనీర్లు సమాయత్తం అవుతున్నారు.

### రోజుకు రెండు టీఎంసీలు

ఈ నెలలో నీటిని నిల్వ చేసి రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించడానికి ఇంజనీర్లు పూర్తి స్థాయిలో కసరత్తు చేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని 37.6 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగు, తాగు నీరంది సస్యశ్యామలం కానున్నాయని ఇంజనీర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### వెట్‌రన్ వాటర్ అన్నారానికి..

కన్నెపల్లి పంపుహౌస్‌లో మోటర్లకు వెట్‌రన్ నిర్వహించిన నీరంతా 13.345 కిలోమీటర్ల దూరం గ్రావిటీ కాల్వ ద్వారా అన్నారం బ్యారేజీకి చేరుతుండటంతో అక్కడ నీటిని నిలుపుతున్నారు. అన్నారం బ్యారేజీలో మొత్తం 66 గేట్లు ఉండగా ఇంజనీర్లు గేట్లన్నీ మూసివేశారు.

# మున్సిపల్ కాంట్రాక్టర్లకు ఈజీగా చెల్లింపులు

- బిల్లుల నిధులు ఆన్‌లైన్ ద్వారా ఖాతాలోకి: సురేశ్‌చందా
- 48 గంటల్లోపు చెల్లింపులు తప్పనిసరి
- సిరిసిల్ల మున్సిపల్ నుంచి ఓబీపీఎస్ ప్రారంభం



**సిరిసిల్లటౌన్:** మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు బిల్లులు వరుస క్రమంలో.. పారదర్శకంగా చెల్లించేందుకు ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను వినియోగించింది. అభివృద్ధి పనుల్లో ముందంజలో ఉన్న రాజన్న సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం నుంచి శుక్రవారం 'ఆన్‌లైన్ బిల్ ప్రాసెసింగ్ సిస్టమ్ (ఓబీపీఎస్)ను స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చీఫ్ కమిషనర్ సురేశ్‌చందా ప్రారంభించారు. కాంట్రాక్టర్లకు సకాలంలో నిధులు చెల్లించేలా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వం ఈ పద్ధతికి శ్రీకారం చుట్టింది. 48 గంటల్లోపు చెల్లింపులు తప్పనిసరి అని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ప్రథమంగా సిరిసిల్ల మున్సిపల్‌ను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నామని, రెండోదిగా కొంపెల్లిని నిర్ణయించామని సురేశ్‌చందా తెలిపారు. ఓపెన్ వైబ్‌సైట్‌ను పౌరులు, కాంట్రాక్టర్లు ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుల ప్రక్రియను వీక్షించే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ విధానాన్ని అన్ని మున్సిపాలిటీల్లో ప్రవేశ పెడతామని చెప్పారు. ఆర్నెల్లోపు ఈ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా పూర్తవుతుందన్నారు.

### అభివృద్ధిలో భేష్

సిరిసిల్ల, సిద్దిపేట స్వచ్ఛ పట్టణాలుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాయని సురేశ్‌చందా కితాబిచ్చారు. రెండు పట్టణాల్లో అభివృద్ధి పనులు చూడముచ్చట గొల్పుతున్నాయని ప్రశంసించారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ఆన్‌లైన్ బిల్లింగ్ సిస్టమ్‌పై సిబ్బంది, కాంట్రాక్టర్ల సందేహాలను నివృత్తి చేశారు.

# అన్నం పెట్టకుండా గెంటేశాడు

## బాలాపూర్ సీఐపై ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన తండ్రి

**కోదాడ :** కష్టపడి పెంచి పెద్ద చేసి చదివించి ఉన్నత ఉద్యోగిగా చేస్తే ఇప్పుడు అన్నం పెట్టకుండా బయటకు గెంటి వేసిన తన కొడుకుపై చర్యలు తీసుకొని తను, తన భార్య బతకడానికి నెలకు 15 వేల రూపాయలు ఇప్పించాలని సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కూచిపూడికి చెందిన శెట్టి చంద్రయ్య తన కొడుకు, బాలాపూర్ సీఐ సుధీర్‌కృష్ణపై శుక్రవారం కోదాడ ఆర్డీఓకు ఫిర్యాదు చేశాడు. తన ఆస్తులు అమ్మి కట్టించుకున్న ఇల్లు కూడ తనదే అంటున్నాడని, అతని బెదిరింపులకు బయపడి తన సోదరి ఇంట్లో తలదాచుకుంటున్నట్లు పేర్కొన్నాడు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ.. ఆయనకు హామీ ఇచ్చారు.

# 16 ఏళ్లకు శవమై వస్తుండు

- ఉద్యోగం కోసం గల్ఫ్‌కు..
- ఒక్కసారి కూడా స్వదేశం రాకుండా అక్కడే తుదిశ్వాస



రాజేశ్వర్ (ఫైల్)

**నిర్మల్:** ఉపాధి కోసం 16 ఏళ్ల కిందట ఎడారి దేశం వెళ్లాడు. అప్పటి నుంచి కనీసం ఒక్కసారి కూడా మళ్లీ స్వదేశానికి రాలేదు. చివరికి శవంగానే స్వదేశానికి చేరుకుంటున్నాడు. గల్ఫ్ వెళ్లినవాడు ఎప్పటికైనా ఇంటికి రాకుండా ఉంటాడా? అని అనుకుంటున్న ఆ కుటుంబానికి కన్నీళ్లను మిగిల్చాడు. నిర్మల్ జిల్లా సోన్‌మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కొత్తగంటి రాజేశ్వర్(47) బతుకుదెరువు కోసం 16 ఏళ్ల క్రితం యుఏఈలోని అబుదాబికి వెళ్లాడు. రాజేశ్వర్‌కు భార్యాపిల్లలు ఎవరూ లేరు. దీంతో ఆయన గల్ఫ్ వెళ్లినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా స్వగ్రామానికి రాలేదు.

### అక్కడే అనారోగ్యంతో..

కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న రాజేశ్వర్ ఇటీవల గల్ఫ్‌లోనే తుదిశ్వాస వదిలాడు. ఎప్పుడో ఇల్లు వదిలి వెళ్లిన ఆయన వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. తన జేబులో 'రాజేశ్వర్ కొత్తగాని, కొత్తగాని లింగన్న'మాదాపూర్ అని ఇంగ్లిష్, అరబిక్ భాషలలో ఉన్న ఒక జిరాక్స్ పేపర్ మాత్రమే అక్కడి వారికి లభించింది. అక్కడి పోలీసులకు ఆయన వివరాలేవి తెలియకపోవడంతో ఈ విషయాన్ని దుబాయిలోని ఒక భారతీయ సామాజిక సేవకుడికి తెలిపారు. ఆయన రాజేశ్వర్ చిరునామా తెలుసుకోవడం కోసం హైదరాబాద్ లోని ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు భీంరెడ్డి సహాయం కోరారు. అప్పటి నుంచి రాజేశ్వర్ చిరునామా తెలుసుకునే ప్రయత్నం ప్రారంభించారు.

### మాదాపూర్‌లెన్నో ఉన్నయ్

రాజేశ్వర్ జేబులో దొరికిన లెటర్‌లో కేవలం 'మాదాపూర్' అని మాత్రమే ఉండటం జటిలంగా మారింది. ఉత్తర తెలంగాణ జిల్లాలలో మాదాపూర్ పేరుతో చాలా ఊళ్లు ఉన్నాయి. ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం సమన్వయకర్తలు మాదాపూర్ పేరు గల గ్రామాలలో ఆరా తీయడం మొదలు పెట్టారు. చివరకు నిర్మల్ జిల్లా సోన్ మండలం మాదాపూర్‌కు చెందినవాడిగా గుర్తించారు. అయితే.. రాజేశ్వర్‌కు సంబంధించి పాస్‌పోర్ట్ తదితర గుర్తింపు పత్రాలు లేనందున శవాన్ని స్వగ్రామానికి తరలించే ప్రక్రియ ముందుకు సాగలేదు.

### ఆధారాలు లేక ఆలస్యం

రాజేశ్వర్ ఊరుపేరు తెలిసినా.. ఆయన 'భారతీయుడు'అనేందుకు ఆధారాలు సేకరించి పంపడం పెద్దసవాలుగా మారింది. ఆయన 16 ఏళ్లుగా స్వదేశంలో లేనందున రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు వంటి ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. రాజేశ్వర్‌కు గతంలో రెండు పెళ్లిళ్లు అయినప్పటికీ పిల్లలు కలుగలేదు. దీంతో భార్యలు విడాకులు తీసుకున్నారు. రాజేశ్వర్ సోదరుల్లో ఒకరైన గంగన్న ఒక కేసులో ఓమన్ దేశంలోని మస్కట్ జైల్లో మగ్గుతుండగా, మరొక సోదరుడు తక్కన్న కువైట్ దేశంలో ఉద్యోగం చేస్తున్నాడు. మరో సోదరుడు శ్రీనివాస్ స్వగ్రామం మాదాపూర్‌లో వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకుంటున్నారు. చివరకు తల్లిదండ్రులు లక్ష్మి, లింగన్నల పాతరేషన్ కార్డు ఆధారంగా ఇండియన్ ఎంబసీ రాజేశ్వర్‌ను భారతీయుడిగా గుర్తించింది. దీంతో రాజేశ్వర్ మృతదేహం స్వగ్రామానికి చేరుకోనుంది.

# రైతులకు సర్కార్ అండ

## మంత్రి తలసాని శ్రీనివాస్



**నల్లగొండ రూరల్:** దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుల ఆర్థిక పరిస్థితి, జీవన ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవాలకు టీకాలు వేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గొర్రెలు, పశువులు, చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. చేపలు అమ్ముకునేందుకు మోపెడ్ వాహనాలను అందిస్తున్నామని, పశువైద్యానికి ఆంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. జీవాలకు టీకాలపై రైతుల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ భూమాతను రక్షించేది గోమాత అని, మానవుని మనుగడకు గోవు వెన్నెముక లాంటిదని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి పాలు, మాంసం దిగుమతి చేసుకోకుండా రాష్ట్ర రైతులను బలోపేతం చేసేందుకు సీఎం వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. పశుసంవర్ధక శాఖ కార్యదర్శి సుల్తానియా మాట్లాడుతూ 3.7 లక్షల గొర్రెల యూనిట్లను, 70 వేల ఆవులను రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి జిల్లాలో నల్లగొండ తరహాలో పశువైద్యశాలను నిర్మిస్తామన్నారు.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792




రేపటి 'ఫన్‌డే'లో..!

**ద్రౌపది**

ఉన్నట్టుండి ప్రవాహంలో ఒక కల్ల తొడుగు కొట్టు కొని వచ్చింది. దాన్ని చూసి పూర్తిగా భయపడిన ఆ పిల్లవాడు ధైర్యం కోల్పోయి పట్టుదప్పి నీళ్లలో పడి, బ్రిడ్జి పక్కనున్న గుంతలోకి జారి పోతూ 'అక్కా అక్కా' అని గట్టిగా అరవసాగాడు.



ఆ పిల్లవాని అరుపులు విని, ఈత రాదని తెలుసుకొని ఏమి చేయాలో దిక్కు తోచక దగ్గరున్న ఇనుపచువ్వను గట్టిగా పట్టుకొని ధైర్యం తెచ్చుకుంది ద్రౌపది. ఆ ధైర్యంతోనే క్షణకాలం ఆలోచన చేసింది. మెరుపు మాదిరి ఏదో స్ఫురించింది.

ద్రౌపది ఆ పిల్లవాడిని ఎలా రక్షించింది?

ఈ వారం కథ 'ద్రౌపది'లో చదవండి.

**శంకర విజయం-4**

శంకరుడు పూర్ణానదిలో సూర్యునికి ఆర్ఘ్యమిస్తున్నాడు. ఆర్యాంబ అప్పటికే స్నానం పూర్తి



చేసి, పూజ కోసం పెరటి చెట్టు నుంచి పూలు కోసుకుంటోంది. కొడుకును ఓ కంట చూసు కుంటూనే ఉంది. శ్రీకృష్ణ స్తోత్రం మననం చేసుకుంటూనే ఉంది.

ఉన్నట్టుండి నదిలో నుంచి 'అమ్మా!' అన్న శంకరుని ఆక్రందన ఆమె కర్ణపుటాలను బద్దలు కొట్టింది.

సంధియుగం (ఆదిశంకరాచార్యుల జీవితచరిత్ర)లో చదవండి.

**ఇంకా...**

*ఐదు పైసలు వరదక్షిణ (కన్నడ కథ – వసుధేంద్ర), గజాసుర గర్భంలో శివుడు (సీన్ మాది–టైటిల్ మీది), ద్రవిడ తుపానులో ఉదార ధీరుడు: సత్యమూర్తి (ధృవతారలు), స్థితప్రజ్ఞారాముడు (పురానీతి)... మిమ్మల్ని ఆకట్టుకునే మరెన్నో శీర్షికలు రేపటి ఫన్‌డేలో చదవండి.*

# నీ గోల్ ఏంటి?



వెబ్ ఫ్లిక్స్

ఆటకు కావలసింది నేర్పు, స్థైర్యం మాత్రమే కాదు. నిన్నటి బాధను తొక్కి, గాల్లోకి ఎగిరి బంతిని తన్నే సాహసం – అని చెబుతున్న 'బాంబర్' వెబ్‌సిరీస్‌లోని ఒక సన్నివేశం. బాంబర్ జీ5లో స్ట్రీమ్ అవుతోంది.

**ఓటమిని రాక్షసి అని అనుకుంటాం. నిజానికి ఓటమి తల్లిలాంటిది. ప్రాణం పోస్తుంది. పాలిస్తుంది. పాలించడం నేర్పిస్తుంది. ఓటమి మనలోని విజయ లక్ష్యానికి పురుడు పోస్తుంది. ఓటమి.. మెట్టు మాత్రమే కాదు.. ఓటమి అనే బంతిని గట్టిగా తంతే అదే వేగంతో గెలుపులా తిరిగొస్తుంది.**

''స్పోర్ట్స్ ఈజ్ ఎబౌట్ యూనిటీ.. ఇట్స్ ఎబౌట్ పీస్.. ఇట్స్ ఎబౌట్ బ్రింగింగ్ టుగెదర్ ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీస్ యూనైటింగ్ కమ్యూనిటీ'' అని కార్ల్ మార్క్స్ ఏనాడో చెప్పాడు.

ఆటలంటే ఐక్యత. ఆటలంటే శాంతి. ఆటలనేవి బంధుమిత్రులను, కుటుంబాలను ఒకచోటకు తీసుకు వచ్చే వేదిక అని ఆ మాటల సారాంశం.

2014లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ పోలీస్ సమ్మిట్‌లో బెర్లిన్ మేయర్ (పేరు గుర్తులేదు) మాట్లాడుతూ ''నగ రాల్లో ఉండాల్సినవి ఫ్లై ఓవర్స్, స్కై స్క్రేపర్స్ కాదు.. ఆట స్థలాలు.. ఆటస్థలాలు.. ఆట స్థలాలు'' అన్నాడు.

జీ5లో స్ట్రీమ్ అవుతున్న 'బాంబర్స్' పోరాటం కూడా ఆట స్థలం గురించే. అంగుళం జాగా ఖాళీగా కనపడినా కమర్షియల్ కట్టడాలను నిలబెడ్తున్న కాలంలో పిల్లలు... వాళ్ల ఆటలు.. వాటికి కావల్సిన స్థలం గురించి ఆలోచించే ప్రతినిధులున్నారా? ఉన్న వాటిని కబ్జా చేసుకోవాలనే తలపులు తప్ప! విశాల్ ఫురియా దర్శకత్వం వహించిన 'బాంబర్స్' వెబ్‌సిరీస్ ఇతివృత్తం కూడా ఫుట్‌బాల్ స్టేడియం చుట్టే తిరుగుతుంది. ఇది జాన్ అబ్రహం, అర్షద్ వార్సి నటించిన 'దే దనా దన్ గోల్' అనే బాలీవుడ్ సినిమాను గుర్తుకు తెస్తుంది. కాని ఈ సిరీస్‌కు ప్రేరణ. 1958, 1993 సంవత్సరాల్లో జరిగిన ఫ్లైట్ యాక్సిడెంట్స్. 1958 లోని విమాన ప్రమాదంలో మాంచెస్టర్ యునైటెడ్ టీమ్‌కు చెందిన పదకొండు మంది క్రీడాకారులు చనిపోయారు. 1993 దుర్ఘటనలో జాంబియన్ ఫుట్‌బాల్ టీమ్ మెంబర్స్ అందరూ మరణించారు. 'బాంబర్స్' కూడా ఒక యాక్సిడెంట్‌తోనే మొదలవుతుంది.



**ఇలా..**

పశ్చిమబెంగాల్‌లోని చందన్‌నగర్ .. ఒకప్పటి ఫ్రెంచ్ కాలనీ. ఇప్పటికీ (ఈ కథాకాలానికీ) ఫ్రెంచ్ ఫ్లేవర్స్‌తోనే ఉంటుంది. హుగ్లీతీరం వెంట ఉండే ఈ టౌన్ వాళ్లకు ఫుట్‌బాల్ అంటే పిచ్చి. మరీముఖ్యంగా పిల్లలు, యూత్‌కి. ''బాంబర్స్ ఎఫ్‌సి'' ఫుట్‌బాల్ టీమ్ అక్కడిదే. దానికి ఓనర్ సోము (జాకిర్ హుస్సేన్). అందరూ ప్రేమగా సోముదా (సోము అన్నా) అని పిలుచుకుంటూంటారు. ఆ టీమ్ అంతా ఒకసారి నేషనల్స్ గెలుచుకొని ఆనందంతో తిరిగి వస్తుంటారు బస్‌లో. మధ్యరాత్రి యాక్సిడెంట్ అయి అందరూ చనిపోతారు ఒక్క బాదోల్ రాయ్ అనే ఆట గాడు తప్ప. కథ ఇక్కడి నుంచే అంటే యాక్సిడెంట్ నుంచే మొదలవుతుంది. రెండేళ్లు గడిచినా అదొక పీడకలగా బాదోల్‌ను వెంటాడుతూనే ఉంటుంది. దాంతో అతను డ్రగ్స్‌కి అలవాటు పడి.. ఫుట్‌బాల్‌కు దూరమవుతాడు. బాంబర్స్ కోచ్ కూతురు సంజనా. బాదోల్ గర్ల్‌ఫ్రెండ్. ఈ యాక్సిడెంట్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయిన అతను సంజనాతో కూడా డిటాచ్ అయి... ఆమెను దూరం చేసుకుంటాడు. ఒకరకంగా చందన్‌నగర్ కూడా ఆ విషాదం నుంచి తేరుకోదు. తర్వాత ఫుట్‌బాల్ ఆడే వాళ్లే ఉండరు. దాంతో బాంబర్స్ ఎఫ్‌సీ కూడా అచేతనమవుతుంది కొత్త టీమ్ లేక.. తయారు కాక.

**గ్రౌండ్ వర్సెస్ మాల్..**

అలా ఫుట్‌బాల్ ఉనికి లేని ఆ ఊరి గ్రౌండ్ మీద పశ్చిమబెంగాల్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖా మంత్రి మాణిక్‌దాస్ గుప్త (అనూప్ సోనీ) కన్ను పడుతుంది. ఒక బడా పారిశ్రామికవేత్త (కన్‌స్ట్రక్షన్ బిజినెస్)తో లావాదేవీలు మాట్లాడుకొని అక్కడ పే..ద్ద షాపింగ్ మాల్ కట్టాలని పావులు కదుపుతాడు. పేపర్ వర్క్ కూడా అయిపోతుంది. బాంబర్స్ ఎఫ్‌సి ఓనర్ సోము న్యాయపోరాటం చేసినా ఫలితం ఉండదు. మంచిమాటతో విన్నవించుకుందామని మంత్రి మాణిక్‌దాస్‌ను కలుస్తాడు సోము. ''ఆ గ్రౌండ్‌లో ఆడేవాళ్లేరీ? ఉట్టిగానే ఉందికదా! దాని బదులు షాపింగ్‌మాల్ కడితే.. చిన్నా పెద్ద, పిల్లా, జెల్లా అందరికీ ఉపయోగపడుతుంది. అందరికీ ఎంటర్‌టైన్‌మెంట్ దొరుకుతుంది'' అని కటువుగా చెప్పి పంపించేస్తాడు. ఈ లోపే యాక్సిడెంట్‌లో చనిపోయిన వాళ్ల వర్ధంతి వస్తుంది. ఆ గ్రౌండ్ దగ్గరకు వచ్చి నివాళులు అర్పించి.. ''ఊళ్లో పిల్లలు ఫుట్‌బాల్ ఆడుకోవడం కోసం ఈ గ్రౌండ్ కావాలన్నా ఇచ్చేస్తాను.. మీ సంతోషానికి మించింది ఏదీ లేదు'' అని ఉపన్యాసమిస్తాడు ఆవేశంగా మాణిక్‌దాస్. ఆ మాటను పట్టుకునే బాదోల్, సోము.. మళ్లీ బాంబర్స్ ఎఫ్‌సీ కోసం టీమ్‌ను తయారు చేయాలనే ప్రయత్నంలో పడ్డారు. ముందు దొరకాల్సింది కోచ్. సంజనా వాళ్ల నాన్నను అడిగితే.. వయసైపోయింది.. కుదరదు అంటాడు. ఆ ఊళ్లో ఉన్న దేబూ (రణ్‌వీర్ శోరే) గుర్తొస్తాడు బాదోల్‌కు. దేబూ.. బాంబర్స్‌లోనే ఒకప్పుడు మేటి ఆటగాడు. నియంత్రించుకోలేని కోపం, ఆవేశం వల్ల బాంబర్స్ నుంచి వైదొలగాల్సి వస్తుంది. అదే కోపం, మొండి పట్టుదలతో అతని కుటుంబ జీవితమూ ఒడిదుడుకులకు గురవుతుంది. భార్య విడాకులిస్తుంది. వాళ్లకు ఒక కొడుకు. ఇద్దరి దగ్గరా ఉంటూంటాడు. ఆటకు దూరమయ్యాక తాగుడుకు అలవాటు పడ్డాడు. అందుకే బాదోల్ అతణ్ణి కోచ్‌గా తీసుకుందామన్నా సోము వద్దంటాడు. ఇంకో చాయిస్ ఉండదు కాబట్టి దేబూనే కోచ్‌గా పెట్టుకోక తప్పదు. దేబూ రంగంలోకి దిగగానే వెంటనే ఆటగాళ్ల సెలెక్షన్స్ నిర్వహిస్తారు. పదకొండు మందిని సెలెక్ట్ చేసుకుంటారు. ఈ పదకొండు మంది పదకొండు నేపథ్యాలతో ఉంటారు. గోల్‌కీపర్‌గా ఎన్నికైన అబ్బాయి సోనాగచ్చిలో పుట్టి పెరుగుతాడు. జువైనల్ క్రిమినల్‌గా శిక్ష నుభవించి వచ్చిన కుర్రాడు ఉంటాడు. లెఫ్ట్ పొలిటీషియన్ కొడుకు ఉంటాడు. ఇలా భిన్నమైన బ్యాక్‌గ్రౌండ్స్ అంతే విభిన్నమైన మనస్తత్వాలతో ఏ మాత్రం యూనిటీ లేకుండా.. వీళ్లకు వీళ్లే ప్రత్యర్థులుగా ప్రవర్తిస్తుంటారు. వీళ్లలో ఐక్యతను సాధించడం పెద్ద టాస్క్ అవుతుంది కోచ్‌కు. అయినా అంతకుముందెన్నడూ లేని, చూపని సహనంతో పదకొండు మందినీ సంభాళిస్తాడు. మోటివేట్ చేస్తాడు. ఒక్కతాటి మీదకు తెచ్చి టీమ్ స్పిరిట్ నింపుతాడు.

**గెలిస్తే గ్రౌండ్..**

టీమ్ ఏర్పడ్డాక.. సోము, దేబు అండ్ బాదోల్ మళ్లీ మంత్రి మాణిక్‌దాస్ దగ్గరకు వెళ్తారు. ఎట్టి పరిస్థితిల్లో గ్రౌండ్‌ను కమర్షియల్ కాంప్లెక్స్‌కే మార్చాలన్న స్థిరాభిప్రాయం ఉన్న మంత్రి.. తన తరపు టీమ్‌తో బాంబర్స్ టీమ్ తలపడి.. గెలిస్తే గ్రౌండ్ ఇస్తానని.. ఆ మ్యాచ్ కూడా అయిదు రోజుల్లోనే అని తిరకాసు పెట్టాడు. ఖంగు తింటారు ముగ్గురు. ఎలా సాధ్యం? తమ దగ్గరున్న వాళ్లెవరూ ప్రొఫెషనల్స్ కారు. పైగా ఇప్పుడిప్పుడే ఒకళ్లపట్ల ఒకళ్లు పాజిటివ్‌గా ఉంటున్నారు. అయిదు రోజుల ప్రాక్టీస్‌తో వీళ్లతో మ్యాచ్ గెలిచేదేనా? అని నీరసపడిపోతారు. ముందుగా దేబూనే అలర్టై టీమ్‌కు చెప్తాడు మ్యాచ్ గురించి. టీమ్ అంతకన్నా షాక్. బరిలోకి దిగక ముందే బాల్‌ను వదిలేస్తారు. ముందు వాళ్లలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచేలా ఉత్సాహపరుస్తాడు. మొత్తానికి మ్యాచ్‌కు సన్నద్ధం చేస్తాడు. మ్యాచ్ మొదలవుతుంది. అవతలి టీమ్ పక్కా వయోలెంట్ అండ్ అగ్రెసివ్ టీమ్. అయినా గట్టి పోటీ ఇచ్చి ఒక్క గోల్ తేడాతో ఓడిపోతారు 'బాంబర్స్'. మాణిక్‌దాస్ వశమవుతుంది గ్రౌండ్. అయితే మ్యాచ్ ఓడినా చందన్‌నగర్ వాసుల అభిమానాన్ని గెలుస్తుంది బాంబర్స్. విన్ అయిన టీమ్ కంటే బాంబర్స్ టీమే పాపులర్ అవుతుంది. టాక్ ఆఫ్ ది టౌన్‌గా మిగులుతుంది. ఇది మింగుడు పడదు మాణిక్‌దాస్‌కి. ఆ పాపులారిటీని పడగొట్టే పథకం పన్నుతుంటాడు.


**బంగ్లా లీగ్..**

ఈలోపే బంగ్లా లీగ్ మ్యాచ్ వస్తుంది. దాని గురించిన సమాచారం బాదోల్‌కు అందించి.. ఈ అవకాశాన్ని మిస్ చేసుకోవద్దని.. గెలిస్తే.. గ్రౌండ్‌లో కమర్షియల్ కాంప్లెక్స్‌ను ఆపేలా ప్రభుత్వం మీద ప్రెజర్ పెట్టొచ్చనీ చెప్తుంది సంజనా. ఇక ఆ దిశగా జట్టు ప్రాక్టీస్ తీవ్రం చేస్తుంది. రెండు మ్యాచ్‌లు గెలుస్తుంది. ఫైనల్‌కు వెళ్లే అవకాశానికి ఇంకో మ్యాచ్ ఆడాలి. అప్పుడే బాంబర్స్‌టీమ్‌లోని స్ట్రైకర్ ప్లేయర్, లెఫ్ట్ పొలిటీషియన్ కొడుకు అయిన శివ.. వాళ్ల నాన్న చేస్తున్న రైతు ధర్నాలో పాల్గొని పోలీసు తూటాకు నేలకొరుగుతాడు. ఇది ఆ తండ్రికే కాదు.. బాంబర్స్‌కూ అశనిపాతమే.

ఇక్కడితో ఆరు ఎపిసోడ్ల 'బాంబర్స్' ఫస్ట్ సీజన్ ఎండ్ అవుతుంది. అయితే బాంబర్స్ గురించి డాక్యుమెంటరీ తీయడానికి వచ్చిన ఆండీ (సప్నా పబ్బీ) తన డాక్యుమెంటరీ మేకింగ్‌లో భాగంగా ప్రధాన పాత్రలను ఇంటర్వ్యూ చేస్తూ ఈ కథను వివరిస్తుంది. ఇంకో విషయం.. తాగుడుకి బానిసైన దేబూ, డ్రగ్స్‌కి అలవాటు పడ్డ బాదోల్... బాంబర్స్ మళ్లీ జీవం పోసుకోగానే ఆ అలవాట్లకు గుడ్‌బై చెప్పి ఫుట్‌బాల్‌కే అంకితమవుతారు.

కార్ల్‌మార్క్స్ అన్నట్లు ఆటలు ఐక్యతను పెంచుతాయి. ఆర్మీకన్నా ఆటల జట్లు అవసరం. యుద్ధంతో సరిహద్దుల్ని విస్తరించుకుంటామేమో.. ఆటలతో సరిహద్దుకావలనున్న మనసులను గెలుచుకుంటాం.

**– సరస్వతి రమ**




చెట్టు నీడ

# పెద్ద నౌకరు

''నాకు రాజ్యమూ వద్దు, రాజ్యాధికారమూవద్దు. నన్ను పట్టాభిషిక్తుని చేయనక్కర లేదు. నేను ఆచార్యుని చేతిలో కీలుబొమ్మలా వున్నాను.స్వేచ్ఛ లేదు, సుఖంలేదు, స్వంత నిర్ణయం తీసుకోలేను. చివరకు నా వివాహం కూడా ఆచార్యుడి నిర్ణయమే. అందులోనూ ఆయన రాజకీయకోణమే చూస్తున్నారు'' అన్నాడు చంద్రగుప్తుడు వార్తాహరునితో. ఆ వార్త ఆచార్య విష్ణుగుప్తుని చేరింది. ఆచార్యులు చంద్రగుప్తుని వద్దకు




వచ్చి ''నేను విన్నది నిజమేనా?'' అని అడిగారు . ''అవును'' అని చంద్రగుప్తుని సమాధానం .

''ఎందుకు?'' ఆచార్యుని ప్రశ్న .

''నాకు స్వేచ్ఛ లేదు, సుఖం లేదు, చక్రవర్తి సుఖాన్ని కోరకూడదా? నేను మీ చేతిలో జీతం తీసుకుంటున్న పెద్ద నౌకరులా వున్నాను'' అన్నాడు. ''అవును. రాజు తన రాజ్యంలో ప్రజా సేవ చేసే పెద్ద నౌకరే. చక్రవర్తికి సుఖం ఉండదు. ఉండకూడదు. ప్రజాసుఖమే చక్రవర్తి సుఖం. ప్రజాహితమే రాజుకి హితం. నేను నీకు రాజ్యాన్ని అప్పగిస్తానన్నాను గాని, సుఖాన్ని కాదు. దేశంలో ఏ ఒక్కవ్యక్తీ ఆకలితో బాధపడుతున్నా చక్రవర్తికి సుఖమెలా వుంటుంది? సుఖానికి మూలం అర్థం. అర్థ, కామాలు ధర్మం మీద ఆధార పడి ఉంటాయి. అర్థ సంపాదన సక్రమ మార్గంలో ఉండాలి. అక్రమ మార్గమైతే అర్థం అనర్థమౌతుంది'' అంటూ రాజ్య సంక్షేమం, ప్రజల సుఖం కోసం అర్థం ఎంత అవసరమో, అది ఎందుకు ధర్మబద్ధం కావాలో వివరించారు ఆచార్య చాణక్యులు.

చంద్రగుప్తుని చివరి రోజుల్లో దేశంలో కరువు తాండవించింది. ప్రజలు ఆకలికి అలమటించారు. అప్పుడు చంద్రగుప్తుడు ఆహారం కూడా తీసుకోలేదు.

**– విశ్వేశ్వరవర్మ భూపతిరాజు**



## ఈ పాటకు ట్యూన్ తెలుసా?



సందర్భం: నేడు
బాలమురళీకృష్ణ పుట్టినరోజు

**పల్లవి:** నిన్ను విడిసియుండలేనయా... (2)
కైలాసవాసా.... నిన్ను విడిసియుండలేనయా
॥నిన్ను॥

**చరణం:1**
నిన్ను విడిసియుండలేను
కన్నతండ్రివగుటచేత (2)
ఎన్నబోకు నేరములను
సిన్నికొమరుడనయ్యా శివా ॥నిన్ను॥

**చరణం:2**
సర్వమునకు కర్త నీవు సర్వమునకు భోక్త నీవు (2)
సర్వమునకు ఆర్త నీవు పరమపురుషభవా
॥సర్వమునకు॥ ॥నిన్ను॥

**చరణం : 3**
వరదపద్మ ఫాల శంభో... శంభో
వరదపద్మ ఫాల శంభో
బిరుదులన్నీ గలవు నీకు ॥వరద॥
కరుణతోడ బ్రోవకున్న
బిరుదులన్నీ సున్నాలన్నా (2)
॥వరద॥ ॥నిన్ను॥
నిన్ను విడిసియుండలేనయా మహదేవశంభో
నిన్ను విడిసియుండలేనయా కైలాసవాసా
॥నిన్ను॥

తత్త్వాలు ; సంగీతం, గానం:
డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ

కట్‌చేయ్...దాచేయ్...

## కాసుకో సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | 3 | 6 | | 9 | | |
| | | 6 | 9 | | 8 | 7 | 2 | |
| | 7 | | | | 1 | 3 | 6 | |
| | | | 1 | 8 | | 2 | 4 | |
| 1 | | 5 | | | | 6 | | 9 |
| | 2 | 8 | | 9 | 6 | | | |
| | 6 | 9 | 5 | | | | 3 | |
| | 5 | 3 | 8 | | 2 | 1 | | |
| | | 2 | | 3 | 9 | | | |

**నిబంధనలు:** ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 8 | 2 | 6 | 5 | [illegible] | 3 | 4 | 1 |
| 6 | 1 | [illegible] | [illegible] | [illegible] | 3 | [illegible] | 2 | 9 |
| [illegible] | 9 | [illegible] | 4 | [illegible] | 1 | 6 | [illegible] | 7 |
| 9 | [illegible] | [illegible] | 2 | [illegible] | [illegible] | 1 | [illegible] | 4 |
| 4 | 2 | 7 | 3 | 1 | 5 | 8 | [illegible] | 6 |
| 8 | [illegible] | 1 | [illegible] | 6 | [illegible] | 7 | [illegible] | 2 |
| 3 | [illegible] | 8 | 1 | [illegible] | 2 | [illegible] | 6 | [illegible] |
| 2 | 6 | [illegible] | 8 | [illegible] | 7 | [illegible] | 1 | 3 |
| 1 | 4 | 9 | [illegible] | 3 | 6 | 2 | 7 | 8 |



సోమవారం పూరీ... మంగళవారం పూరీ... బుధవారం పూరీ...
గురువారం పూరీ... శుక్రవారం పూరీ... శనివారం పూరీ...
ఆదివారం కూడా పూరీనే...
మీ దగ్గర మరో రెండు వారాలుంటే ఇంకో రెండు పూరీలు...
మిమ్ము కోరి వస్తున్నాయి మొత్తం తొమ్మిది పూరీలు...
మీ బుగ్గలను బూరె బుగ్గలు... కాదు కాదు...
పూరీ బుగ్గలను చేసుకోండి.

# పూరీ కోరి

### దహీ మేథీ పూరీ

**కావలసినవి:** గోధుమ పిండి – ఒకటిన్నర కప్పులు; పెరుగు – 2 టేబుల్ స్పూన్లు; అల్లం + పచ్చి మిర్చి ముద్ద – ఒక టీ స్పూను; ఉప్పు – తగినంత; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా; మెంతి కూర తరుగు – అర కప్పు; కసూరీ మేథీ – ఒక టేబుల్ స్పూను; నీళ్లు – తగినంత.

**తయారీ:** ● పైన చెప్పిన పదార్థాలను (నూనె తప్పించి) ఒక పాత్రలో వేసి పూరీ పిండి మాదిరిగా కలుపుకోవాలి ● అర టేబుల్ స్పూను నూనె వేసి పిండిని మరోమారు కలపాలి ● మూత పెట్టి, పది నిమిషాల పాటు పక్కన ఉంచాలి ● పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి పూరీలుగా ఒత్తుకోవాలి ● స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక, ఒత్తి ఉంచుకున్న పూరీలను అందులో వేసి దోరగా వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.



### టొమాటో పూరీ

**కావలసినవి:** గోధుమ పిండి – ఒక కప్పు; టొమాటోలు – 2; తరిగిన పచ్చి మిర్చి – 3; ఉప్పు – తగినంత; ధనియాల పొడి – ఒక టీ స్పూను; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ:** ● టొమాటోలను శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలు చేయాలి ● టొమాటో ముక్కలకు పచ్చి మిర్చి తరుగు, తగినన్ని నీళ్ల జత చేసి మిక్సీలో వేసి మెత్తగా చేసి, వడకట్టాలి ● ఒక పాత్రలో గోధుమ పిండి, ఉప్పు, టొమాటో రసం, ధనియాల పొడి వేసి పూరీ పిండిలా కలపాలి ● చిన్న చిన్న ఉండలు చేసి పక్కన ఉంచాలి ● పూరీలా ఒత్తాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఒత్తి ఉంచుకున్న పూరీలను అందులో వేసి దోరగా వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.



### నమ్‌కీన్ తిల్ పూరీ

**కావలసినవి:** గోధుమ పిండి – ఒక కప్పు; నువ్వులు – 2 టేబుల్ స్పూన్లు; ఉప్పు – పావు టీ స్పూను; నూనె – ఒక టేబుల్ స్పూను + డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ:** ● ఒక పాత్రలో గోధుమ పిండి, నువ్వులు, ఉప్పు, కొద్దిగా నూనె వేసి బాగా కలపాలి ● గోరు వెచ్చని నీళ్లు జత చేసి పూరీ పిండిలా కలుపుకోవాలి ● చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి ● పూరీలా ఒత్తుకుని పక్కన ఉంచుకోవాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఒత్తి ఉంచుకున్న పూరీలను నూనెలో వేసి దోరగా వేయించి టవల్ మీదకు తీసుకోవాలి.



### బనానా పూరీ

**కావలసినవి:**
అరటిపండు గుజ్జు – అర కప్పు;
పంచదార – అర కప్పు;
బాదం పప్పుల పొడి – 3 టేబుల్ స్పూన్లు; బటర్ – ఒక టేబుల్ స్పూను; ఉప్పు – చిటికెడు ; ఏలకుల పొడి – పావు టీ స్పూను; గోధుమ పిండి – ముప్పావు కప్పు; మైదా పిండి – ముప్పావు కప్పు; కరిగించిన నెయ్యి – ఒక టేబుల్ స్పూను; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ:**
● ఒక పాత్రలో అరటి పండు గుజ్జు, పంచదార, బాదం పప్పుల పొడి, బటర్, ఉప్పు, ఏలకుల పొడి వేసి బాగా కలపాలి ● గోధుమ పిండి, మైదా పిండి జత చేసి చేతితో మెత్తగా కలిపి మూత పెట్టి, రెండు గంటలపాటు పక్కన ఉంచాలి ● చేతికి నూనె లేదా నెయ్యి పూసుకుని కలిపి ఉంచుకున్న పిండిని చిన్న చిన్న ఉండలు చేయాలి ● ఒక్కో ఉండను పూరీలా గుండ్రంగా ఒత్తాలి ● స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక, వేయించి ఉంచుకున్న పూరీలను ఒక్కొక్కటిగా నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.



### తీపి గుమ్మడి పూరీ

**కావలసినవి:**
గోధుమ పిండి – 2 కప్పులు; ఇంగువ – పావు టీ స్పూను; తీపి గుమ్మడికాయ తురుము – ఒక కప్పు; బొంబాయి రవ్వ – పావు కప్పు; కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లు; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా; పచ్చి మిర్చి ముద్ద – ఒక టీ స్పూను; ధనియాల పొడి – అర టీ స్పూను; పసుపు – పావు టీ స్పూను; మిరప కారం – అర టీ స్పూను; ఉప్పు – తగినంత

**తయారీ:**
● ఒక పాత్రలో గోధుమ పిండి, తగినంత ఉప్పు, మిరప కారం, పసుపు, ధనియాల పొడి, ఇంగువ, పచ్చి మిర్చి పేస్ట్ వేసి బాగా కలపాలి ● కొత్తిమీర తరుగు, బొంబాయి రవ్వ, గుమ్మడి కాయ తురుము, కొద్దిగా నూనె జతచేసి మరోమారు కలపాలి ● తగినన్ని నీళ్లు జతచేసి పూరీ పిండి మాదిరిగా కలిపి, మూత ఉంచి సుమారు గంట సేపు పక్కన ఉంచాలి ● చేతికి నూనె పూసుకుని పిండిని చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి ● పూరీలా ఒత్తుకోవాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఒక్కో పూరీని అందులో వేసి దోరగా వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి ● గుమ్మడి గింజలతో అలంకరించి, అందిస్తే రుచిగా ఉంటాయి.

– నిర్వహణ:
డా. వైజయంతి పురాణపండ

## రాశి ఫలాలు (సౌరమానం)



జన్మనక్షత్రం తెలియదా? నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా? మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (జులై 6 నుంచి 12 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

### మేషం (మార్చి 21 - ఏప్రిల్ 19)

దానికోసం ఏమాత్రమూ వెంపర్లాడటం, ఏదోవిధంగా సంపాదించెయ్యాలన్న తపన, పట్టుదల అనేవి ఏమాత్రమూ లేకుండానూ ధర్మబద్ధంగానూ ధనం దానంతట అదే వచ్చేస్తుంది. అకస్మాత్తుగా ధరల పెంపుదలా జీతాల పెరుగుదలా కొన్ని వస్తువుల అమ్మకాలు పెరగడం వంటి వాటి కారణంగా వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో సంపాదన బాగా ఉంటుంది. ఇది కేవలం ధర్మబద్ధ సంపాదన కావడమనేది నిజంగా సంతోషించదగిన విషయం. అనుసరించ వలసిన అంశం కూడా.

ఇలా ఆర్థికంగా ఎదిగిన కారణంగా దాన్ని సద్వినియోగం చేసేందుకై పొలాలూ స్థలాలూ ఇళ్లూ వాహనాలూ అంటూ అనేక ప్రాంతాలు తిరిగే అవకాశముంది. బంగారం వెండీ మొదలైన లోహాల మీదికి దృష్టి పోక పోవచ్చుగాని భూ గృహాల మీద ఇష్టం మరింతగా ఉండచ్చు.

అయితే బంధువుల నుండి కొనుక్కోవడంలో కొన్ని మొహమాటాలకి సంబంధించిన ఇబ్బందులు (పత్రాలు సరిగా లేకపోయినా ఫరవాలేదనుకుంటూ కొనుక్కోదలచడం వంటివి) ఉండచ్చు కాబట్టి వీలైనంత వరకూ మానుకోవడం మంచిది. లేదా వ్యవహార రీత్యా కచ్చితంగా ఉండడం మంచిది.

మరో అదృష్టకరమైన అంశమేమిటంటే నిరుద్యోగులకు ఏదో తీరు ఉద్యోగం వ్యాపారం వంటి ఉపాధి లభించే అవకాశం ఉంది కూడా. ఒక్కసారిగా ధనాన్ని సంపాదించెయ్యాలనే అత్యాశ వచ్చే ఆలోచనని మాత్రం విరమించుకోవాల్సిందే. వయసు పెరిగిన కారణంగా కూడా ఈ అత్యాశ ఆలోచన కలగవచ్చు. మంచిది కాదు.

**లౌకిక పరిహారం:** మొహమాటం వద్దు వ్యవహార విషయంలో.
**అలౌకిక పరిహారం:** ఆదిత్య హృదయ స్తోత్రం మంచిది.

### మిథునం (మే 21 - జూన్ 20)

మంచి తెలివితేటలనీ దాంతోపాటు ఆరోగ్యాన్నీ ఇచ్చే రవి అర్ధశుభునిగా ఉన్న కారణంగా మీకు మీరుగా ఏ విషయంలోనూ ఓ నిర్ణయాన్ని తీసేసుకోకండి. ఎవరైనా అనుభవజ్ఞులైన పెద్దల్ని సంప్రదించి ఆ మీదటే ఓ నిర్ణయానికి రావడం మంచిది.

ఇక ఆరోగ్య విషయానికొస్తే సకాల భోజనం సకాల నిద్రా అవసరమని గుర్తించండి. ఎంత ఉద్యోగాన్ని చేస్తున్నప్పటికీ ఇది శరీరమే కాబట్టి కొన్ని గంటలపాటు చేసిన పనికి అలిసిపోక తప్పదు. ఆ కారణంగా కేవలం పనిమీద ధ్యాసా పై అధికారుల మెప్పూ మాత్రమే ముఖ్యమనుకుంటూ మరింత శ్రమకి శరీరాన్ని గురి చేయకండి. సరైన సమయంలో శరీరం ఈ శ్రమభారాన్ని మోయలేక మొండికేస్తే పనులన్నీ నిలిచిపోయే ప్రమాదముంది.

సంగీతంలో వినోద కార్యక్రమాల్లో లేదా సాహిత్య రంగంలో గాని ఓ స్థాయి మీకున్నట్లయితే ప్రచారం ద్వారా మరింత ఎత్తుకెదిగే అవకాశముంది కాబట్టి తప్పక ప్రయత్నాలని ప్రారంభించండి. ప్రతిభ లేని పక్షంలో ప్రయత్నాన్ని గాని చేసినట్లయితే సమయం ధనం అనే రెండూ కూడా వ్యర్థమవుతాయి.

న్యాయస్థానంలో ఏదైనా తీర్పు రాకుండా గాని ఉన్నట్లయితే వాటిలో అనుకూలపు తీర్పు రాకపోవచ్చుననే ఆలోచనతో ఉండడం మంచిది. అయితే వ్యతిరేకపు తీర్పు ప్రభావం మీ మీద ఉండే అవకాశం ఉండదు– దానిక్కారణం మీరు వెంటనే ఈ తీర్పుని సవాలు చేస్తూ మరో న్యాయస్థానాన్ని ఆశ్రయించడమే.

ప్రస్తుతం వేటినైనా కర్మాగారాలు గాని గృహాలు గాని లేదా ఇతరమైన కట్టడాలు గాని నిర్మాణ దశలో ఉంటే మరింత నిదానంగా నడుస్తాయి లేదా ఆగిపోవచ్చు కూడా. ముందుకి ముందే ఉత్సాహ ప్రదర్శన కోసం నిరుత్సాహకరంగా ఉండకపోవడం కోసం ఇలా చెప్పడం జరుగుతోంది.

**లౌకిక పరిహారం:** న్యాయస్థానపు తీర్పు సంతానపు ఎదుగుదల గురించి ఆలోచించండి.
**అలౌకిక పరిహారం:** శివాభిషేకం మంచిది.

### సింహం (జూలై 23 - ఆగస్ట్ 22)

పని చేయాలని అనుకునేసరికి ఎన్నో చిక్కులూ ఇబ్బందులూ ఉన్నాయని అనిపిస్తుంది. అనిపించడమే కాదు ఆ విషయం నిజం కూడా. అయినా మీరంటూ ఓ ప్రయత్నాన్ని గాని చేసినట్లయితే మీరెలా పని ముగిస్తే బాగుంటుందని భావిస్తారో సరిగ్గా అలాగే ఆ పని ముగుస్తుందనేది యథార్థం. కాబట్టి ధైర్యంగా పనిలోకి దిగండి. వెనకబాటుతనం వద్దు.

యంత్రరంగం కార్మికవృత్తిలో ఉన్నవాళ్లు కొన్ని సంవత్సరాలుగా అదే పనిని చేస్తూ ఎంతో అలవోకగా పనిని చేస్తూ అడిగేవాళ్లే అయినా తగిన భద్రత జాగ్రత్తలని తీసుకోని పక్షంలో కొంత వ్యతిరేక ఫలితం గోచరిస్తోంది కాబట్టి, కొత్తగా ఈ పనిలో చేరినప్పుడు మీరెంత శ్రద్ధ జాగ్రత్తలతో ఉన్నారో అవే శ్రద్ధా జాగ్రత్తలని పాటించడం అత్యవసరం.

కుడిచేతితో సొమ్ము వస్తూనే ఉంటుంది. అయితే ఎడమచేతితో అలా ఖర్చు కూడా అదే స్థాయిలో అయిపోతూ ఉంటుంది. అలాగని దుర్వినియోగం వ్యర్థమైన వ్యయం. అప్పులిచ్చెయ్యడం... ఇలా వెళ్లిపోదు సొమ్ము. శాస్త్ర పరిభాషలో దీన్నే సత్వ్యయం అంటారు. అలాగే ఖర్చవుతుంది కాబట్టి కొత్త వస్తువుల కొనుగోళ్లూ ఇతరాలూ మనసులోగాని ఉంటే వాటిని తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం ఉత్తమం.

దూరభార ప్రయాణమొకటి దాదాపు కంఠం మీదికి వచ్చి వెళ్లి తీరాల్సిన పరిస్థితికి వచ్చి ఉండచ్చు. మళ్లీ అదే ప్రయాణం ఆగిపోయుండచ్చు. ఆ కారణంగా చెప్పలేనంతటి ఆనందం మీకు కలిగి ఉండచ్చు. అయితే అదే ప్రయాణం మీకు తప్పనిసరి అయ్యే అవకాశముంది కాబట్టి శారీరకంగా మానసికంగా ఆర్థికంగా కూడా సిద్ధపడి ఉండండి. స్నేహ బాంధవ సంబంధాలని పెంచే ప్రయాణమే తప్ప ఆర్థిక ప్రయోజనాన్ని కల్గించే ప్రయాణం మాత్రం కాదిది.

**లౌకిక పరిహారం:** తప్పక అడ్డంకి వస్తుంది. అయినా ఎదుర్కోగలననే ధైర్యంతో ఉండండి.
**అలౌకిక పరిహారం:** కుంకుమ జలంతో శ్రీహరికి అభిషేకాన్ని చేయండి.

### వృషభం (ఏప్రిల్ 20 - మే 20)

ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న పదవీ ఉన్నతి (ప్రమోషన్) తప్పక వచ్చే అవకాశముంది. అయితే ఓ విషయాన్ని ఈ సందర్భంగా ఆలోచించుకోవాలి. మీతోపాటు ఎదురు చూసిన మరికొందరు ఈ పదవీ ఉన్నతి తమకి కూడా రాని కారణంగా అసూయతో ఉంటారు. కాబట్టి వాళ్లు మానసికమైన భేదంతో– ఈ పదవీ ఉన్నతి అన్యాయమంటూనో మరో తీరుగానో మిమ్మల్ని తక్కువ చేస్తూ మాట్లాడినా మౌనంగా మీరు ఉండడం మంచిది తప్ప వాదానికి దిగకండి. అలాగని వాళ్లు ఏమేమి అన్నారో వాటిని పై అధికారికి చేరవేయకండి. కుటుంబంలో మంచి ఐకమత్యం ఉన్న కారణంగా మనసంతా పరమానందకరంగా ఉంటుంది. వృత్తి ఉద్యోగ వ్యాపారాలకి సంబంధించిన కొత్త కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది కూడా. సంతానం కూడా మాటలో నడిచేవాళ్లు అయిన కారణంగా ప్రస్తుతానికి ఏ తీరు సమస్యా లేదు. అష్టమంలో శని ఉన్నప్పటికీ హాని చేసే ఉద్దేశ్యంలో ఉండడు. పైగా రవి కుజ గురు శుక్రులు అనుకూలతతో ఉన్న కారణంగా సౌఖ్యం అనిపిస్తుంటుంది.

వ్యసనంగాని ఉండి ఉన్నట్లయితే మానుకోవడం తప్పనిసరి. అంతేగాక వ్యసనపరులతో గాని స్నేహం ఉన్నట్లయితే వాళ్లని దూరంగా ఉంచడం మంచిది. ప్రదేశం మారి వ్యసనాన్ని కొనసాగించడం మరింత కష్టాన్ని తెచ్చిపెడుతుంది. దానధర్మాల మీదికి దృష్టి వెళ్తుంది. ఆ కారణంగా తీర్థయాత్రలూ పుణ్య నదీ స్నానాలూ చేస్తారు. ధనం ఉన్న కారణంగానూ మరింత వస్తున్న కారణంగానూ అర్హులైనవారికి దానం చేయాలనే ఊహలు కూడా వస్తాయి.

సంఘంలో ఓ మంచిపేరూ ప్రతిష్ఠ లభించే అవకాశముంది కాబట్టి చేయరాని పనుల్లో వేలు పెట్టడం, ఇతరుల వ్యవహారాల్లో తలదూర్చడం, వాగ్వివాదాలవైపు వెళ్తూండడం సరికాదు.

**లౌకిక పరిహారం:** పదవీ ఉన్నతికి అవకాశముంది. అహంకరించకండి.
**అలౌకిక పరిహారం:** దుర్గాదేవీ స్తోత్రం మంచిది.

### కర్కాటకం (జూన్ 21 - జూలై 22)

ఏనుగులన్నీ గజశాలలనుండి తప్పించుకుపోతూంటే సంచిలో నుండి జారిపోతున్న ఆవాల గురించి ఆలోచించాడని సామెత. అలాగే మీరు కూడా సకాలంలో స్పందించని కారణంగా మీరు ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులో మరేమో మొదలైన వాటిమీద వడ్డీ బాగా చెల్లించవలసిన అవసరం ఏర్పడుతుంది. కుటుంబ సభ్యుల సహకారం అంతంత మాత్రంగానూ, అప్పుడప్పుడు మాత్రమే ఉంటూండే కారణంగానూ మానసికంగా కొంత నిరుత్సాహం అనిపించవచ్చు ప్రతి విషయంలోనూ. అయితే ఏ పనిని చేయబోయినా ప్రస్తుత దశకి అనుగుణంగా భార్యకీ సంతానానికీ ముందుగా చెప్పి చేయడం ఎంతైనా అవసరం. గురు శుక్ర శని కేతువులు శుభులుగా ఉన్న కారణంగా ఏ విధమైన ప్రతికూల ఫలితాలూ బయటివారినుండి ఉండవు– వచ్చే అవకాశం కూడా లేదు. అయితే ఉండేదల్లా అనవసర వ్యయం, నిష్కారణ జాప్యమూ మాత్రమే. దీని నివారణ కోసం మీరు ఇతరుల పనుల్లో మరింత శ్రద్ధని పెట్టకుండా ఉంటే సరి. తప్పనిసరిగా ఓ ఆర్థిక విషయంలో మీరు మధ్యవర్తిత్వాన్ని వహించవలసి రావచ్చు. ప్రస్తుతం నేను సహకరించలేననే విషయాన్ని నిష్కర్షగా చెప్పేయడం అవసరం.

వ్యాపారమేగాని మీరు చేస్తూ ఉన్నట్లయితే వ్యాపారంలో భాగస్వాములతో చక్కటి స్నేహభావంతోనే ఉండండి తప్ప అనుమాన దృక్పథంతో అసలుండద్దు. ఎవరినైనా భాగస్వాముల్ని గురించి ఏవైనా చాడీలు చేరవేయబోతే– మాటకి నిలబడగలవా. ఆ చెప్పిన వానితో అడగమంటావా? అని ఈ తీరుగా అడగండి. కేవలం మీకూ మీ భాగస్వాములకీ మధ్య ఆంతరంగిక భేదాన్ని కావాలని ఏర్పాటు చేయాలనే భావంతో చేస్తున్న పనే ఇదంతా. మీరు గట్టిగా ఉన్నారని తెలిసిన పక్షంలో ఇలాంటివాళ్లు మీ దగ్గరకి చేరరు సరికదా మీ భాగస్వాములు కూడా మీ గురించి ఆనందపడతారు.

**లౌకిక పరిహారం:** కుటుంబ సభ్యులతో ఎక్కువసేపు గడుపుతూ ఉండండి.
**అలౌకిక పరిహారం:** ఆంజనేయుని ద్వాదశ నామాలనీ పఠిస్తూ ఉండండి.

### కన్య (ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

ఎంత సమర్థతతో మీరు అన్ని పనుల్నీ నిర్వహించుకుపోతున్నా ఎందుకో తెలియని అడ్డంకులూ ఏవేవో అనవసరమైన నిందలూ నిష్కారణమైన సమస్యలూ రావచ్చు. చెరువులో దిగి నడిచి అవతలి ఒడ్డున ఉన్న ఊరికి వెళ్లాల్సి వచ్చినప్పుడు ఎలా ముందుకి ముందే అన్ని జాగ్రత్తలనీ తీసుకుని తగినంత భద్రతని పాటిస్తూ వెళ్తామో అలాగే మీరూ సిద్ధంగా ఉండండి. ఆనందించదగిన అంశమేమంటే మీకు ఏ తీరు వ్యతిరేక ఫలితమూ రాదు. అంతా సవ్యంగానే సాగిపోతుంది చివరి వరకూ.

దురదృష్టవశాత్తూ ఏదైనా ఓ వ్యవహారం చినుకు చినుకు గాలివానగా మారి న్యాయస్థానం వరకూ వెళ్లి ఉన్నట్లయితే ప్రస్తుత దశలో దాని గురించిన అనుకూలపు తీర్పు రాకపోవచ్చు. అంతమాత్రాన నిరాశ పడవలసిన అవసరం లేదు. తప్పక పై న్యాయస్థానానికి మనవి చేసుకుని విజయాన్ని పొందగలిగే అవకాశముంది. ఆ మనవికి కావలసిన వెసులుబాటుని న్యాయస్థానమే ఇస్తుంది కూడా. వాహనం పని చేస్తూనే ఉంది కదాని అలా పని చేయిస్తూ చేయిస్తూ ఉన్న పక్షంలో ఎలా ఒక్కసారి అనుకోకుండా మొరాయిస్తుందో సరిగ్గా అలాగే వేళాపాళా లేకుండా ఇంత అంత అనకుండా శరీరాన్ని మీరు శ్రమింపజేస్తున్న కారణంగా ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉండచ్చు– ఔషధ సేవ తప్పకపోవచ్చు కూడా. సంస్కృతంలో ఓ మాట ఉంది– శరీరం బాగున్న దశలోనే ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ ఉండడం సరైన పని తప్ప, మూల పడ్డాక వైద్యం చేయించుకోవడమనేది చిల్లుపడిన సంచి నుండి బియ్యం జారిపోతుంటే సంచి నిండుగా ఉండేందుకు పైనుండి బియ్యాన్ని పోసి పూరిస్తున్నట్లే– అని. గమనించుకోండి. తలిదండ్రుల్ని చూడ్డం కోసమో లేక ఆస్తుల పరిరక్షణ నిమిత్తమో ఓసారి స్వస్థలానికి వెళ్లొచ్చే అవకాశముంది. అదీగాక దానధర్మాల దృష్టితోపాటు తీర్థయాత్రలూ పుణ్యనదీస్నానాలూ చేసే అవకాశమూ ఉంది.

**లౌకిక పరిహారం:** తక్కువ మాట్లాడుతూ ఎక్కువ ఆలోచనని చేస్తూ ఉండండి.
**అలౌకిక పరిహారం:** శంకరునికి మారేడు పత్రాలు ముంచిన నీటితో అభిషేకం చేయండి.

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
6-7-2019

# దాల్ పూరీ



**కావలసినవి:** పెసర పప్పు – 100 గ్రా.; మైదా పిండి – అర కిలో; మిరప కారం – ఒక టీ స్పూను; గరం మసాలా పొడి – ఒక టీ స్పూను; వెల్లుల్లి రెబ్బలు – 2; తరిగిన పచ్చి మిర్చి – 2; నెయ్యి – ఒక టీ స్పూను; ధనియాల పొడి – ఒక టీ స్పూను; ఉల్లి తరుగు – అర కప్పు; ఉప్పు – 2 టీ స్పూన్లు; నూనె – డీప్ ఫ్రై సరిపడా.

**తయారీ:** ● పెసర పప్పును మూడు గంటల పాటు నానబెట్టాక, నీళ్లు ఒంపేయాలి ● ఒక పాత్రలో కప్పుడు నీళ్లు, పెసర పప్పు వేసి మూత పెట్టి, స్టౌ మీద ఉంచి ఉడికించి (మరీ మెత్తగా ఉడికించకూడదు) దించి నీరు ఒంపేయాలి ● ఒక పెద్ద పాత్రలో పెసర పప్పు, మిరప కారం, ధనియాల పొడి, గరం మసాలా పొడి, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చి తరుగు, ఉల్లి తరుగు వేసి కలిపి, మిక్సీలో వేసి మెత్తగా చేసి, ఒక పాత్రలోకి తీసుకోవాలి ● మైదా పిండి జత చేసి పూరీ పిండిలా కలపాలి ● కొద్దిగా నెయ్యి జత చేసి మరోమారు బాగా కలపాలి ● చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి ● ఒక్కో ఉండను పూరీలా ఒత్తుకోవాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఒత్తి ఉంచుకున్న పూరీలను నూనెలో వేసి, బంగారు రంగులోకి వచ్చేవరకు రెండువైపులా వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.

# మిరియాలు జీలకర్ర పూరీ



**కావలసినవి:** గోధుమ పిండి – ఒక కప్పు; మిరియాల పొడి – ఒక టీ స్పూను; జీలకర్ర – ఒక టీ స్పూను; నెయ్యి – ఒక టేబుల్ స్పూను; ఉప్పు – తగినంత; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ:** ● ఒక పాత్రలో గోధుమ పిండి, మిరియాల పొడి, జీలకర్ర, నెయ్యి, ఉప్పు వేసి బాగా కలపాలి ● తగినన్ని నీళ్లు జత చేసి పూరీ పిండిలా కలపాలి ● చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి ● పూరీలుగా ఒత్తి పక్కన ఉంచాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఒక్కో పూరీని అందులో వేసి దోరగా వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.

# బీట్‌రూట్ పూరీ



**కావలసినవి:** బీట్ రూట్ – 1; గోధుమ పిండి – ఒక కప్పు; మిరప కారం – ఒక టీ స్పూను; ఉప్పు – తగినంత; ధనియాల పొడి – పావు టీ స్పూను; జీలకర్ర పొడి – పావు టీ స్పూను; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ:** ● బీట్ రూట్ పైన చెక్కు తీసి సన్నగా తురమాలి ● బాణలిలో నూనె వేసి కాగాక బీట్ రూట్ వేసి పచ్చి వాసన పోయే వరకు దోరగా వేయించాలి ● పాత్రలో గోధుమ పిండి, వేయించిన బీట్ రూట్ తురుము, మిరప కారం, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి కలపాలి ● తగినన్ని నీళ్లు జత చేసి పూరీ పిండిలా కలుపుకోవాలి ● చిన్న చిన్న ఉండలు చేసి, పూరీలా ఒత్తి పక్కన ఉంచాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఒక్కో పూరీని వేసి దోరగా వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.

# మసాలా పూరీ



**కావలసినవి:** గోధుమ పిండి – ఒక కప్పు; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా; ఉడికించిన బంగాళదుంపలు – 2; ఉప్పు – తగినంత; జీలకర్ర పొడి – పావు టీ స్పూను; ధనియాల పొడి – అర టీ స్పూను; కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లు; మిరప కారం – ఒక టీ స్పూను; పసుపు – పావు టీ స్పూను; వాము – పావు టీ స్పూను; బొంబాయి రవ్వ – రెండు టీ స్పూన్లు; నీళ్లు – తగినన్ని.

**తయారీ:** ● ఒక పాత్రలో గోధుమపిండి, ఉప్పు, మిరపకారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, వాము, కొత్తిమీర తరుగు, బొంబాయి రవ్వ వేసి బాగా కలపాలి ● ఉడికించిన బంగాళదుంపను పిండిలోకి తురమాలి ● ఈ మిశ్రమాన్ని బాగా కలపాలి ● అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు జత చేసి పూరీ పిండి మాదిరిగా కలుపుకోవాలి ● పైన నూనె వేసి మరోమారు కలిపి మూత ఉంచి, అరగంటసేపు నాననివ్వాలి ● చేతికి నూనె పూసుకుని, పిండిని ఉండలుగా చేసుకోవాలి ● పూరీ మాదిరిగా ఒత్తాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఒక్కో పూరీని వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి.

ఫుడ్ ప్రింట్స్

# కింగ్ వడా పావ్




మెక్ డొనాల్డ్, డొమినోస్...
అమెరికా టు ఇండియా...
అబ్బో... అంటూ లొట్టలేస్తున్న శబ్దాలు వినిపించాయి.
ఆ శబ్దాలు ధీరజ్‌కి కూడా వినిపించాయి.
తను కూడా లొట్టలు వేయించాలనుకున్నాడు...
తన మెదడుకు పదును పెట్టాడు.
ముంబైలోని వడాపావ్ పరిమాణం పెంచాడు.
జంబో కింగ్‌ను ప్రారంభించాడు.
అందరినీ ఆకట్టుకున్నాడు.
ముంబైకి చెందిన ధీరజ్ గుప్తా...
అతడు తన విజయం కోసం వేసిన అడుగులే ఈ నాటి ఫుడ్ ప్రింట్స్...

రెండు దశాబ్దాల క్రితం అంటే 1998లో ముంబైలో ఎంబిఏ పూర్తి చేసిన ధీరజ్ గుప్తా సొంతంగా ఒక వ్యాపార సంస్థ స్థాపించాలనుకున్నాడు. ముందుగా స్వీట్స్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పెట్టాలనుకున్నాడు. అందుకోసం చాలా కృషి చేశాడు. క్రమంగా తగ్గ ఫలితం లభించలేదు. రెండు సంవత్సరాల కాలంలో గుప్తా సుమారు 50 లక్షల సొమ్ము పోగొట్టుకున్నాడు. దురదృష్టమేమిటంటే, [illegible] పెట్టుబడిగా పెట్టిన సొమ్ము అది. స్వీట్స్ వ్యాపారం గుప్తా జీవితంలో తీపి జ్ఞాపకాలను కాదు, పచ్చి వగరు చేదులను కలగలిపిన అనుభవాలను మిగిల్చింది.

**కొత్త రుచులు...**

ప్రతి పరాజయం విజయానికి మెట్టు కావాలనుకున్నాడు. ఈ రెండు సంవత్సరాల కాలం తన దృష్టిని మెక్‌డొనాల్డ్, డొమినోస్ సంస్థలు అమ్మే పిజ్జాలు, బర్గర్ల మీద కేంద్రీకరించాడు. ఇప్పుడు అందరికీ కొత్త రుచుల మీద మనసు మళ్లించడం అర్థం చేసుకున్నాడు. తన స్వీట్స్ బిజినెస్‌కు స్వస్తి పలికి, కొత్త రుచుల బాటలో అడుగులు ప్రారంభించాడు. విదేశాల నుంచి దిగుమతైన బర్గర్లు, పిజ్జాలకు బదులుగా స్థానిక వడాపావ్‌ను పాపులర్ చేయాలనుకున్నాడు. అప్పటికే మహారాష్ట్ర వీధులలో బాగా పాపులర్ అయిన వడాపావ్‌ను వీధినుంచి స్టార్ స్థాయికి తీసుకురావాలనుకున్నాడు. తన ఖరీదైన ఆలోచనను ఆచరణలో పెట్టడానికి రెండు లక్షల రూపాయలు అప్పు చేసి, తన వడాపావ్‌కు 'జంబో కింగ్' అని పేరు పెట్టాడు. ఆ పేరున రిటైల్ చైన్ మార్కెట్ ప్రారంభించాడు.



నాణ్యతప్రమాణాలు పాటిస్తున్నారా లేదా, వినియోగదారులు తృప్తిగా ఉన్నారా లేదా అనే అంశం మీద ఆడిట్ చేస్తుంటాను. ఇందుకోసం కొందరు యువకులను నియోగించాను. వారు ఒక సాధారణ కస్టమర్‌లాగ స్టాల్‌కి వెళ్లి, పరీక్షిస్తుంటారు. ఇలా చేయడానికి ఒక్కో స్టోర్‌కి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే ఖర్చవుతుంది. ఏ స్టోర్‌కి సంబంధించి నెగిటివ్ రిపోర్టు వచ్చినా, ఆ స్టోర్ మీద తగు చర్యలు తీసుకుంటాను. 100వ ఔట్‌లెట్ ప్రారంభించేనాటికి మా టర్నోవర్ 50 కోట్లకు ఎదగాలని కోరుకుంటున్నాను.

**- ధీరజ్ గుప్తా,** జంబో కింగ్, ముంబై



**లాభాలతో ప్రారంభం...**

ముంబై మలాడ్ రైల్వే స్టేషన్ సమీపంలో 200 చదరపు అడుగుల స్థలంలో 2001, ఆగస్టు 23న మొట్టమొదటి జంబో కింగ్ ఔట్‌లెట్ ప్రారంభమైంది. వడపావ్ సైజును 20 శాతం పెంచి, కంటికి ఇంపుగా కనిపించేలా తయారుచేసి, అమ్మకానికి సిద్ధం చేశాడు. ధీరజ్ గుప్తా ఆలోచన, శ్రమలకు ఫలితంగా మొట్టమొదటి రోజునే ఐదు వేల రూపాయల సరుకు అమ్మగలిగాడు. ఆ సంవత్సరం 40 లక్షల లాభం సంపాదించినా, మరో ఔట్‌లెట్ ప్రారంభించడానికి రెండు సంవత్సరాలు పట్టింది. 2003లో మరో ఔట్‌లెట్ ప్రారంభమై, 2005 నాటికి ఐదు ఔట్‌లెట్‌ల స్థాయికి ఎదిగింది. మరింత ఎదగాలనుకున్నాడు. పరిశుభ్రత, ప్యాకింగ్ విషయాలలో జాగ్రత్త వహించాడు. జంబో కింగ్‌కు వచ్చి వడాపావ్ తిన్న వారంతా వాహ్! క్యా టేస్ట్ హై!! అంటూ ఇరుగుపొరుగువారిని కూడా రుచి చూసేలా చేశారు. పైసా ఖర్చు లేకుండా జంబో కింగ్‌కి ప్రచారం వచ్చేసింది.

**వారిని చూసి...**

2006 నాటికి 100 మెక్‌డొనాల్డ్ స్టోర్లు దేశవ్యాప్తంగా విస్తరించడం చూసిన ధీరజ్ గుప్తా తాను కూడా ముంబై నుంచి బయటకు అడుగులు వేయాలనుకున్నాడు. తన కల సాకారం కావడానికి చాలా కాలం పట్టింది. 2007 నాటికి తన కల ఫలించింది. ఒక మల్టీ నేషనల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ జంబో కింగ్‌ను మార్కెటింగ్ చేయడానికి అంగీకరించింది. దాంతో గుప్తాకు బాలారిష్టాలన్నీ తొలగినట్లయింది. అన్ని నగరాలకు జంబో కింగ్ ఫ్రాంచైజ్ ఇచ్చేశారు గుప్తా.

ఇప్పుడు జంబో కింగ్ 12 మహానగరాలకు వ్యాపించింది. వంద స్టోర్లు తెరుచుకున్నాయి. మరిన్ని నగరాలకు విస్తరించడానికి సన్నద్ధమవుతున్నారు గుప్తా. వడ పావ్ స్టాల్స్‌ని ఏటిఎంలలాగ దేశమంతా అందుబాటులోకి తీసుకు రావడమే గుప్తా కోరిక. ప్రతి ఫ్రాంచైజ్ ఓనర్ ఒక పెద్ద వ్యాపారవేత్త అవుతున్నాడు. ప్రతి స్టోర్ విజయవంతంగా నడుస్తోంది. అందువల్ల జంబో కింగ్ కూడా వృద్ధిలోకి వస్తోంది. లాభాలతో ప్రయాణిస్తున్న జంబో కింగ్ ఇప్పుడు ఏడాదికి 35 శాతం నికర లాభంతో నడుస్తోంది. సైజులో మార్పు తెచ్చాడు. తన జీవితాన్నే మార్చేసుకున్నాడు ధీరజ్ గుప్తా.

పరి పరిశోధన

# అత్యంత అరుదైన రక్తవర్గం బాంబే బ్లడ్ గ్రూప్

ఈ మధ్యనే మైన్మార్‌లో ఒక మహిళ గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. అయితే ఆమెది బాంబే బ్లడ్ గ్రూప్ కావడంతో ఆ దేశంలో ఎక్కడా ఆ గ్రూపు రక్తం దొరకలేదు. దీంతో ఆమె కోసం రెండు యూనిట్ల బాంబే బ్లడ్ గ్రూప్ రక్తాన్ని భారత్ నుంచి మైన్మార్ పంపించారు. ఆ దేశంలో రక్తం దొరక్కపోవడంతో మైన్మార్‌లోని యాంగూన్ ఆస్పత్రి డాక్టర్లు భారత్‌లో ఉన్న సంకల్ప్ ఇండియా సంస్థను సంప్రదించారు. ఈ ఫౌండేషన్ బాంబే బ్లడ్ ఉన్న బ్లడ్ బ్యాంకులు, డోనర్స్‌ను రక్తం అవసరమైన వారు సంప్రదించేలా చేస్తుంది. bombaybloodgroup.org వెబ్‌సైట్ ద్వారా వారికి రక్తం అందేలా చూస్తుంది. మైన్మార్ కేసులో ఫౌండేషన్ కర్ణాటకలోని దావణగెరెలో ఉన్న బ్లడ్ బ్యాంకును సంప్రదించడంతో వారి పని సులువైంది.


**అరుదుగా...**

సాధారణంగా రక్తం అవసరమైతే బ్లడ్ బ్యాంకులను సంప్రదిస్తారు. లేదా చుట్టుపక్కల ఎవరైనా డోనర్ ఉంటే వారి నుంచి తీసుకుంటారు. కానీ 'బాంబే' బ్లడ్ గ్రూప్ విషయంలో మాత్రం కష్టం. ఎందుకంటే భారతదేశంలో సుమారు 10 వేల మందిలో ఒకరు మాత్రమే ఈ బ్లడ్ గ్రూప్ కలిగినవారు ఉన్నారట. 'ఈ గ్రూప్ వాళ్లను వెతకడం చాలా కష్టం. సాధారణ పరీక్షల వల్ల బాంబే బ్లడ్ గ్రూప్ గురించి తెలుసుకోలేం. అందుకే చాలా మందికి తమది బాంబే బ్లడ్ గ్రూప్ అని తెలీదు. రక్తం ఎక్కిస్తున్న సమయంలో 'ఓ' బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కానప్పుడే వారికి బ్లడ్ గ్రూప్ తెలుస్తుంది.



**బాంబే అనే పేరు ఎలా వచ్చింది**

అన్ని బ్లడ్ గ్రూపులు ఇంగ్లిష్ అల్ఫాబెట్స్ ఎ, బి, ఓ లాంటి పేర్లతో ఉంటాయి. కానీ ఈ బ్లడ్ గ్రూప్ ఒక నగరం పేరుతో ఉంది. దీనికి ఒక ప్రత్యేకమైన ఒక కారణం ఉంది. మొట్టమొదట దీనిని మహారాష్ట్ర రాజధాని బాంబే (ప్రస్తుతం ముంబై)లో గుర్తించారు. వైఎం భెండె 1952లో ఈ గ్రూప్ రక్తం కనుగొన్నారు. ఇప్పుడు కూడా ఈ గ్రూప్ రక్తం ఉన్నవారు ఎక్కువగా ముంబైలోనే కనిపిస్తున్నారు. ఇక్కడ ఎక్కువగా కనిపించడానికి వంశపారంపర్యమే కారణం. ప్రస్తుతం బాంబే బ్లడ్ గ్రూప్ ఉన్న వారు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్నారు.




**ఎలా గుర్తిస్తారు?**

ఈ గ్రూపు మనలో ఉందో లేదో తెలుసుకోవాలంటే.. ఒక 'ఓ' సెల్ పరీక్ష చేయాలి. రక్తం 'ఓ' బ్లడ్ గ్రూప్‌కు సంబంధించినది అయితే, ఆ పరీక్షలో రియాక్షన్ రాదు. కానీ 'బాంబే' బ్లడ్ గ్రూప్‌లో యాంటీబాడీస్ ఉండడం వల్ల 'ఓ' సెల్‌తో కూడా రియాక్షన్ ఉంటుంది. దాంతో అది 'బాంబే' గ్రూప్ అని తెలుస్తుంది. ఆ రక్తం గురించి తెలుసుకోడానికి యాంటీ కేపిటల్ 'ఎ' లాక్టిన్ టెస్ట్ కూడా చేస్తారు. బాంబే బ్లడ్ గ్రూప్ అరుదైనది కాబట్టి... క్రయోప్రిజర్వేషన్ అనే ఒక టెక్నిక్ ద్వారా ఆ రక్తాన్ని నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో రక్తాన్ని చాలా తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచుతారు.

**భిన్నంగా ఎందుకంటే..?**

బాంబే బ్లడ్ గ్రూప్ మిగతా బ్లడ్ గ్రూపులకంటే భిన్నంగా ఉండడానికి ప్రత్యేక కారణం ఉంది. మన రక్తంలో ఉండే ఎర్ర రక్తకణాల్లో కొన్ని షుగర్ మాలిక్యూల్స్ ఉంటాయి. ఎవరి బ్లడ్ గ్రూప్ ఏదో అవే నిర్ధారిస్తాయి. ఈ మాలిక్యూల్స్ నుంచి 'కేపిటల్ హెచ్ యాంటీజన్' తయారవుతుంది. దానివల్ల మిగతా యాంటీజెన్ ఎ, బి తయారయ్యి బ్లడ్ గ్రూప్ ఏర్పడుతుంది. బాంబే బ్లడ్ గ్రూప్ వారిలో షుగర్ మాలిక్యూల్స్ తయారు కాలేవు. అందుకే అందులో 'కేపిటల్ హెచ్ యాంటిజెన్' ఉండదు. అవి ఎలాంటి బ్లడ్ గ్రూపులోకి రాదు. కానీ, ఆ రక్తం ఉన్న వారి ప్లాస్మాలో యాంటీబాడీ ఎ, బి, హెచ్‌లు ఉంటాయి. ఈ బ్లడ్ గ్రూపు ఉన్న వారి జీవితం పూర్తిగా మామూలుగా ఉంటుంది.

**- విజయ దిలీప్ పోకల**

## తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

కావాలనే మీ పై అధికారులు మీ చేత మీరు చేసిన పనినే మళ్లీ చేయించవచ్చు. అలాగే వృత్తిలో ఉన్నవారితో వారు చేసిన వస్తువునే కొద్ది మార్పులతో మళ్లీ చేయవలసిందిగా పురమాయించవచ్చు. ఇదే తీరుగా వ్యాపారపు లెక్కల్ని సరిగానే సమర్పించినప్పటికీ మరికొన్ని సూచనలు చేసి ఆ పద్ధతిగా దాఖలు చేయవలసిందిగా చెప్పవచ్చు. దీని సారాంశమేమంటే మీకు మీరుగా చేసిన పనినే తిరిగి చేయడానికి సిద్ధంగా– శారీరకంగానూ మానసికంగానూ కూడా ఉండవలసిందని చెప్పడమే.

వ్యాపారం చేస్తుండేవారైతే కందులూ మినుములూ పెసలూ వడ్లూ మొదలైన వ్యాపారాలు అనుకూలంగా ఉంటూ, వెండి బంగారు లోహ వ్యాపారాలు అంత వేగంగా ఉండకపోవచ్చు. అయితే రాగికి మాత్రం మంచి విలువతోపాటు వ్యాపారానికి అవకాశం బాగా ఉండే పరిస్థితి గోచరిస్తోంది. ఇత్తడి ద్వితీయ స్థానంలో ఉంది. అలాగని దురాశతోనో అత్యాశతోనో ఎక్కువెక్కువగా లోహాన్ని నిల్వ చేసి ఉంచుకోవద్దు.

ఎందరెందరో దూరప్రాంతపు వారితో కూడా పరిచయాలు లభించే అవకాశముంది. 'అతి సర్వత్ర వర్జయేత్' అనే మాట ప్రకారం మీకు కలిగిన ఆ పరిచయాన్ని కావాలని దూసుకుపోతూ పెంచేసుకోకండి. నిదానంగా పెరిగే స్నేహం మాత్రమే చిరకాలం నిలుస్తుందని అనుభవజ్ఞులు చెప్తుండే మాట.

అవకాశం ఉన్నంతలో వచ్చిన సమస్యా పరిష్కారానికి పట్టుదల మాత్రమే కారణమేమో గమనించుకుని పట్టుదల విషయంలో ఒక అడుగు కిందికి దిగుదామనే భావంతో ఉండడం మంచిది. జీవితంలో ఎక్కువకాలం కోపం పట్టుదలలతో గడిచిపోతే ఆనందించే కాలం ఎంత ఉటుందని ఆలోచించుకోండి!

**లౌకిక పరిహారం:** సమయాన్ని వ్యర్థం చేసుకోకుండానూ శారీరక శ్రమకి సిద్ధపడుతూ ఉండండి.
**అలౌకిక పరిహారం:** శంకరునికి భస్మజలంతో అభిషేకాన్ని చేయండి.

## ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

శుక్రుడూ రాహువూ కేతువూ కూడ అర్ధశుభులుగా ఉన్న కారణంగా శరీరంలో ఉన్న 24 అవయవాల్లో ఒకదానిలో అస్వస్థత తొలగి ఆనందంగానూ ఆరోగ్య స్థితిలోనూ ఉన్నానని భావించేంతలోనే మరో అవయవంలో అస్వస్థత గోచరించవచ్చు కాబట్టి శరీరాన్ని అధిక శ్రమకి గురి చేయకండి. దాంతో పాటు సకాలంలో నిద్రించడం, సకాలంలో భోజనాన్ని ముగించడం చేస్తూ ఉండండి.

శాస్త్రం గృహంలో చేసిన భోజనానికి ప్రాధాన్యాన్ని ఇచ్చిన కారణంగా వీధి భోజనాలని మానినట్లయితే చక్కని ఫలితం ఉంటుంది. ఎప్పుడో దూరం వెళ్లిపోయిన కారణంగానో, రాకపోకలు సక్రమంగా లేకపోయిన కారణంగానో ఆప్తులే అయినప్పటికీ కూడ దూరపు బంధువులుగా మారినవాళ్లు దగ్గరయ్యే అవకాశముంది.

బంధువుల్ని కలుపుకోండి. ధైర్యంగా ఉంటుందిగా! ఎంతటి వాదం వచ్చినా కేవలం వాదం వరకే పరిమితం కండి తప్ప వాదాన్ని మరింతగా పెంచుకుని న్యాయస్థానం తలుపుల్ని తట్టకండి. జన్మ (1వ యింట) శని అయిన కారణంగా వాదాన్ని మరింత బలంగా చేసి, సమస్యకి పరిష్కారం లభించకుండా ఉండేలా చే(సే)స్తాడు.

ఆ తర్వాత ఇబ్బంది పడేది మీరే. ఆర్థికంగా మానసికంగా శారీరకంగా కీర్తి ప్రతిష్ఠల పరంగా అన్నిటా నష్టపోతారు. ఇంట్లో కొద్ది వృద్ధాప్యదశలో ఉన్న వారెవరైనా ఉంటే ఒంటరిగా పంపడం సరికాదు. తోడిచ్చి పంపించండి. అలాగని భయపడుతూ కూర్చోకండి. ఇది ముందు జాగ్రత చర్య మాత్రమే. వృద్ధాప్యంలో నిజానికి బుర్ర ఖాళీగా ఉండాల్సి ఉన్నప్పటికీ లేని బాధ్యతలని గురించి ఆలోచిస్తూ బాహ్యదృష్టిలో ఉండరని గుర్తుంచుకోండి.

**లౌకిక పరిహారం:** ఇతరుల పనుల్ని నెత్తిమీద పెట్టుకోకండి.
**అలౌకిక పరిహారం:** శివ కేశవుల్ని ఒకే పీఠం మీద ఉంచి ఆర్చించండి.

## కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

శత్రుశేషం అగ్నిశేషం రుణశేషం ఉంచుకోవడం సరికాదు. ప్రభుత్వానికి కట్టవలసిన పన్నుల్నీ ఏవేవో కారణాలతో ఏ కొద్దిపాటి మొత్తాన్ని కట్టకపోయినా అవి అతి ముఖ్యమైన పనుల్ని చేసుకోబోతున్నవేళ అడ్డుగా నిలిచి విఘ్నాలుగా మారి తీరుతాయి. అప్పుడు ఆ రుణం విలువ తెలిసే అవకాశం రావచ్చు మీకు.

అంతదాకా ఎందుకు? కట్టెయ్యండి, మనసుని ప్రశాంతంగా ఉంచుకోవడంలో భాగం రుణాన్ని సకాలంలో తీర్చేయడం కూడ. ఎరిగున్నవారి నుండి ఇంకా కొందరి నుండీ ఏవేవో అవసరాల నిమిత్తం తెచ్చిన రుణాలని కూడ తీర్చగలిగితే తీర్చండి. తీర్చలేని పరిస్థితే అయితే ఎప్పుడు తీర్చగలరో స్పష్టంగా చెప్పండి తప్ప వాయిదాలు వేస్తూ నమ్మకాన్ని చెడగొట్టుకోకండి. ఒక్కసారంటూ నమ్మకాన్ని కోల్పోతే ఆ అవిశ్వాసమనే పిచ్చుక మనకి గట్టి అవసరం వచ్చిన వేళ గ్రద్ద పరిమాణంలో హానిని కల్గించవచ్చు.

గమనించుకోండి.

ఇంటికి సంబంధించి చేసుకోవలసిన ఎన్నెన్నో పనులుంటాయి ఎవరికైనా. ఎప్పటికప్పుడు 'చేసుకోవచ్చులే' అనుకుంటూ దాటేస్తూండే పనులు అలాటి వాటిని పూర్తి చేసుకోడానికి అనువైన సమయమిది. వీటిని ఇలా పేరబెట్టుకుంటూ వినోదం విహారం కబుర్లతో కాలక్షేపం చేసుకుంటూ రోజుని వ్యర్థం చేసుకోకండి.

విత్తనాలు చల్లవలసిన కాలంలో వినోదం సరికాదు గదా! సంతానానికి తమ తమ రంగాల్లో మంచి కీర్తి ప్రతిష్టలు లభించే అవకాశముంది కాబట్టి వాళ్లని ప్రోత్సహిస్తూనే ఉండండి. నిరుత్సాహపరుల్ని వారితో చేరనీయకండి.

**లౌకిక పరిహారం:** రుణాలని తీర్చేసి మనశ్శాంతితో ఉండండి.
**అలౌకిక పరిహారం:** రోజూ దేవాలయానికి ఈ వారం రోజుల పాటు వెళ్లండి.

## వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

ప్రభుత్వంలో ఎక్కువమంది నాకు తెలుసుననే ధీమాతోగాని ఎన్నెన్నో సమస్యలొచ్చినా చక్కగా పరిష్కరించుకోగలిగాననే మనోధైర్యంతోనూ, ఇప్పట్లో రాగలిగిన సమస్యలంటూ ఏమీ లేనేలేవనే భావనతోనూ వృత్తి ఉద్యోగ వ్యాపారాలని అశ్రద్ధ చేస్తూ ఉన్నట్లయితే తప్పక తాత్కాలికమైన ఇబ్బందికి గురయ్యే అవకాశముంది కాబట్టి జాగ్రత్తతో మాత్రమే బాధ్యతలని నిర్వహించుకోండి. కాలం కలిసి రాని పక్షంలో తాడే పామై కరుస్తుందని గదా పెద్దలమాట! ప్రారంభంలో మీరు వేసుకున్న అంచనాలన్నీ కొద్దిగా మార్పులకీ చేర్పులకీ గురయ్యే అవకాశమున్న కారణంగా– ప్రారంభంలోనే 'ఇంతవుతుందంటూ' బహిరంగ ప్రకటనలని ఎక్కువ సంఖ్యలో చేయకండి దయచేసి. అంతే గాక మరికొంత వ్యయమయ్యే అవకాశముందని ముందుకి ముందే మీకు తెలుస్తున్న కారణంగా ధనాన్ని కొద్దిగా నియంత్రించుకుంటూ రుణాన్ని అడగాల్సిన అవసరం లేకుండా/రాకుండా వ్యయాన్ని కొద్ది జాగ్రత్తగా చేస్తుండడంతోపాటు మరికొంత సొమ్ముని కూడా చేతిలో ఉంచుకోండి. ఎవరో ఇచ్చేవాళ్లున్నారనే ధీమాతో ఉండకండి. చేతిలో కనిపిస్తున్నదీ ఉన్నదీ మాత్రమే ధనం అని భావించుకోండి.

ఆప్తులూ బంధువులూ వీరేగాక మీరు నిరంతరం వాళ్లకి సహకరిస్తుండే కారణంగా కొందరు దగ్గరతనం ఉన్న మిత్రులూ మీకు ఉండవచ్చునేమో గాని ప్రస్తుత దశలో (3వ ఇంట శని ఉన్న కారణంగా)మీరు పిలిచిన వెంటనే పలికే దూరంలోగాని, అవకాశం ఉన్న స్థితిలో గాని వారుండకపోవచ్చు. ఆ కారణంగా– వాళ్లున్నారు గదా! అనే ధీమాతో ఉండకండి! సొంతంగానే చేసుకోవాలనే స్థిర నిర్ణయంతోనే ఉండండి.

దాంపత్య సంఘర్షణ అలాగే ఉంటుంది. న్యాయస్థానం కూడా మీకు సహకరించకపోవచ్చు. శారీరక ఆర్థిక మానసిక శ్రమ తప్పదు.

**లౌకిక పరిహారం:** సహాయం ఏవిధంగానూ ఉండకపోవచ్చుననే ఆలోచనతోనే ఉండండి.
**అలౌకిక పరిహారం:** నవధాన్యాలని ముంచిన జలంతో శివాభిషేకాన్ని చేయండి/ చేయించండి.

## మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

దైవమంటే భక్తి విశ్వాసాలుండడం అవసరం గాని అది కూడ శ్రుతి మించడం సరికాదు. అలాగే దాన ధర్మాల విషయంలో కూడ. సంతానం కలిగిన ఆనందం, పెద్దగా లాభాలు లేకున్నా వ్యాపారం ద్వారా ఇల్లు నడిచిపోతోందనే సంతోషం, ఇంట్లో వృద్ధులున్నా ఆరోగ్యవంతులుగానే కాలాన్ని నెడుతున్నారనే ఉత్సాహంతో విందున్నప్పటికీ కూడ వ్యాపారం లేదా ఉద్యోగపరంగా సూర్యుడు పొడిచిందగ్గర్నుండి రాత్రి పొద్దుపోయేవరకూ తిరగడమే ఔతున్న కారణంగా శారీరకశ్రమ అధికం అత్యాధికం అయ్యే అవకాశం ఉంది.

ఈ తిప్పటకి తట్టుకోవలసిందే తప్ప దాటే ఉపాయం లేదు. గురువూ రాహువూ శుభులుగా ఉన్న కారణంగా వ్యతిరేకమంటూ జరిగే సూచనలేదు గాని ఎందుకో సంతోషం మాత్రం దుఃఖం అనే పొట్లంలో చుట్టి కన్పిస్తున్నట్లే అన్పిస్తుంది. జీవితానికి ఆధారభూతమైన/ ఆధారభూతురాలైన వ్యక్తికి ఓపిక తగ్గడం లేదా సహకరించ(లే)కపోవడం వీటికి తోడుగా కొన్నాళ్ల పాటు విశ్రాంతి తీసుకోవాలనే ఊహని బలంగా బంధువులెందరో ఉపదేశించి ఉండడం కారణంగా ఆ సహాయ హస్తానికి సంబంధించిన సేవని పొందలేకపోవచ్చు. ఈ హఠాత్పరిణామం ఒక్కసారి కుటుంబాన్ని కుదిపేయచ్చు. వారి ఓపిక విషయం అనేది మనం కూడా ఆలోచించవలసిన అంశమే కదా! మీరు వ్యసనానికి లొంగే అవకాశమైతే లేదుగాని, వ్యసనపరులతో ఉన్నా స్నేహం మాత్రం మానలేరు. ఆ కారణంగా కుటుంబసభ్యులకి మాత్రం మీ గురించి కొంత ఆందోళనగానే ఉంటుంది. కుటుంబం అందరి మధ్యలోనూ ఏదో ఓ సందర్భంలో ఈ వ్యసనం గురించిన మీ స్థిరనియమాన్ని ప్రతిజ్ఞ చేసినట్లు చేయండి. దీంతో కుటుంబం మొత్తానికి మీ మీద గురి ఏర్పడుతుంది.

**లౌకిక పరిహారం:** వ్యసనాల జోలి వద్దు.
**అలౌకిక పరిహారం:** అనుభవజ్ఞుల్ని సంప్రదిస్తూనే ఉండండి.

## మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

ఆర్థికంగా బాగా పుంజుకుంటారు. మంచిదే. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకుంటారు. మరింత మంచిదే. మరి ఇంట్లో వివాహాలకి సిద్ధంగా ఉన్న కన్యల మాట? అలా ఉన్నట్లయితే ఈ సంపాదనల ధోరణి నుండి పక్కకి మరలి, పిల్లల పెళ్లిళ్ల కోసం తిరగడమనేదాన్ని గమనించి అది కూడా ఓ పనిగా పెట్టుకోవడం కాకుండా, అదే పనిగా పెట్టుకుని తిరగండి. తొందరలో వివాహాలు నిశ్చయమౌతాయి.

పెద్ద బరువు తీరిపోతుంది. పదిమంది పరామర్శలూ తొలగిపోతాయి. కుటుంబంలో ఐకమత్యం ఉన్న కారణంగా మనశ్శాంతిగా ఉంటారు. బంధువుల రాకపోకలుండచ్చు. వాళ్లు వచ్చిన సందర్భంలో కుటుంబానికి సంబంధించిన ఆస్తివ్యవహారాలూ వ్యక్తిగత విశేషాలూ గురించిన వివరాలూ వాళ్లకి తెలియనవసరం లేదని భావించి అలాటి విషయాల్లో గుంభనని పాటించండి.

గుచ్చి గుచ్చి వాళ్లు అడిగేంతటి అవకాశాన్నీ చనువునీ ఈయకండి. సంతానం చదువులో బాగుండచ్చు గాని వాళ్ల ప్రవర్తనలో ఏ విధమైన తేడాలు గానీ ఉన్నాయేమో ఓ కంట కనిపెడుతూ ఉండడం అవసరం. అలాగని నిఘాపెట్టినట్లూ ప్రతి విషయంలోనూ సంశయిస్తున్నట్లూ గాని మీరు వాళ్లకి అర్థమైతే పరిస్థితి పూర్తిగా తారుమారౌతుంది. జాగ్రత్త!

రుణాన్ని దగ్గర వాళ్లు అడిగే అవకాశముంది. అలాగే దగ్గరవాళ్లు వాళ్ల ఆస్తిని అమ్మే అవకాశం కూడ రావచ్చు. పూర్తిగా పత్రాలని సరిగా చూసుకున్న తర్వాతనే ఆస్తి గురించి ఆలోచించండి తప్ప వ్యవహార విషయంలో మొగమాటం వద్దు. మీ ఆస్తిగాని మీ పెదనాన్న చిన్నాన్నల వద్ద కొన్ని సమస్యల్లో లేదా పంపకాలు కాని స్థితిలో ఉన్నట్లయితే పెద్ద మనుష్యులతో పరిష్కరించుకునేందుకిది చక్కని కాలం.

**లౌకిక పరిహారం:** పిల్లల ప్రవర్తనని కూడ గమనిస్తూ ఉండండి.
**అలౌకిక పరిహారం:** గణపతి షోడశనామాలనీ చదువుతూ ఉండండి.

# స్పెషల్ క్లాస్


● నాగ చైతన్య

స్కూల్లో, కాలేజీలో చదువుకునేటప్పుడు స్పెషల్ క్లాసులకి వెళుతుంటాం. ఇప్పుడు నాగ చైతన్య కూడా వెళుతున్నారు. అయితే ఇది సినిమా స్పెషల్‌క్లాస్ అని ఊహించే ఉంటారు. ఈ క్లాస్ ఎందుకంటే.. తెలంగాణలో మాట్లాడటం కోసం. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నాగచైతన్య, సాయి పల్లవి జంటగా ఓ చిత్రం తెరకెక్కనుంది. ఇందులోనే నాగచైతన్య తెలంగాణ భాష మాట్లాడబోతున్నారు. అమిగోస్ ఫిలింస్ సమర్పణలో ఏషియన్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి నారాయణదాస్ నారంగ్, పి.రామ్మోహన్‌రావులు నిర్మాతలు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ నెలలో ప్రారంభం అవుతుందట. శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేసిన సూపర్‌హిట్ చిత్రం 'ఫిదా'లో మలయాళ ముద్దుగుమ్మ సాయిపల్లవితో తెలంగాణ మాట్లాడిన విషయం తెలిసిందే. ఆమె మాట్లాడిన తీరు అందరికీ నచ్చింది. సాయి పల్లవి అంత పర్ఫెక్ట్‌గా మాట్లాడటానికి శేఖర్ కమ్ముల కొంతకాలం తర్ఫీదునిచ్చారాయన. ఇప్పుడు నాగచైతన్యకు సెపరేట్ క్లాసులు తీసుకొంటున్నారట. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భాస్కర్ కెమెరా: విజయ్‌కుమార్.


● చార్మి, పూరి జగన్నాథ్, నభా నటేశ్, రామ్

## గుమ్మడికాయ కొట్టారు

ఇస్మార్ట్ శంకర్ తనకు అప్పగించిన పని పూర్తిచేసేశాడు. పనైపోయిందని గుమ్మడికాయ కూడా కొట్టేశాడు. మరి అతనికి అప్పజెప్పిన పనేంటి? అలాగే అతను చేసిన అల్లరేంటో స్క్రీన్ మీద తెలుస్తుంది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. డబుల్ ధిమాక్ హైదరాబాదీ అన్నది క్యాప్షన్. నభా నటేశ్, నిధీ అగర్వాల్ కథానాయికలు. పూరి జగన్నాథ్, చార్మీ నిర్మించారు. ఈ చిత్రం షూటింగ్ శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా గుమ్మడికాయ కొట్టారు. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రం జూలై 18న రిలీజ్‌కు రెడీ అయింది.

## ఏడు కోట్ల ఫాల్కన్!


● అల్లు అర్జున్

అల్లు అర్జున్ స్టైలిష్ స్టార్. సినిమాల్లో లుక్ నుంచి కాస్ట్యూమ్స్ వరకు అన్ని విషయాల్లో స్టైలిష్‌గా ఉండేలా జాగ్రత్త పడతారు. ఇప్పుడు కేరవాన్‌ని కూడా చాలా స్టైలిష్‌గా డిజైన్ చేయించుకున్నారు. షూటింగ్ చేస్తూ బ్రేక్ సమయాల్లో స్టార్స్ తమ కోసం ప్రత్యేకంగా కేటాయించిన వాహనాల్లో విశ్రాంతి తీసుకుంటారు. అదే 'కేరవాన్'. మామూలుగా నిర్మాతలే వాహనం సమకూరుస్తుంటారు. కొందరు స్టార్స్ సొంత కేరవాన్ ఏర్పాటు చేసుకుంటారు. అల్లు అర్జున్ తన కేరవాన్‌ను సరికొత్త ఫీచర్స్‌తో డిజైన్ చేయించారని తెలిసింది. ''360 డిగ్రీలు తిరిగే కుర్చీ, మూడ్ లైటింగ్, సన్ రూఫ్, గేమింగ్ జోన్, ఎల్‌ఈడీ లైటింగ్‌తో మేకప్ మిర్రర్' ఈ కేరవాన్ స్పెషాలిటీ. వీటికి తోడు మల్టీ పర్పస్ లాంజ్, బాత్‌రూమ్ దేనికదే సపరేట్‌గా ఉండేలా డిజైన్ చేశారు. మల్టీ పర్పస్ లాంజ్‌ను సరికొత్త లుక్ వచ్చేలా డిజైన్ చేశారు. కొత్త కేరవాన్ గురించి అల్లు అర్జున్ తన ట్వీటర్‌లో ''జీవితంలో నేనేదైనా ఖరీదైన వస్తువుని కొనుగోలు చేసిన ప్రతిసారీ నా మనసులో ఒకటే ఆలోచన మెదులుతుంది. ప్రజలు నా మీద ఎంతో ప్రేమ చూపించారు. అంత ప్రేమను చూపించబట్టే ఇలాంటివి కొనగలుగుతున్నాను. అందరికీ థ్యాంక్స్. కృతజ్ఞుడ్ని. దీని (కేరవాన్) పేరు ఫాల్కన్'' అన్నారు. ఇంతకీ ఈ లగ్జరీ కేరవాన్ ఖరీదు ఎంతో తెలుసా? దాదాపు 7 కోట్లు అని సమాచారం. ఇదిలా ఉంటే ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.

## మనతో మనం కనెక్ట్ అవ్వాలి


● నిత్యా మీనన్

'ఆర్టిస్టులను ప్రేక్షకులు చూసే కోణం వేరు, మమ్మల్ని మేము చూసుకునే కోణం వేరు. అందరికీ నేను నటి నిత్యా మీనన్‌ని కావచ్చు. కానీ నాకు కాదు'' అంటారు నిత్యా మీనన్. షూటింగ్ లేని రోజు లేదా ఒంటరిగా ఉన్న సమయాల్లో ఈ బ్యూటీ ఏం చేస్తారో తెలుసా? ఆ విషయం గురించి నిత్యామీనన్ మాట్లాడుతూ – ''నటిగా నా మీద ప్రేక్షకులకు కొన్ని అంచనాలు, అభిప్రాయాలు ఉండొచ్చు. అవన్నీ బయట నుంచి చూస్తూ ఏర్పరుచుకున్నవి. నా వరకూ నేను నటి నిత్యను కాదు. నార్మల్‌గా నాలాగే ఉండాలనుకుంటాను. నాతో నేను క్వాలిటీ టైమ్ స్పెండ్ చేస్తుంటాను. షూటింగ్ చేస్తున్న సమయంలో చాలా అలసిపోతాం. కోల్పోయిన శక్తినంతా ఖాళీ సమయాల్లో తిరిగి సంపాదించుకుంటాను. సెల్‌ఫోన్ బ్యాటరీలు రీచార్జ్ చేసుకున్నట్టే ఇది కూడా (నవ్వుతూ). మనతో మనం కనెక్ట్ అయితేనే నేచర్‌తో కనెక్ట్ అవగలం. నా శక్తినంతా నేచర్ నుంచి తెచ్చుకుంటాను. కేవలం శక్తి మాత్రమే కాదు నా ఇన్‌స్పిరేషన్ కూడా నేచరే'' అన్నారు.

# ఎంత మంచివాడో


● కల్యాణ్ రామ్

అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి జంటగా ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో వచ్చిన 'నమ్మినబంటు' చిత్రంలోని 'ఎంత మంచి వాడవురా.. ఎన్ని నోళ్ల పొగడుదురా...' పాట ఎంత పాపులర్ అయిందో తెలిసిందే. 1960లో విడుదలైన ఆ సినిమా పాట ప్రస్తావన ఇప్పుడెందుకు అనుకుంటున్నారా? కల్యాణ్‌రామ్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రానికి 'ఎంత మంచి వాడవురా' టైటిల్ ఖరారు చేశారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్ టీజర్‌ని రిలీజ్ చేశారు. మెహరీన్ కథానాయిక నటిస్తున్నారు. సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో ఉమేష్ గుప్తా సమర్పణలో ఆదిత్య మ్యూజిక్, శ్రీదేవి మూవీస్ పతాకాలపై సుభాష్ గుప్త, శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. చిత్రవిశేషాలను నిర్మాత చెబుతూ– ''మా హీరో కల్యాణ్‌రామ్ స్వతహాగా మంచి మనిషి. ఈ చిత్రంలో ఆయన పాత్ర కూడా ఆ విషయాన్నే ప్రతిబింబిస్తుంది. అందుకే 'ఎంత మంచి వాడవురా' టైటిల్ ఖరారు చేశాం. ఈ నెల 24న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హైదరాబాద్, రాజమండ్రి పరిసర ప్రాంతాలు, ఊటీలో నిరవధికంగా చిత్రీకరణ జరుపుతాం''అన్నారు. ''మా కథకు సరిపోయే టైటిల్ ఇది. దీన్నిబట్టే హీరో పాత్ర ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు'' అన్నారు సతీష్ వేగేశ్న. వి.కె.నరేశ్, సుహాసిని, తనికెళ్ల భరణి, పవిత్రా లోకేశ్, రాజీవ్ కనకాల, 'వెన్నెల' కిశోర్, ప్రవీణ్, ప్రభాస్ శ్రీను తదితరులు నటించనున్న ఈ చిత్రానికి కెమెరా: రాజ్ తోట, సంగీతం: గోపీ సుందర్.

## ఎంత బాగా చేసింద్రు అన్నారు


● చక్రపాణి

''ఎంత మంచి పాత్ర చేసినా, ఆ పాత్ర నిడివి ఎంత ఉన్నా ఆ సినిమా ఆడితేనే ఆర్టిస్టుకి గుర్తింపు వస్తుంది. 'మల్లేశం' చిత్రం నాకా గుర్తింపును తీసుకు వచ్చింది. ఈ చిత్రాన్ని నా లైఫ్‌లో ఒక టర్నింగ్ పాయింట్‌గా భావిస్తున్నాను'' అన్నారు ఆనంద చక్రపాణి. ఆసు యంత్ర ఆవిష్కర్త, పద్మశ్రీ అవార్డుగ్రహీత చింతకింది మల్లేశం జీవితం ఆధారంగా తెరకెక్కిన 'మల్లేశం'లో టైటిల్ పాత్రధారి ప్రియదర్శికి తండ్రిగా నటించారు చక్రపాణి. అంతకుముందు కూడా కొన్ని సినిమాలు చేసిన చక్రపాణి తన గురించి పలు విశేషాలు చెప్పారు.

● నటుడిగా 'దాసి' నా తొలి చిత్రం. ఆ తర్వాత ఐదారు సినిమాల్లో నటించినప్పటికీ చెప్పుకోదగ్గ గుర్తింపు రాలేదు. 'మల్లేశం' సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేసిన ఆర్టిస్టు కమ్ పెయింటర్ లక్ష్మణ్ యేలే గారి ద్వారా ఈ సినిమాలో నటించే అవకాశం వచ్చింది నాకు.

● ఈ సినిమా ప్రివ్యూ చూసి మల్లేశంగారు.. 'అన్నా ఎంత బాగా చేసింద్రు. మా నాయన గుర్తొచ్చారు, ఆయనతో ఉన్న అనుబంధం గుర్తొచ్చింది' అని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇంకా ఈ సినిమాలోని నా నటనను చూసి పలువురు దర్శక–నిర్మాతలు ఇండస్ట్రీకి మంచి నటుడు దొరికాడని కొనియాడారు. నాలో గుమ్మడిని, యస్వీ రంగారావును చూసుకున్నామని కొందరు ఫేస్‌బుక్‌లో కామెంట్స్ పెట్టారు. ఏ పాత్ర అయినా చేయగలనని ఈ చిత్రంలో ప్రియదర్శి నిరూపించుకున్నారు. మంచి సినిమాలు తీయాలనే తపన ఉన్న ఈ చిత్రదర్శకుడు రాజు 'మల్లేశం'ని అద్భుతంగా తెరకెక్కించారు.

● ఇండస్ట్రీలో గాడ్‌ఫాదర్ లేకపోవడం, కాంటాక్ట్ బేస్ సరిగా లేకపోవడానికి తోడు నా ఆర్థిక పరిస్థితులు నన్ను కొంతకాలం ఇండస్ట్రీకి దూరం చేశాయి. అడ్వటైజింగ్ ఫీల్డ్‌కి షిఫ్ట్ అయ్యాను. కాపీరైటర్‌గా, విజువలైజర్‌గా చేశాను. యాడ్‌ఫిల్మ్ చేసేప్పుడు వాటిలో కొన్నింటికి డైరెక్ట్ చేయడం, స్క్రిప్ట్ రాయడం చేశాను. కానీ సినిమాల పట్ల ఉన్న ప్రేమ నాతో పాటే పెరుగుతూనే ఉంది. నాకు తెలిసిన సర్కిల్‌లో ఎవరైనా సినిమా చేస్తే ఆ సినిమా డైరెక్షన్, స్క్రిప్ట్ సైడ్ వర్క్ చేయడం లాంటివి చేశాను.

● ప్రస్తుతం క్రాంతిమాధవ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో హీరో విజయ్ దేవరకొండకు తండ్రిగా నటిస్తున్నాను. రానా 'విరాటపర్వం' సినిమాలో ఓ కీలక పాత్ర చేస్తున్నాను. మరికొన్ని సినిమాలకు చర్చలు జరుగుతున్నాయి. త్వరలో వెల్లడిస్తాను.

# డ్రీమ్ గాళ్‌తో రానా!


● రానా

ప్రస్తుతం ముంబై నుంచి హైదరాబాద్ వరకూ మోస్ట్ వాంటెడ్ యాక్టర్ రానా. ప్రాంతీయ హద్దులను తన స్టోరీ సెలక్షన్స్‌తో చెరిపేస్తున్నారు. యాక్టర్‌గా కొత్త కొత్త కథలను చెబుతున్న రానా నిర్మాతగా మారి మరిన్ని కథలను స్క్రీన్ మీదకు తీసుకురావాలని అనుకుంటున్నారని తెలిసింది. ఆల్రెడీ సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద వచ్చిన కొన్ని సినిమాలకు రానా సమర్పకుడిగా వ్యవహరించారు. ఇప్పుడు పూర్తిస్థాయి నిర్మాతలా మారి, రాజ్ తరుణ్ హీరోగా అనీష్ కృష్ణ దర్శకత్వంలో ఓ చిత్రం నిర్మిస్తున్నారట. ఈ సినిమా షూటింగ్ కూడా ఆల్రెడీ జరుగుతోందని తెలిసింది. ఇది హిందీ 'డ్రీమ్ గాళ్' చిత్రానికి రీమేక్ అని కూడా సమాచారం.

## హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీ


● రాకేశ్, గార్గేయి

రాకేశ్ వర్రె హీరోగా నటించి, నిర్మించిన చిత్రం 'ఎవరికీ చెప్పొద్దు'. బసవ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ఎల్లాప్రగడ గార్గేయి కథానాయిక. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై 'దిల్' రాజు విడుదల చేయనున్నారు. రాకేశ్ మాట్లాడుతూ– ''హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీస్‌ను తెలుగు ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తుంటారు. అలాంటి రొమాంటిక్ కామెడీ స్టోరీతో ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. అభిరుచి ఉన్న నిర్మాత 'దిల్' రాజుగారు మా సినిమాను విడుదల చేయడానికి ముందుకు వచ్చినందుకు థ్యాంక్స్'' అన్నారు. ఈ సినిమాకు సంగీతం: శంకర్ శర్మ, లైన్ ప్రొడ్యూసర్: కేతన్ కుమార్.

## ఇంకోటి!


● విజయ్ సేతుపతి

ఈ ఏడాది తమిళ నటుడు విజయ్ సేతుపతికి విభిన్నంగా సాగుతోంది. హీరోగా, విలన్‌గా, ట్రాన్స్‌జెండర్‌గా రకరకాల పాత్రల్లో కనిపించారు. ప్రస్తుతం సెట్స్ మీద ఉన్న సినిమాలు కూడా అలానే ఉంటాయని అర్థం అవుతోంది. దానికి కారణం ఆ సినిమాల్లో సేతుపతి గెటప్స్. తాజాగా 'కడైసి వివసాయి' అనే సినిమాలో మానసికంగా ఆరోగ్యవంతంగా లేని పాత్రలో కనిపిస్తారట. మణికందన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు విజయ్ సేతుపతి. ఇందులో అతని పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. 'కడైసి వివసాయి' ఆగస్ట్‌లో రిలీజ్ కానుంది.

## ఓ డ్రైవర్ ప్రేమకథ


● మంజునాథ్, తనిష్క్

మంజునాథ్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'మా ఊరి ప్రేమకథ'. తనిష్క్ తివారి కథానాయిక. శ్రీ మల్లికార్జునస్వామి క్రియేషన్స్‌పై లక్ష్మిదేవి, మహేంద్రనాథ్ నిర్మించారు. లక్ష్మిదేవి, మహేంద్రనాథ్ మాట్లాడుతూ– ''లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా గ్రామీణ నేపథ్యంలో నిర్మించిన చిత్రమిది. కథ, కథనాలు ఆకట్టుకుంటాయి. సెంటిమెంట్, యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్.. ఇలా అన్నీ ఉన్నాయి. ఆగస్టులో సినిమాని రిలీజ్ చేయాలనుకుంటున్నాం'' అన్నారు. ''ఈ చిత్రంలో నీళ్ల ట్యాంకర్ డ్రైవర్‌గా నటించాను. నీళ్లు పట్టుకోవడానికి వచ్చిన ఒక అమ్మాయిని ప్రేమిస్తాను. డ్రైవర్ ప్రేమని ఆ అమ్మాయి ఒప్పుకుందా? లేదా? అనేది కథ. గ్రామీణ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. జయసూర్య మంచి మ్యూజిక్ ఇచ్చాడు'' అన్నారు మంజునాథ్.





